వార్త గత వారం సినిమాలపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
6-5-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 94 పేజీలు: 16 వెల: 6.50

విదేశాల్లో నిర్మించే సినిమాలపై 100% సుంకం: ట్రంప్

స్వల్పశ్రేణి క్షిపణి పరీక్షించిన పాకిస్థాన్ 5లో

## అకాల వర్ష బాధితులైన రైతులను ఆదుకుంటాం

- పిడుగుపడి మృతిచెందిన వారికీ సాయం
- రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలి
- మరో రెండు రోజులు అప్రమత్తం
- 2224 హెక్టార్లలో వరి, 138 హెక్టార్లలో ఉద్యాన పంటలకు నష్టం
- కలెక్టర్లతో విడియో కాన్ఫరెన్స్‌లో సిఎం చంద్రబాబు


సోమవారం జిల్లా కలెక్టర్లతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,మే5,ప్రభాతవార్తప్రతినిధి:** అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు రేపు సాయంత్రంలోగా పరిహారం అందజేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పంటనష్టాన్ని వెంటనే అంచనా వేసి నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా చూడాలని స్పష్టం చేశారు. అంతేకాకుండా పిడుగుపాటుకు గురై చనిపోయిన 8 మంది బాధితుల కుటుంబాలకు పరిహారం కూడా తక్షణమే అందించాలని ఆదేశించారు. గత రెండు రోజుల పాటు రాష్ట్రంలో కురిసిన వర్షాలపై సిఎం చంద్రబాబు సచివాలయంలో వ్యవసాయ, విపత్తుల నిర్వహణ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు జిల్లా కలెక్టర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. వర్ష ప్రభావిత జిల్లాల్లో జరిగిన పంట, ప్రాణ నష్టం గురించి అడిగి సిఎం వివరాలు తెలుసుకున్నారు. జిల్లాల్లో అకాల వర్షాలు, ప్రస్తుత పరిస్థితులను గురించి సిఎంకు కలెక్టర్లు వివరించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ.రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఇంకా వర్ష సూచన ఉన్నందున కలెక్టర్లు, అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రాణనష్టం వాటిల్లకుండా చర్యలుతీసుకోవాలన్నారు. పిడుగులు పడి చనిపోయిన పశువులకు కూడా నిబంధనల మేరకు పరిహారం వెంటనేవిడుదల చేయాలన్నారు.

**2,224 హెక్టార్లలో వరిపంట నష్టం**

అకాలవర్షాలతో 2,224 హెక్టార్లలో వరి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నట్లు అధికా >>2

## భారత్‌కు రష్యా మద్దతు



### ప్రధాని మోడీతో ఫోన్‌లో మాట్లాడిన పుతిన్

**మాస్కో, మే 5:** భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోడీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ కాల్ చేశారు. పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. అలాగే ఉగ్రవాదంపై భారత్ జరుపుతోన్న పోరాటంలో తమ పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఉభయ దేశాల మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నామని మోడీ, పుతిన్ పునరుద్ఘాటించారు. ఈ నెల 9న రష్యా విక్టరీ డేను నిర్వహించుకోనుంది. దీనిపై రష్యా అధ్యక్షుడికి మోడీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఈ యేడాది రెండు దేశాల మధ్య వార్షిక సదస్సు భారత్‌లో నిర్వహించనున్నారు. అందుకోసం మన ప్రధాని ఆహ్వానం పలకగా.. పుతిన్ అంగీకరించారు. ఈ విషయాలను మన విదేశాంగ శాఖ వెల్లడించింది.
పహల్గాంలోని బైసరన్ లోయలో గత నెల 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడికి తాము బాధ్యులమని పాక్ కేంద్రంగా ఉన్న లష్కరే తోయిబాకు చెందిన 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' బాధ్యత >>2

## సింహాచలం దుర్ఘటన: ఏడుగురు అధికారుల సస్పెన్షన్

**విజయవాడ,మే5,ప్రభాతవార్తప్రతినిధి:** సింహాచలం దేవస్థానం దుర్ఘటనపై కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని నిర్ధారించిన కమిటీ నివేదిక ఆధారంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. దేవాదాయ, పర్యాటక శాఖకు చెందిన ఏడుగురు అధికారుల సస్పెన్షన్‌కు ఆదేశించింది. కాంట్రాక్టర్‌ను బ్లాక్‌లిస్టులో పెట్టాలని ప్రభుత్వ నిర్ణయించింది. కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణతో పాటు, ఇద్దరు అధికారులపై క్రిమినల్ చర్యలకు నిర్ణయం తీసుకుంది.
సింహాచలం దేవస్థానం ఇఇ సుబ్బారావు, ఇఇ శ్రీనివాసరాజు, ఎపిటిడిసి ఇఇ రమణ, సింహాచలం దేవస్థానం డిప్యూటీ ఇఇ కెఎస్ఎన్ మూర్తి, ఎపిటిడిసీ డిప్యూటీ ఇఇ ఎబివిఎల్ఆర్ స్వామి, ఎపిటిడిసీ ఎఇ మదన్ మోహన్, సింహాచలం దేవస్థానం జెఇ బాబ్జీలను ప్రభుత్వం సస్పెండ్ చేసింది.
సింహాచలంలో గోడకూలిన ఘటనపై త్రిసభ్య కమిషన్ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. కమిషన్ చైర్మన్, పురపాలక >>2

## 'గ్రీన్ ఎనర్జీ'లో భారీగా ఉపాధి కల్పన

### రాష్ట్రంలో 20 చోట్ల అత్యాధునిక ష్నైడర్ శిక్షణ కేంద్రాలు

### అనంతపురంలో పరిశోధన కేంద్రం

### మంత్రి లోకేష్ సమక్షంలో ష్నైడర్ ఎలక్ట్రిక్ ఒప్పందం


సోమవారం మంత్రి నారా లోకేష్ సమక్షంలో ష్నైడర్‌తో ఎపిఎస్ఎస్డీసి అవగాహన ఒప్పందంచేసుకుంటున్న దృశ్యం

**విజయవాడ,మే5,ప్రభాతవార్తప్రతినిధి:** ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, నిర్మాణ రంగాల్లో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకొని యువతకు ఉపాధి అవకాశాలు పెంచడమే లక్ష్యంగా నైపుణ్య శిక్షణ మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడానికి రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చొరవతో ఎపి ప్రభుత్వం, ష్నైడర్ ఎలక్ట్రిక్ నడుమ ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ (ఎపిఎస్ఎస్‌డిసి), ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు ఎంఒయుపై సంతకాలు చేశారు. ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, నిర్మాణ రంగాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందుపుచ్చుకునేందుకు ప్రతిభావంతులైన బృందాలను తయారు చేయడమే ఈ ఒప్పందం లక్ష్యం. ఒప్పందం ప్రకారం ఈ ఏడాది ఏప్రిల్ నుంచి మార్చి, 2027వరకు ప్రభుత్వ ఐటిఐలు, పాలిటెక్నిక్ కళాశాలలు, శిక్షణా కేంద్రాల్లో 20 అధునాతన ట్రెనింగ్ ల్యాబ్‌లను ఏర్పాటుచేస్తారు. ఈ ల్యాబ్‌లు అత్యాధునిక విద్యుత్, సౌరశక్తి వ్యవస్థలు, పారిశ్రామిక ఆటోమేషన్ పరికరాలను కలిగి ఉంటాయి. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ప్రపంచస్థాయి ప్రమాణాలతో 9వేల మంది యువతకు శిక్షణ ఇస్తారు. శిక్షణా పరికరాలు, వినియోగ వస్తువులు, డిజిటల్ సామగ్రి కోసం ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ఫౌండేషన్ సుమారు రూ. 5కోట్లు ఖర్చుచేస్తుంది. శిక్షణ పొందిన అభ్యర్థులకు ప్లేస్‌మెంట్ మద్దతు కూడా ఫౌండేషన్ అందిస్తుంది.
మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి మేరకు రూ.15 కోట్ల అంచనాతో మంగళగిరిలో ష్నైడర్ ఎలక్ట్రిక్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు కు కంపెనీ అంగీకారం తెలిపింది. అనంతపురంలో ష్నైడర్ ఎలక్ట్రిక్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుచేయనున్నారు, అల్లూరి సీతారామ రాజు జిల్లాలో ష్నైడర్ ఎలక్ట్రిక్ మోడ్రన్ పవర్ ఆప్టిమైజేషన్ పైలెట్ ప్రాజెక్టు నిర్వహించనున్నారు. స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మౌలిక సదుపాయాలను కల్పించి విద్యార్థులను శిక్షణ కార్యక్రమాలపై చైతన్యవంతం చేస్తుంది. శిక్షణ కార్యక్రమాల కోసం 4 న్యాక్ సెంటర్లు (అమరావతి, కుప్పం, డిజిటల్ కమ్యూనిటీ భవన్‌శిలీ లంక, చిత్తూరు), 9ప్రభుత్వ ఐటిఐలు (అరకు, రాజమండ్రి (బాలికలు), నర్సీపట్నం,నూజివీడు, ఒంగోలు (బాలుర), ఎ.ఎస్. పేట, కార్వేటినగరం (బాలికలు), కడప (మైనారిటీలు),శ్రీశైలం), 7ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు (శ్రీకాకుళం, గుంటూరు, >>2

## నేడు ఎపి ఇసెట్ పరీక్ష

### ఒక్క నిముషం ఆలస్యమైనా అనుమతి లేదు

**అనంతపురం సిటీ, మే 5 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో జెఎన్‌టియుఎ నిర్వహిస్తున్న ఎపిఇసెట్-2025 పరీక్ష మంగళవారం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు జెఎన్‌టియుఎ విసి, ఎపిఇ సెట్ చైర్మన్ సుదర్శన్‌రావు పేర్కొన్నారు. జెఎన్‌టియుఎ సమావేశ మందిరంలో సోమవారం జెఎన్‌టియుఎ విసి సుదర్శన్‌రావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య, పిఆర్‌ఒ ఓం ప్రకాష్‌తో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విసి సుదర్శన్ రావు మాట్లాడుతూ.. ఎపిఇ సెట్ 2025 పరీక్షల నిర్వహణకు 110 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, ఇందులో ఒకటి హైదరాబాద్‌లో ఏర్పాటు చేశామన్నారు. పరీక్షకు హాజరయ్యే ప్రతి విద్యార్థి తప్పనిసరిగా నిబంధనలను పాటించాలన్నారు. ప్రధానంగా ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించబడదని గుర్తుంచుకోవాలన్నారు. రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 9 :00 నుంచి మధ్యాహ్నం 12:00 వరకు ఒక సెషన్, >>2

## నేడు, రేపు కోస్తా జిల్లాల్లో వానలు

**విజయవాడ,మే5,ప్రభాతవార్తప్రతినిధి:** పశ్చిమ బెంగాల్ నుండి ఒడిశా తీరం మీదుగా ఉత్తర కోస్తా(ఏపీ)వరకు ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో కోస్తా జిల్లాల్లో కొన్ని చోట్ల సోమవారం అక్కడక్కడ వానలు పడ్డాయి. మంగు(ముసురు) వాతావరణం పలుప్రాంతాల్లో ఉన్నాయి.దాంతో నిన్నటి భారీ వానకు పంటలు దెబ్బతిన్న రైతులు ఆందోళనకు గురయ్యారు. అయితే వానలు పడకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.అయితే మంగళ,బుధవారాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, కాకినాడ, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో భారీ వర్షాలు,మిగిలిన చోట తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తోంది. గంటకు 50 నుండి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీయవచ్చని తెలిపింది.

## కౌలు రైతులకూ 'అన్నదాత సుఖీభవ'

### స్పష్టం చేసిన వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ,మే5,ప్రభాతవార్తప్రతినిధి:** సొంత భూమి ఉన్న రైతులే కాదు, కౌలు రైతులకూ అన్నదాత సుఖీభవ పథకం కింద సాయం చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని వ్యవసాయ శాఖ మంత్రి కె అచ్చెన్నాయుడు స్పష్టం చేసారు. ఒక్కో రైతు కుటుంబానికి 3 విడతల్లో రూ.20 వేల చొప్పున అందజేయ నున్నట్లు వివరించారు.ఇందుకు సంబంధించి కీలకంశాలను కచ్చితంగా పాటించాలన్నారు. వాటన్నింటిని ఆయన వ్యవసాయశాఖ ద్వారా విడుదల చేసిన సమాచార పత్రంలో వివరించారు.. పీఎం కిసాన్ కింద ఇచ్చే రూ.6 వేలతో కలిపి ఈ మొత్తాన్ని జమ చేయనుంది. అటవీ భూములపై హక్కు కలిగిన వారినీ అర్హులుగా గుర్తించనుంది. వ్యవసాయ ఉద్యాన పట్టు సహాయకులతోపాటు తహసీల్దారు మండల వ్యవసాయాధికారి తమ పరిధిలోని రైతుల వివరాలను పరిశీలించి ధృవీకరించి అర్హుల జాబితాలను ఈ నెల 20 లోగా అన్నదాత సుఖీభవ వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని సూచించింది. పథకం అమలుకు సంబంధించి వ్యవసాయ శాఖ తాజాగా మార్గదర్శకాలు విడుదల చేసింది. భర్త భార్య పిల్లలతో కూడిన కుటుంబం యూనిట్‌గా పథకం అమలు చేయనుంది. పిల్లలకు వివాహమైతే వారిని ప్రత్యేక యూనిట్‌గా పరిగణించి సాయం అందిస్తారు. వ్యవసాయ, ఉద్యాన, పట్టుకు సంబంధించిన పంటల సాగుదారులకూ >>2

## రేపు రాష్ట్రాల్లో 'మాక్ డ్రిల్స్'



### భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో కేంద్ర హోంశాఖ కీలక ఆదేశాలు

### యుద్ధ సన్నద్ధతకు సంకేతాలు!

**న్యూఢిల్లీ:** పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత పాకిస్తాన్‌తో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో మే 7న మాక్ డ్రిల్‌లు నిర్వహించాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాలను కోరింది. ఈ డ్రిల్ సమయంలో తీసుకోవలసిన చర్యలలో వైమానిక దాడుల హెచ్చరిక సైరన్‌లను అమలు చేయడం, శత్రు దాడి జరిగినప్పుడు తమను తాము రక్షించుకోవడానికి పౌర రక్షణ అంశాలపై పౌరులకు శిక్షణ ఇవ్వడం వంటివి ఉన్నాయి. క్రాష్ బ్లాక్‌అవుట్ చర్యలు, కీలకమైన ప్లాంట్లు మరియు సంస్థాపనలను ముందస్తుగా మభ్యపెట్టడం మరియు తరలింపు ప్రణాళికలను నవీకరించడం మరియు వాటి రిహార్సల్ వంటి ఇతర చర్యలు ఉన్నాయి. ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది పౌరులు, ఎక్కువగా పర్యాటకులు మరణించడంతో, భారతదేశం ప్రతిఘటనల కోసం తన ఎంపికలను పరిశీలిస్తున్నందున, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉన్నత స్థాయి రక్షణ అధికారులతో సహా ఉన్నత స్థాయి సమావేశాలను నిర్వహిస్తున్నారు. ఇందులోభాగంగా హోంశాఖ అన్ని రాష్ట్రాల్లో మాక్‌డ్రిల్స్ నిర్వహించాలని ఆదేశించింది. ఈనెల 7వ తేదీ ఈ డ్రిల్ >>2

## లిక్కర్ కేసు: ముగ్గురు నిందితులకు చుక్కెదురు

**విజయవాడ,మూ5,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి లిక్కర్ కేసులో ముగ్గురు నిందితులకు సుప్రీంలో ఎదురు దెబ్బతగిలింది. వారికి ముందస్తు బెయిల్ ఇవ్వడానికి సుప్రీం కోర్టు అంగీకరించలేదు. ఈ కేసులో నిందితులుగా అభియోగాలు ఎదుర్కొంటున్న కృష్ణమోహనరెడ్డి, ధనుంజయ రెడ్డి, బాలాజీ గోవిందప్పకు మధ్యంతర ఉపశమనానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. తమకు ఈకేసులో సంబంధంలేకున్నా ఇరికించారని వీరు అత్యున్నత న్యాయస్థానంలో తమ న్యాయవాదుల ద్వారా వాదించారు. కేసుపై హైకోర్టులో 7వ తేదీన విచారణ ఉన్నందున జోక్యం చేసుకోవడానికి సుప్రీం కోర్టునిరాకరించింది. ఈ కేసుతదుపరి విచారణ 8వ తేదీకి సుప్రీం కోర్టు వాయిదా వేసింది.అదే రోజు మిథున్‌రెడ్డి బెయిలుపైన విచారణ చేస్తామని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది.

## సంతృప్తి పెంచే పథకాలు అమలు

### యేడాదిలో 5 లక్షల ఉద్యోగాలు కల్పించే ప్రాజెక్టు: మంత్రి పార్థసారథి



**సచివాలయం,మే 5,ప్రభాతవార్త :** ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా ప్రభుత్వపథకాల అమలు తీరును మెరుగు పరిచేందుకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల,గృహ నిర్మాణ శాఖమంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రజలు సంతృప్తి,ప్రభుత్వ సేవలను ఎంత మెరుగ్గా అందించబడుతున్నాయి అనే ఆలోచనలతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఆర్టీజిఎస్,ప్రభుత్వ కార్యక్రమాల అమలు తీరుపై ముఖ్యమంత్రి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు.అధికారులు ప్రజలను ఏ విధంగా అయిన ఇబ్బందులకు గురిచేస్తున్నారాఅనే పలు అంశాలపై ఐవిఆర్ఎస్, ఇతర మార్గాల ద్వారా కొన్ని వేలమంది లబ్దిదారులను ఇంటర్వ్యూ చేసి నివేదికలను సేకరించడం జరుగుతుందన్నారు.గత కొన్ని మాసాలుగా సేకరించిన నివేదికలను పరిశీలిస్తే ప్రజల సంతృప్తి స్థాయి క్రమేణా పెరుగుతూ వస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాజకీయ దృక్కోణంలో కొంతమంది లబ్దిదారుల ప్రవర్తన ఏ విధంగా ఉన్నా సరే,వారిని శాంతపరుస్తూ వారి సంతృప్తి స్థాయిని కూడా మెరుగుపర్చాల్సిన బాద్యత అధికారులపై ఉందని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.

**ప్రాజెక్టు 5.00లక్షలు**

దేశంలో ఎక్కడా లేని విధంగా ఐదేళ్ళలో 20లక్షల ఉద్యోగాలను సృష్టించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని,ఆ >>2


## పిల్లల పుస్తకాల మోత బరువు తగ్గింపు!

### ఈ విద్యాసంవత్సరం నుంచే అమలు

**విజయవాడ.మే5,ప్రభాతవార్తప్రతినిధి:** రానున్న విద్యా సంవత్సరానికి సంబంధించి రూపు మారిన కొత్త పాఠ్యపుస్తకాలు మండల విద్యా వనరుల కేంద్రాలకు చేరాయి. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత చిన్నారుల పుస్తకాల సంచి (బ్యాగ్) బరువును తగ్గిస్తామని యువగళం పాదయాత్ర సందర్భంగావిద్యాశాఖమంత్రి లోకేశ్‌హామీ ఇచ్చారు. అన్నట్లు అధికారంలోకి రాగానే ఆ దిశలో లోకేష్ చర్యలు తీసుకున్నారు.వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు పుస్తకాల బరువును తగ్గించేందుకు పాఠశాల విద్యాశాఖ ప్రణాళిక రూపొందించింది. సెమిస్టర్ల వారీగా అన్ని పుస్తకాలను కలిపి ఒకే పాఠ్యపుస్తకంగా తీసుకురావాలని నిర్ణయించింది. అందులో >>2

6-5pg2exHMNWJQE.qxd:6-5pg2exHMNWJQE.qxd 1/1/02 6:46 AM Page 1





జపాన్ రక్షణ మంత్రి జనరల్ నకటని సోమవారం న్యూఢిల్లీలో రక్షన మంత్రి రాజ్‌నాథ్‌తో భేటీ దృశ్యం

# పథకాలు అమలు

>>లక్ష్య సాధనలో భాగంగా ఏడాది కాలంలో 5లక్షల ఉద్యోగాలను సృష్టించాలనే లక్ష్యంతో ప్రాజెక్టు 5.00 లక్షల వినూత్నమైన కార్యాచరణను ప్రభుత్వం రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు.
రాష్ట్రంలోని గ్రాడ్యుయేట్స్ అందరికి ఒక స్కిల్ టెస్టు పెట్టి వారి స్కిల్స్‌ను అంచనా వేసి,అందుకు తగ్గట్టుగా వారికి రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో పరిశ్రమల్లో ఉద్యోగ,ఉపాధి అవకాశాలను కలి ్పంచే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. అయితే సైన్స్,ఇతర విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణ అందజేయాల్సిన అవసరాన్ని గుర్తించినట్లు మంత్రి తెలిపారు. ఇందుకై రియల్ టైమ్ ఎక్స్‌ట్రాక్షన్ ఆఫ్ జాబ్ డాటా యూజింగ్ యాప్స్‌ను రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు.

**రియల్ టైమ్ గవర్నెన్స్ ధరఖాస్తులు సకాలంలో పరిష్కారం...**

రియల్ టైమ్ గవర్నెన్స్,వాట్సాయాప్ గవర్నెన్స్ అంశాలపై కూడా ముఖ్యమంత్రి సమీక్షించడం జరిగిందని,జనవరి 30నుంచి ఏప్రిల్ 25మధ్యకాలంలో దాదాపు 73.1లక్షల ధరఖాస్తులు అందాయని,వాటిలో 36.38లక్షల దరఖాస్తులను విజయవంతంగా పరిష్కరించడం జరిగిందని మంత్రి తెలిపారు.వారానికి దాదాపు 7లక్షల దరఖాస్తులు వస్తున్నాయని,వాటిలో 50శాతం వరకు విజయవంతంగా పరిష్కరించడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

**రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలి**

ప్రభుత్వం ధాన్యం కొనుగోలుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రైతులు ఎవరూ ఆందోళన చేందాల్సిన పనిలేదని,రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీచేసినట్లు మంత్రి తెలిపారు.అన్నిజిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి విడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఆదివారం కురిసిన వర్షం వల్ల ఏమైనా పంట,ఆస్తి,ప్రాణ నష్టాలు జరిగినట్లయితే మంగళవారానికల్లా సంబంధిత నివేదికను ప్రభుత్వానికి పంపాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు.విపత్తుల నిర్వహణ నియమ నిబంధనల మేరకు మానవ,పశు నష్టాలకు సంబందించి నష్టపరిహారాన్ని వెంటనే అందజేయాలని విపత్తుల నిర్వహణ సంస్థను ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు.

# నేడు ఎపి ఇసెట్ పరీక్ష

>> మధ్యాహ్నం 2:00 నుంచి సాయంత్రం 5:00 వరకు రెండో సెషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అరగంట ముందుగానే పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులు చేరుకోవాలన్నారు. అదే విధంగా ప్రతి అభ్యర్థి డౌన్‌లోడ్ చేసిన దరఖాస్తు ఫారం, బ్లూలేదా బ్లాక్ పాయింట్ పెన్ను, ఐడెంటీ కార్డును తీసుకెళ్లాలని ఇందులో ఏ ఒక్కటి లేకుండా పరీక్ష కేంద్రంలోకి అనుమతించరన్నారు. అదే విధంగా ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకెళ్లరాదని సూచించారు. నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆయన స్పష్టం చేశారు. పరీక్ష పూర్తి అయ్యే వరకు ఎట్టిపరిస్థితుల్లోనూ అభ్యర్థులను బయటకు పంపడం ఉండదని గుర్తించాలన్నారు.

# అధికారుల సస్పెన్షన్

>> శాఖ కార్యదర్శి సురేశ్ కుమార్ సిఎం చంద్రబాబుకు ప్రాథమిక నివేదిక అందించారు. ఏప్రిల్ 30 తేదీన చందనోత్సవం రోజు భారీ వర్షానికి సింహాచలంలో గోడకూలిన దుర్ఘటనలో ఏడుగురు భక్తులు మృతి చెందారు.తాత్కాలికంగా నిర్మించిన గోడకు పునాది కూడా లేదని కమిషన్ ప్రాథమిక నివేదికలో పేర్కొంది. భారీ వర్షం కారణంగా పెద్ద ఎత్తున నీరు, బురద చేరి బరువు కారణంగా గోడ కూలినట్టు కమిషన్ అభిప్రాయపడింది. గోడ దిగువకు నీరు వెళ్లేందుకు లీప్ హోల్స్ కూడా లేవని నివేదికలో వెల్లడించారు.

# రేపు రాష్ట్రాల్లో 'మాక్ డ్రిల్స్'

>> నిర్వహించాలని సూచించింది. 1971 యుద్ధసమయంలోనే ఇలాంటి మాక్‌డ్రిల్ నిర్వహించింది. వైమానిక దాడుల హెచ్చరిక సైరన్లు, పౌరులు, విద్యార్థులకు స్వీయరక్షణలో శిక్షణ ఇవ్వడం, క్రాష్ బ్లాక్‌ఔట్ కార్యాచరణ, యుద్ధ సన్నద్ధత చర్యల్లో ముందుగానే ఆప్రాంతాలనుంచి పౌరులను ఖాళీచేయించడం వంటి రిహార్సల్స్ నిర్వహించాలని సూచించింది. ఇప్పటికే పాకిస్థాన్ సరిహద్దుల్లో కాల్పుల విరమణను ఉల్లంఘించిందని, సరిహద్దుల్లోని భారత్ చెక్‌పోస్టులపై కాల్పులుజరుపుతున్నదని అధికారులు గుర్తించారు. అయితే అందుకు ధీటుగా భారత బలగాలు కూడా స్పందించినట్లు తేలింది. గడచిన 11 రోజులుగా ఇలా కాల్పులకు తెగబడుతోంది. పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్‌ప్రాంతంలో రాత్రివేళల్లో పూర్తిగా లైట్లను కూడా ఆర్పివేసారు. పంజాబ్ రాష్ట్ర విద్యుత్‌కార్పొరేషన్‌కు విన్యాసాల సమయాల్లో కరెంట్ కట్‌చేయాలని లేఖలురాసారు.ప్రధానిమోడీ ఇప్పటికే త్రివిధ దళాధిపతులతోసమావేశం నిర్వహించారు. హోం, రక్షణశాఖ మంత్రులతో భేటీ అయ్యారు. ఎన్ఎస్ఎ అజితధోబాల్‌తో కూడా చర్చలుజరిపారు. తాజాగా రక్షణశాఖ కార్యదర్శి రాజేష్‌కుమార్‌సింగ్‌తోకూడా సమావేశం కావడం యుద్ధసన్నద్ధతను సూచిస్తోంది. 1960లో జరిగిన సింధుజలాల ఒప్పందం ను తాత్కాలికంగా రద్దుచేసి జలాలను నిలిపివేసిన భారత్ 1965, 1971 యుద్ధసమయాల్లోను, 1999 కార్గిల్ వివాదంలోకూడా జలాలను నిలిపివేయలేదు. ఈసారి కఠిన కార్యాచరణ అమలుచేస్తోంది. 2003లో జరిగిన సిమ్లా ఒప్పందాన్ని కూడా పాకిస్థాన్ ఉల్లంఘిస్తోంది. కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంగించింది. వాస్తవాధీన రేఖవెంబడి ఇరుదేశాలు కూడా కాల్పుల విరమణ పాటించాలని నాటి ఒప్పందంలో సారాంశం.

# వర్క్‌ఫ్రం హోం ఉద్యోగాల కల్పన వేగవంతం చేయాలి: సిఎం చంద్రబాబు

**విజయవాడ,మే5,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు తమ పనుల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితులు ఉండకూడదని, ప్రభుత్వ సేవలన్నీ పౌరులకు మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఆన్‌లైన్‌లో పొందేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో సోమవారం రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ కార్యకలాపాలపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారానే ప్రజలు ప్రభుత్వం నుంచి అన్ని సేవలు పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ గురించి ప్రజల్లో అవగాహన పెంచేలా విస్తృతంగా దీని గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రభుత్వం అన్ని సేవలు కూడా ప్రజలు ఎలాంటి అవరోధాలు లేకుండా ఆన్‌లైన్‌లో పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ శాఖలన్నీ కూడా ఈ దిశగా తమ కార్యకలాపాలను మెరుగుపరచుకోవాలన్నారు. డేటా లేక్ పనులు వేగవంతం చేయాలని సూచించారు. డ్రోన్‌ల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు కల్పించాలని, ప్రజలు డ్రోన్ సేవలు విరివిగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. డ్రోన్‌ల ద్వారా ఎన్ని యూస్ కేసెస్ అందించగలమనేది ప్రజలకు వివరించి వారు ఆయా సేవలు పొందగలిగే ఏర్పాట్లు చేయాలన్నారు. యూస్ కేసెస్ అందించే సంస్థలు, ప్రభుత్వ విభాగాలతో ఒక వర్క్‌షాపు పెట్టి ప్రభుత్వ శాఖలు, అధికారులకు కూడా దీనిపైన అవగాహన పెరిగేలా చేయాలని సూచించారు. దోమల నివారణకు పురపాలక శాఖ, ప్రజారోగ్య శాఖలు డ్రోన్‌లను ఎక్కువగా వినియోగించాలని సీఎం ఆయా శాఖల అధికారులకు సూచించారు. వర్క్‌ఫ్రం హోం కార్యక్రమం కూడా వేగవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. దీన్ని నిరంతరం ప్రమోట్ చేస్తూ ఒక ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలన్నారు. రాబోయే మూడు సంవత్సరంలో ఎన్ని ఉద్యోగాలు అందుబాటులోకి రాగలవు, ఎంతమందికి ఉద్యోగాలు కల్పించగలం, వారికి ఎలాంటి నైపుణ్యాలు అవసరమనేదానిపై సమగ్ర కసరత్తు చేయాలన్నారు. అవసరమైతే ఒక కన్సల్టెన్సీ కూడా నియమించుకోవాలని సూచించారు. వర్క్‌ఫ్రం హోం చేయడానికి అందుబాటులో ఉన్న మానవ వనరులకు నైపుణ శిక్షణ ఇప్పించాలని సూచించారు. ఆర్టీజీ కార్యదర్శి భాస్కర్ కాటంనేని మాట్లాడుతూ డేటా లేక్ పనులు దాదాపుగా పూర్తయ్యాయని తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రస్తుతం 273 రకాల సేవలు అందిస్తున్నామని, జూన్ 12వ తేదీలోపు 370 నుంచి 380 సేవలను అందిస్తామని చెప్పారు. ఆర్టీజీఎస్‌లో అవేర్ హబ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వాతావరణ మార్పులను అధ్యయనం చేసి సేవలు అందజేస్తామని తెలిపారు.

# పిల్లల పుస్తకాల మోత బరువు తగ్గింపు!

>> భాగంగా ఒకటి, రెండు తరగతులకు సంబంధించి మొదటి సెమిస్టర్‌లో అన్ని సబ్జెక్టులను కలిపి కేవలం ఒకే పాఠ్యపుస్తకంగా తీసుకురానున్నారు. దీనికి అదనంగా మరో వర్క్‌బుక్ సైతం ఉంటుంది. ఇక రెండో సెమిస్టర్‌లోనూ అన్ని సబ్జెక్టులకు కలిపి ఒక పాఠ్యపుస్తకంగా ఇస్తారు. అలాగే వర్క్‌బుక్ ఉంటుంది. దీనిపై ఉపాధ్యాయ సంఘాల నాయకులతో నిర్వహించిన చర్చల్లో పాఠశాల విద్యాశాఖ అధికారులు వచ్చే సంవత్సరం నుంచి అమలు చేయనున్న పలు అంశాలను వివరించారు. 3-5 తరగతులకు మొదటి సెమిస్టర్‌లో భాష సబ్జెక్టులు అన్నీ కలిపి ఒక పుస్తకం, వర్క్‌బుక్, ఇతర సబ్జెక్టులన్నీ కలిపి మరో పుస్తకం, వర్క్‌బుక్ ఇస్తారు. 9, 10 తరగతుల్లో ప్రస్తుతం ఉన్న హిందీ పాఠ్యపుస్తకాన్ని తొలగించి, రాష్ట్ర విద్య పరిశోధన, శిక్షణ మండలి రూపొందించిన పాత పుస్తకాన్ని తీసుకొస్తారు. అందుకు అనుగుణంగా 1,2 వ తరగతులకు సంబంధించి తెలుగు, ఆంగ్లం, గణితం సబ్జెక్టులను కలిపి ఒకే పాఠ్య పుస్తకంలో, అదే విధంగా దానికి సంబంధించిన వర్క్ బుక్‌లను కలిపి మరొక దానిలో నూతనంగా ముద్రించారు. అంటే ఇక మీదట విద్యార్థులకు రెండు పుస్తకాలు మాత్రమే తమ సంచిలో తీసుకెళ్లాల్సి ఉంటుంది.



సోమవారం పోలవరం ప్రాజెక్టు వద్ద పరిశీలిస్తున్న అంతర్జాతీయ నిపుణుల బృందం

# పోలవరం ప్రాజెక్ట్‌ను సందర్శించిన అంతర్జాతీయ నిపుణుల బృందం

**విజయవాడ,మే 5,ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం ప్రాజెక్ట్‌ను అంతర్జాతీయ నిపుణుల బృందం సందర్శించింది. ఇక్కడ జరుగుతున్న వివిధ నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఈ బృందం తగు సూచనలు సలహాలను జలవనరుల శాఖ అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులకు ఇవ్వనుంది. అంతర్జాతీయ నిపుణులు రిచర్డ్ డొన్నెల్లి,సీన్ హించ్ బెర్డర్,జియాన్ఫ్రాన్కో డి సికో, డేవిడ్ బి పాల్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలించారు. వీరితో పాటు పిపిఎ సభ్య కార్యదర్శి ఎం.రఘురాం,కేంద్ర జల సంఘం అధికారులు,సరబ్జిత్ సింగ్ భక్షి,రాకేష్,అశ్వనీకుమార్ వర్మ,గౌరవ్‌తివారీ,హేమంత్ గౌతం,సిఎస్ఎంఆర్ఎస్ అధికారులు మనీష్ గుప్తా, లలిత్‌కుమార్ సోలంకి పనులు జరుగుతున్న తీరుపై సమీక్షించారు. ప్రాజెక్ట్ సిఇ కె.నర్సింహామూర్తి,ఎంఈఐఎల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సతీష్‌బాబు పనుల పురోగతిని వారికి వివరించారు. నిపుణుల బృందం సభ్యులు డయాఫ్రం వాల్ పనులు,ఎగువ కాఫర్ డ్యాం పటిష్టతపై ఆరా తీశారు.
కృష్ణా నది యాజమాన్య బోర్డుకు ఎపి ప్రభుత్వం లేఖ రాసింది. ఇవాళ్టి త్రిసభ్య కమిటీ సమావేశానికి హాజరు కాలేమని అందులో పేర్కొంది. పోలవరం ప్రాజెక్ట్ పరిశీలనకు నిపుణులు వస్తున్నారని అందులో వివరించింది. ఈ నెల 10 తర్వాత త్రిసభ్య కమిటీ భేటీ ఏర్పాటు చేయాలని ఎపి ఇఎన్‌సి కోరారు. ఇకపై కృష్ణా బోర్డు సమావేశాలు విజయవాడలోనే నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

# భారత్, బంగ్లా మత్స్యకారులు పరస్పరం సహాకరించుకోవాలి

## - డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,మే5,ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఇటీవల జరిగిన ఐదు వేర్వేరు సంఘటనలలో తమిళనాడుకు చెందిన 24 మంది భారతీయ మత్స్యకారులకు సంబంధించిన సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని జనసేన అధినేత , డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా పోస్టుచేశారు. నాగపట్నం జిల్లాకు చెందిన ఈ మత్స్యకారులు సముద్రంలో జరిగిన ఘర్షణల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, గాయపడ్డారని తెలుసుకోవడం బాధాకరం, భారతదేశం. శ్రీలంక మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న స్నేహపూర్వక సంబంధాల దృష్ట్యా, పునరావృతమయ్యే ఈ సంఘటనలను గమనించి, ఈ పునరావృత పరిస్థితులను స్నేహపూర్వకంగా పరిష్కరించాలని విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరుతున్నాను అని పోస్టు చేశారు. భారతదేశం, శ్రీలంక ప్రభుత్వాలు పరస్పర సహాకార స్ఫూర్తితో ఈ సమస్యలను పరిష్కరించడానికి నిర్మాణాత్మక చర్చలు చేయడం అత్యవసరమని భావిస్తున్నట్లు డిప్యూటీ సిఎం అన్నారు. ఇరువైపులా మత్స్యకారుల భద్రత, గౌరవాన్ని నిలబెట్టడానికి నిరంతర ప్రయత్నాలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఈ అంశాన్ని ప్రధాని నరేంద్రమోడీ,కేంద్రమంత్రి అమిత్‌షా దృష్టికి తీసుకుని వెళ్తామన్నారు.తమిళనాడు సిఎం స్టాలిన్ ఈ అంశంపై ఇప్పటికే పరిష్కార దిశలో వ్యవహరిస్తున్నారనే విశ్వసిస్తున్నామన్నారు.

# 8న విశాఖలో తలసేమియా రన్

## పాల్గొననున్న ముఖ్యమంత్రి సతీమణి భువనేశ్వరి



**విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తలసేమియా రన్ 2025ఎ మూవ్‌మెంట్ ఫర్ అవేర్‌నెస్ అండ్ యాక్షన్ కోసం వైజాగ్ సిద్ధమోతోంది. 2025జెనెటిక్ బ్లడ్ డిజార్డర్ అయిన తలసేమియా గురించి అవగాహన పెంచడానికి ఎన్టీఆర్ ట్రస్ట్ 'తలసేమియా రన్‌వైజాగ్' ఒక శక్తివంతమైన కమ్యూనిటీ ఈవెంట్‌ను గర్వంగా ప్రకటిస్తుండగా, డెస్టినీ నగరం లక్ష్యంతో నడిచే రన్నర్ల సముద్రాన్ని చూసేందుకు సిద్ధంగా ఉంది. మే 8న సాయంత్రం 6:00 గంటలకు శక్తివంతమైన ఆర్.కె.బీచ్‌లో రన్ జరుగుతుంది. ఎన్టీఆర్ ట్రస్టీ ముఖ్యమంత్రి సతీమణి, నారా భువనేశ్వరి స్వయంగా ఈ ఈవెంట్‌లో పాల్గొంటుండడం విశేషం. అన్ని వయసుల వారికి ఈవెంట్‌లో అవకాశం తెరిచి ఉంటుంది. పాల్గొనేవారు వారి ఫిట్‌నెస్ స్థాయిల ఆధారంగా పేర్లు నమోదు చేసుకోవచ్చు. ఈ సంవత్సరం తలసేమియా ఈవెంట్ ప్రపంచ సందేశాన్ని స్వీకరించింది. సంఘాలను ఏకం చేయడం, రోగులకు ప్రాధాన్యత ఇవ్వడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. కలిసి అవగాహన కల్పించడం, రోగులకు మద్దతు ఇవ్వడం మరియు స్వచ్ఛంద రక్తదానాలను ప్రోత్సహించడం ద్వారా నిజమైన ప్రభావాన్ని సృష్టించాలన్నదే లక్ష్యం. రిజిస్ట్రేషన్‌లు ఇప్పుడు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూడాట్ తలసేమియారన్ డాట్ కామ్ లో చేసుకోవచ్చు. లేదా నగరం అంతటా అధికారిక పోస్టర్‌లు మరియు ప్రమోషన్‌లలో అందుబాటులో ఉన్న క్యూఆర్ కోడ్ అందుబాటులో ఉన్నాయి. ప్రతి రోగికి, ప్రతి కుటుంబానికి మరియు ఆరోగ్యకరమైన రేపటి కోసం మనం ఏకం చేద్దాం... పరిగెడదాం... మార్పు తెద్దాం. లక్ష్యం తో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ అధికారులు చెబుతున్నారు. ఇతర వివరాలకు +919652974235/ 9100433499 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

# 'అన్నదాత సుఖీభవ'

>> పథకం వర్తిస్తుంది. ఆర్థికంగా ఉన్నత స్థానాల్లో ఉన్నవారికి పథకం వర్తించదు. తాజా, మాజీ లోక్‌సభ్, రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్యేలు, మంత్రులు శాసనమండలి సభ్యులు, మేయర్లు, జడ్పీ ఛైర్ పర్సన్లు తదితర రాజ్యాంగబద్ధ పదవులు నిర్వహించిన/నిర్వహించే వారు అర్హులు కాదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ మంత్రిత్వశాఖలు, కార్యాలయాలు, శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలు స్థానిక సంస్థల్లో శాశ్వత ప్రాతిపదికన పనిచేసేవారికి పథకం వర్తించదు. నెలకు రూ.10 వేలు, ఆపైన పెన్షన్ తీసుకునే వారూ అర్హులు కాదు. మల్టిటాస్కింగ్ స్టాఫ్, క్లాస్-4 గ్రూప్ డి ఉద్యోగులకు మినహాయింపు ఇచ్చారు. వైద్యులు, ఇంజినీర్లు న్యాయవాదులు ఛార్టర్డ్ అకౌంటెంట్లు ఆర్కిటెక్టులు, నమోదైన ఇతర వృత్తి నిపుణులూ అర్హులు కాదు. గత సంవత్సరంలో పన్ను చెల్లించిన వారూ పథక ప్రయోజనాలు అందుకోలేరు. వ్యవసాయ భూముల్ని వ్యవసాయేతర భూములుగా మార్చినా పథకం వర్తించదు. పిఎం కిసాన్‌నూ సంతృప్తికర స్థాయిలో అమలు చేసేందుకు వీలుగా జాబితాలను నవీకరించాలని కేంద్రం ఆదేశించింది. మే ఆఖరులోగా ఈ జాబితాలనూ సిద్ధం చేయనున్నారు. చనిపోయిన వారిపేర్ల తొలగింపు, భూ రికార్డులకు అనుగుణంగా లబ్దిదారుల నమోదు రైతుల ఐడీ నంబర్లు, పెండింగ్‌లో ఉన్న ఆధార్, ఈకేవైసీ వివరాలు సరిదిద్దాలి. గిరిజనశాఖతో సమన్వయంచేసుకుంటూ అటవీహక్కులచట్టం, ఆదివాసీ గిరిజనులకు సంబంధించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించింది.

**ప్రతి పంటకు మద్దతు ధర కల్పిస్తాం**

రాష్ట్రంలోని ప్రతి పంటకు మద్దతు ధర కల్పిస్తున్నామని వ్యవసాయశాఖ మంత్రి కె అచ్చెన్నాయుడు వెల్లడించారు. గత ప్రభుత్వ పాలనలో పండించిన పంటలకు మద్దతు ధర కల్పించకుండా రైతుల నుంచి కమీషన్లు తీసుకున్న నీచ చరిత్ర వైకాంగ్రెస్ పార్టీ నేతలది అని ఒక ప్రకటనలో విమర్శించారు. ఆరుగాలం శ్రమించి రైతు పండించిన ధాన్యాన్ని అమ్ముకోవాలన్నా వైఎస్సార్సీ నేతలకు జె ట్యాక్స్ కట్టాల్సిన పరిస్థితి గతంలో ఉందని ఆరోపించారు. నేడు పంటలను నేరుగా అమ్ముకోవడంతోపాటు 24గంటల్లోపు చెల్లింపులు చేస్తూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మార్కెట్‌లో ధర తక్కువ ఉన్న పంటలకు మార్క్‌ఫెడ్, ఇతర శాఖలద్వారాకొనుగోలు చేస్తూ రైతులను ఆదుకుంటున్నామన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా రైతుల పక్షపాతంగా వ్యవహరిస్తోందన్నారు. అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకుంటామన్నారు.ఏ ఒక్క రైతుకు నష్టం జరుగనివ్వమన్నారు.

# రైతులను ఆదుకుంటాం

>> రులు సిఎంకు వివరించారు. ప్రధానంగా పశ్చిమ గోదావరి, నంద్యాల, కాకినాడ, సత్యసాయి జిల్లాల్లో ఈ పంటలకు నష్టం వాటిల్లిందని అన్నారు. అత్యధికంగా పశ్చిమ గోదావరి జిల్లాలోని 15 మండలాల్లో 1,033 హెక్టార్లలో వరిపంట దెబ్బతిందని వివరించారు. నంద్యాల జిల్లాలో 641 హెక్టార్లలో, కాకినాడ జిల్లాలో 530 హెక్టార్లలో, సత్యసాయి జిల్లాలో 20 హెక్టార్లలో వరిపంట దెబ్బతిందని అధికారులు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 138 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. కృష్ణా, ఏలూరు, కాకినాడ, ఎన్టీఆర్, తిరుపతి, నంద్యాల, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఉద్యానవన పంటలకు నష్టం కలిగిందని అధికారులు వివరించారు.రబీలో 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని పౌరసరఫరాల శాఖ ప్రత్యేక కార్యదర్శి సౌరబ్ గౌర్ సిఎంకు వివరించారు. ఇప్పటికే 13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ..రైతుల వద్దనున్న ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఏ ఒక్క రైతు నుంచి కూడా తమవద్ద ధాన్యం కొనలేదనే మాట ఉత్పన్నం కాకూడదని అన్నారు.

**అధికారులు మానవీయ కోణంతో పనిచేయాలి**

విపత్తుల సమయంలో ప్రభుత్వ అధికారులు యంత్రాంగం మానవీయ కోణంలో పనిచేయాలన్నారు. విపత్తులు వచ్చినప్పుడు కేవలం సహాయక చర్యలు చేపట్టడమే కాకుండా ఎలాంటి నష్టం వాటిల్లకుండా ముందుస్తుగా యంత్రాంగం సన్నద్ధమవ్వాలన్నారు. గతంలో హుద్‌హుద్ తుఫాను సమయంలో ప్రాణనష్టం కలగకుండా సమర్థవంతంగా పనిచేసిన తీరును ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేశారు. విపత్తుల సమయంలో ఇలాంటి ముందస్తు సన్నద్ధత ఎంతో అవసరమన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఆర్టీజీఎస్‌లోని అవేర్ విభాగం నుంచి విపత్తు నిర్వహణ సంస్థ నుంచి ఎప్పటికప్పుడు వాతావరణం గురించి ముందస్తు హెచ్చరికలు జారీ చేస్తుంటామన్నారు. జిల్లా కలెక్టర్లందరూ దీనికనుగుణంగా ఆయా జిల్లాల్లో ఎట్టి పరిస్థితుల్లో మరణాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం వద్ద మంచి యంత్రాంగం, సాంకేతిక ఉందన్నారు. వీటిని సమర్థంగా వినియోగించుకోవాలన్నారు. సాంకేతికత కూడా వెళ్లలేని ప్రాంతాల్లో మానవ సాయంతో ప్రమాదాలు నివారించి మరణాలు సంభవించకుండా చూడాలన్నారు. యంత్రాంగం ఎంత అప్రమత్తంగా ఉంటే నష్ట నివారణ అంత సమర్థవంతంగా చేయగలమని చెప్పారు. ప్రతి మండలంలోని అధికారులతో కలెక్టర్లు టెలీకాన్ఫరెన్సులు పెట్టుకుని అక్కడ సన్నద్ధత చర్యలను పర్యవేక్షించాలన్నారు.

**విద్యుత్ శాఖ సిబ్బంది, అధికారులకు అభినంద**

అకాల వర్షాలకు ఆయా జిల్లాల్లో దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను తక్షణం పునరుద్ధరించడంలో కృషి చేసిన విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందిని ఈ సందర్భంగా సీఎం అభినందించారు.ఉద్యానవన పంటలు, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నదాతలకు సిఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. వేల ఎకరాల్లో అరటి, బొప్పాయి తోటలు నేలకొరిగాయి. మొక్కజొన్న రైతులు నిండా మునిగారు. భారీ గాలులు వీయడంతో మామిడి పంటకు నష్టం వాటిల్లింది. ఆర బెట్టిన పసుపు పంట వర్షానికి తడిసిపోవడంతో రైతులు ఆవేద వ్యక్తం చేస్తున్నారు. తడిసిన ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్‌లో సిఎం చంద్రబాబు మాట్లాడుతూ ఈ విషయంలో రైతులకు ప్రయోజనం కలిగించే దిశలో చర్యలు ఉండాలన్నారు. అలాగే తడిసిన ధాన్యం కొనుగోళ్లపై నిర్ణయంతీసుకుంటాం. 24శాతం తేమఉన్నా ధాన్యం కొనుగోళ్లుచేసేలా మిల్లర్లకు కచ్చితమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. తడిసిన ధాన్యాన్ని సైతం మిల్లరు ద్వారానే కొనుగోలు చేయించాలన్నారు. ప్రభుత్వ నిర్ణయాలకు అనుగుణంగా రైస్ మిల్లర్లు వ్యవహరించాలి. ప్రభుత్వానికి, రైతాంగానికి మధ్య వారధిలా మారాలి. అంతే తప్ప మబ్బులు పట్టాయని హడావుడి చేసి, ప్రభుత్వం ఇచ్చిన గోతాలు రైతులకు ఇవ్వకుండా ఇబ్బంది పెడితే మాత్రం చూస్తూ ఊరుకోం. రైతులకు అండగా నిలబడితే మీతోపాటు కలిసి నడుస్తాం. ఎటువంటి సమస్య తలెత్తినా క్షేత్రస్థాయిలో పని చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 06-05-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్ల పక్షం
నవమి ఉ.8.40
మఖ మ.3.55
వర్జ్యం రా.12.43-రా.2.29
దు.ఉ.8.15-9.06, 2) ఉ.11.36-మ.12.27
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** ఉద్యోగాలలో కొత్త బాధ్యతలు పెరిగినాయి. సమర్థవంతంగా నిర్వహిస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే.

**వృషభం :** గృహనిర్మాణ ఆలోచనలు నిలకడగా ఉండవు. వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు.

**మిథునం:** కుటుంబంలో వివాదాలు ఏర్పడిన పరిష్కరించుకుంటారు. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**కర్కాటకం:**వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఉద్యోగాలలో స్థానమార్పులు.

**సింహం:** సన్నిహితులను కలిసి ఆనందంగా గడుపుతారు. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**కన్య :** సంతానం విద్యావకాశాలు పొందుతారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**తుల :**వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు.

**వృశ్చికం:** ఉద్యోగాలలో పురోభివృద్ధి సాధిస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా కార్యరూపం దాలుస్తాయి.

**ధనుస్సు:** కుటుంబంలో కొన్ని చికాకులు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. వాహనసౌఖ్యం.

**మకరం:** వృత్తి, వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు. ఉద్యోగాలలో చికాకులు ఎదురైన అధిగమిస్తారు.

**కుంభం:** వ్యవహారాలు సాఫీగా సాగుతాయి. ఆప్తుల సలహాలు స్వీకరిస్తారు. ధన, వస్తు లాభాలు.

**మీనం :** స్థిరాస్తి అభివృద్ధి చెందుతుంది. ఉద్యోగాలలో గందరగోళం తొలగుతుంది. వ్యాపారాలు లభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# భారీగా ఉపాధి కల్పన

>> అనంతపురం, చంద్రగిరి, నంద్యాల, గన్నవరం, ఒంగోలు) ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ యువతలో నైపుణ్య అంతరాన్ని తగ్గించి గ్రీన్, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ ఏర్పాటుకు ఈ ఒప్పందం దోహదపడుతుంది. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఎస్ డీసీ మేనేజింగ్ డైరెక్టర్ దినివీ జి.గణేష్ కుమార్, ఏపీఎస్ ఎస్ డీసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె. దినేష్ కుమార్, ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా కంట్రీ హెడ్ మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ శర్మ, సీనియర్ జనరల్ మేనేజర్ రిచా గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

**ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ 61వ రోజు ప్రజాదర్బార్**

రాష్ట్రవ్యాప్తంగా వివిధ సమస్యలతో బాధపడుతున్న సామాన్య ప్రజానీకానికి మొదటి రోజు నుంచి అండగా నిలుస్తున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నేడు ఉదయం ఉండవల్లి నివాసంలో 61వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. తమ సమస్యలు విన్నవించేందుకు వివిధ జిల్లాల నుంచి పెద్దఎత్తున సామాన్యులు ఉండవల్లి నివాసానికి తరలివచ్చారు. పెన్షన్, భూ సంబంధిత సమస్యలు, ఉద్యోగ, ఉపాధి, వైద్య, ఆర్థికసాయం కోసం పెద్దఎత్తున ప్రజాదర్బార్‌కు తరలివచ్చారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్.. వారి నుంచి అర్జీలు స్వీకరించారు. ఆయా విన్నపాలను పరిశీలించి త్వరితగతిన పరిష్కారానికి కృషిచేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లలోని అంబేద్కర్ యూనివర్సిటీలో పనిచేస్తుండగా తన భర్త విద్యుత్ షాక్‌కు గురై 2020లో మరణించాడని, కారుణ్య నియామకం కింద తనకు ఉద్యోగ అవకాశం కల్పించి ఆదుకోవాలని చిలకపాలెం గ్రామానికి చెందిన డి.రేవతి మంత్రి నారా లోకేష్ ను కలిసి విన్నవించారు. కుటుంబ పోషణ భారంగా మారిందని, తన ఇద్దరు పిల్లల చదువుల కోసం తనకు ఏదైనా అవుట్ సోర్సింగ్ ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# భారత్‌కు రష్యా మద్దతు

>> ప్రకటించుకుంది. దీని భారత్ ప్రభుత్వం గతంలోనే ఉగ్ర సంస్థగా ప్రకటించింది. ఇక ఈ ఘటన తర్వాత పాక్ నడ్డి విరిచేలా భారత ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.
ఈ నేపథ్యంలో రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రికత్తలు నెలకొన్నాయి. ఈ ఉద్రిక్తతల వేళ.. ఐరాస భద్రతా మండలిలో సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలోనే పుతిన్ ఫోన్ చేశారు. ఇంతకుముందు పహల్గాం ఘటన తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీముర్ము, ప్రధాని మోడీకి పుతిన్ లేఖ రాశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇలాంటి క్రూరమె

6-5Pg3exHMNWJQE.qxd:6-5Pg3exHMNWJQE.qxd 1/1/02 6:48 AM Page 1



# టెక్ హబ్‌గా ఆంధ్ర..

## సిఇఒలా సిఎం చంద్రబాబు!



- తాను సైతం ఆశ్చర్యపోయానన్న ప్రధాని మోడీ
- క్వాంటమ్ వ్యాలీగా అమరావతి, సైబరాబాద్‌కి దీటుగా విశాఖ,
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు..

**విశాఖపట్నం, మే5, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక విశిష్ట వ్యక్తిత్వం ఆయనది. రాజకీయవేత్తలే కాదు, ఉన్నతాధికారులు సైతం ఆయనను ముఖ్యమంత్రిగా కన్నా సీఈవోగా పోలుస్తారు. ఇది ఆయన పరిపాలనా శైలిని, విజన్‌ని చూపిస్తుంది. సాంప్రదాయ రాజకీయ నాయకులకు భిన్నంగా, చంద్రబాబు రాష్ట్రాన్ని ఒక సంస్థలా నడిపే విధానం ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. హైదరాబాద్‌ను సమాచార సాంకేతిక హబ్‌గా మార్చడం, అమరావతి రాజధాని నిర్మాణ ప్రణాళికలు ఆయనలోని సీఈవో ఆలోచనలను ఎత్తి చూపుతాయి. అలాగే ఆయన తెచ్చిన ఆర్థిక సంస్కరణలు, సాంకేతికతపై దృష్టి, పెట్టుబడుల ఆకర్షణలో ప్రత్యేక శైలి చంద్రబాబును రాజకీయ నాయకుడిగా కన్నా సీఈవోగానే ఫోకస్ చేస్తాయి. పాలనలో ఈగవర్నెన్స్‌ను ప్రవేశపెట్టి, సాంకేతికతను విస్తృతంగా వినియోగించారు. 1990ల చివరిలో హైదరాబాద్‌లో సైబరాబాద్ నిర్మాణం, మైక్రోసాఫ్ట్ వంటి అంతర్జాతీయ సంస్థలను ఆకర్షించడం ఆయన ప్రత్యేకతను చాటుతాయి. అమరావతి శంకుస్థాపన కార్యక్రమం, విద్యుత్ సంస్కరణలు కూడా ఆయన దీర్ఘకాలిక లక్ష్యాలను, విజన్‌ను సూచిస్తాయి. చంద్రబాబు సీఈవో శైలి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది. ఆయన వినూత్న ఆలోచనలు, సాంకేతికతపై దృష్టి రాష్ట్రానికి అంతర్జాతీయ గుర్తింపు తెచ్చాయి. టెక్ హబ్‌గా ఆంధ్రా ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు టెక్ హబ్‌గా మారిపోతుంది. స్టార్టప్‌లు, ఐటీ కంపెనీలను తేవడంలో సీఎం చంద్రబాబుకు ఉన్న అనుభవం, పరిచయాలు రాష్ట్ర రూపురేఖలను మార్చేస్తుయ్యి. సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా టెక్ సీఈవోగా మారి దేశవిదేశాల్లో టెక్నాలజీని, నూతన ఆవిష్కరణలను ప్రమోట్ చేస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటి), ఎడ్జ్ కంప్యూటింగ్, లేదా అమీబా వంటి టెక్నాలజీలకు ఏపీని హబ్‌గా తయారు చేస్తున్నారు. సైబర్ హైదరాబాద్‌లా అమరావతిని క్వాంటమ్ వ్యాలీగా మారుస్తామని కూడా సీఎం చంద్రబాబు తరచుగా చెబుతున్నారు. చంద్రబాబు గంటల తరబడి ల్యాప్‌ట్యాప్‌ను, మొబైల్‌ను వాడకపోయినా కానీ రాష్ట్ర ఐటీ యంత్రాంగానికి మాత్రం చెమటలు పట్టిస్తున్నారు. తాజాగా అమరావతి పనుల పున: ప్రారంభ కార్యక్రమంలో ప్రధాని మోదీ సైతం చంద్రబాబును ఆకాశానికి ఎత్తేసిన విషయం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ గుజరాత్ ముఖ్యమంత్రిగా తాను తొలిసారి బాధ్యతలు స్వీకరించినప్పుడు చంద్రబాబు విజన్ చూశానని, ఆయ సైబరాబాద్‌ను నిర్మిస్తున్నప్పుడు ఆశ్యర్యపోయానని పేర్కొన్నారు. సాఫ్ట్‌వేర్ సంస్థలా సచివాలయం! ప్రస్తుతం వెలగపూడిలోని ఏపీ సచివాలయం ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీ బోర్డు రూమ్‌ను తలపిస్తోందని పెట్టుబడిదారులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ సంస్థకు సీఈవోగా కనిపిస్తున్నారంటున్నారు. ప్రజలకు సేవలను అందించడంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎలా ఉత్తమంగా ఉపయోగించుకోవాలో చంద్రబాబు అధికారులకు తరుచూ చెబుతుంటారు. ఎంతోమంది రాజకీయ నాయకులు పేదరికం, నిరుద్యోగం, అభివృద్ధి, సంక్షేమం గురించి మాట్లాడుతుంటారు. కానీ సీఎం చంద్రబాబు మాత్రం ఏఐ వంటి టెక్నాలజీలపై ఫోకస్ పెట్టి, సాంకేతికతతో సంక్షేమాన్ని అర్హులందరికీ అందించడం ఎలాగో చేసి చూపించారు.

# ప్రజల ఆరోగ్య పరిరక్షణ ప్రభుత్వ బాధ్యత

## - వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణబాబు

**కుప్పం,మే 5 ప్రభాతవార్త** ప్రతి వ్యక్తి పుట్టుక నుంచి మరణించే వరకు వారి ఆరోగ్య పరిరక్షణ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందని రాష్ట్ర వైద్య,ఆరోగ్య,కుంటుబసంక్షేమ శాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి ఎంటి కృష్ణబాబు పేర్కొన్నారు. సోమవారం ఆయన కుప్పంలో పర్యటించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ కమీషనర్ వీర పాండ్యన్, జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, కడ పి.డి. వికాస్ మర్మత్‌లతో కలసి కుప్పంలోని ఏరియా ఆస్పత్రిని పరిశీలించారు. గుడుపల్లె మండలం కనమనపల్లి విలేజ్ హెల్త్ క్లినిక్‌లో ఆకస్మిక తనిఖీ చేపట్టారు. కుప్పం ఏరియా ఆస్పత్రిలో రోగులకు నాణ్యమైన భోజనం, వైద్య సేవలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి వస్తున్న రోగుల వివరాలు, రక్త పరీక్షలపై వాకబు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు కుప్పం నియోజకవర్గాన్ని ఆరోగ్య రంగంలో మోడల్ నియోజకవర్గంగా మార్చేలా టాటా హెల్త్ సంస్థ వారితో ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు. త్వరలోనే కుప్పంలో డిజిటల్ నెర్వ్ సెంటర్‌ను ప్రారంభిస్తామన్నారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. కుప్పం నియోజకవర్గ ప్రజల ఆరోగ్య స్థితిపై టాటా సంస్థ ద్వారా సర్వే చేపట్టి భ ద్ర పరచడం జరిగిందన్నారు. ఈ సమాచారం భవిష్యత్తులో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తోడ్పడుతుందన్నారు. జిల్లాలోని అన్ని పిహెచ్‌సిలు, ఏరియా ఆస్పత్రుల్లో మందుల కొరత లేకుండా అత్యవసరమైన మందులు కొనుగోలు చేయాలని సూచించామని, కుప్పం ఏరియా ఆస్పత్రిలో అనస్తీషియా వైద్యుడి నియామకంపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. కుప్పం నియోజకవర్గంలో 3లక్షల జనాభా ఉన్నారని టాటా సంస్థ సర్వే సమాచారాన్ని డిజిటలైజ్ చేయడం జరిగి ఒదన్నారు. 25మందిసిబ్బందితో కాల్ సెంటర్లను ఏర్పాటుచేయడం జరిగిందని వీటిని స ంప్రదించి వైద్య సలహాలు పొందవచ్చన్నారు. కడ పి.డి. వికాస్ మర్మత్ మాట్లాడుతూ కుప్పం ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారంకు కృషి చేస్తామన్నారు. కుప్పం ఏరియా ఆస్పత్రి అభివృద్ధికి చర్యలు చేపట్టి ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తామన్నారు. వైద్య సూవల్లో లోటుపాట్లు ఉంటే తన దృష్టికి తేవాలన్నారు. కుప్పంను దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పడల్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి డా॥ బిఆర్ సురేష్‌బాబు, డిఎంహెచ్ఓ డా॥ సుధారాణి, డిసిహెచ్ఎస్ పద్మాంజలి, ఎంఎస్ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.



కుప్పం ఏరియా ఆస్పత్రిలో తనిఖీలు చేస్తున్న వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి కృష్ణబాబు

# మన్నవరం సమస్య పరిష్కరించండి

## కలెక్టర్‌కు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే అభ్యర్థన

**శ్రీకాళహస్తి,మే 5 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పలు దీర్ఘకాలిక సమస్యలు తిష్టవేసి ఇబ్బందిగా మారిందని జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే పరిష్కరించుటకు చొరవ చూపాలని శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అభ్యర్థించారు. సోమవారం ఎంఎల్ఏ జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్‌ను కలసి నియోజకవర్గంలోని సమస్యలపై చర్చించారు. ఓ వైపు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే పరిశ్రమలు, మరో వైపు సమాజానికి వెన్నుముక అయిన రైతు సమస్యలపై జిల్లా కలెక్టర్‌తో సుధీర్ఘంగా చర్చించారు. అలాగే ఏడేళ్ళ నుంచి మూత పడ్డ స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల పునఃప్రారంభానికి సంబంధించి చర్చించారు.

మన్నవరం భూముల స్వాధీనాన్ని పరిశీలించండి: శ్రీకాళహస్తి నియోజవర్గంలోని యువత సుమారు 6వేల మందికి ప్రత్యక్షంగానూ, మరో 6వేల మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు కల్పించే మన్నవరం లోని భెల్ ఫ్యాక్టరీ లక్ష్యం నెరవేరలేదు కాబట్టి భూములను స్వాధీనం చేసుకొని ఇతర పరిశ్రమలకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి కూడా ప్రతిపాదన వచ్చింది కదా నిర్ణయాలు వేగవంతం చేయాలని ఎంఎల్ఏ కోరారు. అంతేకాక నియోజకవర్గంలో పలు పరిశ్రమలకు భూములను కేటాయించారు. ఆ పరిశ్రమలు ప్రారంభించలేదు. ప్రారంభించని పారిశ్రామిక వెత్తలతో చర్చించి వెంటనే ప్రారంభించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇక శ్రీకాళహస్తి ఏర్పేడు మండలాలను సస్యశ్యామలం చేసే ఎస్ ఎస్ కెనాల్‌కు సంబంధించి భూసేకరణ వివాదం చాలా కాలంగా ఆచరణకు నోచుకోవటం లేదని ఈ సమస్యను పరిష్కరించి తొండమనాడు చెరువును నింపి తద్వారా స్వర్ణముఖి నదిలోకి నీటిని విడుదల చేయటం గురించి కలెక్టర్‌తో చర్చించారు.

స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల ప్రతిష్టాత్మకం: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 1999లో దేవాదాయశాఖ మ్యాచింగ్ ఫండ్‌తో నిర్మించిన స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల గత ఏడేళ్ళుగా మూత పడింది. 2014 వరకు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి పర్యవేక్షణలో సమర్థవంతంగా నిర్వహించిన కళాశాల తరువాత రోజు రోజుకు వెనుకబడిందని వైకాపా హయాంలో దానిని పూర్తిగా మూసివేసారని ఈ కళాశాల పునఃప్రారంభానికి ప్రభుత్వం సంబంధిత సాంకేతిక శాఖ మంత్రి లోకేష్ జెఎన్‌టియుకు అప్పగించుటకు అనుమతించారన్నారు. కాబట్టి ఈ విద్యాసంవత్సరం నుంచి అడ్మిషన్లకు సిద్ధం చేస్తున్నట్లు సుధీర్‌రెడ్డి జిల్లా కలెక్టర్ దృష్టికి తెస్తూ ఏదైనా అవసరమైన నివేదికలను వెంటనే ఇవ్వాలని కోరారు.

మాస్టర్‌ప్లాన్‌కు సహకరించండి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో అమలు చేయనున్న మాస్టర్ ప్లాన్‌కు అడ్డంకిగా ఉన్న ఒకే ఒక భవనంకు సంబంధించి లబ్దిదారుడు సుముఖత వ్యక్తం చేసారని ఈ ప్రతిపాదన ప్రభుత్వానికి పంపి త్వరలోనే అనుమతి సాధించి మాస్టర్ ప్లాన్ అమలుకు సహకరించాలని కోరారు. నేడు ఆలయానికి వస్తున్న భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని కాబట్టి ఇక్కడ మాస్టర్‌ప్లాన్ అమలు ఎంతో ముఖ్యమని ఒకే ఒక భవనం బాదితుని ఫైల్‌ను ప్రభుత్వానికి పంపి అనుమతి సాధించుటకు ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్‌ను కోరారు.



శ్రీకాళహస్తి నియోజకవర్గ సమస్యలపై కలెక్టర్‌తో చర్చిస్తున్న ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి

# ఉపాధి కూలీలపై తేనెటీగల దాడి

**శ్రీరంగరాజపురం, మే 5 ప్రభాతవార్త:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు చేయడానికి వెళ్ళి పనులు చేస్తున్న ఉపాధి కూలీలపై సోమవారం ఒక్కసారిగా తేనెటీగలు దాడి చేశాయి. ఒక్కసారిగా తేనెటీగలు కూలీలపై దాడి చేయడంతో కొంతమంది కూలీలు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. చిత్తూరు జిల్లా శ్రీరంగరాజపురం మండలంలోని ఏఎం పురం గ్రామ పంచాయతీ డిఆర్ఆర్ పురం పాపిరెడ్డిపల్లి దళితవాడకు చెందిన ఉపాధి కూలీలు ఉపాధి పనులు చేస్తుండగా తేనెటీగలు వారిపై ఒక్కసారిగా దాడి చేయడంతో ఈ ఘటన జరిగింది. ఎపిఒ లలిత వెల్లడించిన వివరాల మేరకు మండలంలోని దిగువ రిపుంజయరాజపురం దళితవాడకు చెందిన 27 మంది ఉపాధి కూలీలు సోమవారం ఉదయం 8 గంటలకు ఉపాధి పనులు చేయడానికి శెట్టి కాలువలోకి వెళ్ళారు. కూలీలు కాలువ పనులు చేస్తూ ముళ్ళపొదలు తొలగిస్తుండగా తేనెటీగలు ఒక్కసారిగా కూలీలపై దాడి చేసి చుట్టుముట్టి కుట్టివేశాయి. ఈ క్రమంలో 19 మంది కూలీలు అస్వస్థతకు గురయ్యారు. అస్వస్థతకు గురైన కూలీలను సత్వరం ఎస్ఆర్ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తరలించి వారికి చికిత్స అందించారు. ఇందులో తేనెటీగల దాడిలో తీవ్రంగా గాయపడిన ఉపాధి కూలీలు అంజయ్య, జయచంద్ర, బాలకృష్ణయ్య, మహేంద్ర, శ్రీదేవి, సంపత్, నాగరాజమ్మలతో పాటు మరో ఏడు మందిని మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఉపాధి కూలీలపై తేనెటీగల దాడి సమాచారం తెలిసిన వెంటనే కలెక్టర్ సుమిత్‌కుమార్ వారికి మెరుగైన వైద్యం అందించడానికి చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను ఆదేశించారు.

# పార్కులను ప్లే, జిమ్ ఎక్విప్‌మెంట్‌తో ఆధునీకరిస్తాం

## మంత్రి నారాయణ

**నెల్లూరు, మే 5, ప్రభాతవార్త :** నెల్లూరు నగరంలో ఆధునీకరించి ప్రారంభిస్తున్న ఒక్కొక్క పార్కులో పిల్లల కేరింతలు, ఆనందం చూస్తుంటే మనసుకు చాలా సంతృప్తిగా ఉందని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు. సోమవారం ఉదయం నెల్లూరు రంగ నాయకుల పేటలోని తిక్కన పార్కును మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పార్కులో కలియతిరుగుతూ క్రీడాపరికరాల వద్ద చిన్నారులతో ఆనందంగా గడిపారు. మంత్రికి ఘన స్వాగతం పలికిన ముస్లింలు రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న మంత్రి సంకల్పం నెరవేరాలని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మంత్రిని సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఎంతో ప్రసిద్ది చెందిన తిక్కన పార్కులో రూ.30లక్షలతో ప్లే, జిమ్, ఎక్విప్‌మెంట్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 2018లోనే నెల్లూరు నగరంలో 100 పార్కుల అభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు. గత ప్రభుత్వం పార్కుల అభివృద్ధిని అటకెక్కించిందన్నారు. మళ్లీ ఇప్పుడు తమ ప్రభుత్వ హయాంలో పార్కుల అభివృద్ధి పనులు మొదలు పెట్టినట్లు చెప్పారు. ప్రజారోగ్య పరిరక్షణతో పాటు పిల్లలకి ఆహ్లాదం కోసం పార్కులను ఆధునీకరిస్తున్నామన్నారు. ప్రారంభించిన పార్కుల్లో పిల్లల కేరింతలు, సంతోషాన్ని చూస్తే ఆనందంగా ఉందని మంత్రి నారాయణ చెప్పారు. అన్ని పార్కుల్లో కూడా భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఖాజానా ఖాళీగా ఉందని, ప్రజలందరూ కాస్త ఓపికతో ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి నారాయణ కోరారు. ఇప్పుడిప్పుడే ఒక్కొక్క హామీని నెరవేరుస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల్లో పార్కులను అభివృద్ధి చేస్తామని, ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన అన్ని హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఈ సందర్భంగా మంత్రి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమీషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధుతాజా, మాజీ కార్పొరేటర్లు, టీడీపీ నాయకులు కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



# రైతుల కోసం సహాయ చర్యలు చేపట్టండి

## మాజీ సిఎం జగన్

**విజయవాడ,మే5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. చేతికి వచ్చిన ఎన్నో పంటలు దెబ్బతినడంతో... రైతులు గగ్గోలు పెడుతున్నారు. అయితే రీజినల్ కో-ఆర్డినేటర్లు, పార్టీ ముఖ్య నేతలతో భారీ వర్షాలపై సిఎం వైఎస్ జగన్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా రాష్ట్రంలో పలుచోట్ల ధాన్యం తడిసిపోవడంతో పాటు అనేక ఉద్యానవన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అకాల వర్షాలు, ఈదురుగాలుల కారణంగా నష్టపోయిన రైతులను పరామర్శించాలని స్పష్టం చేశారు. ఇక రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వైసీపీ నేతలకు సూచించారు వైఎస్ జగన్. కష్టకాలంలో ఉన్న రైతులకు అండగా నిలవాలి. వర్షాలు కురుస్తాయన్న సమాచారం ముందస్తుగానే ఉన్నప్పటికీ కళ్ళాల్లో, పొలాల్లో రైతుల వద్ద నున్న ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో తీవ్ర నిర్లక్ష్యం కనిపించిందని విమర్శించారు. ప్రభుత్వ యంత్రాంగం మొత్తం నిస్తేజంలో ఉంది. ఖరీఫ్‌లో ప్రతికూల వాతావరణం, కనీస మద్దతు ధరలు లభించక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# ఆర్డిటి నిధుల కొనసాగింపుపై సిఎం చంద్రబాబు ధోరణి సరికాదు

**అనంతపురం, మే 5 ప్రభాతవార్త బ్యూరో** ఆర్డిటికి ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ అథారిటీ (ఎఫ్‌సిఆర్ఏ) రిజిస్ట్రేషన్ రెన్యూవల్ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పట్టించుకునే ధోరణిలో వ్యవహరించడం సరికాదని, కేంద్రం దృష్టికి స్వయంగా సిఎం చంద్రబాబు తీసుకెళ్లి రిజిస్ట్రేషన్ రెన్యూవల్ కొనసాగించాల్సిన బాధ్యత తీసుకోవాలని వైఎస్ఆర్‌సిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. జిల్లాలో పేదప్రజలకు సేవలు అందిస్తున్న ఆర్డిటి స్వచ్చంద సంస్థ కాదని, ఇక్కడ ప్రజల భావోద్వేగంతో కూడుకొని ఉన్న సంస్థ అని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఆర్డిటికి ఎఫ్‌సిఆర్ఏ రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ఎస్సీ, ఎస్టీ ప్రజా సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి అధ్యక్షతన జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శిభిరానికి వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి వెళ్లి సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెనుకబడిన అనంతపురం జిల్లా ప్రజల కష్టాలను గట్టెక్కించేందుకై ఫ్రాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఆర్డిటిని స్థాపించి దశాబ్దాల కాలంగా సేవలను ప్రజలకు అందిస్తున్నారన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఆర్డిటికి నిధులను అందించే ఎఫ్‌సిఆర్ఏ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ చేస్తున్న జాప్యం వల్ల జిల్లాలో ఆర్డిటి సేవలకు ప్రతి బంధకంగా మారాయన్నారు. దీంతో ఆర్డిటి సేవలు జాప్యం జరిగితే ప్రజా ఉద్యమంగా మారడం తథ్యమని హెచ్చరించారు. తాను ఓ పార్టీకి ప్రతినిధిగా ఈ మాటను చెప్పడం లేదని, జిల్లా పౌరుడిగా ఆర్డిటి ఇక్కడ అందిస్తున్న సేవలను దగ్గరగా చూసిన వ్యక్తిగా మాట్లాడుతున్నానన్నారు. ఆర్డిటికి విదేశీ నిధుల కొనసాగింపుపై జరుగుతున్న జాప్యాన్ని నివారించేందుకై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాయలసీమ వాసిగా ప్రత్యేక చొరవ తీసుకుని కేంద్రంతో మాట్లాడాలని ఆయన సూచించారు.



దీక్షలో మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత

# లిక్కర్ కేసులో ఎంపి కేశినేని చిన్నిపై తీవ్ర ఆరోపణలు

## సిఎం చంద్రబాబుకు లేఖ రాసిన నాని

**విజయవాడ,మే5,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ మాజీ ఎంపీ, వైసీపీ నేత కేశినేని నాని...సిట్టింగ్ ఎంపీ, టిడీపి నేత కేశినేని చిన్న మధ్య ఆరోపణల పర్వం కొనసాగుతూనే ఉంది. కొంత కాలం నుంచి వీరు సామాజిక మాధ్యమాలు వేదికలుగా పరస్పర అభియోగాలు చేసుకుంటున్నారు. విశాఖలో భూ కేటాయింపుల విషయంలో తన సోదరుడు కేశినేని చిన్నిపై కేశినేని నాని ఆరోపణలు చేసారు. తాజా ఏపీలో రగులుతున్న లిక్కర్ కేసులోనూ తమ్ముడిపై ఆరోపణలు చేస్తున్నారు..దీనిపై నారాచంద్రబాబునాయుడుకు లేఖ రాస్తూ..ఎక్స్‌లో పోస్టు చేశారు కేశినేని నాని. ఏపీ మద్యం కుంభకోణంలో అరెస్ట్ అయిన వ్యక్తులతో, ముఖ్యంగా కేసిరెడ్డి రాజశేఖరరెడ్డి, అతని సన్నిహిత సహాయకుడు దిలీప్ పైలాతో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని)కి సంబంధం ఉన్న తీవ్రమైన నమ్మదగిన సమాచారాన్ని మీ దృష్టికి తీసుకురావడానికి ఈ లేఖ వ్రాస్తున్నానని పేర్కొన్న కేశినేని నాని....కేసిరెడ్డి రాజశేఖరరెడ్డి, మాజీ ప్రభుత్వ సలహాదారు, ప్రస్తుతం మద్యం కుంభకోణంలో అరెస్ట్ అయిన ప్రధాన నిందితుడు, ఎంపీ కేశినేని శివనాథ్ మరియు అతని భార్య జానకీ లక్ష్మీ కేసినేనితో కలిసి ప్రైడ్ ఇన్‌ఫ్రాకన్ ఎల్ఎల్‌పిలో నియమిత భాగస్వామిగా ఉన్నారు. ఈ కంపెనీ హైదరాబాద్ లోని జూబ్లీ హిల్స్, ప్లాట్ నెం.9, సర్వే నెం.403లో నమోదయ్యిందని పేర్కొన్నారు. కేసిరెడ్డి, దిలీప్ పైలా నిర్వహిస్తున్న ఎశ్వాని ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ కూడ ఇదే చిరునామాను కలిగి ఉంది. అత్యంత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, ప్రైడ్ ఇన్‌ఫ్రాకాన్ ఎల్ఎల్‌పి మరియు ఎశ్వాని ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ రెండూ ఒకే అధికారిక ఈ మెయిల్ ఐడీని ఉపయోగిస్తున్నాయి అని దుయ్యబట్టారు. ఇది రెండు సంస్థల మధ్య సామీప్యత మాత్రమే కాకుండా, ఉద్దేశపూర్వక కార్యాచరణ సంబంధాన్ని స్పష్టంగా సూచిస్తున్నారు. ఇప్పటికే ఇద్దరు కీలక వ్యక్తుల అరెస్ట్‌తో దర్యాప్తులో ఉండవచ్చని, ఒక సిట్టింగ్ ఎంపీతో నేరుగా సంబంధం ఉండటం రాజకీయ రక్షణ మరియు ఆర్థిక సమన్వయం గురించి తీవ్రమైన ఆందోళన కల్గిస్తోందన్నారు కేశినేని నాని...ఇక, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మరియు విదేశీ కంపెనీలలో అక్రమంగా మళ్ళించిన పెద్ద మొత్తంలో నిధులను పెట్టుబడి పెట్టారని నమ్మదగిన సమాచారం సూచిస్తోంది. ఇవి కుంభకోణంతో సంబంధ్యాం ఉన్న దేశీయ కార్యకలాపాల నుండి లెక్కలేనన్ని సంపదను లాండరింగ్ చేయడానికి మరియు నిల్వ చేయడానికి ఉపయోగించవచ్చు అనే అనుమానాలను లేవనెత్తారు. మీరు వెంటనే జోక్యం చేసుకోవాలని...ఉన్నత స్థాయి దర్యాప్తును ఆదేశించాలని సిఎం చంద్రబాబును కోరారు. ఈ స్థాయిలో అధికార దుర్వినియోగం, నిందితులతో సామీప్యతను పరిశీలించకుండా వదిలివేయకూడదు. మీరు నిర్ణయాత్మకంగా చర్య తీసుకోవాలని, న్యాయాన్ని నిలబెట్టాలని... రాజకీయ సంబంధాలు జవాబుదారీతనానికి అడ్డంకిగా నిలవకుండా చూడాలని సిఎం చంద్రబాబుకు రాసిన లేఖలో మాజీ ఎంపి కేశినేని నాని. పేర్కొన్నారు.

# బిజెపి నేతలు కౌరవులతో సమానం : పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**విజయవాడ,మే5,ప్రభాతవార్తప్రతినిధి:** నేను కాదు గాంధారి.. మీరే కౌరవులు..బిజెపి నేతలు కౌరవులతో సమానం. అంటూ ఏపీపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేసారు., బీజేపీతో రాష్టానికి ఒక్క ప్రయోజనం జరిగింది అని నిరూపిస్తే, తాను గాంధారి అని ఒప్పుకుంటానన్నారు. ధరల స్థిరీకరణ కు 6 వేల కోట్లు ఖర్చు చేశారా ? శ్వేతపత్రం ఇవ్వండన్నారు.. ఉభయగోదావరి జిల్లాలో చివరి గింజ వరకు ధాన్యం కొనాల్సిందేనన్నారు. విజయవాడ ఆంధ్రరత్న భవనంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ ధాన్యానికి మద్దతు ధర విషయంలో కూటమి ప్రభుత్వానిది మోసమన్నారు. సమావేశంలో ఆమె అనేక ప్రశ్నలు సంధించారు. అకాల వర్షాల వలన అస్థి, ప్రాణ, పంట నష్టం తీవ్రంగా జరిగింది క్కడ చూసినా తడిచిన ధాన్యం రాలిపోయిన మామిడి, కూలిపోయిన అరటి కనిపిస్తుంది దాదాపు 5 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది అని అంచనా ఇప్పటి వరకు ఎంత నష్టం జరిగింది అని ఈ ప్రభుత్వం లెక్కలు కూడా తీయలేదు ఉభయగోదావరి జిల్లాల్లో ఎక్కడ చూసినా తడిచిన ధాన్యమే ఈ సారి దాదాపు 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండింది కానీ ప్రభుత్వం కొన్నది మాత్రం కేవలం 13 లక్షల మెట్రిక్ టన్నులే ఇంకా 17 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రైతుల దగ్గరే ఉంది టార్గెట్ ముగిసింది అని కేంద్రాలు బంద్ పెట్టారు విదేశాల్లో డిమాండ్ లేదని మిల్లర్లు కూడా కొనడం లేదు పొలాల్లో వరి కుప్పలు పోసి నిరీక్షిస్తున్నారు ఇప్పుడు ఆ ధాన్యం ఎవరు కొనాలి ? చివరి గింజ వరకు కొంటాం అని ఇచ్చిన హామీ ఏమయింది ? మిల్లర్లు తక్కువ రేటుకు కొంటున్నారు అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తెలంగాణలో ఇదే పరిస్థితి ఏర్పడితే... నేరుగా అక్కడ ప్రభుత్వం విదేశాలకు నేరుగా బియ్యం ఎక్స్పోర్ట్ చేస్తుంది ఫిలిప్పీన్స్, మలేషియా దేశాలతో నేరుగా తెలంగాణ ప్రభుత్వం లీవీగే చేసుకుంది.

# మోటారుబైక్, కారు ఢీకొని వ్యక్తి మృతి

**కావలిరూరల్ (నెల్లూరు), మే 5, ప్రభాతవార్త :** కావలి ముసునూరు జాతీయరహదారిపై బ్లూమూన్ దాబా వద్ద సోమవారం మోటారుబైక్‌ను కారు ఢీకొని వినుకొండ శ్రీనివాసులు (50) మృతిచెందడం జరిగింది. కావలి రూరల్ పోలీసుల సమాచారం మేరకు కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామానికి చెందిన వినుకొండ శ్రీనివాసులు, వింత శివకుమార్‌రెడ్డిలు కలిసి మోటారుబైక్‌పై గౌరవరం నుండి కావలికి వస్తుండగా మార్గంమధ్యలో కావలి ముసునూరు జాతీయరహదారివద్దగల బ్లూమూన్ దాబా దగ్గర నెల్లూరు వైపునుంచి ఒంగోలు వైపుకు వెళుతున్న కారు డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడిపి ముందు వెళుతున్న మోటారుబైక్‌ను ఢీకొనగా ఈ ప్రమాదంలో వినుకొండ శ్రీనివాసులుకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతిచెందడం జరిగిందని తెలియచేశారు. వింత శివకుమార్‌రెడ్డికి తలకు బలమైన గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించారన్నారు. మృతిచెందిన వినుకొండ శ్రీనివాసులుకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

6-5Pg6exHMNWJQE.qxd:6-5Pg6exHMNWJQE.qxd 1/1/02 6:49 AM Page 1



# మైనింగ్ దోపిడిలో కాకాణి, అనిల్ తోడు దొంగలు

## - టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర

**నెల్లూరు, మే 5, ప్రభాతవార్త :** అక్రమ మైనింగ్ దోపిడిలో కాకాణి, అనిల్ దోడు దొంగలు అని, ఒకరికి ఒకరు అండగా నిలవడంలో ఆశ్చర్యమేమి లేదని శాసనమండలి సభ్యులు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర అన్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం నందు సోమవారం శాసనమండలి సభ్యులు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కాకాణిపై విచారణ, అరెస్టు ఉత్తర్వులో ఉలిక్కిపడిన అనిల్ తానూ మైనింగ్, ఇరిగేషన్ శాఖ అక్రమాలపై విచారణ ఎదుర్కోవాల్సి వస్తుందని ముందే ఎదురుదాడికి దిగారని అనిపిస్తోందని అన్నారు. అక్రమ మైనింగ్ చేశారు కాబట్టే కాకాణి పారిపోయారు.. తప్పు చేయకపోతే ప్రభుత్వాన్ని ప్రశ్నించేవారు కదా అని అన్నారు. వీపీఆర్ కుటుంబం మైనింగ్ వ్యాపారం మొదలు పెట్టిన 10 ఏళ్ల తర్వాత అనిల్ పుట్టారు, జగన్ తాత రాజారెడ్డికి మైన్స్ అమ్మిన చరిత్ర వీపీఆర్ కుటుంబానిదని అన్నారు. కాకాణిపై పెట్టిన అక్రమ కేసులకు, కూటమి వేదింపులకు భయపడం, వెనుకడుగు వేయమని నిన్నటి రోజున మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ చేసిన వ్యాఖ్యలు ఆయనలోని అభద్రతాభావంను స్పష్టం చేస్తున్నాయన్నారు. కాకాణిపై కేసులు పెట్టింది ఎవరు అనిల్..? కాకాణి అక్రమ మైనింగ్‌పై నాటి వైసీపీ ప్రభుత్వం, జిల్లా అధికారులు చోద్యం చూస్తూ చేతులు ముడుచుకుంటే సోమిరెడ్డి ఫిర్యాదుతో జోక్యం చేసుకున్నది కేంద్ర మైనింగ్ శాఖ కాదా.? నాటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్, ఎస్పీల నుండి కేంద్ర మైనింగ్ శాఖ వారు సమాచారం తెప్పించుకుని కాకాణి అక్రమ మైనింగ్ చేస్తున్నారని నిర్ధారించుకున్న మాట వాస్తవం కాదా..? వైసీపీ ప్రభుత్వంలో ఏనాడైనా మైనింగ్ వ్యాపారులు కోర్టుకు వెళ్ళారా అని ప్రశ్నించిన అనిల్.. మీ భ్రుత్వంలో జరిగిన దౌర్జన్యం గురించి మేము చెప్పాలా..? గజగజా వణకడం తప్ప కోర్టు మెట్లు ఎక్కే ధైర్యం ఉందా నాడు వ్యాపారులకు..? నామైన్ లోకి చొరుబడి అక్రమంగా మైనింగ్ తవ్వుకుంటున్నారని, అమ్ముకుంటున్నారని రుస్తు మైన్స్ వారు కోర్టుకు వెళ్లి ఆర్డర్ తెస్తే నాటి ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఎస్పీ పట్టించుకున్నారా..? అన్నారు. తోడేరులోని 5 ప్రాంతాలలో మాజీ మంత్రి కాకాణి అక్రమంగా మైనింగ్‌ను తవ్వి, తన మైన్స్‌లో తెచ్చిపోసి, వారిది నాది అంతా కలిపి అమ్ముకుంటున్నారని రుస్తుం యాజమాన్యం గగ్గోలు పెడితే సీఎం, చీఫ్ సెక్రటరీ, డీజీపీ కార్యాలయాలు నాడు స్పందించాయా అని ప్రశ్నించారు. అక్రమ మైనింగ్ చేస్తున్న చిత్రాలు, 14 ప్రొక్లెయిన్లు, 30 డంపర్‌లు, గౌడన్ల నిండా ఉన్న జిలెటిన్ స్టిక్స్‌ను వీడియోలు తీసి కేంద్ర మైనింగ్ సెక్రటరీకి పంపితే తప్ప నాడు అక్రమ మైనింగ్ ఆగలేదు అన్నారు. 5 ఏళ్లు పాటు సోమిరెడ్డి మొదలుకొని క్రింది స్థాయి కార్యకర్త వరకు అక్రమ కేసులతో వేధించడమే కాక అక్రమ మైనింగ్, అరాచకాలు, దౌర్జన్యాలు చేసిన కాకాణిపై కేసులు పెట్టక జై కొట్టాలా అనిల్ అని అన్నారు. వీపీఆర్ తండ్రి వేమిరెడ్డి కోటారెడ్డి 50 ఏళ్ల క్రితం నుండే మైనింగ్ వ్యాపారంలో ఉన్నారు.

బత్తనపల్లి, అమ్మవారి పాలెం, బాల దుర్గ గని, మాటా గని, జానకి రామ్ తదితర మైన్‌లు నిర్వహించారు. ఆఫ్రికా, ఇండోనేషియాతో సహా ప్రపంచ వ్యాప్తంగా మైనింగ్ వ్యాపారం చేసిన చరిత్ర వీపీఆర్ కుటుంబానిది. జగన్ తాత రాజారెడ్డికి మైన్స్ అమ్మిన కుటుంబం వీపీఆర్‌ది.

# గాంధీ జయంతి నాటికి స్వచ్ఛ ఆంధ్ర సాధన

## మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ

**నెల్లూరు, మే 5, ప్రభాతవార్త - వైద్యం** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు అక్టోబర్ 2 గాంధీ జయంతి నాటికి స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా రాష్ట్రంలో పేరుకున్న చెత్తను తొలగించేలా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు. సోమవారం ఉదయం నెల్లూరు రూరల్ మండలం అల్లీపురం డంపింగ్ యార్డు వద్ద బయోమైనింగ్ రీసైక్లింగ్ యూనిట్‌ను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ జిగ్మా గ్లోబల్ ఎన్విరాన్ సొల్యూషన్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో వేగంగా రీ సైక్లింగ్ పనులు జరుగుతున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేసిందని, పది లక్షల అప్పులతో పాటు 85 లక్షల టన్నుల చెత్త మిగిల్చి వెళ్లిందన్నారు. రాష్ట్రంలో 6500 టన్నుల చెత్త ప్రతి నిత్యం వస్తుందన్నారు. చెత్త తొలగింపు కాంట్రాక్టులో కూడా వైఎస్సార్‌సీపీ నిర్లక్ష్యం వహించిందన్నారు. తమ ప్రభుత్వం రాగానే పారదర్శకంగా టెండర్లు పిలిచామన్నారు. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో దొంతాలిలో డంపింగ్ యార్డులో 3 లక్షల టన్నులు, అల్లీపురం డంపింగ్ యార్డులో 30 వేల టన్నులు చెత్త ఉందన్నారు. అల్లీపురం డంపింగ్ యార్డులో తొలగింపుకు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి 20 ఏళ్లుగా ప్రయత్నిస్తున్నారన్నారు. అల్లీపురం డంపింగ్ యార్డులో ఇప్పటికే 5 వేల టన్నుల చెత్తను రీ సైక్లింగ్ చేశారన్నారు. మరో రెండు నెలల్లో మొత్తం చెత్త తొలగించి అన్ని హంగులతో పార్కు ఏర్పాటు చేస్తామన్నారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీల పరిధిలో ఉన్న చెత్తను తొలగించి రీ సైక్లింగ్ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమీషనర్ నందన్, టీడీపీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయ భాస్కర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళ పాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు, కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# అధికారులకు సిఎం చంద్రబాబు అభినందనలు

**విజయవాడ, మే5, ప్రభాతవార్త ప్రతినిధి :** రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభ కార్యక్రమం విజయవంతం కావడంలో కీలకపాత్ర పోషించిన అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందించారు. సభ నిర్వహణ బాధ్యతలు నిర్వర్తించిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో సమావేశమయ్యారు. ఎక్కడా ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా, ప్రజలు ఇబ్బందులు పడకుండా పగడ్బందీగా ఏర్పాట్లు చేశారని ప్రశంసించారు. భవిష్యత్‌లోనూ ఇదే తరహాలో సమిష్టిగా సమన్వయంతో పని చేసి ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతమయ్యేలా చూడాలని సూచించారు. పర్యటన ఆసాంతం సక్సెస్ అయ్యేలా సమన్వయం కోసం అన్ని స్థాయిల్లో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసుకోవడం, విస్తృతంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షించడం ద్వారా సభ సజావుగా సాగిందని అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ మంత్రి నారాయణ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 6 నుండి ఇంద్రకీలాద్రి ఘాట్‌రోడ్డు మూసివేత

**ఇంద్రకీలాద్రి, మే 5, ప్రభాతవార్త** దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనుల నిమిత్తం ఈనెల 6 నుండి 8 వరకు ఘాట్‌రోడ్డు మూసివేస్తున్నట్లు ఇఓ కె రామచంద్రమోహన్ తెలిపారు. ఘాట్‌రోడ్డుపై కొండచరియలకు మెష్ వేస్తున్నట్లు తెలిపారు. భక్తులు ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకుని కనకదుర్గానగర్ నుండి దుర్గమ్మవారి ఆలయానికి చేరుకోవాలన్నారు. భక్తులు దేవస్థానంవారు ఏర్పాటు చేసిన ఉచిత బస్సుల ద్వారా ఆలయానికి చేరుకోవాలన్నారు. అలాగే విశాఖ, చెన్నై నుండి వాహనాల ద్వారా వచ్చేవారు తమ వాహనాలను సీతమ్మవారి పాదాల వద్ద పార్కింగ్ చేసుకుని అక్కడినుండి ఉచిత బస్సులో ఆలయానికి రావాలన్నారు. హైదరబాద్ మార్గం నుండి వచ్చేవారు పున్నమి ఘాట్ వద్ద తమ వాహనాలు పార్కింగ్ చేసుకుని అక్కడినుండి దేవస్థానం వారి ఉచిత బస్సుల్లో ఆలయానికి రావాలన్నారు.

# వేదాద్రి యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు

## -7న బ్రహ్మోత్సవాలు ప్రారంభం -11న శ్రీస్వామివారి కళ్యాణ మహోత్సవం



దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ్‌నారాయణరెడ్డికి వేదాద్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఆలయ కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్‌బాబు

**జగ్గయ్యపేట, మే 5, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం వేదాద్రి గ్రామంలో యుగాల నుండి వేంచేసివున్న శ్రీయోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాలు ఈనెల 7వ తేదీ నుండి ప్రారంభించేందుకు ప్రభుత్వ యంత్రాంగం సన్నాహాలు పూర్తిచేసింది. ఆలయ కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్‌బాబు, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి లక్ష్మణ ఇందిరాదత్తు తరపున కెసిపి సిమెంట్స్ ఏజిఎం రామ్‌ప్రసాదు సోమవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ్‌నారాయణరెడ్డిని కలుసుకుని వేదాద్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఇఓ సురేష్‌బాబు విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 7 తేదీన శ్రీస్వామి వారిని పెండ్లి కుమారుని చేస్తామని, 8వ తేదీన అంకురార్పణ, ధ్వజారోహణ, 9న శేషవాహన సేవ, 10న హనుమంతసేవ, 11న శ్రీభూనీళా సమేత శ్రీయోగానంద లక్ష్మీనరసింహస్వామి వారి తిరుక్కళ్యాణ మహోత్సవం, 12న తెప్పోత్సవం, 13న చూర్ణోత్సవం (చక్రతీర్థం) వసంతోత్సవం, పూర్ణాహుతి, ధ్వజావరోహణ, 14న పవళింపు సేవలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయన్నారు. పావనకృష్ణ నదీ తీరమునా కొలువుదీరిన నరసింహ క్షేత్రములో వేదాద్రి పుణ్యక్షేత్రం ఒకటి. విజయవాడ-హైదరాబాదు ప్రధాన రహదారిలో చిల్లకల్లు కూడలికి 10 కిలోమీటర్ల దూరంలో ఈక్షేత్రం వుంది. పంచనారసింహ (జ్వాలా, సాలగ్రామ, వీర, యోగానంద, లక్ష్మీనరసింహమూర్తు)లు క్షేత్రంగా ఉభయ తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి భక్తులను ఆకర్షిసూ ప్రఖ్యాత చెందియున్నది. సుప్రసిద్ధ పౌరాణిక క్షేత్రమునకు చారిత్ర ప్రసిద్ధివుంది. ఈఆలయం ప్రాకారాదులు సుమారు తొమ్మిది వందల సంవత్సరములకు పూర్వం రెడ్డి రాజులతో నిర్మాణ మయ్యింది. ఆలయం సకల వైభవములతో, సర్వాంగసుందరంగా తీర్చిదిద్దబడి సర్వతోముఖాభివృద్ధి చెంది భాసిల్లుతోంది. ఈక్షేత్రం కవిత్రయంలో ఒకరైన ఎర్రాప్రగడ, కవిసార్వభౌముడు శ్రీనాధుడు మహాకవులు నారాయణతీర్థులు, వాగ్గేయకారులు దర్శించి కృతార్థులైనట్లు చారిత్ర ప్రశస్థివుంది. ప్రశాంతమైన వాతావరణం కృష్ణవేణి తరంగనాదములతో ప్రకృతి సహజ సౌందర్యములను నిండుగా అలంకరించుకొని భక్తకోటికి ముక్తిమార్గమై అలరారుతుంది. ఈదేవాలయమునకు ప్రస్తుత వంశపారంపర్య ధర్మకర్తలు డాక్టర్ వెలగపూడి లక్ష్మణ ఇందిరాదత్తు ధార్మిక కృషి చేస్తున్నారు. దేవాదాయ శాఖ తరపున కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్‌బాబు పాలనా వ్యవహారాలు నిర్వహిస్తున్నారు. ప్రతి నిత్యం పూజాకార్యక్రమాలు ఉదయం గం.11లకు శ్రీస్వామివారి తులసీ సహస్రనామార్చన, రాత్రి గం.7.30లకు శ్రీరాజ్యలక్ష్మి అమ్మవారికి కుంకుమ సమస్రనామార్చన, అష్టోత్తర నామార్చన నిర్వహిస్తారు. యాత్రికులకు బసచేయుటకు దేవాలయంలో గదుల వసతి కల్పించారు.

# జస్టిస్ వర్మ నోట్లకట్టల కేసులో సుప్రీంకు నివేదిక ఇచ్చిన కమిటీ!



**న్యూఢిల్లీ, మే 5:** జస్టిస్ యశ్వంత్‌వర్మ ఇంట్లో నోట్లకట్టలు లభించిన వైనంపై సుప్రీంకోర్టు నియమించిన ముగ్గురు న్యాయమూర్తుల విచారణ కమిటీ 40 రోజుల తర్వాత తన నివేదికను చీఫ్‌జస్టిస్ సంజీవ్‌ఖన్నాకు అంద చేసింది. ఇక నగదు రికవరీ అంశానికి సంబంధించి కూడా కమిటీ తన నివే దికలో సమగ్రంగా పొందుపరిచిందని సమాచారం. గడచిన మార్చి 25వ తేదీ సుప్రీంకోర్టు ముగ్గురు సభ్యుల విచారణ కమిటీని నియమించింది. జస్టిస్ షీల్‌నాగు, జస్టిస్ జిఎస్ సంధావాలియా, జస్టిస్ అనుశివరామన్ అను విభిన్న రాష్ట్రాలకు చెందిన న్యాయమూర్తులను ఈ కమిటీలో నియమించింది. జస్టిస్ వర్మకు వ్యతిరేకంగా వచ్చిన ఆరోపణలన్నింటిపైనా విచారణ చేయాలని ఆదేశించిన సుప్రీంకోర్టు ప్రస్తుతం వర్మను అలహాబాద్ హైకోర్టు సిట్టింగ్ జడ్జిగా నియమించింది. జస్టిస్ వర్మ అధికారిక నివాసంలో కూడా ఈ కమిటీ సోదాలు చేసింది. కమిటీ ముందు జస్టిస్ వర్మ తనపై ఉన్న ఆరోపణలన్నీ అవాస్తవాలని పేర్కొన్నారు. తన ఇంట్లో లభించినట్లు చెపుతున్న నగదు తన ఇంటి ఔట్‌హౌస్‌లో లభించిందని, ప్రధాన నివాసంలో కాదని తన కుటుంబం నివసిస్తున్న భవనంలో కానేకాదని వాదించారు. స్టోర్ రూమ్‌లో ఎప్పుడూ కూడా తాను నగదును దాచిపెట్టడం అనేది తన జీవితంలోనే లేదని అన్నారు. ఇదొక కుట్ర పూరితంగా మాత్రమే జరిగినట్లు భావిస్తున్నానని, ముందస్తు వ్యూహంతోనే తనపై కొందరు కుట్రలు చేసినట్లు తెలుస్తోందని చెప్పారు. ఎవరైనా అందరూ తిరుగాడే స్టోర్‌రూమ్‌లో బహిరంగంగా నగదును భద్రపరుచుకుంటారా అని ప్రశ్నించారు. తన లివింగ్ రూమ్‌కు పూర్తిగా దూరంగా ఉన్న ప్రాంతంలో జరిగిందని, మధ్యలో అడ్డుగోడ కూడా ఉందని, ఈలోపు మీడియా కూడా సొంత విచారణ జరిపి అప్రతిష్టపాలు చేసిందన్నారు.

# కొత్తగా గిరిజన హాస్టళ్లు

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త :** తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో కొత్తగా గిరి జన హాస్టళ్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ హాస్టళ్లు వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభమవుతాయి. తొలుత హైదరాబాద్ లోని బేగంపేట, రామంతపూర్ ప్రాంతాల్లో గిరిజన విద్యార్థుల కోసం ప్రత్యేక హాస్టళ్లు నిర్మించేందుకు చర్యలు చేపట్టింది. వీటికోసం కోసం రూ.20 లక్షలు, రూ. 1.33 కోట్లు ఖర్చు చేయనున్నారు.

# తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది

## కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ




సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ

**సిరిపూర్‌కాగజ్‌నగర్, (ఆదిలాబాద్), ప్రభాతవార్త:** తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. కొమరంభీమ్ ఆసీఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో ఆయన సోమవారం అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని ఉన్నారు. భూమి కోసం, భుక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఆదివాసీల జిల్లా ఇది అని కొనియాడారు. 3,900 కోట్ల రూపాయల విలువైన పనులను మొదలు పెట్టారు. కేంద్ర ప్రభుత్వం పిఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని చెప్పారు. రహదారులు మెరుగ్గా ఉండే దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని పేర్కొన్నారు. వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులు అనే నాలుగు అంశాలు దేశాభివృద్ధిని నిర్దేశిస్తాయన్నారు.

తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్రాల మధ్య అనుసంధానం పెంచేందుకు కీలకమైన ప్రాజెక్టును కేంద్రం చేపట్టిందని, రోడ్డు కనెక్టివిటీలో భాగంగా క్లిష్టమైన వంతెనలు, సొరంగమార్గాలు నిర్మిస్తున్నామని ఆయన వివరించారు. జోజిలా పాస్ టన్నెల్ వంటి నిర్మాణాలను చేపట్టారని, సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. నాగపూర్ నుంచి విజయవాడ కారిడార్ చేపట్టినట్లు ఆయన చెప్పారు. తెలంగాణ, మహారాష్ట్ర మధ్య రోడ్డు కనెక్టివిటీ మరింత పెరగనుందని. భద్రాచలం, బాసర, మేడారం వంటి ఆధ్యాత్మిక క్షేత్రాలను జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తున్నట్లు ఆయన వివరించారు. జగిత్యాల - కరీంనగర్ హైవే విస్తరణ పనులను కూడా త్వరలోనే చేపడతామన్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు ఎన్నో ప్రాజెక్టులు చేపట్టారని అందులో భాగంగా అంబర్‌పేటలో నిర్మించిన పైవంతెనను కూడా ప్రారంభించినట్లు స్పష్టం చేశారు. కాలుష్య నియంత్రణలో భాగంగా ఎలక్ట్రిక్, సిఎన్‌జీ వాహనాలను కేంద్రం ప్రోత్సహిస్తోందని, పెట్రోల్ వాహనాలకు బదులుగా విద్యుత్ వాహనాలు ఇంకా పెరగాల్సిన అవసరం ఉందని అన్నారు. వీటితో రవాణా ఖర్చు బాగా తగ్గడమే కాకుండా పర్యావరణ హితంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఒకప్పుడు రైతు అంటే కేవలం ఆహార ధాన్యాలు మాత్రమే ఉత్పత్తి చేసేవారని, ప్రస్తుతం రైతు అంటే విద్యుత్ దాత, ఇందన దాత, పవన విద్యుత్ దాత, బిట్యుమిన్, హైడ్రోజన్ దాతలుగా మారారని అన్నారు. విదర్భలో రైతుల ఆత్మహత్యలు నివారించేందుకు అమృత్ సరోవర్ కింద చెరువల నిర్మాణ చేపట్టారని, దీని ద్వారా పంటలకు సమృద్ధిగా నీటిని అందించినట్లు వివరించారు. అదేవిధంగా తెలంగాణలో కూడా నీటిని నిల్వ చేసుకుని రైతలుకు, భవిష్యత్తు తరాలకు నీటిని అందించాలని ఆయన సూచించారు.

సమావేశంలో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లా డుతూ కశ్మీర్ నుంచి కన్యా కుమారి వరకు కనెక్టి విటీని పెంచడం మోడీ సర్కార్ లక్ష్యమని అన్నారు. తెలం గాణలో జాతీయ రహదారుల విస్తీర్ణం 5వేల కి.మీ దాటిందని చెప్పారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ రూ.3,900 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు. ప్రారంభోత్సవాలు చేశారు.

# ఆర్‌టిసి సమ్మె నేపథ్యంలో మంత్రి పొన్నంతో పలు సంఘాల నేతల చర్చలు

## సమ్మెకు వెళ్లొద్దని మంత్రి సూచన

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో ఈ నెల 7 నుంచి(6 అర్థరాత్రి) నుంచి సమ్మెకి కొన్ని సంఘాలు వెళుతున్న నేపథ్యంలో సోమవారం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కొన్ని సంఘాలు చర్చలు జరిపాయి. మినిస్టర్ క్వార్టర్స్ లో రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ని ఆర్‌టిసిలోని పలువురు సంఘాల నేతలు కలిశారు. మంత్రిని కలిసిన వారిలో ఆర్‌టిసి జేఏసి చైర్మన్ టిఎంయూ జనరల్ సెక్రెటరీ అశ్వద్ధామ రెడ్డి, ఎన్‌ఎంయూ జనరల్ సెక్రెటరీ నరేందర్, కార్మిక సంఘ్ జనరల్ సెక్రెటరీ ఎర్ర స్వామికుమార్, ఎస్‌టిఎంయు జనరల్ సెక్రెటరీ పున్న హరి కృష్ణ ఉన్నారు. ఆర్‌టిసిలోని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి గారి దృష్టికి సంఘాల నేతలు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ సంఘాల నాయకులతో మాట్లాడుతూ.. ఆర్‌టిసి సమస్యలపై సంస్థ సంక్షేమం కోరే ఎవరైనా, ఎప్పుడైనా కలిసి సమస్యలు చెప్పుకోవచ్చని.. ఎల్లప్పుడూ మీకు ఎప్పుడు అందుబాటులోనే ఉంటానని మంత్రి తెలిపారు. సమస్యలు వినడానికి తాను, ముఖ్యమంత్రి కార్యాలయం తలుపులు కూడా ఎప్పుడూ తెరిచే ఉంటాయన్నారు. సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యం ఈ మూడింటికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఇప్పుడిప్పుడే సంస్థ కోలుకుంటోందని, సమస్యలు తొలుగుతు న్నాయని.. ఈ సమయంలో సమ్మె చేయవద్దని ఆర్‌టిసి కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్నట్టు మంత్రి పొన్నం తెలిపారు. కార్మికులు, సిబ్బంది సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి సమస్య పరిష్కారానికి చొరవ తీసుకుంటానని తెలిపారు. ఆర్‌టిసికి 16 నెలలుగా ఎన్నో మంచి కార్యక్రమాలు చేశామన్నారు. ఆర్‌టిసి ఉద్యోగులు సమ్మె చేస్తే ప్రజలు ఇబ్బందులు పడుతారని ఆందోళన వ్యక్తం చేశారు. గత 10 సంవత్సరాలుగా ఆర్‌టిసిని గత పాలకులు నిర్వీర్యం చేశారని.. ఒక్క బస్సు కొనుగోలు చేయలేదు. ఒక్క ఉద్యోగం కూడా నియామకం చేయలేదు, సిసిఎస్, పిఎఫ్ పైసలు వాడుకున్నారని మంత్రి పొన్నం మండిపడ్డారు. ఆర్‌టిసి ఉద్యోగులకు 2013 నుండి చెల్లించాల్సిన బాండ్ మొత్తం రూ.400 కోట్లు చెల్లించింది కాంగ్రెస్ సర్కారేనని గుర్తు చేశారు. 2017 పే స్కేల్ 21 శాతం ఇచ్చింది.. సంవత్సరానికి రూ. 412 కోట్లు భారం పడుతుందన్నారు. పిఎఫ్ ఆర్గనైజేషన్ సుదీర్ఘ కాలంగ పెండింగ్‌లో ఉన్న రూ. 1039 కోట్లు చెల్లించాం. నెలవారీ పిఎఫ్ కంట్రిబ్యూషన్ జనవరి 2024 నుండి క్రమం తప్పకుండా చెల్లించబడుతుందన్నారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సిసిఎస్ బకాయిలు ఉద్యోగులకు రూ. 345 కోట్లు చెల్లించామన్నారు. నెలవారీ సిసిఎస్ కంట్రిబ్యూషన్ జనవరి2024 నుండి క్రమం తప్పకుండా చెల్లించబడుతుందని.. 1500 మంది కారుణ్య నియామకాలు చేపట్టామన్నారు. ప్రభుత్వం ఆర్‌టిసిలో 3038 మంది ఉద్యోగులను రిక్రూట్‌మెంట్ చేయడానికి అనుమతి ఇచ్చిందన్నారు.

**సమ్మె జయప్రదం చేయాలని జెఏసి కవాతు**

ఆర్‌టిసిలోని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 7(6అర్థరాత్రి) నుంచి సమ్మె చేయతలపెట్టిన జెఏసి అధ్వర్యంలో సోమవారం సాయంత్రం కార్మికులు కవాతు నిర్వహించారు. కార్మికుల కవాతు ప్రభుత్వ, యాజమాన్యాలకు కనువిప్పు కలగాలని.. సమ్మెలో పేర్కొన్న డిమాండ్స్ పరిష్కరింప చేయాలని కోరారు. ఇప్పుడు కాక పోతే ఇంకెప్పుడు ఉద్యమం చేసే అవకాశం ఉండదు. ఇదే చివరి అవకాశం, ఇదే చివరి పోరాటం, రండి కదలండి, కదిలించండి, బాంచెన్ బతుకులు వీడండి.. భరిగీసి బరిలోదిగండి.. సమ్మె సమరభేరి మ్రోగించండి అంటూ నినాదాలు చేస్తూ సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు ఆర్‌టిసి కళాభవన్ నుంచి ఆర్‌టిసి బస్ భవన్ వరకు కార్మికులు జెఏసి అధ్వర్యంలో కవాతు నిర్వహించారు.


# శ్రవణ్‌రావు మధ్యంతర బెయిల్ రద్దుకు పిటిషన్

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో సుప్రీంకోర్టు నుంచి అరెస్టు కాకుండా మధ్యంతర బెయిల్ పొందిన మీడియా అధినేత శ్రవణ్‌రావు విషయంలో కఠినంగా వ్యవహరించాలని పోలీసులు నిర్ణయించారు. సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ ఉత్తర్వుల ప్రకారం పోలీసుల విచారణకు సహకరించాల్సిన శ్రవణ్‌రావు దానికి భిన్నంగా వ్యవహరిస్తుండడంతో ఆయనుకున్న బెయిల్‌ను రద్దు చేయించేందుకు సిట్ పోలీసులు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయాలని నిర్ణయించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు వెలుగు చూడకముందు అమెరికాకు వెళ్లిపోయిన శ్రవణ్‌రావు సుప్రీంకోర్టులో పోలీసుల అరెస్టు నుంచి లభించిన మధ్యంతర బెయిల్ తరువాతే భారత్‌కు రావడం తెలిసిందే. దీని తరువాత ఆయనను పోలీసులు మూడుసార్లు విచారించడం తెలిసిందే. అయితే పోలీసుల విచారణలో ఆయన పెద్దగా సహకరించలేదని తెలిసింది. ముఖ్యంగా గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో వాడిన ఫోన్లను అప్పగించాలని కోరినా శ్రవణ్‌రావు పట్టించుకోలేదని తెలిసింది. పోలీసులు కోరిన ఫోన్లకు బదులు వేరే ఫోన్లను ఆయన ఇవ్వడంతో సిట్ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా శ్రవణ్‌రావు వైఖరి, ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో ఆయనుకున్న మధ్యంతర బెయిల్‌ను రద్దు చేయించాలని సిట్ అధికారులు నిర్ణయించారు.

# రక్షణ శాఖ కార్యదర్శితో ప్రధాని మోడీ భేటీ

## ఉద్రిక్తతల తాజా పరిస్థితిపై చర్చలు





**న్యూఢిల్లీ, మే 5:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్తాన్ మధ్య తీవ్రమైన ఉద్రిక్తతలు నెలకొన్నాయి. అదే సమయంలో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ ఏ క్షణమైనా దాడి చేయొచ్చన్న ఊహాగానాలు వెలువడుతున్న వేళ, ప్రధాని నరేంద్రమోడీతో భారత రక్షణ కార్యదర్శి రాజేశ్‌కుమార్‌సింగ్ సోమవారం మధ్యాహ్నం సమావేశమయ్యారు. ఆదివారం వైమానికదళ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్, శనివారం నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ కె. త్రిపాఠితో ప్రధాని మాట్లాడారు. ఈ ఇద్దరితో మోడీ భద్రతా పరిస్థితిపై చర్చించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా అరేబియా సముద్రంలోని క్లిష్టమైన మార్గాల్లోని పరిస్థితిని ప్రధానికి నేవీచీఫ్ త్రిపాఠి వివరించారు. వైమానికదళ చీఫ్, నేవీ చీఫ్‌తో మాట్లాడిన మోడీ, తాజాగా రక్షణ కార్యదర్శితో భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాంలో 26 మందిని బలి గొన్న ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పాలని కేంద్రం ఇప్పటికే ప్రతిన బూనింది. ఈ క్రమంలో గత మంగళవారం జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ఆర్మీకి పూర్తి స్వేచ్ఛనివ్వాలని ప్రధాని మోడీ నిర్ణయించారు. దీంతో భద్రతా ఉన్నతాధికారులతో ఇప్పుడు వరుసగా కీలక భేటీలు నిర్వహిస్తుండటం చర్చనీయాంశంగా మారింది.

యుద్ధ సన్నద్ధత చర్యలు ప్రారంభించామని సంకేతాలు న్నట్లుగా గంగా ఎక్స్‌ప్రెస్‌వేపై జెట్ విమానాల ల్యాండింగ్, టేకాఫ్ విన్యాసాలు కూడా చేసింది. త్రివిధ దళాధిపతులతో వేరువేరుగా సమావేశాలు నిర్వహించిన తర్వాత ఇపుడు కొత్త రక్షణశాఖ కార్యదర్శితో జరిగిన సమావేశం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. నేరుగా రంగంలోకి దిగి దాడులు చేయకపోయినా పాకిస్థాన్‌ను నలువైపులా దిగ్బంధం చేస్తున్న భారత్ సింధు జలాల నిలిపివేత, బగలిహార్, సలాల్‌డ్యామ్‌లలో నీటిని నిలిపివేసింది. ఎగుమతి దిగుమతులు కూడా రద్దు చేసుకుంది. అదే క్రమంలో పాక్ ఓడలను కూడా నిషేధించింది. భారత్ ఓడలను పాక్‌వైపు వెళ్లవద్దని కూడా ఆదేశాలు జారీ చేసింది. భారత్ గగనతలాన్ని పాక్ విమానాలకు మూసివేసింది. అలాగే పాక్ కూడా భారత విమానసర్వీసులను తమ గగనతలంలోకి అనుమతించడం లేదు. సరిహద్దుల్లో ఇప్పటికీ కవ్వింపు కాల్పులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ప్రధాని మోడీ వేరువేరుగా నిర్వహిస్తున్న సమావేశాలు అత్యంత ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి.

ఇదిలా ఉంటే భారత్‌పై పాకిస్థాన్ సైబర్ దాడులకు దిగినట్లు తెలుస్తోంది. భారత రక్షణ వైబ్‌సైట్లు లక్ష్యంగా పాకిస్థానీ హ్యాకర్లు సైబర్ దాడులు చేసినట్లు సమాచారం. ఇండియన్ మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీస్, మనోహార్ పారికర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిఫెన్స్ స్టడీస్ అండ్ అనాలిసిస్ సంస్థలపై హ్యాకింగ్ చేసి విలువైన సమాచారాన్ని సేకరించినట్లు వారు పేర్కొన్నట్లు చెప్పాయి. రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వరంగ సంస్థ అయిన ఆర్మర్డ్ వెహికల్ నిగమ్ లిమిటెడ్ అధికారిక వెబ్‌సైట్‌ను శాశ్వతంగా క్లోజ్ అయ్యేలా హ్యాకర్లు ప్రయత్నించినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. దీంతో వెబ్‌సైట్‌ను క్షుణ్ణంగా ఉద్దేశపూర్వకంగా ఆడిట్ చేయడానికి ఆఫ్‌లైన్‌లో ఉంచినట్లు చెప్పాయి. అదే సమయంలో సైబర్ భద్రతా నిపుణులు, ఏజెన్సీలు చురుకుగా పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నాయి. భద్రతా మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి, డిజిటల్ రక్షణను బలోపేతం చేయడానికి, తదుపరి చొరబాటు ప్రయత్నాల నుంచి రక్షణ కల్పించడానికి అధికారులు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపాయి. భవిష్యత్తులో సైబర్ బెదిరింపుల వల్ల ఎలాంటి నష్టం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడంపై దృష్టి సారించినట్లు వెల్లడించాయి

# పాకిస్థాన్‌కు భారత్ వరుస షాక్‌లు

## తాజాగా సలాల్ డ్యామ్ నీటిసరఫరా నిలిపివేత

**న్యూఢిల్లీ, మే 5:** పహల్గాం ఉగ్రదాడికి భారత్ నిశ్శబ్దంగా ప్రతీకార చర్యలు మొదలుపెట్టింది. ఇప్పటికే బాగ్‌లిహార్ డ్యామ్ నీటిని ఆపేయగా తాజాగా సలాల్ డ్యామ్‌ను కూడా మూసివేసింది. ఈ రెండు హైడ్రో పవర్ ప్రాజెక్టుల రిజర్వాయర్ల నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు అవసరమైన పూడికతీత పనులు చేపట్టింది. ఇప్పటికే సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడంతో దీనికి సంబంధించిన సమాచారాన్ని పాక్‌కు వెల్లడించలేదు. తొలిసారి ఆ ఒప్పందానికి భిన్నంగా భారత్ తీసుకొన్న తొలిచర్యగా నిపుణులు చెబుతున్నారు. ఇదే సమయంలో జమ్ముకశ్మీర్‌లో నిలిచిపోయిన ఆరు ప్రాజెక్టుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. జమ్ములోని రాంబన్‌లో చినాబ్ నదిపై ఉన్న బాగ్‌లిహార్ జలాశయం నుంచి నీటి సరఫరాను భారత్ నిలిపివేసింది. విద్యుదుత్పత్తికి ఉద్దేశించిన ప్రాజెక్టు నుంచి నీటిని వదలకపోవడం వల్ల పాక్‌లోని పంజాబ్ ప్రావిన్సుకు సాగునీరు అందడం లేదు. ఉపగ్రహ చిత్రాలు దీనిని ధ్రువీకరిస్తున్నాయి. జీలం నదిపై ఉన్న కిషన్‌గంగ జలాశయం నుంచి కూడా నీటిని పాక్‌కు వెళ్లనివ్వకుండా అడ్డుకోవాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. అంతేకాకుండా జమ్ము కశ్మీర్‌లోని డ్యామ్‌లలో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుకునే పనులను భారత్ వేగవంతం చేస్తోంది. బాగ్‌లిహార్, సలాల్ డ్యామ్‌లలో పూడికతీత పనులను భారత్ చేపట్టింది. ఈ ప్రాజెక్టుల్లో పూడికతీత పనులు చేపట్టడం ఇదే తొలిసారి. ఇంతకు ముందు ఇలాంటి చర్యలపై పాకిస్థాన్ అభ్యంతరం చెప్పేది. సింధునదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేయడంతో పాక్‌కు చెప్పకుండానే ఇప్పుడు భారత్, డ్యాంల నీటినిల్వ సామర్థ్యాన్ని పెంచుతోంది. తద్వారా విద్యుత్ ఉత్పత్తి



సామర్థ్యాన్ని భారత్ పెంచుకునే వీలు ఉంటుంది. గతవారంనుంచే రిజర్వాయర్‌లో బురదను తొలగించేందుకు ఫ్లషింగ్ ప్రక్రియను భారత్ మొదలుపెట్టింది. దాదాపు మూడు రోజులపాటు ఇది కొనసాగింది. ఈ పనులను ప్రభుత్వ రంగ సంస్థ ఎన్‌హెచ్‌పిసి పర్యవేక్షిస్తోంది. ఇలాంటి ప్రాజెక్టులు ఈ ప్రాంతంలో అరడజను కంటే ఎక్కువగా ఉన్నాయి. వాటిలో కూడా ఇదే విధంగా పూడికతీత పనులు భారత్ చేపడితే పాకిస్థాన్‌కు నీరు వెళ్లడం తగ్గుతుంది. పాకిస్థాన్‌లో వ్యవసాయ రంగం 80 శాతం సింధూ నదీ జలాలపైనే ఆధారపడుతోంది. ఈ నేపథ్యంలో భారత్ తీసుకుంటున్న చర్యలు దాయాదిపై పెను ప్రభావాన్ని చూపుతాయి. బురద తొలగింపు పనుల కోసం డ్యాంలలో ఉన్న నీటిని ఒకేసారి కిందకు వదలాల్సి వస్తుంది. అందుకే ఈ నెల 1 నుంచి 3వ తేదీ వరకు చీనాబ్ నదిలో నీటిమట్టం ఒక్కసారిగా పెరిగింది. పాకిస్థాన్ వైపు వరద లాంటి పరిస్థితి సంభవించింది. సలాల్ ప్రాజెక్టు విద్యుత్ ఉత్పత్తి సామర్థం 690 మెగావాట్లు. బాగ్‌లిహార్ ప్రాజెక్టు విద్యుత్ ఉత్పత్తి సామర్థం 900 మెగావాట్లు. సలాల్ డ్యామ్‌ను 1987లో, బాగ్‌లిహార్‌ను 2009లో ప్రారంభించారు. అయితే వీటిలో బురద తొలగింపునకు గతంలో పాకిస్థాన్ ఒప్పుకోకపోవడం వల్ల వీటి సామర్థం కంటే తక్కువగానే అక్కడ విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. సింధు నదీ జలాల ఒప్పందం నిలిపి వేయడంలో పాక్‌తో సంబంధం లేకుండానే ఈ ప్రాజెక్టుల్లో పూడికతీత పనులను భారత్ చేపట్టింది. ముఖ్యంగా జమ్ముకశ్మీర్ ప్రాంతంలో గతంలో నిలిచిపోయిన ఆరు ప్రాజెక్టుల నిర్మాణాన్ని కూడా కేంద్రం వేగవంతం చేయాలని భావిస్తోంది. ఈ ఆరు పూర్తయిన తర్వాత, జమ్ము కశ్మీర్ 10 వేల మెగావాట్ల వరకు విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి అవకాశం ఉంటుంది.

సింధు జలాల ఒప్పందం ప్రకారం పాక్‌కు కేటాయించిన మూడు నదుల్లో విద్యుత్ ఉత్పత్తి డ్యాంలను మాత్రమే నిర్మించే అవకాశం భారత్‌కు ఉండేది. ఇప్పుడు ఆ ఒప్పందాన్ని పక్కనపెట్టడంతో భారత్ పెద్ద ఎత్తున నీటి నిల్వ ప్రాజెక్టులు చేపట్టవచ్చు. సింధూ జలాల ఒప్పందం అమల్లో లేకపోవడం వల్ల పాక్‌కు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం భారత్‌కు లేదు. మన ప్రాజెక్టుల్లో ఇష్టం వచ్చిన మార్పులు చేసుకోవచ్చని సెంట్రల్ వాటర్ కమిషన్ మాజీ అధిపతి కుష్వేందర్ వోహ్రా పేర్కొన్నారు.

## విదేశాల్లో నిర్మించే సినిమాలపై 100 శాతం టారిఫ్

### అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



**వాషింగ్టన్, మే 5:** టారిఫ్ బాంబుతో ప్రపంచ దేశాలతోపాటు అమెరికన్లనూ అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వణికిస్తున్నారు. ఇప్పటికే సుంకాల మోతతో పలు రంగాలను కుదిపేసిన ఆయన.. సినీ పరిశ్రమనూ వదల్లేదు. విదేశాల్లో చిత్రీకరించి అమెరికాలో విడుదల చేసే సినిమాలపై 100 శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్లు తాజాగా సంచలన ప్రకటన చేశారు. కొందరు హాలీవుడ్‌ను నాశనం చేస్తున్నారని, అందుకే ఈ నిర్ణయం తీసుకోక తప్పలేదని ట్రంప్ వెల్లడించారు. ఈ మేరకు తన ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. 'అమెరికాలో సినీ పరిశ్రమ వేగంగా పతనమవుతోంది. మా దర్శక, నిర్మాతలు, స్టూడియోలను యునైటెడ్ స్టేట్స్ నుంచి దూరం చేసేందుకు ఇతర దేశాలు అన్ని రకాలుగా ప్రోత్సాహకాలు అందిస్తున్నాయి. దీంతో హాలీవుడ్, ఇతర సినీరంగ విభాగాలు నాశనమవుతున్నాయి. ఇతర దేశాలు చేస్తున్న సమష్టి కుట్ర ఇది. దీన్ని దేశ భద్రతకు ముప్పుగా పరిగణిస్తున్నాం. అందువల్ల, విదేశీ గడ్డపై నిర్మించి మన దేశంలోకి వచ్చే సినిమాలపై 100 శాతం సుంకం విధించే ప్రక్రియను వెంటనే ప్రారంభించేలా వాణిజ్య శాఖ, వాణిజ్య ప్రతినిధులకు అధికారాలు ఇస్తున్నా' అని ట్రంప్ రాసుకొచ్చారు. దీనిపై అమెరికా వాణిజ్య మంత్రి హోవర్డ్ లుట్నిక్ స్పందిస్తూ 'మేం దానిపై పనిచేస్తున్నాం' అని సమాధానమిచ్చారు.

అయితే, అమెరికాలో సినిమాలను విడుదల చేసే విదేశీ నిర్మాణ సంస్థలకు ఈ టారిఫ్‌లు విధిస్తారా? ఓవర్సీస్‌లో నిర్మించే అమెరికా సినిమాలపై వేస్తారా అన్న దానిపై స్పష్టం లేదు. త్వరలోనే దీనిపై పూర్తి వివరాలు వెల్లడి కానున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సినిమాలను వస్తువుగా కాకుండా మేధో సంపత్తిగా పరిగణిస్తుండటంతో వీటిపై ఎలాంటి టారిఫ్‌లు విధించడం లేదు. అయితే, హాలీవుడ్ వెలుపల షూటింగ్‌లు చేసే సినిమాలు, టెలివిజన్ కార్యక్రమాలకు కొన్ని నగరాలు భారీ ఎత్తున పన్ను మినహాయింపులు కల్పిస్తున్నాయి.

దీంతో ఇటీవల కాలంలో చాలా నిర్మాణ సంస్థలు తమ కార్యకలాపాలను హాలీ వుడ్ నుంచి టొరంటో (కెనడా), డబ్లిన్ (ఐర్లాండ్) వంటి నగరాలకు తరలించాయి. ఈ క్రమంలోనే ట్రంప్ తాజా చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.

## కెనడా నుంచి హిందువులను పంపించేయండి

### ఖలిస్థానీల దుష్ప్రచారం




**ఒట్టావా, మే 5:** కెనడాలో ఖలిస్థానీల దుశ్చర్యలు ఆగడం లేదు. తాజాగా ఆ దేశం నుంచి 8 లక్షల మంది హిందువులను వెనక్కి పంపించాలంటూ వేర్పాటువాదులు టొరంటోలోని మాల్టన్ గురుద్వారాలో ఓ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు భారత ప్రధాని మోడీ, హోమ్‌మంత్రి అమిత్‌షా, విదేశాంగ మంత్రి జైశంకర్ బొమ్మలను అభ్యంతరకర రీతిలో ఓ బోనులో పెట్టి ప్రదర్శించారు. ఇటీవల ఖలిస్థానీ మద్దతుదారులు ఓ గురుద్వారా, మందిరంలో విధ్వంసం సృష్టించారు. ఆ తర్వాత ఈ కార్యక్రమం జరగడం గమనార్హం.

కెనడాలోని హిందూ సమాజానికి చెందిన ఓ నాయకుడు షవన్ బిండా ఈ విడియోను ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఇది భారత ప్రభుత్వంపై చేస్తున్న ఆందోళన కాదు. ఖలిస్థానీ గ్రూపునకు ఉన్న హిందూ వ్యతిరేకత ఇది. కెనడాలో జరిగిన అతి భయంకరమైన దాడికి ఈ గ్రూపే కారణం' అని రాసు కొచ్చారు. ఆయన కనిష్కా బాంబింగ్ ఘటనను గుర్తు చేస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

కెనడాకు చెందిన విలేకరి డానియల్ బోర్డ్‌మన్ కూడా హిందూ వ్యతిరేకతను రెచ్చగొడుతూ ఖలిస్థానీలు నిర్వహించిన కార్యక్రమం విడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. అంతేకాదు ఖలిస్థానీలపై చర్యలు తీసుకోవడంలో కొత్త ప్రధాని మార్క్ కార్నీకిక మాజీ ప్రధాని ట్రూడోకు ఏమైనా తేడా ఉందా అని ప్రశ్నించారు.

ఖలిస్థానీలు కేంద్ర మంత్రులను బెదరించడం ఇదే తొలిసారి కాదు. ఇటీవల రైల్వే శాఖ సహాయ మంత్రి రవనీత్‌సింగ్ బిట్టూను హత్య చేయడానికి వారు కుట్రలు పన్నుతున్నారన్న ఆరోపణలు వచ్చాయి. ఈ విషయాన్ని స్వయంగా ఆయనే వెల్లడించారు. సామాజిక మాధ్యమాల్లో లీకైన కొన్ని స్క్రీన్‌షాట్లు తన దృష్టికి వచ్చినట్లు పేర్కొన్నారు. కేంద్రమంత్రి అమిత్‌షాపై కూడా ఖలిస్థానీ సంస్థ వారిస్ పంజాబ్‌దే నాయకులు కక్ష పెంచుకొన్నట్లు పేర్కొన్నారు

## స్వల్పశ్రేణి క్షిపణిని పరీక్షించిన పాకిస్థాన్



**ఇస్లామాబాద్, మే 5:** 120 కి.మీ లక్ష్యం ఛేదించే ఫతా క్షిపణిని ప్రయోగించిన పాకిస్థాన్ పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మరోసారి క్షిపణి ప్రయోగంతో పాక్ కవ్వింపు చర్యలకు పాల్పడింది. భూతలంపైకి 120 కి.మీ లక్ష్యం ఛేదించే ఫతా క్షిపణిని ప్రయోగించింది. ఈ మేరకు స్థానిక టెలివిజన్ ఛానల్ పీటీవీ న్యూస్ తెలిపింది. ప్రయోగ పరీక్ష విజువల్స్‌ను కూడా ప్రసారం చేసింది. సైనికుల కార్యాచరణ, సంసిద్ధతను నిర్ధరించడం, క్షిపణుల అధునాతన నావిగేషన్ వ్యవస్థ సహా కీలకమైన సాంకేతిక పరిమితులను ధ్రువీకరించడమే లక్ష్యంగా తాజా ప్రయోగం చేపట్టినట్లు పాకిస్థాన్ తెలిపింది. అయితే ఇటీవలే 450 కి.మీ లక్ష్యం ఛేదించే అబ్దాలి క్షిపణిని ప్రయోగించింది దాయాది దేశం. ఇప్పుడు ఫతా సిరీస్ బాలిస్టిక్ క్షిపణి ప్రయోగాన్ని చేపట్టింది. అయితే ఏప్రిల్ 24, 25 తేదీల్లో కరాచీ తీరం వెంబడి ఎకనామిక్ ఎక్స్‌క్లూవ్ జోన్‌లో భూతలం నుంచి భూతలంపైకి క్షిపణి ప్రయోగాలు నిర్వహించేందుకు పాకిస్థాన్ నోటిఫికేషన్ జారీ చేసింది. అనంతరం ఏప్రిల్ 2627 మధ్య మరోసారి అలాంటి ప్రకటనే చేసింది. ఇటీవల ఏప్రిల్ 30 మే 2 మధ్య మరోసారి పరీక్షలు చేపడుతున్నట్లు ప్రకటించింది. ఇప్పుడు 120 కి.మీ లక్ష్యం ఛేదించే క్షిపణిని ప్రయోగించింది. పహల్గాం దాడి తరువాత భారత ప్రభుత్వం పాక్‌తో సంబంధాలను తెంచుకోవడానికి అనేక కీలక నిర్ణయాలు తీసుకుంది. దీంతో 11 రోజులుగా వాస్తవాధీన రేఖ వెంబడి పాక్ సైన్యం వరుసగా కాల్పులు జరుపుతోంది. ఉగ్రదాడి అనంతరం భారత్ తమపై ప్రతీకార దాడి చేసే అవకాశం ఉందని పాక్ మంత్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్కడి ప్రభుత్వం తమ సరిహద్దులో భారీ స్థాయిలో సైన్యాన్ని మోహరిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు గగనతల రక్షణ, ఫిరంగి వ్యవస్థలను సిద్ధం చేస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. ఏప్రిల్ 23న ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకుంది కేంద్ర ప్రభుత్వం. 1960 నాటి సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయాలని నిర్ణయించింది. పాక్ హైకమిషన్ అధికారులను పర్సనాలిటీ నాన్ గ్రాటాగా ప్రకటించింది. వారంలోపు భారతదేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది. సార్క్ వీసా మినహాయింపు పథకం కింద అందించిన వీసాలను రద్దు చేయాలని నిర్ణయం తీసుకుంది. పాక్‌కు చెందిన వస్తువుల ప్రత్యక్ష లేదా పరోక్ష దిగుమతులపై తక్షణ నిషేధం విధించింది.

## ఉద్రిక్తతలు కొనసాగితే భారత్ కంటే పాక్‌కే ఎక్కువ నష్టం

### మూడీస్ సర్వే



**న్యూఢిల్లీ, మే 5:** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ ఉద్రిక్తతలు ఇలాగే కొన సాగితే పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బ తింటుందని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ హెచ్చరించింది. ఉద్రిక్తతల వల్ల భారత్‌తో పోల్చు కుంటే పాకిస్థానే తీవ్రంగా నష్టపోతుందని తెలి పింది. ఉద్రిక్తతల కారణంగా పాకిస్థాన్ వృద్ధి రేటు మందగించడం, నిధుల సేకరణకు పాక్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో ఇబ్బందులు వంటివి తలెత్తుతాయని మూడీస్ పేర్కొంది. పాకిస్థాన్‌కు బాహ్య అప్పుల లభ్యత పరిమితమై పోవడంతోపాటు ఆ దేశ విదేశీ మారకద్రవ్య నిల్వలు కరిగిపోతాయని మూడీస్ హెచ్చరిం చింది. ఇప్పుడు విదేశీ అప్పుల చెల్లింపులకు అవి సరిపోని పరిస్థితి నెలకొన్నట్లు వెల్లడించింది. ఈ పరిస్థితుల్లో కూడా పాకిస్థాన్ ఐఎంఎఫ్ నిబంధనలు పాటించాల్సి ఉంటుందని పేర్కొంది. అదేవిధంగా భారత ఆర్థికవ్యవస్థ బలంగానే ఉంటుందని, స్థిరమైన వృద్ధిరేటును నమోదు చేస్తుందని మూడీస్ తెలిపింది. దీనికి తోడు నాణ్యమైన ప్రభుత్వ వ్యయాలు, ప్రజల వినిమయ శక్తి చెప్పుకోదగ్గ స్థాయిలోనే ఉంటా యంది. ప్రస్తుతప్రాంతీయ ఉద్రిక్తతల ప్రభావం అతిస్వల్పంగానే ఉంటుందని పేర్కొంది. భారత ఆర్థిక కార్యకలాపాల్లో పెద్దగా ఇబ్బందులు ఉం టాయని అనుకోబోమని, ఎందుకంటే భారత్‌కు పాక్‌తో ఉన్న ఆర్థిక సంబంధాలు అతి తక్కువని, భారత్ మొత్తం ఎగుమతుల్లో ఇస్లామాబాద్‌కు వెళ్లేవి 0.5శాతం మాత్రమేనని మూడీస్ వెల్లడిం చింది. 'ఇక మా జియోపొలిటికల్ అంచనా ప్రకా రం భారత్-పాక్ మధ్య పరిమిత స్థాయిలోనే సైనిక ప్రతిస్పందనలు ఉండవచ్చు. ఇక సమయాన్ని బట్టి అప్పుడప్పుడు ఇవి ఎగసిపడ వచ్చు. ఇరు దేశాలకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇలానే జరుగుతోంది. అంతేకాని విస్తృతస్థాయి సైనిక ఘర్షణకు ఇవి దారితీయవు' అని మూడీస్ రేటింగ్ ఏజెన్సీ పేర్కొంది.



## గుండీలు ఎక్కువ ఉన్నాయని నీట్‌కు నో..

### సకాలంలో స్పందించిన కానిస్టేబుల్

**చెన్నై, మే 5:** వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ యూజీ 2025 పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. అయితే పరీక్ష రాసేందుకు వచ్చిన తమిళనాడులోని ఓ విద్యార్థినికి వింత అనుభవం ఎదురైంది. తాను వేసుకున్న డ్రెస్‌కు ఎక్కువ బటన్స్ ఉన్నాయని పరీక్షకు అనుమతి ఇవ్వలేదు. కానీ, అక్కడే విధులు నిర్వహిస్తున్న ఓ మహిళ కానిస్టేబుల్ చేసిన సాయం వల్ల పరీక్షను రాయగలిగింది. తిరుప్పూర్ జిల్లాలోని ఏవీపీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ కూడా నీట్ పరీక్ష కేంద్రంగా ఉంది. విద్యార్థులను అధికారులు చెక్ చేసిన తర్వాత లోపలికి అనుమతిస్తున్నారు. ఈ క్రమంలోనే కనిమొళి అనే విద్యార్థి పరీక్ష రాయడానికి అక్కడికి వచ్చింది. హాల్ టికెట్, ఫొటోను పరీక్షించారు. ఆ తర్వాత ఆమె ధరించిన డ్రెస్‌కు ఎక్కువ బటన్స్ ఉన్నాయని, అది నిబంధనలకు విరుద్ధమని విద్యార్థిని లోపలికి అనుమతించలేదు. దీంతో ఆ విద్యార్థిని, ఆమె కుటుంబ సభ్యులు కలిసి బటన్స్ తొలగించేందుకు ప్రయత్నించారు. ఆ సమయంలోనే అక్కడే విధుల్లో ఉన్న ఓ మహిళ కానిస్టేబుల్ ఆ విద్యార్థికి జరిగింది చూసింది. వెంటనే ఆమె దగ్గరకు వచ్చి తన స్కూటీపై షాప్‌కు తీసుకెళ్లింది. అక్కడ ఓ కొత్త డ్రెస్ కొనుగోలు చేసి ఇచ్చింది. పరీక్షా సమయం లోపే విద్యార్థిని కేంద్రానికి తీసుకొచ్చింది. సకాలంలో విద్యార్థినికి సాయం చేసినందుకు మహిళ కానిస్టేబుల్‌ను అందరూ అభినందిస్తున్నారు. మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటలకు వరకు నీట్ పరీక్ష జరిగింది. దేశ వ్యాప్తంగా జరిగే ఈ పరీక్షకు నియమాలు కఠినంగానే ఉంటాయి. మధ్యాహ్నం 1.30 లోపే విద్యార్థులను పరీక్ష హాలులోకి అనుమతి ఇచ్చారు. నిమిషం ఆలస్యంగా వచ్చిన విద్యార్థులకు లోపలికి అనుమతి ఉండదు. ఉదయం 11 గంటల నుంచే లోపలికి అనుమతించారు. నిమిషం నిబంధనం కారణంగా పలు కేంద్రాల్లో ఆలస్యంగా వచ్చిన కొంతమంది విద్యార్థులను లోనికి అనుమతించలేని ఘటనలు కూడా కొన్ని చోట్ల జరిగాయి. ఉంగరాలు, చెవిపోగులు, గొలుసులు వంటివి ధరించకూడదని, అబ్బాయిలు అయితే ఫుల్ హ్యాండ్స్ ఉన్న షర్ట్‌లు వేసుకోకూడదన్న నిబంధనలు ఉన్నాయి.

## అమెరికాలో భారతీయ విద్యార్థి అరెస్టు



**నార్త్‌కరోలినా, మే 5:** అమెరికాలో ఉన్నత విద్య కోసం వెళ్లిన ఓ భారతీయ యువకుడు కటకటాలపాలయ్యాడు. చట్టాన్ని అతిక్రమించి మోసానికి పాల్పడినట్లు తేలింది. నార్త్ కరోలినాలో చోటుచేసుకున్న ఈ ఘటనలో, 21 ఏళ్ల కిషన్ కుమార్ సింగ్ అనే యువకుడు గైల్‌ఫోర్డ్ కౌంటీ పోలీసులకు పట్టుబడ్డాడు. వృద్ధ మహిళను మోసం చేసేందుకు అతను ఫెడరల్ ఏజెంట్‌లా నటించినట్టు అధికారులు వెల్లడించారు. స్టోక్స్‌డేల్ అనే ప్రాంతంలో నివసించే 78 ఏళ్ల వృద్ధురాలికి కొన్ని అనుమానాస్పద ఫోన్ కాల్స్ వచ్చాయి. కాల్ చేసిన వ్యక్తులు తమను ఫెడరల్ అధికారులు అని చెబుతూ, ఆమె బ్యాంకు ఖాతా ఒక నేరంలో భాగమైందని భయ పెట్టారు. వృద్ధురాలిని నమ్మబలికి, ఆమె డబ్బును తక్షణమే విత్‌డ్రా చేసి, భద్రత కోసం' తమకు అంద జేయాలని ఒత్తిడి చేశారు. ఈ క్రమం లో, ఆమె ఇంటికి ఫెడరల్ ఏజెంట్‌లా వేషధారణలో వచ్చిన వ్యక్తి కిషన్ కుమార్ సింగ్. డబ్బు తీసుకోవడానికి వచ్చిన క్షణానికే పోలీసులు అతన్ని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అప్పటికే ఆమె ఫిర్యాదు ఆధారంగా పోలీసులు అప్రమత్తమయ్యారు. కిషన్ కుమార్ సింగ్ విద్యార్థి వీసాతో 2024లో అమెరికా వచ్చాడని పోలీసులు తెలిపారు. ఒహాయోలోని సిన్సినాటి ప్రాంతంలో నివాసముంటున్న అతడు నేరంలో నేరుగా పాల్గొన్నట్లు పోలీసులు గుర్తించారు. గైల్‌ఫోర్డ్ కౌంటీ షెరీఫ్ డానీ హెచ్. రోజర్స్ కూడా అరెస్ట్‌ను అధికారికంగా ధృవీకరించారు. ఈ కేసులో దోషిగా తేలితే, కిషన్ కుమార్ సింగ్‌కు అమెరికా చట్టాల ప్రకారం కఠిన శిక్షలు ఎదురవుతాయి. వీసా రద్దు కావడం, ఆయనపై దేశం నుంచి బహిష్కరణ వలె చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయని నిపుణులు అంచనా.

## నెలలతరబడి తీర్పులు పెండింగ్‌పై సుప్రీం అసహనం



**న్యూఢిల్లీ, మే 5:** రిజర్వులో ఉంచిన తీర్పుల ప్రకటనలో నెలల తరబడి జాప్యంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పెండింగ్ లో ఉన్న తీర్పులపై నివేదికను నాలుగు వారాల్లోగా సమర్పించాలని అన్ని హైకోర్టులను దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. సోమవారం ఝార్ఖండ్‌కు చెందిన నలుగురు జీవిత ఖైదీల పిటిషన్‌ను విచారించిన సమయంలో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. 67 క్రిమినల్ కేసుల్లో తీర్పును రిజర్వ్ చేసిన తర్వాత ప్రకటించకపోవడం పట్ల ఝార్ఖండ్ హైకోర్టుపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. 2022లో ఝార్ఖండ్ హైకోర్టు తమ క్రిమినల్ అప్పీళ్లపై తీర్పు రిజర్వ్ చేసిం దని, కానీ ప్రకటించలేదని నలుగురు జీవిత ఖైదీలు ఇటీవల సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌ను జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం సోమవారం ఉదయం విచారణ చేపట్టింది. ఈ పరిణామంపై తీవ్రమైన అసహనం వ్యక్తం చేసింది. ఆ అంశంపై కొన్ని మార్గదర్శకాలను చట్టబద్ధం చేస్తామని ఈ సందర్భంగా ధర్మాసనం వెల్లడించింది. 2025 జనవరి 31వ తేదీ లేదా అంతకుముందు వరకు తీర్పు రిజర్వ్ అయినప్పటికీ ప్రకటించని క్రిమినల్ కేసుల తోపాటు ఇంకా తీర్పు కోసం వేచి ఉన్న అన్ని కేసులకు సంబంధించిన వివరాలను నివేదిక రూపంలో సమర్పించాలి. అందులో క్రిమినల్, సివిల్ విషయాలు విడిగా ఉండాలి. అది సింగిల్ లేదా డివిజన్ బెంచ్ అనే విషయం అయినా క్లారిటీగా ఉండాలి అంటూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే ఝార్ఖండ్ హైకోర్టు నివేదికను పరిశీలించిన తర్వాత సుప్రీంకోర్టు ఆ ఆదేశాలను జారీ చేసింది. 2022 జనవరి నుంచి 2024 డిసెంబర్ వరకు డివిజన్ బెంచ్ విచారించిన 56 క్రిమినల్ కేసుల్లో రిజర్వ్ అయినా తీర్పు ప్రకటించలేదని నివేదికలో హైకోర్టు పేర్కొంది. అంతకుముందు 11 క్రిమినల్ కేసుల్లో తీర్పు ప్రకటించలేదని తెలిపింది. దీంతో సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. గతంలో కూడా సకాలంలో తీర్పులు ప్రకటించకపోవడంపై హైకోర్టులకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కొంతకాలం క్రితం, అనిల్ రాయ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బిహార్ కేసులో జోక్యం చేసుకుంది.

## పాకిస్థాన్ నిధుల్లో కోత పెట్టండి..

### ఎడిబి అధ్యక్షుడితో సమావేశంలో కేంద్ర మంత్రి నిర్మల డిమాండ్



**న్యూఢిల్లీ, మే 5:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతిస్పందనగా పాకిస్తాన్‌పై భారత్ అన్ని రకాల చర్యలను చేపడుతోంది. దాని ఆర్థిక మూలాలను దెబ్బతీసే ప్రయత్నాలను భారత సర్కారు వేగవంతంగా చేసింది. ఈక్రమంలోనే ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఎడిబి) అధ్యక్షుడు మసాతో కందాతో భారత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమావేశమయ్యారు. ఉగ్రవాద కార్యకలాపాలకు వేదికగా మారిన పాకిస్తాన్‌కు నిధుల కేటాయింపును తగ్గించాలని ఆమె కోరారు. పాకిస్తాన్ ప్రభుత్వం, సైన్యం నుంచి ఉగ్రవాద సంస్థలకు నిధులు మళ్లుతున్నాయని నిర్మల పేర్కొన్నారు. ఫలితంగా ఉగ్రవాదం వ్యాప్తి జరుగుతోందన్నారు. ఇటలీ ఆర్థిక మంత్రి గియాన్‌కార్లో జియోర్గెట్టితో జరిగిన భేటీలోనూ ఇదే అంశాన్ని నిర్మలా సీతారామన్ ప్రస్తావించారని అధికార వర్గాలు తెలిపాయి. ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్ఎటిఎఫ్) గ్రేలిస్టులో మళ్లీ పాక్‌ను చేర్చాలని ఆమె కోరారని పేర్కొన్నాయి. తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న పాకిస్తాన్ ప్రస్తుతం ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఎడిబి), అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) సంస్థల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి రోజులు వెళ్లదీస్తోంది. వివిధ రంగాల అభ్యున్నతి కోసమని చెబుతూ ఈ సంస్థల నుంచి పాకిస్తాన్ అప్పులు తీసుకుంటోంది. ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్టులో మళ్లీ పాక్‌ను చేరిస్తే 2024 జులైలో మూడేళ్ల కాల వ్యవధి కోసం రూ.59వేల కోట్ల (7 బిలియన్ డాలర్ల) రుణ ప్యాకేజీని పాకిస్తాన్‌కు ఐఎంఎఫ్ మంజూరు చేసింది. దీనిపైనా ఐఎంఎఫ్ ఎదుట ఆందోళన వ్యక్తం చేయాలని భారత సర్కారు యోచి స్తోంది. ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్టులో మళ్లీ పాకిస్తాన్‌ను చేర్చాలని ఐరోపాదేశాలను భారత్ బలంగా డిమాండ్ చేస్తోంది. అందుకు అనుకూలంగా నిర్ణయం వెలువడితే పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థకు భారీ నష్టం కలుగుతుంది. ఆ దేశం అంతర్జాతీయ సంబంధాలు దెబ్బతింటాయి. అంతర్జాతీయ స్థాయిలో పాకిస్తాన్ ఆర్థిక ప్రతిష్ఠ దెబ్బతింటుంది. పాకిస్తాన్‌కు అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు అందించే నిధుల వినియోగంలో పారదర్శకత అవసరమని భారత్‌వాదిస్తోంది. తద్వారా పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలకు నిధులు చేరకుండా నిలువరించొచ్చని భారత సర్కారు సూచిస్తోంది. దీనివల్ల ప్రాంతీయసుస్థిరత సాధ్యమవుతుందని అంటోంది.

## జైళ్లు టార్గెట్‌గా మరో ఉగ్రదాడికి కుట్ర

### జమ్ము కాశ్మీర్‌లో జైళ్ల భద్రత పెంపు



**శ్రీనగర్, మే 5:** జమ్ముకశ్మీర్‌లో మరోభారీ ఉగ్రదాడి జరిగే ప్రమాదం ఉందని నిఘా వర్గాలు భద్రతా బలగాలను అప్రమత్తం చేశాయి. ఈసారి ముష్కరులు జైళ్లను లక్ష్యంగా చేసుకోనున్నట్లు తెలిసింది. జమ్ముకశ్మీర్ జైళ్లలో ఉన్న కీలక ఉగ్రవాద నాయకులను విడిపించేందుకు కుట్ర పన్నినట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. నిఘా వర్గాల హెచ్చరికలతో శ్రీనగర్ సెంట్రల్ జైల్, కోట్ బాల్వాల్ జైల్, జమ్ములోని జైళ్లకు భారీ ఎత్తున భద్రత కల్పించారు. పహల్గాం ఉగ్రదాడి దర్యాప్తులో భాగంగా చాలా మంది స్లీపర్ సెల్స్, ఓవర్ గ్రౌండ్ వర్కర్లను తీసుకొచ్చి ఈ జైళ్లలో ఉంచారు. వీరితో పాటు సైనిక వాహనంపై దాడికేసులో నిందితులైన నిస్సార్, ముష్తాక్ సహచరులను జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) ప్రశ్నిస్తోంది. ఈనేపథ్యంలో జైళ్లపై దాడి జరగొచ్చనే సమాచారం నిఘా వర్గాలకు సమాచారం అందింది. సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్) డీజీ శ్రీనగర్‌లో ఉన్నతాధికారులతో ఇందుకోసమే సమావేశమైనట్లు సమాచారం. 2023నుంచి జమ్ముకశ్మీర్‌లో జైళ్ల భద్రతను సీఐఎస్ఎఫ్ జవాన్లే చూసుకుంటున్నారు. ఇదే సమయంలో జమ్ము కశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలో సోమవారం భద్రతా దళాలు ముష్కరులు పన్నిన కుట్రను చేధించాయి. సైనిక బలగాలను లక్ష్యంగా చేసుకునేందుకు ఉగ్రవాదులు దాచిన కమ్యూనికేషన్ పరికరాలు, ఐదు ఐఈడీలను స్వాధీనం చేసుకున్నాయి. ఈ స్థావరం సురాన్ కోట్ ప్రాంతానికి అత్యంత సమీపంలోనే ఉంది. భద్రతా దళాలు, జమ్ముకశ్మీర్ పోలీసుల జాయింట్ ఆపరేషన్‌లోనే ఈ స్థావరాన్ని గుర్తించి, ధ్వంసం చేసినట్లు అధికారులు తెలిపారు. పహల్గాం దాడి తర్వాత కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘిస్తున్న పాకిస్థాన్ సరిహద్దుల్లో కవ్వింపులు కొనసాగిస్తూనే ఉంది. గత 11 రోజులుగా నియంత్రణ రేఖ వెంబడి కాల్పులు జరుపుతున్న పాక్, మే 4,5 తేదీల్లో అర్ధరాత్రి దాటినతర్వాత కాల్పులకు దిగారు. పలు చెక్‌పోస్టుల వద్ద చిన్న ఆయుధాలతో పాక్ రేంజర్లు కాల్పులు జరిపినట్లు భారత సైన్యం తెలిపింది. కుప్వారా, బారాముల్లా, పూంఛ్, రాజౌరి, నౌషెరా, సుందర్బని, అఖ్నూర్ సెక్టార్లలో కాల్పులు జరిగాయని వెల్లడించింది. పాక్ రేంజర్ల కాల్పులకు తగిన రీతిలో భారత్ బదులిచ్చినట్లు సైనిక వర్గాలు తెలిపాయి.

## పాక్ ఆర్మీచీఫ్ మేకపోతు గాంభీర్యం



**కరాచి, మే 5:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్‌లో వణుకు బయల్దేరి పైకి మేకపోతు గాంభీర్యంతో ఉంది. ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్ కూడా అదే బాటలో ఉన్నారు. భారత్ మాపై దాడులకు పూనుకుంటే ధీటుగా బదులిస్తామంటూ చెపుతున్నాడు. తాము ప్రాంతీయ శాంతికి కట్టుబడి ఉన్నప్పటికీ జాతీయ ప్రయోజనాలను దేశ ప్రాదేశిక సమగ్రతను కాపాడుకోడానికి మాసైనికులు సిద్ధంగా ఉన్నారంటూ మునీర్ చెప్పుకొచ్చాడు. పహల్గాం దాడికి వారం ముందు మునీర్ పాకిస్థాన్‌లో చేసిన కాశ్మీర్‌పై చేసిన ప్రసంగమే కారణమని భారత నిఘా వర్గాలు అనుమానించాయి. ఓవర్సీస్ పాకిస్థాన్‌కన్వెన్షన్‌లో మాట్లాడుతూ మన ఉద్దేశ్యం స్పష్టం కాశ్మీర్ గతంలోను మన జీవనాడిగా ఉంది. భవిష్యత్తులోనూ ఉంటుందని దానిని మనంఎ ప్పటికీ మరిచిపోలేం. కశ్మీరీ సోదరుల పోరాటంలో వారిని ఒంటరిగా వదిలేయలేం. మనజీవితంలోని ప్రతి అంశం లోనూ హిందువులకంటే భిన్నమని భావించిన మనపూర్వీకుల ఆలోచనలను అప్పుడే వారుగుర్తుంచుకుంటారని అన్నాడు. ఈ వ్యాఖ్యల తర్వాతనే పహల్గాం దాడిచోటుచేసుకుంది. అదే సమయంలో పాక్ వాయుసేనకు చెందిన రవాణా నిఘా విమానాలను కరాచినుంచి లాహోర్, రావల్పిండి బేస్‌లకు తరలించడం అనుమానాలను బలపరుస్తోంది. 2019లో పుల్వామాలో సీఆర్‌పిఎఫ్ వాహనంపై దాడిజరిగినపుడు మునీర్‌పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ అధిపతిగా ఉన్నారు. ఆ దాడి ఆయన కనుసన్నల్లోనే జరిగిం దని చెపుతారు. ఇపుడు ఆయనే ఆర్మీచీఫ్ కావడంతో భారత్‌ను లక్ష్యంగా చేసుకుని ఉగ్రమూకను ఉసిగొలుపుతున్నారన్న ఆరోపణలున్నాయి.

## యువత సంక్షేమం కోసం 20 లక్షల ఉద్యోగాల

# కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి

**బెట్టింగ్ ను నియంత్రించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.**

**టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం వి ప్రణవ్ గోపాల్**



విశాఖపట్నం, మే 5, (ప్రభాత వార్త) : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యువత సంక్షేమం కోసం 20 లక్షల ఉద్యోగాల కల్పించటమే లక్ష్యంగా పని చేస్తుందని టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం వి ప్రణవ్ గోపాల్ అన్నారు. గడచిన 11 నెలల్లో 16,347 పోస్టులతో మెగా డి ఎస్ సి, 6100 కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ, రూ.8.5 లక్షల కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు నెలకొల్పడం ద్వారా 5 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఏ పి పి ఎస్ సి ని నిర్వీర్యం చేసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే దానిని బలోపేతం చేసి నిరుద్యోగ యువతకు అండగా నిలబడేలా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. యువత అనేది దేశానికి ఒక సంపద లాంటిది అని, యువత శక్తి సామర్థ్యాలు సమాజాభివృద్ధి కోసం ఉపయోగిస్తే ఎన్నో సంచలనాలు చేయవచ్చని అన్నారు. వైసీపీ హయాంలో యువత ను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, కొత్త పరిశ్రమలు రాక, ఉన్నవి తరలిపోవటం, నిరుద్యోగ భృతి రద్దు, ఉద్యోగ నోటిఫికేషన్లు లేకపోవటం, స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు రద్దు వంటి వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ నిర్ణయాలతో యువత రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరాశ నిస్పృహ తో బెట్టింగ్, డ్రగ్స్ వంటి వాటికి అలవాటు పడి ఉజ్వలమైన భవిష్యత్తు ను అంధకారం చేసుకున్నారని పేర్కొన్నారు. సులభంగా అధిక డబ్బులు సంపాదించవచ్చని బెట్టింగ్ లోకి దిగటం, లోన్ యాప్స్ వంటి వాటిని ఆశ్రయించి మీ భవిష్యత్ ను అంధకారమయం చేసుకోవద్దని కోరారు. బెట్టింగ్ అనేది ఒక వ్యసనం, చట్ట వ్యతిరేకం అనే విషయాన్ని యువత గుర్తుంచుకోవాలని కోరారు. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో బెట్టింగ్, లోన్ యాప్స్ సంస్కృతి పెరిగిపోయిందని, వీటిని నియంత్రించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆపరేషన్ ఈగల్ కార్యక్రమం చేపట్టి గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతోందని, బెట్టింగ్ ను నియంత్రించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. బెట్టింగ్ యాప్ లను ప్రోత్సహించి వైఎస్ఆర్సీపీ నేతలు జైలు పాలయ్యారని గుర్తుంచుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇటీవల కూటమి ప్రభుత్వం పలు సంస్థలతో చేసుకున్న ఒప్పందాలతో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో

# ప్రజల అర్జీలను నిర్ణీత సమయంలో పరిష్కరించండి.

**నగర మేయర్ పీలా శ్రీనివాసరావు.**

విశాఖపట్నం మే 5: (ప్రభాతవార్త) రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లోని స్వీకరించిన అర్జీలను / ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో మేయర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారి ప్రజా సమస్యల పరిష్కార వేదికకు హాజరైన సందర్భంగా జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి ఇతర ఉన్నతాధికారులు మేయర్ కు స్వాగతం పలికి పుష్పగుచ్ఛాన్ని అందించారు. అనంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని మేయర్ తో కలిసి అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ను నిర్వహించాలన్న ఆదేశాల మేరకు జీవీఎంసీలో ప్రతి సోమవారం అధికారులు ప్రజల నుండి అర్జీలను స్వీకరించడం జరుగుతుందని, ప్రజల నుండి వచ్చిన ప్రతి అర్జీ/ ఫిర్యాదును క్షుణ్ణంగా అధికారులు పరిశీలించి ప్రజల సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో, అన్ని జోనల్ కార్యాలయాల్లో స్వీకరించిన అర్జీలలో ఎటువంటి అలసత్వం వహించరాదని, పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో ప్రజా సమస్యల కు పరిష్కారం లభించడం లేదనే ఫిర్యాదులు ప్రజల నుండి రాకుండా అధికారులు, ఉద్యోగులు విధులు నిర్వహించాలని మేయర్ అధికారులకు ఆదేశించారు. అనంతరం ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కమీషనరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 300 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 2వ జోన్ కు 17, 3వ జోన్ కు 20, 4వ జోన్ కు 15, 5వ జోన్ కు 06, 6వ జోనుకు 09, 8వ జోన్ కు 227, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 06 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ విభాగానికి ... అకౌంట్స్ విభాగమునకు 220, రెవెన్యూ విభాగమునకు 08, పట్టణ ప్రణాళిక విభాగమునకు 48, ఇంజినీరింగు విభాగమునకు 16, మొక్కల విభాగమునకు 01, యుసిడి విభాగమునకు 07 కలిపి మొత్తంగా 300 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం జీవీఎంసీ అదనపు కమిషనరు మాట్లాడుతూ ఈ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ఫిర్యాదులను ప్రతి రోజు పరిశీలిస్తూ, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను అదనపు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజనీరు పి.శివప్రసాదరాజు, చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకరరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి. నరేష్ కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ఎస్. వాసుదేవ రెడ్డి, డిసిఆర్ ఎస్.శ్రీనివాసరావు, ఫైనాన్సు అడ్వైజర్ మల్లికార్జున, పర్యవేక్షక ఇంజనీర్లు కెవిఎన్ రవి, సంపత్ కుమార్, కృష్ణారావు, గోవిందరావు, యు సి డి. పి.ఒ-డి.లక్ష్మి, డిసిఓలు ఎం.పి.డి ఫణి రామ్, ఎల్.సురేష్, విజయశంకర్, సివిల్ డా.ఎన్.కిషోర్, బయాలజిస్ట్ సాంబమూర్తి, స్పోర్ట్స్ డైరెక్టర్ రాజు, ఆర్.ఎఫ్.ఒ. హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లిలో టీడీపీ గోవిందా... గోవింద?

(7వ పేజీ నుంచి తరువాయి)

మార్చు అనివార్యమని మెజారిటీ శ్రేణులు భావిస్తున్నారు. ఎందుకంటే జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కు పీలా గోవింద వియ్యంకుడు కావడం వలన పలోక్షంగా టీడీపీ శ్రేణులు నష్టపోతున్నారు. నామినేటెడ్ పదవులు పంపకం చూస్తుంటే పాపం తెలుగు దేశం అనిపించక మానదు. నియోజకవర్గంలో కీలకమైన పనులు, నామినేటెడ్ పదవులు జనసేన తన్నుకుపోతుంది. కీలకమైన ఎమ్మెల్యే స్థానం జనసేనకు కేటాయింపు జరిగినప్పుడు కీలకమైన శ్రీ నూకాంబిక అమ్మవారి పాలకమండలి దేశం పార్టీ కి దక్కాలి. కాని తెలిసిగా ఆ పదవిని జనసేన లాక్కుని అంతగా ప్రయోజనం లేని డీసీసీబీ చైర్మన్ పదవి దేశం పార్టీ కి కేటాయించారు. నియోజకవర్గం లో ఉన్న క్వారీలు, క్రషర్లు పై పెత్తనం ఎవరు చేస్తున్నారు ? పెద్ద పెద్ద కాంట్రాక్టులు ఎవరికి దక్కుతున్నాయి ? కమీషన్ల రూపంలో కోట్లు రూపాయలు ఎవరి జేబుల్లోకి వెడుతున్నాయి ? ఏ పార్టీ లబ్ది పొందుతుంది ? ఈ చర్చ తెలుగు దేశం పార్టీలో జరుగుతుంది ? అధిష్టానం జోక్యం చేసుకుని చక్కదిద్దకుంటే మూకుమ్మడిగా రాజీనామా లు చేయాలని మెజారిటీ శాతం పార్టీ శ్రేణులు భావిస్తున్నట్లు సమాచారం.


**పెందుర్తి కేంద్రంగా విశాఖ రాజకీయాలు...**

విశాఖ రాజకీయాలు ఇప్పుడు పెందుర్తి కేంద్రంగా మారాయి. మేయర్ గా పీలా శ్రీనివాసరావు ఎన్నికైన తర్వాత రాజకీయాలు శరవేగంతో మారుతున్నాయి. కార్పోరేటర్లు మేయర్ ను కలవాలంటే ముందు సోదరుడు గోవింద ను కలవాల్సిందే. సోదరులిద్దరూ ఇపుడు జెట్ సమర్థంగా జీవీఎంసీ వ్యవహారాలు చక్కదిద్దే పని లో పడ్డారు. తమ్ముడికి సాయం చేస్తూనా...తప్పేంటి అని గోవింద అంటున్నారట, గోవింద అన్నకు ధైర్య సారధ్యే పని అనకాపల్లి నియోజకవర్గం పరిస్థితి ఏంటి ? అదే పదులుకోరట...కదే వదులుకోరట!!!! కంచుకోటగా ఉన్న అనకాపల్లి పరిస్థితి పీలా ఫ్యామిలీ అని ఇపుడు కోటకు బీటలు వారింది. ఇపుడు టీడీపీ పరిస్థితి ఏంటో అని పార్టీ శ్రేణులే వ్యంగంగా వ్యాఖ్యానిస్తుండడం విశేషం. దీపం ఉంటుండగా ఇల్లు చక్కదిద్దుకోవాలి ఎంతో ఉన్న పది నెలల కాలాన్ని బ్రహ్మాండంగా సద్వినియోగం చేసుకోవాలనే ఆలోచనలో ఈ సోదరులు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

**అధికార దర్పంపైనే దృష్టి....!!!!**

మేయర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన పీలా శ్రీనివాస్ తొలిరోజే విమర్శలు ఎదుర్కున్నారు. మేయర్ గా తనకు 2 ఫ్లస్ 2 సెక్యూరిటీ కావాలంటూ జీవీఎంసీ అధికారులను ఆదేశించినట్లు భోగట్టా. ఇంగువన్ని అధికారులు అదే సొమ్ము కాదని చెప్పారట. సుపర్వసంపోటమైన మేయర్ గా నిరూపించుకోవాలంటే కేవలం పది నెలల సమయం మాత్రమే ఉంది. ఈ కాలంలో తనను తాను నిరూపించుకోవడం, తిరిగి జీవీఎంసీ పై కూటమి జెండా ఎగురవేయడం వంటి బాధ్యతలు మేయర్ పై ఉన్నాయి. పూర్తి స్థాయి లో ప్రజా సంక్షేమం పై దృష్టి సారించాల్సి ఉంది. అధికార దర్పంను ప్రదర్శించడం, కుటుంబ సభ్యులకు, అనుచర గణాలకు పెత్తనం ఇవ్వడం వంటి కార్యక్రమాలకు చెక్ పెట్టాలని కూటమి పార్టీలు కోరుకుంటున్నాయి

# గీతాసారం ఆచరించాలి



సింహాచలం (ప్రభాతవార్త) మే 5...

విద్యార్థులు అందరూ గీతాసారం గొప్పతనం తెలుసుకొని ఆచరించాలని, గీత ప్రచార సాధకులు మి%శ్%ది బాబ్జి వాసుదేవ అన్నారు. భగవద్గీత గురించి వివరించారు. సోమవారం స్థానిక అడివివరం శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న సమ్మర్ కాంప్ కార్యక్రమం నకు రిసోర్స్ పర్సన్ గా హాజరై విద్యార్థులకు భగవద్గీత శ్లోకాలు సులభతరంగా నేర్పించారు . లైబ్రేరియన్ ఎన్ వి నరసింహం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో , విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పాలెపు బంగారు చిట్టి, రాష్ట్ర ,దేశ, ప్రపంచ పటములు, గుర్తింపును, కె ఎస్ ఆర్ మూర్తి, రాజ్యాంగం, నీతి కథలు, విద్య ఆవశ్యకత గురించి వివరించారు . స్థానిక కార్పొరేటర్ నాయకులు ని హెచ్ సూర్యనారాయణరాజు విద్యార్థులు చే పాలు విజ్ఞాన దాయకమైన అంశాలు తెలియ జేశారు. .జె ఎల్లమ్మ, భానుమూర్తి,లూసీ కిరణ్. అజయ్, మోహన్,శంకర్, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## మే 8న విశాఖలో

# తలసేమియా రన్

**పాల్గొననున్న ముఖ్యమంత్రి సతీమణి భువనేశ్వరి**

విశాఖపట్నం, ఏప్రిల్ 15, (ప్రభాత వార్త) : ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తలసేమియా రన్ 2025–ఎ మూవ్మెంట్ ఫర్ అవేర్నెస్ అండ్ యాక్షన్ కోసం వైజాగ్ సిద్ధమౌతోంది. 2025–జెనెటిక్ బ్లడ్ డిజార్డర్ అయిన తలసేమియా గురించి అవగాహన పెంచడానికి ఎన్టీఆర్ ట్రస్ట్ "తలసేమియా రన్-వైజాగ్"-ఒక శక్తివంతమైన కమ్యూనిటీ ఈవెంట్ ను గర్వంగా ప్రకటిస్తుందగా, డెస్టినీ నగరం లక్ష్యంతో నడిచే దన్నర్ల సముద్రాన్ని చూసేందుకు సిద్ధంగా ఉంది. మే 8న సాయంత్రం 6:00 గంటలకు శక్తివంతమైన ఆర్.కె.బీచ్ లో రన్ జరుగుతుంది. ఎన్టీఆర్ ట్రస్ట్ ముఖ్యమంత్రి సతీమణి, నారా భువనేశ్వరి స్వయంగా ఈ ఈవెంట్ లో పాల్గొంటుండడం విశేషం. అన్ని వయసుల వారికి ఈవెంట్ లో అవకాశం తెరిచి ఉంటుంది. పాల్గొనేవారు వారి ఫిట్నెస్ స్థాయి ఆధారంగా 10%కి, 5%% లేదా 3%% రన్ కేటగిరీల కోసం పేర్లు నమోదు చేసుకోవచ్చు. ఈ సంవత్సరం తలసేమియా ఈవెంట్ ప్రపంచ సందేశాన్ని స్వీకరించింది. "సంఘాలను ఏకం చేయడం, రోగులకు ప్రాధాన్యత ఇవ్వడం." కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. కలిసి అవగాహన కల్పించడం, రోగులకు మద్దతు ఇవ్వడం మరియు స్వచ్ఛంద రక్తదానాలను ప్రోత్సహించడం ద్వారా నిజమైన ప్రభావాన్ని సృష్టించాలన్నదే లక్ష్యం. రిజిస్ట్రేషన్లు ఇప్పుడు డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు డాట్ తలసేమియారన్ డాట్ కామ్ లో చేసుకోవచ్చు. లేదా నగరం అంతటా అధికారిక పోస్టర్లు మరియు ప్రమోషన్లలో అందుబాటులో ఉన్న క్యూఆర్ కోడ్ అందుబాటులో ఉన్నాయి. ప్రతి రోగికి, ప్రతి కుటుంబానికి మరియు ఆరోగ్యకరమైన రేపటి కోసం మనం ఏకం చేద్దాం... పరిగెడదాం... మార్పు తెద్దాం. లక్ష్యం తో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ అధికారులు చెబుతున్నారు. ఇతర వివరాలకు ఉ91-9652974235/9100433499 నెంబర్ల కు సంప్రదించాలని కోరారు.

## వైజాగ్-విజయవాడ ఉదయం ఎయిర్ సర్వీస్ తిరిగి ప్రారంభం

**త్వరితగతిన స్పందించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ శ్రీభరత్**

విశాఖపట్నం, మే 5, (ప్రభాత వార్త) : గత నెలలో రద్దయిన వైజాగ్%-%విజయవాడ ఉదయం ఇండిగో విమాన సర్వీసు జూన్ 1వ తేదీ నుంచి మళ్లీ ప్రారంభం కానుంది. దీనిపై వైజాగ్ ఎంపీ శ్రీభరత్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విమాన సర్వీస్ పునరుద్ధరణకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెంటనే స్పందించి చర్యలు తీసుకున్నందుకు ఎంపీ శ్రీభరత్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ విమాన సేవ వాణిజ్య, పర్యాటక, పరిపాలనా ప్రయాణికులకు ఎంతో దోహదపడుతుంది అని ఆయన పేర్కొన్నారు. "వైజాగ్ – విజయవాడ మధ్య ఉదయం విమాన సర్వీస్ వాణిజ్యపరంగా ఎంతో అవసరం. ఈ సేవ తిరిగి ప్రారంభం కావడం సంతోషకరం. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కి నా హృదయపూర్వక కృతజ్ఞతలు," అని ఎంపీ శ్రీభరత్ తెలిపారు. ఇంకా విశాఖ నుండి ఇతర ముఖ్య నగరాలకు విమాన కనెక్టివిటీ మెరుగుపరచేందుకు కృషి కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

## మత్స్యకారుల వేటనిషేధ భృతి పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

**6562 మంది లబ్ధిదారులకు 13కోట్ల 12 లక్షల 40వేలు అందజేత**

విశాఖపట్నం, మే 5, (ప్రభాత వార్త) : కూటమి ప్రభుత్వం తోనే మత్స్యకారుల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. సోమవారం మత్స్యకారులకు వేట నిషేధ భృతి పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీజిల్ సబ్సిడీ ? 9 రూపాయలు నుంచి 15 రూపాయలు పెంపుదలకు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తానన్నారు తెలిపారు. మత్స్యకార సేనలో భాగంగా 10000 నుంచి 20 వేల రూపాయలు కూటమి ప్రభుత్వం పెంచిందని అన్నారు. ఫిషింగ్ హార్బర్ లో అనేక సమస్యలు కల్పనకు నిరంతర కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పోర్టు, జీవీఎంసీ, పలు యూనియన్, పలు విభాగాలతో కలిసి త్వరలో సమావేశం ఏర్పాటు చేసి ఫిషింగ్ హార్బర్ మరింత అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మత్స్యకార కుటుంబ సభ్యుల పిల్లల చదువుకు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. పెండింగ్ బిల్లులు పరిష్కారానికి సహకారం ఉంటుందని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పదివేల రూపాయలు నుంచి 20వేల రూపాయలకు మత్స్యకారులకు అందజేసి వారి జీవితాలలో వెలుగులు నింపిందని తెలిపారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి మత్స్యకారులకు మరిన్ని కార్యక్రమాలు చేపట్టబోతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. విశాఖ ఫిషింగ్ హార్బర్ ఆధునీకరణకు నిరంతర కృషి చేస్తున్నానని తెలిపారు. దక్షిణ నియోజకవర్గం లో 6562 మందికి 13 కోట్ల 12 లక్షల 40000 అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ గారికి , సీఎం చంద్రబాబు నాయుడు గారికి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి చిత్రపటానికి మత్స్యకారులు తో కలిసి పాలాభిషేకం చేశారు. అనంతరం ఫిషింగ్ హార్బర్ అధికారులు జీవీఎంసీ అధికారులు విభాగాల అధికారులతో కలిసి అర్బన్ లో జరుగుతున్న ఆధునీకరణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో జేడీ లక్ష్మణరావు గారు,జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు గారు, పెద్దలు అప్పారావు, లక్ష్మణ్ రావు, నర్సింగ్ రావు, వీర్రాజు, చిన్న, తాతాజీ , రవి, రమేష్, రాజేష్, బాలాజీ పార్టీ నేతలు సాధిక్, యజ్ఞశ్రీ, రామ్ కుమార్, పలువురు నేతలు పాల్గొన్నారు..

## అర్జీలు పునరావృతం కాని విధంగా

# అధికారులు పరిష్కరించాలి

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో 225 విజ్ఞప్తులు**

**జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**



విశాఖపట్నం, మే 5, (ప్రభాత వార్త) : ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలను వెంటనే ఓపెన్ చేసి, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, పునరావృతం కాని విధంగా నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన అర్జీదారుల సమస్యలను వింటూ, అర్జీలను స్వీకరిస్తూ, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుండి జిల్లా కలెక్టర్ తో పాటు.... జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవాని శంకర్, జి వి ఎమ్ సి అడిషనల్ కమిషనర్ వర్మ, వినతులు స్వీకరించారు. జిల్లాకలెక్టర్ పిజిఆర్ఎస్ నిర్వహణ మరియు సర్వ్యాంగ లక్ష సాధన, పి4 సర్వే, తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్ నకు అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. సీఎంఓ కార్యాలయం, డిప్యూటీ సీఎంఓ కార్యాలయం, ఐటీ శాఖ మాత్యులు నుంచి వచ్చే అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపడంలో జిల్లాస్థాయి అధికారులు అత్యంత ప్రాధాన్యతతో శ్రద్ధతో అర్జీదారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతిరోజు అధికారులు శాఖాపరమైన సమీక్ష నిర్వహించి, పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్ లో వచ్చిన అర్జీలకు శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అర్జీ పునరావృతం అయ్యిందంటే జిల్లా అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. సీఎం ఓ కార్యాలయం నుండి వచ్చిన దరఖాస్తులు పరిష్కరించిన అనంతరం రీ ఓపెన్ అయినట్లయితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. పరిష్కరించిన అర్జీదారుల వద్దకు వెళ్లి వారి యొక్క ఫీడ్ బ్యాక్ ను సేకరించి మొబైల్ యాప్ ఫీడ్ బ్యాక్ కలెక్షన్ రిపోర్ట్ నందు నమోదు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం గోడపత్రికలను మరియు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ వారు తేదీ 5-5-25 నుండి 31-5-2025 వరకు నిర్వహించే సమ్మర్ కోచింగ్ క్యాంప్ నకు సంబంధించిన గోడ పత్రికను జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవాని శంకర్, జి వి ఎమ్ సి అడిషనల్ కమిషనర్ వర్మ లతో కలిసి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఆవిష్కరించారు. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 225 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 81 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 14, జీవీఎంసీ సంబంధించి 79 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 51 వినతులు వచ్చాయి.

## చెట్టు కూలి ద్విచక్ర వాహనం పై వెళ్తున్న మహిళ మృతి



విశాఖపట్నం, మే 5 (ప్రభాతవార్త) ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మహిళ పై చెట్టు హఠాత్తుగా పడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందింది. వివరాల్లోకి వెళ్తే నక్కవానిపాలెంలో పూర్ణిమ ఆమె భర్త సాయిబాబా నివాసం ఉంటున్నారు. వాళ్ల కుమారుడు చదువు నిమిత్తం చెన్నైలో నివాసం ఉంటున్నారు. సాయిబాబా ఉద్యోగరీత్యా స్టేట్ బ్యాంకులో మేనేజర్ గా పనిచేయడంతో ఆయన తునిలో విధులు నిర్వహిస్తున్నారు. ఆయితే విధి నిర్వహణ నిమిత్తం తుని వెళ్లి వస్తూ ఉంటారు. సోమవారం ఉదయం 11 గంటల సమయంలో నక్కవానిపాలెంలోని ఎంజిజి ఆసుపత్రి సమీపంలో ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మహిళ పై ఒక్కసారిగా చెట్టుకూలి పూర్ణిమ (38) అక్కడికక్కడే మృతి చెందింది. 10 నిమిషాల్లో ఇంటికి చేరిపోతుంది అనుకున్న మహిళ అనంత లోకాలకు వెళ్లిపోయింది. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని కేజీహెచ్ మార్చురీకి తరలించారు.

# వాలంటీర్లు వల్లే ఓటమి..

## అమర్ సంచలన వ్యాఖ్యలు

(7వ పేజీ నుంచి తరువాయి)



వాలంటీర్లు ను రిజైన్ చేయాలని కోరామని, కానీ వారు చంద్రబాబు ప్రకటించిన పదివేల రూపాయలు వేతనంకు మొగ్గు చూపారని, ఇప్పుడు ఎటూ కాకుండా పోయారని అన్నారు. శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ గడిచిన సమ్మర్ధం తమైన నాయకుడని తెలిపారు. ఆయన నాయకత్వంలో రానున్న ఎన్నికల్లో జిల్లాలో వైసిపి అన్ని స్థానాల్లోనూ ఘనవిజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దీనికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. కార్యకర్తలంతా భేదాభిప్రాయాలు వీడి ఏకతాటి పైకి రావాలని కోరారు. కార్యకర్తలకు గతంలో చేసిన తప్పిదాలు మళ్లీ పునరావృతం కావన్నారు. కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా జగన్ 2.0 పాలన ఉంటుందని పేర్కొన్నారు. మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని నమ్మకొని పార్టీని స్థాపించేలేదని కార్యకర్తలు నమ్ముకుని పార్టీని నడుపుతున్నారని తెలిపారు. గడిచిన ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి పాలనలో పేదలకు జరుగు జబాలించేలా పుర్తిస్తాయిలో న్యాయం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమ పథకాలు ప్రజల ముంగిటకు చేరాయని గుర్తు చేశారు. మాజీ ఎంపీ బీవీ సత్యవతి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలోనే ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటుందని తెలిపారు. ప్రజలు మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చూడాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకులు శోభ హైమావతి, అనకాపల్లి, పాయకరావుపేట, నర్సీపట్నం, పెందుర్తి, ఎలమంచిలి నియోజకవర్గాల సమన్వయకర్తలు మలసాల భరత్ కుమార్, కంబాల జోగులు, పెట్ల ఉమా శంకర్ గణేష్, అదీప్ రాజ్, కన్నబాబు రాజు, విశాఖ నగర అధ్యక్షుడు కేకే రాజు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, అరకు పార్లమెంటరీ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్, వైసిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

## టెక్ హబ్‌గా ఆంధ్రా..

(7వ పేజీ నుంచి తరువాయి)

రాజకీయ నాయకులకు భిన్నంగా, చంద్రబాబు రాష్ట్రాన్ని ఒక సంస్థలా నడిపే విధానం ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటుంది. హైదరాబాద్‌ను సమాచార సాంకేతిక హబ్‌గా మార్చడం, అమరావతి రాజధాని నిర్మాణ ప్రణాళికలు ఆయనలోని సీఈవో ఆలోచనలను ఎత్తి చూపుతాయి. అలాగే ఆయన తెచ్చిన ఆర్థిక సంస్కరణలు, సాంకేతికతపై దృష్టి, పెట్టుబడుల ఆకర్షణలో ప్రత్యేక శైలి చంద్రబాబును రాజకీయ నాయకుడిగా కన్నా సీఈవోగానే ఫోకస్ చేస్తాయి. పాలనలో ఈ-గవర్నెన్స్‌ను ప్రవేశపెట్టి, సాంకేతికతను విస్తృతంగా వినియోగించారు. 1990ల చివరిలో హైదరాబాద్‌లో సైబరాబాద్ నిర్మాణం, మైక్రోసాఫ్ట్ వంటి అంతర్జాతీయ సంస్థలను ఆకర్షించడం ఆయన ప్రత్యేకతను చాటుతాయి. అమరావతి శంకుస్థాపన కార్యక్రమం, విద్యుత్ సంస్కరణలు కూడా ఆయన దీర్ఘకాలిక లక్ష్యాలను, విజన్‌ను సూచిస్తాయి. చంద్రబాబు సీఈవో తరహా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది. ఆయన వినూత్న ఆలోచనలు, సాంకేతికతపై దృష్టి రాష్ట్రానికి అంతర్జాతీయ గుర్తింపు తెచ్చాయి.

**టెక్ హబ్‌గా ఆంధ్రా**

ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు టెక్ హబ్‌గా మారిపోతుంది. స్టార్టప్‌లు, ఐటీ కంపెనీలకు తేడంలో సీఎం చంద్రబాబుకు ఉన్న అనుభవం, పరిచయాలు రాష్ట్ర రూపురేఖలను మార్చేస్తున్నాయి. సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా టెక్ సేవియర్‌గా మారి దేశవిదేశాల్లో టెక్నాలజీని, నూతన ఆవిష్కరణలను ప్రమోట్ చేస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఎడ్జ్ కంప్యూటింగ్, లేదా అమీబా వంటి టెక్నాలజీలకు ఏపీని హబ్‌గా తయారు చేస్తున్నారు. సైబర్ హైదరాబాద్‌లా అమరావతిని క్వాంటమ్ వ్యాలీగా మారుస్తామని కూడా సీఎం చంద్రబాబు తరచుగా చెబుతున్నారు. చంద్రబాబు గంటల తరబడి ల్యాప్‌టాప్‌లు, మొబైల్‌ను వాడకపోయినా కానీ రాష్ట్ర ఐటీ యంత్రాంగానికి మాత్రం చెమటలు పట్టిస్తున్నారు. తాజాగా అమరావతి పనుల పునః ప్రారంభ కార్యక్రమంలో ప్రధాని మోదీ సైతం చంద్రబాబును ఆకాశానికి ఎత్తేసిన విషయం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ గుజరాత్ ముఖ్యమంత్రిగా తాను తొలిసారి బాధ్యతలు స్వీకరించినప్పుడు చంద్రబాబు విజన్ చూశానని, ఆయన సైబరాబాద్‌ను నిర్మిస్తున్నప్పుడు ఆశ్చర్యపోయానని పేర్కొన్నారు.

**సాఫ్టవేర్ సంస్థలా సచివాలయం!**

ప్రస్తుతం వెలగపూడిలోని ఏపీ సచివాలయం ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీ బోర్డు రూమ్‌ను తలపిస్తోందని పెట్టుబడిదారులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ సంస్థకు సీఈవోగా కనిపిస్తున్నారంటున్నారు. ప్రజలకు సేవలను అందించడంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎలా ఉత్తమంగా ఉపయోగించుకోవాలో చంద్రబాబు అధికారులకు తరుచూ చెబుతుంటారు. ఎంతోమంది రాజకీయ నాయకులు పేదరికం, నిరుద్యోగం, అభివృద్ధి, సంక్షేమం గురించి మాట్లాడుతుంటారు. కానీ సీఎం చంద్రబాబు మాత్రం ఏఐ వంటి టెక్నాలజీపై ఫోకస్ పెట్టి, సాంకేతికతతో సంక్షేమాన్ని అర్థంచేసుకుని అందించడం ఎలాగో చేసి చూపించారు. డేటెక్ క్రితం ప్రపంచమంతా భవిష్యత్ సాంకేతికతపై మాట్లాడటం ప్రారంభిస్తే, చంద్రబాబు మాత్రం అనాడు అప్పటికే ఆ విషయంపై పవర్ పాయింట్ ఉపన్యాసాలు కూడా ఇచ్చేవారని పలువురు చెబుతుంటారు. తాజాగా ఓ మాజీ ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ, తమకు సాంకేతిక విషయం గురించి నేర్పించింది చంద్రబాబేనని, ఆయనకు సలహా ఇవ్వడం అంటే గూగుల్‌లో సెర్చ్ చేయడం లాంటిదని అన్నారు. చాలామంది చెబుతారు, కానీ సీఎం చంద్రబాబు చేసి చూపిస్తారనే దానికి నిదర్శనంగా అమరావతి రాజధాని, టెక్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్ మారబోతున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

## నియోజకవర్గం యూనిట్‌గా.. అభివృద్ధికి ప్రణాళిక

(7వ పేజీ నుంచి తరువాయి)

పరిష్కారానికి ముఖ్యమంత్రిని కలవడం జరుగుతుందని, డిస్టిలరీ ఏర్పాటుకు కృషిచేయడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో ప్రజాప్రతినిధుల సూచనలు, సలహాలను అధికారులు అమలు చేయాలని తెలిపారు. నియోజకవర్గాలలో జరుగు పనులను శాసనసభ్యులకు తెలియజేయాలని, వారిని సమన్వయం చేసుకుంటూ అభివృద్ధిసాధించాలని తెలిపారు. పదవతరగతి ఫలితాలలో రాష్ట్ర ఉత్తీర్ణత శాతం 81శాగా 88.25 శాతం ఉత్తీర్ణత సాధించి గత సంవత్సరం కంటే మెరుగైన ఫలితాలతో 5వ స్థానం సాధించడం అభినందనీయమని తెలిపారు. కె.జి.బి.వి. పాఠశాలలలో కూడా ఇంటర్మీడియేట్ లో మొదటి స్థానం, పదవతరగతిలో మొదటి స్థానంగా జిల్లా నిలిచిందని తెలిపారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తున్నామని విద్యాశాఖ అధికారులను సూచించారు. ప్రతి ఇంటికి సోలారు విద్యుత్ ఏర్పాటుచేసుకొనేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వ్యవసాయ, పశుసంవర్ధక,ఉద్యాన రంగాలలో అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ జిల్లా సమీక్షా మండలి సమావేశంలో ప్రతిసారి కొన్ని అంశాలపై ప్రత్యేకంగా చర్చించాలని తెలిపారు. ఈ సమావేశంలో వేసవిని దృష్టిలో పెట్టుకొని సమ్మర్ ఏక్షన్ ప్లానుపై చర్చించాలని తెలిపారు. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా గ్రామీణ నీటి సరఫరా మంచినీటి సమస్యలను ప్రజలు ఫిర్యాదులు చేయుటకు వీలుగా జిల్లాలో ప్రత్యేకంగా మోనిటరింగ్ సెల్ ఏర్పాటుచేసి పర్యవేక్షించాలని తెలిపారు. మండలాలలో పాడయిన మోటార్ల స్థానంలో అమర్చుటకు రెండు మోటార్లను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. దేవాదాయశాఖకు చెందిన భూములలో విద్యుత్ శాఖ ద్వారా సోలారు ప్రాజెక్టులు ఏర్పాటుచేయాలని, అందువలన దేవాలయాలకు ఆదాయంతో పాటు, అస్తుల పరిరక్షించబడతాయని తెలిపారు. ప్రభుత్వభూములు ఎవరు కాలువ,గట్టును కూడా వినియోగించుకోవాలని సూచించారు. వెహికల్ ఫిట్ నెస్ సెంటరు నిర్మాణంలో ఏర్పాటుచేయడం వలన నర్సీపట్నం పరిసర ప్రాంత ప్రజలు యుట్యూదులు ఎదుర్కొంటున్నారని, నర్సీపట్నం లో కూడా వెహికల్ ఫిట్ నెస్ ఏర్పాటుచేయాలని తెలిపారు. పశువుల నీటి తొట్టెల నిర్మాణ బాధ్యతలను గ్రామ సెక్రటేరీకి గాని సచివాలయ సిబ్బందికి గాని అప్పగించాలని తెలిపారు. పంచాయితీలకు సరఫరా చేస్తున్న వస్తువులు మార్కెట్ రేటు కంటే ఎక్కువగా ఉన్నాయని, సర్వేంట్ లు నెలల్లో అగ్గి బాటిల్లను అమర్చుకోవాలని తెలిపారు. శాసనమండలి సభ్యులు బొత్ససత్యనారాయణ మాట్లాడుతూ గోవాడ చక్కెర కర్మాగారం రైతులకు వెంటనే బకాయిలు చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు, కార్మికులకు కలిపి సుమారు 40 కోట్లు బకాయిలు ఉన్నాయని వెంటనే నిధులు విడుదల చేయాలని తెలిపారు. ఉపాధి హామీ శ్రామికులకు మార్చి 31 నుండి కూలిపనులు డబ్బులు బకాయిలు ఉన్నాయని వెంటనే విడుదల చేయాలని కోరారు. మినరల్ ఫండు అన్ని మండలాలకు సమానంగా అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ గ్రామీణ నియోజకవర్గాలకు అధికంగా నిధులు విడుదల చేయాలని కోరారు. జిల్లాలో మండలాలు సమ్మరు స్టోరు ఏర్పాటుచేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రభుత్వ వైద్యులు వారానికి ఒక రోజు సందర్శించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైవాడ నీటి ప్రాజెక్టు కు అత్యవసరంగా నిధుల కేటాయించవలసి ఉందని, సిద్ధికట్ట, నేషనల్ సీడ్స్ ఇండియా ప్రాజెక్టు నిర్మాణాల్లో నిబంధిత యార్డుల విభాగాలను, ఫైనాన్స్ డిపార్ట్మెంటు వారి వలన ఆగిపోయిందని వెంటనే నిధులు మంజూరుచేసి ప్రాజెక్టుకుకాపాడాలని తెలిపారు. మాడుగులకు ఆర్.టి.సి. బస్సుల సక్రమంగా నడిపేలా చర్యలు తీసుకోవాలన్నారు. కె.ఎస్.ఎన్.రాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో సుజల స్రవంతి పథకం నకు భూసేకరణ జరుగుచున్నదని, దానిగూర్చి ప్రజాప్రతినిధులకు తెలియజేయలేదని ముందుగా తెలియజేస్తేనే ప్రజలు నుండి వ్యతిరేక రాకుండా వారిని ముందుగా సమాయత్తం చేస్తామని తెలిపారు. గోవాడ చక్కెర కర్మాగారాన్ని ఇథనాల్ ఉత్పత్తికి గాని, డిస్టిలరీగా గాని మార్పు చేయాలని ముఖ్యమంత్రి వారిని కోరామని, దానిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. శాసనసభ్యులు సుందరపు విజయ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అనుపతులలో స్మశానంకి నిధులివ్వాలని కోరారు. శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి మాట్లాడుతూ అనకాపల్లి ఎన్.టి.ఆర్. ఆసుపత్రిలో ప్రసూతి వార్డులో డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని చర్యలు తీసుకోవాలని కోరారు. వేపాడచిరంజీవిరావు మాట్లాడుతూ రెవిన్యూ, పోలీసుశాఖ లకు సంబంధించిన ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ సమావేశంలో చర్చించిన విషయాలను, తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మూడు లక్షల యాబది వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చినట్లు తెలిపారు. స్థానిక యువతకు పరిశ్రమలలో ఉద్యోగాలు కల్పించుటకు వారికి నైపుణ్యశిక్షణ అందించుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, శాసనమండలి సభ్యులు బొత్సనత్యనారాయణ, జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి, వేపాడచిరంజీవిరావు, శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, సుందరపు విజయకుమార్, కె.ఎస్.ఎన్.రాజు, శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి, వేపాడచిరంజీవిరావు, జీవియంసి మేయరు పి. శ్రీనివాసరావు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు గండి బాబ్జి, మళ్ల సురేంద్ర, బత్తుల తాతయ్య బాబు, పి.వి.జి కుమార్, ద్రోణ నాగేశ్వరరావు, జిల్లా ఎస్.పి. తుహిన్ సిన్హా, జాయింట్ కలెక్టరు ఎం. జాహ్నవి, జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సింహాచలం గోడ కూలిన ఘటనపై ప్రభుత్వం చర్యలు

(7వ పేజీ నుంచి తరువాయి)

ప్రజల భద్రతతో ఆటలాడే వారిపై ప్రభుత్వం ఏ మాత్రం సడలింపు లేకుండా వ్యవహరిస్తుందని అధికార వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.ట్రాఫిక్ సమస్యల పై పోలీసుల పై ఆరోపణలు ప్రభుత్వం దృష్టి సారించలేదని ఇప్పుడు విమర్శలు వచ్చిపడుతున్నాయి.

**ప్రభుత్వానికి త్రిసభ్య కమిటీ నివేదిక**

కాంట్రాక్టర్,అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని కమిటీ నిర్ధారించింది.తీవ్ర నిర్లక్ష్యంతో భక్తుల ప్రాణాలు కోల్పోవడానికి కాంట్రాక్టర్,అధికారులు కారణమయ్యారని నివేదికలో పొందుపరిచారు.కమిటీ సిఫారసు ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలకు సిఫార్స్ చేసింది. నిర్లక్ష్యంగా విధులు నిర్వహించిన అధికారులను సస్పెన్షన్ చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే కాంట్రాక్టర్‌ను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది.ఈ ఘటన లో పూర్తిగా వైఫల్యం చెంది భక్తుల ప్రాణాలు పోవడానికి కారకులైన కాంట్రాక్టర్ మరో ఇద్దరు ఇద్దరు అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు పేర్కొంది.



మే 8న విశాఖలో తలసేమియా రన్ పాల్గొననున్న ముఖ్యమంత్రి సతీమణి భువనేశ్వరి

వివరాలు 6లో..



వైజాగ్-విజయవాడ ఉదయం ఎయిర్ సర్వీస్ తిరిగి ప్రారంభం

త్వరితగతిన స్పందించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ శ్రీభరత్

వివరాలు 6లో..




విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు

26

వార్త

మంగళవారం 06 మే 2025




# టెక్ హబ్‌గా ఆంధ్రా..

## సీఈవోలా సీఎం చంద్రబాబు!

తాను సైతం ఆశ్చర్యపోయానన్న ప్రధాని మోదీ

క్వాంటమ్ వ్యాలీగా అమరావతి

సైబరాబాద్‌కి దీటుగా విశాఖ, అమరావతి



**విశాఖపట్నం, మే 5, ప్రభాత వార్త ప్రత్యేక ప్రతినిధి**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక విశిష్ట వ్యక్తిత్వం ఆయనది. రాజకీయవేత్తలే కాదు, ఉన్నతాధికారులు సైతం ఆయనను ముఖ్యమంత్రిగా కన్నా సీఈవోగా పోలుస్తారు. ఇది ఆయన పరిపాలనా శైలిని, విజన్‌ని చూపిస్తుంది. సాంప్రదాయ

తరువాయి 6లో..

# సింహాచలం గోడ కూలిన ఘటనపై ప్రభుత్వం చర్యలు..

- అధికారుల తీరుపై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు
- కాంట్రాక్టర్ తో పాటు మరో ఇద్దరు పై క్రిమినల్ కేసుల కు ఆదేశం
- ఎట్టకేలకు వీడిన త్రిసభ్య కమిటీ నివేదిక

**విశాఖపట్నం, మే 5 ప్రభాతవార్త**

గత నెల 30 తేదీన జరిగిన సింహాచలం అప్పన్న చందనోత్సవం లో అపశృతి చోటు చేసుకుంది. క్యూ లైన్ లో గోడ కూలి ఏడుగురు మృతి చెందిన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ అయింది. ఘటనపై బాధ్యులుగా భావిస్తున్న ఆలయ అధికారులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం చర్యలు తీసుకుంది.త్రిసభ్య కమిటీ వేసి అసలు విషయాన్ని బయటకు తీసింది.భక్తులు మృతికి కారణమైన అధికారులు,కాంట్రాక్టర్ పై త్రిసభ్య కమిటీ రాష్ట్ర ప్రభుత్వం కి నివేదిక అందజేసింది. దీనితో చంద్రబాబు సర్కార్ చర్యలు తీసుకుంటూ ఆదేశాలు జారీ చేసింది. సింహాచలం ఆలయ ఈవో కె. సుబ్బారావు, ఈఈ శ్రీనివాస్ రాజు, ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీటీడీసీ ) ఈఈ రమణలతో పాటు పలువురు ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆలయ నిర్మాణ పనులలో నిర్లక్ష్యం వహించిన కారణంగా ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచారం.

తరువాయి 6లో..





అర్జీలు పునరావృతం కాని విధంగా

## అధికారులు పరిష్కరించాలి.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో 225 విజ్ఞప్తులు

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

- మిగతా 6లో..

వివరాలు 6లో..

## మత్స్యకారుల వేట నిషేధ భృతి పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

6562 మంది లబ్ధిదారులకు

13 కోట్ల 12 లక్షల 40వేలు అందజేత



### నియోజకవర్గం యూనిట్‌గా..

# అభివృద్ధికి ప్రణాళిక

- ప్రజాప్రతినిధులు సూచనలు, సలహాలు అమలు చేయాలి
- సమ్మర్ ఏక్షను ప్లాన్ పై సమావేశంలో చర్చ
- జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర

**అనకాపల్లి, మే 5, ప్రభాత వార్త :**

అభివృద్ధిలో జిల్లాను రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలుపుటకు అధికారులు, ప్రజాప్రతినిధులు కృషిచేయాలని జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా సమీక్షా మండలి సమావేశం జిల్లా ఇంచార్జి మంత్రి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, శాసనమండలి సభ్యులు బొత్ససత్యనారాయణ, జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి, వేపాడ చిరంజీవిరావు, శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, సుందరపు విజయకుమార్, కె.ఎస్.ఎన్.రాజు, జివియంసి మేయరు పి. శ్రీనివాసరావు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు గండి బాబ్జి, మల్ల సురేంద్ర, బత్తుల తాతయ్య బాబు, పి.వి.జి కుమార్, ప్రగడ నాగేశ్వరరావు పాల్గొని వివిధ సమస్యలపై చర్చించారు. జిల్లా సమీక్షా మండలి సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ గత సమావేశంలో చర్చించిన విషయాలు, తీసుకున్న చర్యలను వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ప్రతి జిల్లాను యూనిట్ గా తీసుకుని అభివృద్ధికి చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారని అందుకు గాను ప్రణాళికలను తయారుచేయాలని తెలిపారు. వేసవిలో తాగు నీటి సమస్యలు లేకుండా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. వేసవిలో సాగునీటి కాలువలు, నిర్మాణాలు నిర్వహణ పూర్తిచేసి తొలకరి నాటికి సాగునీరు అందించుటకు యిబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కరెంటు కోతలు లేకుండా నిరంతరం, నాణ్యమైన విద్యుత్ అందించాలని తెలిపారు.

చోడవరం షుగర్ ఫాక్టరీ సమస్యల

తరువాయి 6లో..




### అనకాపల్లిలో టీడీపీ

# గోవిందా... గోవింద?

## పెందుర్తి కేంద్రంగా విశాఖ రాజకీయాలు చక్రం తిప్పుతున్న మేయర్ సోదరుడు

**అనకాపల్లి, మే 5, ప్రభాత వార్త :**

అనకాపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పరిస్థితి ఏం బాగాలేదు. ఈ విషయం పార్టీ శ్రేణులలో ఎవరిని అడిగినా చెబుతారు. ప్రస్తుతం పార్టీ పరిస్థితి చుక్కాని లేని నావ లా ఉంది. నియోజకవర్గం ఇన్చార్జి పీలా గోవింద సత్యనారాయణ పార్టీ ని గాలికి వదిలేసారని, జనసేన పార్టీ తో, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ తో లోపాయికారీ ఒప్పందాలు చేసుకుని స్వలాభం చూసుకుంటున్నారనే విమర్శలు పార్టీ వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. కొంతమంది పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు ఫిర్యాదు లు సైతం చేసారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి అస్తవ్యస్తంగా ఉందని, పరిస్థితి ఇలాగే కొనసాగితే అనకాపల్లిలో పార్టీ ఉనికి కోల్పోతుందని, పార్టీలో చాలామంది కార్యకర్తలు జనసేన, బీజేపీ వైపు చూస్తున్నారని ఫిర్యాదు లో పేర్కొన్నారు. నియోజకవర్గ ఇన్చార్జి గా పీలా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని వైసీపీ నాయకునికి నామినేటెడ్ పదవి ఇవ్వడమే ఇందుకు నిదర్శనమని, అనకాపల్లి నియోజకవర్గం ఇన్చార్జి

తరువాయి 6లో..





ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల అర్జీలను

## నిర్ణీత సమయంలో పరిష్కరించండి.

నగర మేయర్ పీలా శ్రీనివాసరావు.

- మిగతా 6 లో..

# ఘనంగా తోలేళ్ల సంబరం

## విప్ గణబాబు ఆధ్వర్యంలో మహోత్సవములు

**గోపాలపట్నం, మే 5, ప్రభాతవార్త:**

స్థానిక ప్రశాంత నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ పైడితల్లి అమ్మవారి జాతర మహొూత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన తొలి సంబరం అంగరంగ వైభవంగా సాగింది. రాష్ట్ర ప్రభుత్వ విప్ పి. గణబాబు ఆలయ ధర్మకర్తగా నిర్వహిస్తున్న ఉత్సవాలలో ప్రధాన రహదారి వద్ద వెలసియున్న శ్రీ నూకంబిక అమ్మవారి ఆలయం నుంచి ఊరేగింపుగా శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయం వరకు చేపట్టిన తోలేల్ల ఊరేగింపులో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్ల నేపథ్యంలో గోపాలపట్నం పరిసర ప్రాంతాలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ప్రధాన పండుగ మంగళవారం జరపనున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యము తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఈ సందర్భంగా ఘన బాబు తెలిపారు.



# వాలంటీర్లు వల్లే ఓటమి..

### అమర్ సంచలన వ్యాఖ్యలు

## కార్యకర్తలే పార్టీకి బలం, బలగం - బొత్స

## అనకాపల్లిలో ఘనంగా వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా అమర్నాథ్ ప్రమాణస్వీకారం

**అనకాపల్లి, మే 5, ప్రభాత వార్త :**

వాలంటీర్లు వలనే ఓటమి చెందడమే కాకుండా పార్టీ కూడా నష్టపోయిందని మాజీమంత్రి, అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షులు గుడివాడ అమర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం రింగ్ రోడ్డు లో పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాలంటీర్లు కు తమ ప్రభుత్వ హయాంలో ఉపాధి కల్పించామని, వారికి ఇచ్చిన ప్రయారిటీ చూసి పార్టీ వర్గాలు చొచ్చుకుని పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉన్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా

తరువాయి 6లో..



# మేయర్ పీలా దృష్టికి పలు సమస్యలు



గాజువాక,మే 05,ప్రభాతవార్త : జీవీఎంసీ నూతన మేయర్ గా ఎన్నుకోబడిన పీలా శ్రీనివాసరావును గాజువాక నియోజకవర్గంలోని పద్మశాలి సంఘం కుల పెద్దలు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి సంఘం కన్వీనర్, రాష్ట్ర చేనేత కులాల ప్రధాన కార్యదర్శి పప్పు రాజారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ మేయర్ గా పీలా శ్రీనివాసరావు నాయకత్వంలో విశాఖ కార్పొరేషన్ అబివృద్ధి చెందాలని, అనకాపల్లి నుంచి భీమిలి వరకు విస్తరించబడిన ఈ కార్పొరేషన్ రాజకీయ పార్టీలకు అతీతంగా మౌలిక సదుపాయాలు కల్పించాలని, కొండ ప్రాంతాలులో నివాసం ఉన్న బడుగ బలహీన వర్గాలవారికి రోడ్ల సదుపాయం, ఎలక్ట్రిసిటీ, రిటైనింగ్ వాల్స్, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని, త్రాగు నీరు సదుపాయం కల్పించాలని మేయర్ ను పప్పు రాజారావు కోరారు. ఈ కార్యక్రమంలో స్టీల్ ఎంప్లాయిస్ పద్మశాలి సంఘం అధ్యక్షులు శెట్టి అప్పారావు, డా.డి.రాజు, వానపల్లి జగ్గారావు, వీరజ్జు చేనేత సామాజిక వర్గం పెద్దలు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించాలని
## భీమిలి జోనల్ కమిషనర్‌కు సిపిఎం వినతిపత్రం అందజేత

భీయునిపట్నం మే 05 ప్రభాతవార్త : భీమిలి జోన్ నూతన కమిషనర్ ఒమ్మి అయ్యప్ప నాయుడును సి.పి.ఎం బృందం సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి త్రాగునీటి సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ఈ వినతి పత్రంలో నేరెళ్లవలస, రాజీవ్ గృహకల్పన కాలనీ 4వార్డులో మంచి నీరు మరియు ఇతర సమస్యలు పరిష్కారం కోరుతూ మెమొరండాం ఇచ్చి, బ్లాక్ నెంబర్..2.4.8.10.12. బ్లాకులలో మొత్తానికి1500 వందల లీటర్ల నీరు అవసరం ఉందని, కాలనీలో



నివసించిన ప్రజలు మంచి నీటి అవసరాలను వెంటనే తీర్చాలని, బోర్లు వేయించి మంచినీటి శాశ్వత పరిష్కారం చేయాలని వారు కోరారు. బ్లాక్ మధ్యలో పెరుగుతున్న తుప్పలను పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని, కాలువలలో పేరుకు పోయిన మట్టిని ఇతర చెత్తని కాలువలు నుంచి తొలగించి కాలువలను శుభ్రం చేయాలని, కాలనీకి రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఇచ్చిన సామాజిక భవనం కాలనీవాసులకు లేకుండా వేరే వాళ్లు సిమ్మెంటు గోదాం కిందకి ఇచ్చి ఉన్నారని, కావున వారిని ఖాళీచేయించి సామాజిక భవనం కాలనీవాసులకి ఇప్పించాలని సిపిఎం నాయకులు కమిషనర్ కు వినతి పత్రం సమర్పించి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం భీమిలి జోన్ కార్యదర్శి ఆర్ఎస్ఎస్.మూర్తి, అన్నాబత్తుల.సర్సింగ రావు, కృష్ణ, బాలాజీ, సురేష్, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

### అనంతుని ఆలయ శిఖర ప్రతిష్ఠ ఉత్సవాల నిర్వహణకు
# విరాళం అందజేసిన రవికుమార్



పద్మనాభం, మే 5, ప్రభాతవార్త: పద్మనాభం పుణ్యక్షేత్రంలో కొండపై వేంచేసియున్న అనంతపద్మనాభస్వామి ఆలయ శిఖర సంప్రోక్షణ, పునఃప్రతిష్ఠా ఉత్సవాల నిర్వహణకు సోమవారం రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ తరుపున చైర్మన్ రూపాకుల రవికుమార్ ఆలయ ఈ ఒ ఎస్.నానాజీబాబుకి 25 వేల రూపాయల చెక్కును అందజేసారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి , స్వామివారి ఉత్సవాల నిర్వహణకు ట్రస్ట్ తరుపున అన్ని విధాల సహాయం అందించనున్నట్లు ఆయన అన్నారు. గతంలో కూడా వేలాది రూపాయలు విరాళంగా అందించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి,టీడీపీ మాజీ అధ్యక్షులు శ్రీనివాసరావు, నగేష్‌కుమార్, నాయకులు ఎర్రినాయుడు, సన్నిబాబు, సన్యాసిరావు, కృష్ణారావు, మహేష్, రాము, పేర్రాజు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్ అధ్యాపకులకు అభినందనలు



గాజువాక,మే 05,ప్రభాతవార్త: ఏప్రిల్ 16వ తేదీ నుండి 30వ తేదీ వరకు 15 రోజుల పాటు పరిశోధనా పద్ధతులపై నిర్వహించిన అంతర్జాతీయ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం లో విజయవంతంగా పాల్గొన్న ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, వై. అనసూయ దేవిలను సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ- వీరిరువురూ ఆన్ లైన్లో రోజుకు రెండు గంటలు చొప్పున మొత్తం 30 గంటల పాటు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని, పలువురి ప్రశంసలు పొందడం అభినందనీయమని ఆమె అన్నారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి, అనసూయ ను అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

## భీమిలిలో ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం ధర్నా..

భీమునిపట్నం మే 5 ప్రభాతవార్త : భీమునిపట్నం తహసిల్దార్ కార్యాలయం వద్ద ఏపిటిఎఫ్ ఉపాధ్యాయుల సంఘం సోమవారం ధర్నా చేపట్టింది. ఈ సందర్భంగా ఏపిటిఎఫ్ అర్బన్ శాఖ అధ్యక్షుడు సి.హెచ్.మోహనకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు, విద్యా రంగంలో తీవ్ర ఒత్తిడిని వ్యతిరేకిస్తూ, మొత్తం 11 డిమాండ్లతో ఈ ధర్నాచేపట్టామని,రాష్ట్ర



ప్రభుత్వం ఎదుర్కొనే ఉపాధ్యాయులు పడుతున్న ఇబ్బందులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ అధ్యక్షులు సి.హెచ్. కరుణాకర రావు , కార్యదర్శి పి.శ్రీనివాసరావు, భీమిలి అర్బన్ అధ్యక్షులు రాంగోపాల్, కోటేశ్వరరావు,కె.సన్యాసినాయుడు ఆనందపురం పద్మనాభం మండలాల అధ్యక్షులు గంగాధర్ రావు, వి. నాగభూషణరావు, పెద్ది రాజు తదితరులు పాల్గొన్నారు.

### క్రీడాకారులకు సహాయం అందించిన
# కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్



భీమునిపట్నం మే 5 ప్రభాతవార్త : భీమిలి పుడా ఫుట్ బాల్ గ్రౌండ్లో నెలరోజుల ఫుట్ బాల్ వేసవి శిక్షణ శిబిరానికి కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ మూర్తి ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ క్రీడాకారులకు కావలసిన బాల్స్, టీ షర్టులను క్రీడాకారులకు అందించామని, ఈవేసవి శిక్షణ శిబిరంలో క్రీడాకారులకు ప్రతిరోజు గుడ్లు,పాలు, పండ్లు రేలంగి, చిన్నబాబు అందిస్తారని, ప్రముఖ జాతీయ ఫుట్ బాల్ క్రీడాకారులు కోలం. చంద్రశేఖర్, అర్జిలి. సత్యనారాయణరావు, రోజా, సీతారామరాజుల పర్యవేక్షణలో ఈ శిబిరం ఉంటుందని, భీమిలిలో ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఈ వేసవి శిబిరంలో చేరి మంచి ఫుట్ బాల్ క్రీడాకారులు కావాలని ఆకాంక్షిస్తున్నానని చెప్పారు.

## ద్వారకా బస్‌స్టేషన్‌లో మజ్జిగ పంపిణీ



జగదాంబ మే 5 ప్రభాతవార్త : విశాఖ ఆర్టీసీ ఉన్నతాధికారుల సహకారంతో ఆర్టీసీ కాంప్లెక్స్ ద్వారకా బస్ స్టేషన్లో భారత్ వికాస్ పరిషత్ విశాఖపట్నం శాఖ , భూసీ లక్ష్మీబాయి మహిళా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో వేసవి సందర్భంగా ఆర్టీసీ కాంప్లెక్స్ 11 నెంబర్ ప్లాట్ ఫారంలో ఆర్టీసీ ప్రయాణికులకు , పాదచారులకు ,బాటసారులకు రుచికరమైన చల్లని మజ్జిగను పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని భారత్ వికాస్ పరిషత్ జాతీయస్థాయి ప్రతినిధి రమేష్ చంద్ జైన్ ప్రారంభించారు . వేసవి దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ కాంప్లెక్స్ ద్వారక బస్ స్టేషన్లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి మజ్జిగను పంపిణీ చేయడం ప్రశంసనీయమన్నారు . మంచి సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు . కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ ప్రతినిధులు పంపాన వెంకటేశ్వరరావు , ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ , టీవీ నాగేశ్వరరావు , ఎం సుధాకర్ ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ రద్దు చేయాలి



గాజువాక,మే 05,ప్రభాతవార్త: కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గాజువాక జోన్ డిమాండ్ చేసింది. స్థానిక డిమాండ్లు, సేఫ్టీ పరికరాలు, పనిముట్లు, సరఫరా చెయ్యాలని, రిటైర్మెంట్, డెత్ కార్మికుల కుటుంబం వారికి ఉపాధి అవకాశం కల్పించాలని, ఇక కం టాక్స్ సొమ్ము, ఆప్కాస్ వర్కర్స్ మిస్సింగ్ జీతాలు, డైలీ వేజ్ కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలని తదితర డిమాండ్స్ తో ఈనెల 20వ తేదీన జరుగనున్న దేశ వ్యాప్త సమ్మె తో పాటు స్థానిక డిమాండ్ల పరిష్కారానికి 22 తేదీ వరకు సమ్మె నిర్వహించడం గురించి సమ్మె నోటీసును జివిఎంసి జోనల్ కమిషనర్ కు ఏ ఎం ఓ హెచ్ కిరణ్ కుమార్ ద్వారా సోమవారం అందజేసినట్లు తెలిపారు. నోటీస్ అందించిన వారిలో జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గాజువాక జోన్ కమిటీ గొలగాని అప్పారావు (జనరల్ సెక్రెటరీ) నక్క నాగరాజు, సోమదుల గణేష్, పద్మ, లక్ష్మణరావు తదితరులు ఉన్నారు.

## మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం



గాజువాక,మే 05,ప్రభాతవార్త: మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాక 66 వ వార్డు కైలాస్ నగర్ సామాజిక భవనంలో ఏపీ చేనుకూలిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పల్లా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం శక్తితో రాణించేలా అన్ని జిల్లాల్లో ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఇందులో శిక్షణ పొందిన అనంతరం గుర్తింపు పత్రంతో పాటు అపెరల్ పార్క్ లో ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శేషాద్రి,నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్,మాజీ కార్పొరేటర్ ముఖ్యాద్ రఫీ,సరోజిని,రాంబాయి,లత,లలిత,వినాయక హోస్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన వారసత్వ భూముల రైతులు



భీమునిపట్నం మే 5 ప్రభాత వార్త : భీమునిపట్నం మండలం తాటితూరు గ్రామంలో జరుగుతున్న రీ సర్వేలో వారసత్వ భూములను సర్వే చేసి ఆన్లైన్ చూపించాలని డిమాండ్ చేస్తూ కొమర రాము, కోనాడ.రమణ, మేడ. చిన్నారావుల ఆధ్వర్యంలో గత నెల రోజులుగా రైతులు ఆందోళన చేస్తున్నారు. ఈసమస్య పరిష్కారం కాకపోవడంతో రైతులు సోమవారం కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించి,జిల్లా కలెక్టర్ కు తమ సమస్యను విన్నవించుకున్నారు. కలెక్టర్ తమ వినతిపత్రం స్వీకరించి వారికి అనుకూలంగాస్పందించి,త్వరలోనే తమ సమస్యకు పరిష్కారం చూపుతామని ఆయన హామీ ఇచ్చారు.

## విశాఖ గాయనీ గాయకులతో భక్తులకు మజ్జిగ వితరణ



జగదాంబ మే 5 ప్రభాతవార్త : విశాఖ గాయనీ గాయకులచే బాలత్రిపుర సహిత మల్లేశ్వర శివాలయం వద్ద భక్తులకు సోమవారం మజ్జిగ వితరణ కార్యక్రమం చేశారు. అధిక సంఖ్యలో జనం వచ్చి మజ్జిగ సేవించారు. గాయనీ గాయకుల సంస్థ వీ తలపెట్టి చేస్తున్న కార్యక్రమాలను అందరూ అభినందించారు. సంస్థ అధ్యక్షులు భయ్యా శ్రీనివాస్, గౌరవ సలహాదారులు ఫణిస్వామి, గౌరవ అధ్యక్షులు పట్టెంవెంకటేష్, కార్యదర్శి భూపతి రావు, కోశాధికారి కృష్ణరావు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆరిలోవలో ఉచిత కుట్టు శిక్షణా తరగతులు ప్రారంభం



ఆరిలోవ, మే 5, ప్రభాతవార్త : స్థానిక 13వ వార్డు పరిధిలో గల ఆరిలోవ అబిడ్ అప్పాట్ వద్ద ఉన్న జీవీఎంసీ కళ్యాణ మండపంలో ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు హాజరై శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు ప్రాధాన్యం ఇచ్చే పార్టీ తెలుగుదేశం పార్టీ అని, మహిళలు వాళ్ళ కాళ్ళ మీద వాళ్లు నిలబడాలని ఆలోచనతో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ %ఒ% ఈడబ్ల్యూఎస్ వారి సహకారంతో ఉచితంగా మహిళలకు టైలరింగ్ శిక్షణ అందించి ఉపాధి అవకాశం కింద ఉచితంగా కుట్టుమిషన్లు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ప్రతి మహిళ తప్పనిసరిగా 90 రోజులు శిక్షణ తరగతులకు హాజరవ్వాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు, వార్డ్ అధ్యక్షులు పాత్రికొండ ధర్మారావు, ఒమ్మి సన్యాసిరావు, యల్లమిల్లి సురేష్ , తురకపూడి బాలస్వామి, మజ్జిరమణి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## డిజైర్ సొసైటీ పిల్లలకు
# పౌష్టికాహారం కిట్లు పంపిణీ





గాజువాక,మే05,ప్రభాతవార్త: జీవీఎంసీ 72వ వార్డు ఆఫీసియల్ కోలనీలో వున్న డిజైర్ సొసైటీ హెచ్.ఐ.వి బాధిత పిల్లలకు గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆర్థిక సాయంతో సోమవారం పౌష్టికాహారం కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ డిజైర్ సొసైటీ లో వున్న విద్యార్థులకు హెచ్.ఐ.వి సోకడం వలన ప్రతి రోజు ఎక్కువ మోతాదులో మందులు వేసుకుంటారని అన్నారు. అందుకే వీరికి పౌష్టికాహారం అందించాలని అన్నారు. డిజైర్ సొసైటీ దేశంలో ఐదు రాష్ట్రాల్లో ఉన్న వందలాది మందికి ఉచితంగా భోజనం వసతి చదువు మందులు అందిస్తున్నట్లు తెలిపారు. ఆ సంస్థ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సంస్థ మేనేజర్ లక్ష్మణ, రజని,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్డులను
## అందజేసిన సనపల కీర్తి



మధురవాడ:మే 05 ప్రభాతవార్త: జీవీఎంసీ 51వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వార్డు టీడీపీ అధ్యక్షులు సనపల కీర్తి చేతుల మీదుగా టిడిపి సభ్యత్వ నమోదు కార్డులను అందజేశారు. ఇందులో భాగంగా 51వ టిడిపి ముఖ్య నాయకులకు,కార్యకర్తలకు సభ్యత్వ నమోదు కార్డులను మెదటి వేసి అభినందించారు.పార్టీ కష్ట కాలంలో పార్టీకి అండదండగా ఉంటూ నాయకులు,కార్యకర్తలు తమ వంతుగా కృషి చేశారని కొనియాడారు.నిరంతరం వార్డులో ప్రజల సంక్షేమం, కార్యకర్తల బాగోగుల కోసం ఎల్లప్పుడూ ప్రజా సేవలో ఉండాలని,ప్రజల సమస్యలను తెలుసుకొని అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యలు పరిష్కారం చూపాలని పిలుపునిచ్చారు.పార్టీలో కష్టపడి పని చేసే వారందరికీ గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో తాతినేని శ్రీనివాసరావు జయరాజ్, బొడ్డేపల్లి లలిత,రాజు,మూల అప్పారావు,ధవళ కుమారి, చౌదరి, జగన్, ప్రమీల, లలిత, సత్యనారాయణ మరియు తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఘనంగా ప్రారంభమైన అనంతుని
## ఆలయ శిఖర పునఃప్రతిష్ఠా ఉత్సవాలు







పద్మనాభం, మే 5, ప్రభాతవార్త: పద్మనాభం పుణ్యక్షేత్రంలో కొండపై వేంచేసియున్న అనంతపద్మనాభస్వామి ఆలయ శిఖర పునఃప్రతిష్ఠా ఉత్సవాలు ఆలయ ఇ.ఒ.ఎస్ నానాజీబాబు, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సీతా రామాంజనేయస్వామి, రంగనాథాచార్యుల వేదిక బృందం వైఖానస ఆగమ శాస్త్రం ప్రకారం ఈ ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఉయితే కుంతీమాధవస్వామి ఆలయంలో వైదిక బృందం విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, వాసుపూజ, హోమం చేసారు.అనంతరం భూదేవి,శ్రీదేవి సమేతుడైన అనంతుని పల్లకీలో సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామ పురవీధులలో ఊరేగింపుగా కొండపైకి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాంబాబు, ఎంపిటిసీ లక్ష్మినాయుడు, మాజీ ఎంపీపీ లీలావతి, నాయకులు ఎర్రినాయుడు,వద్దు,నారాయణరావు, రవికుమార్, సత్యనారాయణ, సన్నిబాబు, సుమంతనాయుడు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థలపై ఒత్తిడి తగదు

### అధ్యక్షులు ఎం.వి.రావు

ఆరిలోవ, మే 5, ప్రభాతవార్త : ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి పట్ల ప్రైవేట్ విద్యాసంస్థల కరస్పాండెంట్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని విశాఖ జిల్లా అపస్మా జూన్ 1 అధ్యక్షులు ఎం. వి. రావు అన్నారు. స్థానిక విశాఖ వ్యాలీ స్కూల్లో నిర్వహించిన అపస్మా కార్యనిర్వాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరు నెలలుగా ఏదో ఒక జీవోతో ఇబ్బందులు పెడుతున్నారని, ప్రైవేట్ స్కూల్స్ కి రికగ్నిషన్ సమయంలో అందించిన ఫైర్ ఎన్ ఓ సి ఇప్పుడు బయటకు తీసి దానిలో మార్పులు చేసి మరలా సబ్మిట్ చేయమంటున్నారన్నారు. ప్రైవేట్ స్కూల్లో పని చేస్తున్న టీచర్ల జీతాల వివరాలు ఆన్లైన్ చేయమనడం ఎంతవరకు సమంజసమని తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగుల జీతాలు వివరాలు ప్రభుత్వం ఆన్లైన్ లో చేయగలదా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ శ్రీనివాసరావు, ఎం వివి సత్యనారాయణ, సురేష్ కుమార్, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోలో వ్యక్తి మృతదేహం



ఆరిలోవ, మే 5 ,ప్రభాతవార్త : స్థానిక 11వ వార్డు ఆరిలోవ విశాలాంగుల కాలనీలో సోమవారం ఉదయం ఆటోలో వ్యక్తి మృతదేహం ప్రత్యక్షమవడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఆటో డ్రైవర్ తన ఆటోని తీసేందుకు సోమవారం ఉదయం ఆటో దగ్గరికి వెళ్లి చూడగా ఆటోలో ఒక వ్యక్తి మృతదేహం బయటపడింది. దీంతో కంగారుపడి పోలీసులకు సమాచారం అందించారు. ఆరిలోవ శాంతిభద్రతల ఎస్సై వై కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం రవ్వ స్వామి (40) అనే వ్యక్తి మద్యానికి బానిసై ఆదివారం సాయంత్రం ఆటోలో కూర్చుని పుల్లుగా మద్యం సేవించి ఆటోలోనే బొమ్మలు పడి ఊపిరాడకపోవడంతో మృతి చెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ కు తరలించారు. ఈ కేసు ఆరిలోవ సర్కిల్ ఇన్స్పెక్టర్ హెచ్. మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి ఎస్సై వై కృష్ణ దర్యాప్తు చేస్తున్నారు.


ఇండియన్ బ్యాంక్ Indian Bank సరస్వతి పార్క్ శాఖ
డోర్ నెం.30-15-175, దాబాగార్డెన్స్, విశాఖపట్నం -530020. ఫోన్: 0891-2732511

**స్వాధీనత ప్రకటన** రూలు 8(1) ప్రకారం

APPENDIX - IV (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం ఇండియన్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి ఆయన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 8 మరియు 9 ప్రకారం సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీత: శ్రీమతి విజనగిరి జ్యోతి (ఋణగ్రహీత), భర్త : శ్రీ వి. ముకుందరావు (లేటు) వారి మా యొక్క సరస్వతి పార్క్ బ్రాంచ్‌నకు చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.15,89,775/- (అక్షరాల పదిహేను లక్షల ఎనభై తొమ్మిది వేల ఏడు వందల డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే) అంతేకాకుండా లేటు వడ్డీ ఖర్చులు మొ.నవి చెల్లించమని డిమాండ్ నోటీసు తేదీ నుండి ఈ తేదీ వరకు ధ్రావుల నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది. 03-02-2025న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 8 మరియు 9 ప్రకారము తేది. 03-05-2025న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం తేది.02.05.2025 నాటికి రూ.16,28,084/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు ఇండియన్ బ్యాంక్ వారి ఛార్జికి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకొనవలసిందిగా శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

ఐటమ్ -1: విశాఖపట్నం, ద్వారకా నగర్ ఎస్.ఆర్.ఓ, జివిఎంసి పరిధి, దొండపర్తి గ్రామం, తాటిచెట్లపాలెం ఏరియా, ఎస్.నెం.2/3ఎ లోని 103.33 చ.గజాలు లేదా 86.397 చ.మీటర్ల విస్తీర్ణంలో భవనంతో గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : లోవ లక్ష్మీ గారి ఆస్తి, దక్షిణం : దారి (రోడ్డు), పడమర : లోవ లక్ష్మీ గారి ఆస్తి కొంతమేర మరియు విజనగిరి జ్యోతి గారి ఆస్తి కొంతమేర, ఉత్తరం : ఖాళీ స్థలం.

ఐటమ్ -2: విశాఖపట్నం, ద్వారకా నగర్ ఎస్.ఆర్.ఓ, జివిఎంసి పరిధి, దొండపర్తి గ్రామం, తాటిచెట్లపాలెం ఏరియా, ఎస్.నెం.2/3ఎ, అసెస్మెంట్ నెం.59435, డి.నెం.44-1-5/8 లోని 26.86 చ.గజాలు లేదా 22.45 చ.మీటర్ల విస్తీర్ణంలో 241 చ.అడుగుల ప్లింత్ ఏరియాతో గల ఆర్‌సిసి పాత్రో కూడిన ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : ఐటమ్ నెం. 1 ఆస్తి, దక్షిణం : కామన్ దారి, పడమర : 30 అంగ వెడల్పు రోడ్డు, ఉత్తరం : లోవ లక్ష్మీ గారి ఆస్తి.

తేది : 03-05-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం ఇండియన్ బ్యాంక్




## శాఖ గ్రంధాలయంలో డ్రాయింగ్ పోటీలు

డుంబ్రిగుడ రూరల్,మే 5 ప్రభాతవార్త

మండలంలోని శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా సందర్భంగా శాఖ గ్రంధాలయ అధికారిణి శెట్టి సునీత ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు సోమవారం డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. క్రీడల పై ఆసక్తి చూపాలని చిన్నారులకు అవగాహన కల్పించారు. శాఖ గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు రోజు చదవడం వల్ల విజ్ఞాన పరికిణానం పెరుగుతుందని వివిధ పోటీల పరీక్షల్లో ఎంతో దోహదపడుతుందని ఆమె కొనియాడారు. పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మావోయిస్టు కనిపిస్తే సమాచారం ఇవ్వండి
### - సిఐ తెల్లం దుర్గాప్రసాద్

మోతుగూడెం, మే 5, ప్రభాతవార్త



చింతూరు సిఐ తెల్లం దుర్గాప్రసాద్ డొంకరాయి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మెట్టగూడెం గ్రామాన్ని సోమవారం నాడు సందర్శించారు. గిరిజన ప్రజలతో సమావేశం నిర్వహించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తానని తెలిపారు. ఆంధ్ర ఒడిస్సా సరిహద్దు పరిసర ప్రాంతాలలో మావోయిస్టుల యొక్క సంచారం ఉన్నట్లు సమాచారం వస్తుందని అందువల్ల ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎవరు కూడా మావోయిస్టులకు సహకరించకూడదని ఒకవేళ మావోయిస్టులు వచ్చినట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని తెలిపారు. అనంతరం గ్రామస్తులకు బట్టలు దుప్పట్లు పంచారు. ఈ కార్యక్రమంలో డొంకరాయి పోలీస్ స్టేషన్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్స్ కే కళ్యాణ్ మొహిద్దిన్ కానిస్టేబుల్ పోశయ్య తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోండి: సిడిపిఓ వెంకటలక్ష్మీ

డుంబ్రిగుడ రూరల్, మే 5, ప్రభాతవార్త



కిశోర వికాస వేసవి శిక్షణ తరగతులను కిశోర బాలికలు సద్వినియోగం చేసుకోవాలని ఇన్చార్జి సిడిపిఓ వెంకటలక్ష్మి అన్నారు. 11 18 సంవత్సరాలలోపు కిశోర బాలికలు అవగాహన చేసుకోవాలని ఆమె అన్నారు. సోమవారం సాగర పంచాయతీ కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో ఒకరోజు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలపై ప్రతిఘటించడం, చదువు పట్ల శ్రద్ధ చూపించాలని, ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికారాన్ని చిన్నారులకు బాలింతలకు సక్రమంగా సద్వినియోగం చేసుకుంటే రక్తహీనత లేకుండా గర్భిణీలకు ఎంతో ఉపయోగపడుతుందని ఆమె అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పై శ్రద్ధ తీసుకోవాలని ఆమె అన్నారు. స్కూల్ డ్రాప్ అవుట్ సర్వేల ద్వారా పిల్లలను గుర్తించాలని ఆమె సూచించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

## 17,409 పాఠ్యపుస్తకాలు సిద్ధం..
### - యం.ఇ.ఓ కె. వి. వి. సత్యనారాయణదొర

రాజవొమ్మంగి, మే. 05, ప్రభాతవార్త



202526 విద్యా సంవత్సరానికి మండలంలో గల 98 ప్రాథమిక, ప్రాథమికొన్నత పాఠశాలల్లో ఒకటో తరగతి నుండి పదోతరగతి విద్యార్థులకు అవసరమైన 17, 409 పాఠ్య పుస్తకాలు మండల కేంద్రానికి చేరాయని మండల విద్యాధికారి కె. వి. వి. సత్యనారాయణదొర తెలిపారు. ఆరోతరగతి నుండి పదోతరగతి వరకూ విద్యార్థినీ, విద్యార్థుల కోసం సింగిల్ రూల్ నోట్ బుక్స్, వైట్ నోట్ బుక్స్, బ్రాడ్ రూల్, గ్రాప్స్ కలిపి 28, 564 వచ్చాయని అన్నారు. పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ కలిపి రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలో భద్రపర్చడం జరిగిందన్నారు. ఇంకా 7 వేలు పాఠ్యపుస్తకాలు రావాల్సి ఉందన్నారు. ఈకార్యక్రమంలో యం. ఇ. ఓలు. కె. వి. వి. సత్యనారాయణదొర, టి. సూరయ్య రెడ్డి, ఆశ్రమ పాఠశాల హెచ్.యం. దినకర్, సిఆర్పీలు డి. శ్రీనివాస్, సతీష్, ఆదినారాయణ రెడ్డి, విష్ణువర్ధన్, మంగరాజు, సిబ్బంది ఉష, సుజాత, ఏసుబాబు పాల్గొన్నారు.

## ఉన్నతపాఠశాల వాచ్‌మెన్‌కు పూర్వవిద్యార్థులు సహాయం

రాజవొమ్మంగి, మే 5, ప్రభాతవార్త



జడ్డంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో వాచ్ మెన్ గా పని చేస్తున్న కె. వెంకట్రావుకు రూ. 10 వేలు నగదు సహాయాన్ని పూర్వ విద్యార్థులు సోమవారం అందించారు. నేటికీ వెంకట్రావు ఉద్యోగం రెగ్యులర్ కాకపోవడంతో పూర్వ విద్యార్థులు సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. 1987 88 సం. లో పదో తరగతి విద్యార్థులు అందించిన నగదుని పూర్వ విద్యార్థులు బుజ్జి, సత్యనారాయణలు అందించారు. జడ్డంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న వెంకట్రావు వచ్చే ఏడాది ఏప్రిల్ నెలలో 60 సం. ఉద్యోగ విరమణ చేయడం జరుగుతుందని హెచ్. యం. రాజు తెలిపారు. పూర్వ విద్యార్థులు స్ఫూర్తిని జడ్డంగి పెద్దలు అభినందించారు.

## జాతీయ రహదారిపై ప్రమాదంలో ఆవు మృతి..

రాజవొమ్మంగి, మే 05, ప్రభాతవార్త



సోమవారం సాయంత్రం రాజవొమ్మంగి మసీదు ఎదురుగా ఆవులు గుంపులుగా రావడంతో మోటార్ బైక్ పై అదుపు తప్పి ఆవుని డీ కొట్టడంతో మృతి చెందింది. బైక్ పై వెళుతున్న కిమ్మలగడ్డ వాసి దుర్గాప్రసాద్ తీవ్రగాయాలు కావడం తో రాజవొమ్మంగి పి. హెచ్. సి కి తరలించినట్లు స్థానికులు తెలిపారు. జాతీయ రహదారిపై పశువులు బస చేయడం వల్ల ప్రమాదాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి.

## కుటుంబాలు నూరు.. కానీ ఆశ వర్కర్ లేరు.!

కొయ్యూరు మే 5 ప్రభాతవార్త

100 కుటుంబాలు గిరిజనులు గల ఆ గ్రామానికి కనీసం ఒకే ఒక్క ఆశా వర్కర్ కూడా లేకపోవడంతో ప్రాథమి కంగా వైద్య సలహాలు అందక గ్రామ స్తులు ఇబ్బంది పడుతున్న వైనమిది. మండలంలోని మారుమూల బూదరాళ్ల పంచాయతీ, కునుకూరు గ్రామములో రెండు వీధులు కలిపి 100 కుటుంబాల గిరిజనులు జీవిస్తున్నారు. గ్రామంలో ఆశా వర్కర్ గా చేసే మహిళ సుమారు ఐదు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో అప్పటినుండి ఆశ వర్కర్ ను నియమించలేదు. దీనితో గర్భిణీలు, బాలింతలు, తీవ్ర అనారోగ్యం పాలైన వారు వైద్య సలహాలు, సకాలంలో ప్రాథమికంగా వాడే మాత్రలు అందక ఇబ్బందులు పడుతున్నారు. దీనితో తమ గ్రామానికి ఆశా వర్కర్ను నియమించాలంటూ గ్రామ గిరిజనులంతా జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను కోరుతున్నారు.

# జిడిపి 15 శాతం పెరుగుదలకు కృషి చేయండి

### - ప్రైమరీ సెక్టార్ అధికారుల వర్క్‌షాప్‌లో జిల్లా కలెక్టర్

పాడేరు,మే5,ప్రభాతవార్త:






విజన్ 2047 నాటికి 15 గ్రోత్ రేట్ పెరుగుదలకు ప్రైమరీ సెక్టార్ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రైమరీ సెక్టార్ శాఖలైన వ్యవసాయ అనుబంధ శాఖలు, ఎస్ ఎం ఐ, పరిశ్రమలు, స్పైస్ బోర్డ్ అధికారులతో నిర్వహించిన వర్క్ షాప్ లో కలెక్టర్దినేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా నుండి ప్రైమరీ సెక్టార్ లో రూ,15 వేల కోట్ల వాటా ఉందన్నారు. దానిని మరో 15 పెంచేందుకు గల అవకాశాలపై చర్చించారు. అదేవిధంగా జిల్లాలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి గిరిజనులను ప్రోత్సహించాలన్నారు. రైతులు సాగు చేస్తున్న విస్తీర్ణం పెంచడం, అదనపు పంటలు విస్తరించడం, మేలు జాతి విత్తనాలతో ఉత్పాదకత పెంచడం, అంతర్ పంటలు పండించడం, మార్కెటింగ్ సదుపాయం పెంచడం, గ్రేడింగ్, పేకింగ్ ల ద్వారా అదనపు విలువ జోడించడం, నాణ్యత పెంచడం, ఇదివరకు ఉన్న పంట విస్తీర్ణం తగ్గకుండా, దానిని స్థిరీకరిస్తూనే అదనపు ఆదాయం కోసం ప్రత్యామ్నాయాలు అన్వేషించి 15 ఉత్పాదకతను పెంచాలని సూచించారు. అదేవిధంగా 15 ఉత్పాదకతను పెంచడానికి నీటిపారుదల శాఖ, మైక్రో ఇరిగేషన్, పరిశ్రమల శాఖలు సహకరించాలని ఆదేశించారు. ముఖ్యంగా వ్యవసాయ ఖర్చులు తగ్గించగలిగితే ఉత్పాదకత పెరుగుతుందన్నారు. మిరియాలు, కాఫీ రైతులు ఇదివరకటితో పోలిస్తే లక్షలలో అధిక ఆదాయం పొందున్నారని గుర్తు చేసారు. సచివాలయం స్థాయిలో సిబ్బంది రైతులకు సరైన మార్గదర్శకం చూపించాలని, అవసరమైన పంటలు, విత్తనాలు వినియోగించే విధంగా చైతన్య పరచాలని ఆదేశించారు. రైతులు గ్రూపులుగా ఏర్పడితే మధ్యవర్తులు లేకుండా వారు అడిగిన ధరకే కొంటారని కలెక్టర్ విశ్లేసించారు. గ్రూపులుగా ఉన్న రైతులకు అన్నివిధాల లబ్ధి చేకురుతుందన్నారు. ప్రైమరీ సెక్టార్ లోని శాఖలన్నీ ఒకే యూనిట్ గా పని చేయాలని సూచించారు. మరో ఐదేళ్లలో జిల్లా ఆర్గానిక్ జిల్లాగా మారనున్న నేపధ్యంలో గ్రూపులు, ఎఫ్ పిఒలు, సంఘాలుగా ఏర్పడి అధిక లబ్ధి పొందాలని సూచించారు. మండల స్థాయిలో మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో మిగిలిన సెక్టార్ల మండల అధికారులు సభ్యులుగా కమిటీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 2028 నాటికి పాడేరు డివిజన్ లో2029 నాటికి రంపచోడవరం డివిజన్,2030 నాటికి చింతూరు డివిజన్లు ఆర్గానిక్ డీవిజన్లుగా ప్రకటించడం జరుగుతుందనీ కలెక్టర్ అన్నారు. ఈ వర్క్ షాప్ లో సంయుక్త కలెక్టర్ డా. ఎంజే అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, సిపిఒ ఎస్ ఎస్ ఆర్ కె. పట్నాయక్, వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమ, కాఫీ, ఎపిఎంఐపి, స్పైస్ బోర్డ్ అధికారులు ఎస్ బి ఎస్ నంద్, పి. రమేష్ కుమార్ రావు, అప్పారావు, అప్పలనాయుడు, రహమాన్, బి. కల్యాణి, నీతి అయోగ్ ప్రతినిధులు చైతన్య, నారయణ రెడ్డి, పాడేరు డివిజన్ 11 మండలాల ఎం ఎ ఓ లు, ఎం హెచ్ ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా రంగాన్ని నిర్వీర్యం చేసే విధానాలను విరమించాలి

పాడేరు,మే5, ప్రభాతవార్త



విద్యా రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ విధానాలను తక్షణమే విరమించుకొని సర్కారు బడు లను కాపాడాలని ఏ. పి. టీ. ఎఫ్ అల్లూరి జిల్లా ఉపాధ్యక్షుడు అంబిడి శ్యాం సుందరం డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ ఏ. పి. టీ. ఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబిడి శ్యాం సుందరం ప్రభుత్వాల అనాలోచిత నిర్ణయాల వలన ప్రభుత్వ బడులు సంక్షోభం లో కూరుకుపోతున్నాయని అయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం జి. ఓ నెంబర్ 117ను తీసుకువచ్చి విద్యా రంగాన్ని అతలాకుతలం చేయగా ప్రస్తుత కూటమి సర్కారు కూడా అదే విధానాలు అనుసరిస్తుందని అయన విమర్శించారు.గత ప్రభుత్వం 3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలల్లో విలీనం చేస్తే ఈ ప్రభుత్వం 1,2 తరగతులను కూడా విలీనం చేసేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. కూటమి సర్కారు ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కు శాస్త్రీయ విధానాలు అమలు చేస్తుందని ఉపాధ్యాయ వర్గం ఆశించినప్పటికీ తమ ఆశలపై నీళ్ల చల్లే విధంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉంటున్నాయని ఆయన వాపోయారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి ప్రభుత్వ బడుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, ప్రాథమిక పాఠశాల లకు పూర్వ ప్రాదమిక విద్యను అనుసందించాలని, ఒకటి నుంచి ఐదు తరగతులను మోడల్ లేదా బేసిక్ ప్రాథమిక పాఠశాల ల్లోనే కొనసాగించాలని, విద్యార్థుల సంఖ్య తో ప్రమేయం లేకుండా కనీసం రెండు యస్. జి టీ పోస్టులను మంజూరు చెయ్యాలని, పెరిగిన జనాభా కు అనుగుణంగా అవాస ప్రాంతాల్లో పాఠశాలలను ఏర్పాటు చెయ్యాలని, విద్యా హక్కు చట్టం ప్రకారం అన్ని పాఠశాల ల్లో మాతృ బాష మాధ్యమాన్ని కొనసాగించాలని, పెండింగ్ లో ఉన్న డి. ఏ లను ప్రకటించాలని, 11వ పీఆర్సీ బకాయిలను చెల్లించి 12వ పీఆర్సీ కమిషన్ ను నియమించాలని, ఉద్యోగులకు బకాయి ఉన్న అన్ని ఆర్థిక అంశాలను పరిష్కరించాలని శ్యాం సుందరం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఏ. పి టీ ఎఫ్ నాయకులు కిల్లో పోతురాజు, ఏం సత్యారావు, కన్నారావు, బాకూరు సుశీల, రమ్య ప్రియ, పాంగి లక్ష్మణ్, జే. గోపాలరావు, శివశంకర్, ప్రభాకర్, ఆనంద్, ధర్మారావు, వి. సత్యనారాయణ నాయుడు, సన్యాసి దొర బాలరాజు తో పాటు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మర్రి కామయ్య స్ఫూర్తితో పోరాటాలు ఉధృతం చేస్తాం

అరకులోయ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త



ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్వాతంత్ర్య సమరయోధుడు ఆదివాసీ ఉద్యమకారుడు మర్రి కామయ్య వర్ధంతి విడికా ఘనంగా జరిగింది. దీనిలో భాగంగా స్థానిక మరి కామయ్య విగ్రహానికి ఆదివాసి గిరిజన సంఘం నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న మండల ఎంపీడీఓ లవరాజు మాట్లాతూ స్వాతంత్ర సమరయోధుడు ఆదివాసి ముద్దుబిడ్డ మర్రి కామయ్య కి నివాళిలర్పించడం గర్వంగా ఉందని అన్నారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు ఆదివాసి పోరాటయోధుడు మర్రి కామయ్య 1930 40 కాలంలో అల్లూరి సీతారామరాజు స్ఫూర్తి తో స్వతంత్ర పోరాటంలో పాల్గొని వెనుకబడిన ఆదివాసులను చైతన్యపరిచి స్వతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా, వెట్టి చాకిరికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగించాలని ఆదివాసి ప్రాంతంలో సర్వహక్కులు ఆదివాసులకే ఉండాలని, ఆదివాసి ప్రాంతంలో స్వతంత్రానంతరం సహకార సంఘాలు ఏర్పాటు చేసి ఆదివాసుల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. మర్రి కామయ్య స్ఫూర్తితో ఆదివాసి హక్కులు, చట్టాలు రక్షణకై పోరాటాలు ఉధృతం చేస్తామని, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ లో ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఆదివాసి స్పెషల్ డీఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని, ఆదివాసులకు 100 శాతం రిజర్వేషన్ నియామక చట్టం చేయాలని డిమాండ్ చేశారు. మరి కామయ్య వర్ధంతి కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షులు సుంకరమెట్ట సర్పంచ్ గెమ్మెలి చిన్నబాబు, ఆదివాసి గిరిజన సంఘం మండల నాయకులు కిలో జగన్నాథం, పాంగి రామన్న, కొర్రా మగ్గన్న, కిన్నంగి రామారావు, కేశవ్, బాలకృష్ణ, సీఐటీయూ మండల కార్యదర్శి జన్ని భగత్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

### తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్‌లో
# పనిచేస్తున్న కార్మికుల సమస్యలుపరిష్కరించాలి

### - కలెక్టర్ ఆఫీస్ వద్ద నిరసన

పాడేరు, మే 5, ప్రభాతవార్త:




రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ లో పని చేస్తున్న కార్మికుల సమస్యలుపరిష్కరించాలని సోమవారం జిల్లాకలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం వినతి పత్రాన్ని కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్బంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎల్. సుందరరావు మాట్లాడుతూ తల్లి, బిడ్డ ఎక్స్ ప్రెస్లో రాష్ట్ర వ్యాప్తంగ 500 వాహనాలలో దాదాపు 500 మంది కెప్టెన్ ( డ్రైవర్లు) గా పనిచేస్తున్నారు. మేమంతా ప్రస్తుతం అరబిందో (ఎఇఎంఎస్) సంస్థ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ వైద్య, ఆరోగ్యశాఖకు సేవలందిస్తున్నారు. అరబిందో యాజమాన్యం మాకు గత 7సం లుగా నెలకు కేవలం రూ 8800 వేతనాన్ని మాత్రమే యాజమాన్యం చెల్లిస్తున్నది. సిటిసి పేరిట యజమాని కట్టాల్సిన పిఎఫ్ వాటాను కూడా ఉద్యోగుల నుంచే మినహాయిస్తూ చట్టాన్ని ఉల్లంఘిస్తుందని ఆదివారం/ వీక్లీఆపు,జాతీయ పండుగలు, చట్టప్రకారం అమలు చెయ్యాల్సిన సెలవులు ఏవికూడా మాకు అమలుచెయ్యడంలేదు. ఇంక్రిమెంట్లు లేవు. మేమంతా ఏజెన్సీ ద్వారా నియమించబడినా ప్రధాన యజమాని వైద్య, ఆరోగ్యశాఖ/ రాష్ట్ర ప్రభుత్వమే అన్నవిషయం మీకు తెలియనిదికాదన్నారు. చట్టప్రకారం చెల్లించాల్సిన వేతనాలు, పిఎఫ్, ఇఎస్ఐ తదితర సౌకర్యాలు అమలు చేయించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వ వైద్య, ఆరోగ్యశాఖదే. అరబిందో యాజమాన్యం మారుతున్న నేపధ్యంలో ఉద్యోగుల క్రింది సమస్యలను మీరు సానుభూతితో పరిశీలించి, పరిష్కరించమని విజ్ఞప్తిచేసారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న కార్మికులు సింహాచలం,కొండబాబు,విష్ణు,మోళి,రాజారావు,దుర్గ ప్రసాద్,బాలన్న, జయరాం, అనిల్, విజయ్ కార్మికులు పాల్గొన్నారు.

# ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టండి

### : మంత్రికి జే ఏ సి వినతి:

పాడేరు,మే5, ప్రభాతవార్త:



డీ ఎస్ సి2025 ఉపాధ్యాయ నియామకాల్లో మైదాన ప్రాంతం మరియు 5 వ షెడ్యుల్ ప్రాంతం ని కలిపి ఉపాధ్యాయ, ఉద్యోగాల భర్తీ చేయవద్దని 5 షెడ్యుల్ ప్రాంతం(ఏజెన్సీ ఏరియా)కి ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు స్థానిక గిరిజన అభ్యర్థులతో భర్తీ చేసే విధంగా ప్రభుత్వ ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కలిసి వినతి పత్రం అందజేసినట్లు ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ అల్లూరి జిల్లా కన్వీనర్ రామారావు దొర పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకువెళతానని హామీ ఇచ్చినట్టు రామారావు దొర తెలిపారు.మంత్రి సంధ్యారాణి కలిసిన వారిలో జేఏసి రాష్ట్ర సలహాదారులు, సాలూరు మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజు, రాష్ట్ర సలహాదారులు సొమెలి చెల్లయ్య, రాష్ట్ర వైస్ చైర్మన్ ముట్టడం రాజబాబు, గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి, ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు గదబరి సోంబాబు, ,జిల్లా అధ్యక్షులు మాసాడ ఈశ్వరరావు, తామరి సురేష్, పాంగి నందు లు పాల్గొన్నారు.

### వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో
## కంట్రోల్ రూమ్ ఏర్పాటు
### - అవాంచనీయ సంఘటనల సమాచారానికి టోల్ ఫ్రీ నంబర్ 18004256826
### - జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

పాడేరు,మే5, ప్రభాతవార్త



రానున్న నాలుగు రోజుల పాటు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో జిల్లా ప్రధాన కేంద్రం పాడేరు కలెక్టరేట్ లో 24 గంటలు పని చేసే విధంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ప్రకటించారు. ఈ నెల ఐదవ తేదీన పిడుగులతో కూడిన మధ్యస్తం నుండి భారీ వర్షాలు పడే అవకాశముందని అదే విధంగా గంటకు 50 నుండి 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వేచే అవకాశం ఉందన్నారు, 6,7,8 తేదీలలో అల్పం నుండి మధ్యస్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజలందరూ అప్రమత్తన ఉండాలని కలెక్టర్ విజ్ఞాప్తి చేసారు.అదేవిధంగా అన్ని శాఖల అధికారులు వారి వారి ప్రధాన కేంద్రాలలో అందుబాటులో ఉండి విపత్తు సంభవిస్తే ఎదుర్కొనేందుకు ప్రజాలకు సహాయ సహాకారాలు అందించడానికి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అదేవిధంగా కలెక్టరేట్‌లో 24 గంటలూ పనిచేసే విధంగా టోల్ ఫ్రీ నంబర్ 18004256826తో కంట్రోల్ ఏర్పాటు చేయడం జరిగిందని, కంట్రోల్ రూమ్ విధులు నిర్వర్తించడానికి కలెక్టరేట్ సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించడం జరిగిందని వివరించారు. కంట్రోల్ రూమ్ సిబ్బంది పర్యవేక్షణకు తహసిల్దార్ స్థాయి అధికారులను కూడా కేటాయించడం జరిగిందన్నారు. ఎటువంటి అవాంచ నీయ సంఘటలు జరిగినా టోల్ ఫ్రీ నంబర్ 18004256826కు ఫోన్ చేయాలని కలెక్టర్ సూచించారు.

## 18 తేదీ లోపు గురుకుల బాలికల కళాశాల ప్రవేశ ధరకాస్తు గడువు..
### ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం

రాజవొమ్మంగి, మే 05, ప్రభాతవార్త

రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి ఈనెల 18 తేదీ లోపు ఆన్ లైన్ లో దరకాస్తు చేసుకోవాలని రాజవొమ్మంగి కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం తెలిపారు. యం. పి. సి. 40 సీట్లు, బైపిసి 40 సీట్లు, హెచ్. ఇ. సి 40 సీట్లు ఉన్నాయన్నారు. ఒకొక్క గ్రూపులో 36 సీట్లు ఎస్టీలు, నాలుగు సీట్లు ఇతరులు దరకాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని అన్నారు.

# అనకాపల్లి జిల్లాను అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపేలా అధికారులు పనిచేయాలి

## - జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర



**అనకాపల్లి, మే 5, ప్రభాతవార్త**

ప్రతి జిల్లాను యూనిట్ గా తీసుకుని అభివృద్ధికి చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారని జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వేసవిలో తాగు నీటి సమస్యలు లేకుండా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు వెళ్లాలని అన్నారు. వ్యవసాయ రంగంలో కూడా అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వేసవిలోనే సాగు నీటి కాలువల నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు. గత ఐదేళ్ల అధికారులు, ప్రజా ప్రతినిధులు ఒక్కసారి కూడా ఇలా కలిసి చర్చించలేదని, రెవెన్యూ, ఇరిగేషన్ సమస్యలను అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. చోడవరం షుగర్ ఫ్యాక్టరీ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రిని కలవాలని నిర్ణయించామని తెలిపారు. జిల్లాలో చేపట్టే నూతన అభివృద్ధి ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. పదోతరగతి ఫలితాల్లో 88 శాతం ఫలితాలు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గతేడాది రాష్ట్రం 12వ స్థానంలో ఉండగా నేడు 5వ స్థానానికి చేరుకోవడం పట్ల ఉపాధ్యాయులను అభినందించారు. ఇంటర్ లో రాష్ట్రంలో అగ్ర స్థానం సాధించడం విద్యార్థుల కృషి, అధ్యాపకుల పట్టుదల కారణం అన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించి అడ్మిషన్లను చేపట్టాలని విద్యా శాఖ అధికారులను సూచించారు. అనకాపల్లిలో ప్రభుత్వ డిగ్రీ కాలేజి ఏర్పాటు డిమాండ్ పై ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపిస్తామని చెప్పారు. రోడ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టామని, ఎక్కడైనా పెండింగ్ ఉంటే మిషన్ మోడ్ లో పూర్తి చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు.




## పాన్ ఇండియా జాతీయ పోటీల్లో బంగారు పతకాలు సాధించిన నాగజ్యోతి

**చోడవరం, మే 5, ప్రభాతవార్త**



ఈనెల మూడు నాలుగు తేదీల్లో కేరళ రాష్ట్రం ఎర్నాకులంలో పాన్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ పోటీల్లో నాగజ్యోతి నాలుగు బంగారు పథకాల ను కైవాసం చేసుకుంది. ఇప్పటికే జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అనేక అవార్డులు పొందిన ఈమె తాజాగా మరో నాలుగు బంగారు పతకాలను సాధించి రాష్ట్రానికి పేరు తెచ్చింది. అనకాపల్లి జిల్లా రావికమతం మండలం కొత్తకోటకు చెందిన కలగర్ల నాగజ్యోతి రోలుగుంట హై స్కూల్లో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తుంది. చిన్ననాటి నుంచి కూడా క్రీడలు పట్ల ఆసక్తితో అనేక పర్యాయాలు ఎన్నో అవార్డులను కైవసం చేసుకుంది. దాంట్లో భాగంగా ఈనెల మూడు నాలుగు తేదీల్లో ఎర్నాకులంలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ 2025 కైవసం చేసుకుంది. దీంట్లో బాగా బెంచ్ప్రాస్, స్క్వాట, డెడ్ లిఫ్ట్, విభాగం లోనూ బంగారు పతకాలు సాధించగా ఓవరాల్ ఛాంపియన్షిప్ కూడా కావాల్సిన చేసుకొని మొత్తం నాలుగు బంగారు పతకాలని స్వాధీనం చేసుకుంది. వీటిని పాన్ ఇండియా ప్రెసిడెంట్ దీప, మిస్టర్ ఇండియా టైటిల్ విన్నర్ వివిఎస్ షాజీ చేతుల మీదుగా అందుకున్నట్టు ఆమె తెలిపింది ఈ సందర్భంగా సోమవారం మాట్లాడుతూ క్రీడలు పట్ల తనకున్న మక్కువతో నిరంతరం ఉద్యోగంతో పాటు క్రీడలపై కూడా ప్రాక్టీస్ చేస్తూ తనతో పాటు తన కుమార్తెను కూడా తీర్చిదిద్దడం జరిగిందని చెప్పారు. నా స్వగ్రామానికి నేను చదువు చెప్పే పాఠశాలకు నన్ను ఆదరించే నా బంధుమిత్రులకు నా తల్లిదండ్రులకు నా జిల్లాకు మన రాష్ట్రానికి పేరు తేవాలని ఆశయమని ఆమె అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థులు బంధుమిత్రులు అభినందించారు.

## కార్మిక చట్టాలపై అవగాహన

**నక్కపల్లి, ప్రభాతవార్త**



కార్మిక చట్టాలను ఏ విధంగా ఉపయోగించుకోవాలి అనే విషయాలు పైన మేడే సందర్భంగా కార్మిక శాఖ ప్రారంభించిన న్యాయ సేవ అవగాహన సదస్సు ను మండలంలోని వేంపాడు కాగిత సమీపంలో ఉన్న రామకృష్ణ కాష్యూ కర్మాగారము నందు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలమంచిలి డివిజన్ సహాయ కార్మిక శాఖ అధికారి సుంకర వేంకటేశ్వర రావు ముందుగా కార్మికులతో కర్మాగారంలో వారికి అమలు చేస్తున్న కార్మిక చట్టాలపై ముఖాముఖి నిర్వహించారు. ఫ్యాక్టరీ యజమాని వాసు వారికి అందిస్తున్న సేవలు తెలియజేయడంతో వారి పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పనిలో బాల కార్మికులను ఉపయోగించరాదని, నిర్దేశించిన సమయం ప్రకారమే పనిలో పెట్టుకోవాలి తప్ప అదనంగా పనిచేయిం చరాదని, అందుకు సంబంధించిన వివరాలను వివరించారు. కార్మికుల భద్రత కోసం ప్రభుత్వం అనేకమైన చట్టాలను రూపొందించిందని, ఆ చట్టాలు కనుగుణంగా ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని కోరారు. బీమా సౌకర్యాలు పొందేటట్లు ప్రతి ఒక్కరు కార్మిక శాఖలో నమోదయి ఉండాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ తోపాటు ఎన్జీఓ లు, ఎలమంచిలికి చెందిన ప్యానెల్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవతో రైతులకు పెట్టుబడి సాయం

### - వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని ఉద్దండుపురం లో సోమవారం అన్నదాత సుఖీభవ పథకం పై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ ద్వారా అర్హత ఉన్న ప్రతీ రైతుకి పెట్టుబడి సాయం అందరూ ఉందని చెప్పారు. ఈ పథకం రాష్ట్రంలోని రైతులను ఆదుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిన ఆర్థిక సహాయ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని, రైతులు ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లను తగ్గించడం వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం జరుగుతుందన్నారు. అర్హులైన రైతులు సంవత్సరానికి మూడు విడతల్లో పీఎం కిసాన్ తో పాటు రాష్ట్ర వాటా కలిపి 20,000/ అందుకుంటారు అని చెప్పారు. ఈ పథకం కౌలు రైతులకు వర్తిస్తుందని తెలిపారు . వెబ్లాండ్ లో వున్న రైతులు అందరూ అన్నదాత సుఖీభవ పోర్టల్ ద్వారా సంబంధిత ఆర్ ఎస్ కె సిబ్బంది క్షేత్ర స్థాయిలో ధ్రువీకరించి తరువాత వ్యవసాయ అధికారి తహసీల్దార్ లాగిన్ లో ఆమోదిస్తారు. దీనిని దృష్టిలో ఉంచుకొని రైతులు అందరూ ఆయా రైతు సేవా కేంద్రాల్లో ధృవీకరించుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమాన్ని ఆర్ ఎస్ కె సిబ్బంది కి ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులకు, రైతులకు తెలియజేసి త్వరతగతిన చేయవలసినది గా సూచించారు. మొత్తం డేటా ప్యూరిఫై అయ్యాక ఆర్ టి జీ ఎస్ ద్వారా రైతులకు లబ్ధి చేకూరుతుంది ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ సత్యనారాయణ,వ్యవసాయ సహాయకులు సురేంద్ర,రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదవడం రాయడం అలవాటు చేసుకోవాలి

**కసింకోట, మే 5, ప్రభాతవార్త**

తాళ్లపాలెం శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం సందర్భముగా 5వ తేదీన బుక్ రీడింగ్ స్టోరీ టెల్లింగ్ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో తొమ్మిది మంది స్టూడెంట్స్ పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జగన్ స్టూడెంట్స్ కు నీతి కథలు చదివి వినిపించారు, అదేవిధంగా గ్రంథాలయానికి ప్రతిరోజు రావాలని పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంచుకోవాలని పెద్దలను గౌరవించాలని క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు.

## టిడిపి కార్యకర్తకి ఆర్థిక సాయం

### - అందజేసిన రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా.

**అగనంపూడి ప్రభాతవార్త**

85వ వార్డు పినమడక కొత్తూరు గ్రామానికి చెందినటువంటి బొబ్బరి కనకారావు ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ క్రియాశీల కార్యకర్తగా 100 రూపాయల కట్టి సభ్యత్వం తీసుకోవడం వలన నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలతో లోకేష్ బాబు గారి సహకారంతో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యుల పల్లా శ్రీనివాసరావు గారి చేతుల మీదుగా ఐదు లక్షల రూపాయల బీమా వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ కార్యకర్తలను వారి కుటుంబాలను కష్టాలలో ఆదుకొనే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని,కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని వారికి ఎప్పుడూ అండగా పార్టీ నిలబడతదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాజువాక సమన్వయకర్త ప్రసాదల శ్రీనివాస్ గారు, 85వ వార్డ్ అధ్యక్షులు కర్రి దశేంద్ర గారు, సీనియర్ నాయకులు కరణం సత్యారావు గారు, బలిరెడ్డి సత్యనారాయణప్రధాన కార్యదర్శి విందుల రాజు, యూనిట్ ఇంచార్జ్ అండిబోయిన మంగరాజు, భూత్ ఇంచార్జ్ కడవల రమణ, డొక్కా రమేష్ గారు, గొల్లవిల్లి నూకరాజు, కొర్రాయి జగదీష్, పొన్నగంటి వెంకటరమణ, గురుమూర్తి, మొల్లికోటి,ముచ్చురాజు,కోమటి కనకరాజు, జర్రిపోతుల సంజీవరావు, చందు, అచ్యుత్, కసిపల్లి శ్రీను, కొయ్య బోయన్న, తదితరులు పాల్గొన్నారు.

## కిక్ బాక్సింగ్ పోటీల్లో ఎలమంచిలి క్రీడాకారుల ప్రతిభ

### - నలుగురు క్రీడాకారులకు గోల్డ్ మెడల్స్

**ఎలమంచిలి, మే 5, ప్రభాతవార్త**





రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలు పిఎన్ఆర్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్ర యూనివర్సిటీ కిట్ బాక్సింగ్ స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ బాక్సింగ్ ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ఎలమంచిలి కరాటే స్కూల్ నుండి 16 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వీధిలో నలుగురికి గోల్డ్ మెడల్స్, మిగతా క్రీడాకారులకు సిల్వర్ మెడల్స్ బ్రాంచ్ మెడల్స్ సాధించినట్లు కోచ్ వెంకటరమణ తెలియజేశారు. గోల్డ్ మెడల్ సాధించిన క్రీడాకారులు శ్రీను(69 కేజీల విభాగంలో) బ్లాక్ బెల్ట్, కె హసిని(31 కేజీలు), ఎస్ కే ఆఫ్రిన్(44కేజీలు), ఈ రాకేష్( 24 కేజీలువిభాగంలో) సాధిం చారని, పోటీలలో మంచి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తయారు చేసిన కొచ్ను అభినందించారు..

## యోగా పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన యోగ గురువు పుల్లేటి సతీష్

**చోడవరం, మే 5, ప్రభాతవార్త**



ఈనెల 4వ తేదీన విజయవాడలో యోగ కల్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి యోగ పోటీల్లో 40 నుండి 55 సంవత్సరాల విభాగంలో చోడవరం పతంజలి యోగా శిక్షణ కేంద్ర యోగ గురువు పుల్లేటి సతీష్ బంగారు పతకాన్ని సాధించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ కష్టమైన ఆసనాలు హస్త వృక్షాసనం, పద్మమయురీ ఆసనం ,వేగ్రాఆసనం చేయడం ద్వారా ఈ పోటీలలో గెలుపొందినట్లు తెలిపారు. అలాగే వచ్చేనెల జూన్ 6 7 8 తేదీల్లో వెస్ట్ బెంగాల్ కలకత్తాలో జరగబోయే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని గెలుపొంది మన రాష్ట్రానికి మన అనకాపల్లి జిల్లాకు మన చోడవరం మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తానని చెప్పారు. బంగారు పతకం పొందిన యోగ గురు సతీష్ ని పసుమర్తి అశోక్ డాక్టర్ బంగారు కృష్ణ ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ జెర్రిపోతుల రమణాజీ రాయి సూర్యనారాయణ రెడ్డి అప్పారావు, పసుమర్తి గుప్తా, యోగ టీచర్ బోగవిల్లి గణేష్, కొట్టాపు హరి కిరణ్ యోగ కేంద్రం సభ్యులు చోడవరం ప్రముఖులు అభినందించారు.

## నేడు రాష్ట్ర హోంమంత్రి అనిత రాక.! హాకీ క్రీడా ప్రాంగణం ప్రారంభం..

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మంగళవారం పాయకరావుపేట నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ సోమవారం తెలిపారు. అత్యంత ప్రతిష్టాత్మంగా నక్కపల్లి బాలుర హైస్కూల క్రీడా ప్రాంగణంలో నిర్మించిన హాకీ మినీ టర్ఫ్ కోర్ట్ ను ఆమె చేతుల మీదుగా ప్రారంభిస్తారు. అనంతరం పాయకరావుపేట నియోజకవర్గం లో పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ఆమె చేతుల మీదుగా సత్కరించనున్నారు. కోటవురట్ల మండలం లో అత్యంత ప్రతిష్టాత్మంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల నూతన విద్యాలయానికి శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం రాజుపేట గ్రామంలో పరదేశమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఇటువంటి ప్రాధాన్యత కలిగిన ఈ కార్యక్రమాల్లో కూటమి నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## ఈ నెల 20వ తేదీన సార్వత్రిక సమ్మెలో భాగంగా కమిషనర్‌కు సమ్మె నోటీసు ఇచ్చిన ఏఐటియుసి

**ఎలమంచిలి, మే 5, ప్రభాతవార్త**



ఈనెల 20వ తారీకున దేశవ్యాప్త సార్వత్రిక మంచిదే మున్సిపల్ కార్మికుల సమ్మె నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు కు సమ్మె నోటీసు ఇచ్చిన ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు గనిశెట్టి ఏసుదాసు. ఈ సందర్భంగా మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కనీసం 26000 వేతనం ఇవ్వాలని కేంద్రం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్ ని రద్దు చేయాలని తదితర సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర సంఘం పిలుపుమేరకు మున్సిపల్ కార్మికులు అందరూ 20వ తారీకు సార్వత్రిక సమ్మె పాటించాలని గనిశెట్టి ఏసుదాసు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వై నూకరాజు ,సిహెచ్ వెంకటరమణ ,సూరిబాబు, బాబురావు,పాల్గొన్నారు

## 7న వాసవిమాత జన్మదిన మహోత్సవం

**అనకాపల్లి, మే 5, ప్రభాతవార్త**



పట్టణంలో 1925లో స్థాపించి 100 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం సంఘం ఆధ్వర్యంలో ఈనెల 7 బుధవారం శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదినం మహోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ అధ్యక్షులు బిల్లపాటి కృష్ణకుమార్ తెలియజేశారు. ఆరోజు ఉదయం అమ్మవారి పల్లకి ఊరేగింపు, తిరువీధి మహోత్సవం, గోపూజ శ్రీనగరేశ్వర స్వామి, శ్రీజనార్ధన్ స్వామి వారికి అభిషేకాలు అర్చనలు, ఆలయ మండపంలో అమ్మవారు కి భక్తులు ఇచ్చే బియ్యంతో అభిషేకం, అమ్మవారికి లక్ష మల్లెపూలతో అర్చన, సామూహిక లలిత శాస్త్రనామ పారాయణం, అన్న సమారాధన, వాసవి మాతకు 102 రకాల స్వీట్లు తో అమ్మవారికి నైవేద్యం, అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఆలయ చుట్టూ వెండి రథం పై ఊరేగింపు, ఊంజల్ సేవ, కోలాటము, పై కార్యక్రమాలు జరుగుతాయి కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు,తెలియజేశారు.

## పి.జి.ఆర్.ఎస్. అర్జీలపై సకాలంలో చర్యలు తీసుకోవాలి

### - అర్జీల పరిష్కారం పై సిబ్బందికి శిక్షణ అందించాలి: జిల్లా కలెక్టరు విజయ కిష్ణన్

**అనకాపల్లి, మే,5, ప్రభాతవార్త**



ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో వచ్చే అర్జీలపై సకాలంలో చర్యలు తీసుకోవాలని, అర్జీకి సరైన వివరణతో సమాధానం యివ్వాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా విజయ కిష్ణన్, జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమంలో ప్రజల నుండి తీసుకున్న అర్జీల పరిష్కారం గూర్చి సంబంధిత జిల్లా అధికారులు, నియోజకవర్గ మరియు మండల ప్రత్యేక అధికారులకు ఆదేశాలు జారీచేసారు. పి.జి.ఆర్.ఎస్. పెండింగు అర్జీలపై జిల్లా కలెక్టరు శాఖల వారీగా సమీక్షచేసారు. అర్జీల పరిష్కార ప్రక్రియపై ప్రతి శాఖ అధికారులు, సిబ్బందికి శిక్షణ అందించాలని తెలిపారు. అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, అర్జీలో తెలిపిన సమస్యకు సంబంధించి వివరణ స్పష్టంగా తెలపాలని, అర్జీదారునికి సమస్య పరిష్కారం గూర్చి అర్థమయ్యేవిధంగా తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 31 మంది

*- 24మందికి జరిమానా 2,40,000*

*- 7గురికి నాలుగు రోజుల రిమాండ్: ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ*

**ఎలమంచిలి, మే 5, ప్రభాతవార్త**

పట్టణంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 31మందిని ఏ జె ఎఫ్ సి ఎం కోర్టు వద్ద హాజరు పరచగా వారిలో 24మందికి ఒక్కొక్కరికి పదివేలు చొప్పున 2,40,000 జరిమానా విధించారని, 7 గురికి నాలుగు రోజులపాటు రిమాండ్ విధించారని ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించిన ,డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడున ని తెలియజేశారు.

## శ్రీ నూకాంబిక అమ్మవారి హుండీ లెక్కింపు

**అనకాపల్లి, మే 5, ప్రభాతవార్త**




శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయంలో సోమవారం హుండీ లెక్కింపు జరిగింది. హుండి ద్వారా తే 1642025 ది నుండి నుండి 5052025 ది వరకు మొత్తం 19రోజులలో సమర్పించిన ముడుపులు, మొక్కుబడులను లెక్కింపులో నగదుగా రూ 34.80.099/ లు, బంగారం గ్రాములు 27,500 మిల్లీగ్రాములు వెండి 601 గ్రాములు వచ్చినది. సదరు హుండీ లెక్కింపులో ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను ఆలయ సహాయ కమీషనరు కార్యనిర్వహణాధికారి వెంపలి రాంబాబు, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్ పొలిమేర ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి శ్రీనివాసరావు కొడుకుల శ్రీకాంత్, వద్దాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి ఎర్రవరపు లక్ష్మి , మరియు హుండీ పర్యవేక్షకులు టి సాంబశివరావు, కూటమి నాయకులు,అనకాపల్లి, పర్యవేక్షణలో లెక్కింపు జరిగినది. సదరు హుండీల లెక్కింపునకు దేవస్థానము సిబ్బంది, పూజారులు, శ్రీవారిసేవ సభ్యులతోను, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, గవరపాలెం బ్రాంచ్ సిబ్బంది, అనకాపల్లి టౌన్ పోలీసులు, భక్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఏపీటీఎఫ్ ఆందోళన.!

### - రాష్ట్రవ్యాప్తంగా స్పందించకపోతే ఉద్యమం తప్పదు: రాష్ట్ర నేత " వెంకటపతి రాజు" ఆందోళన

**నక్కపల్లి, ప్రభాతవార్త**





రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటను సమస్యల పరిష్కారానికి ఇచ్చిన హామీ ప్రకారం నెరవేర్చకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపట్టడం జరుగుతుందని ఏపీటీఎఫ్ రాష్ట్ర నేత వెంకటపతి రాజు హెచ్చరించారు. పాయకరావుపేట, ఎలమంచిలి నియోజక వర్గాలకు చెందిన ఉపాధ్యాయులు ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో నక్కపల్లి తాసిల్దార్ కార్యాలయం వద్ద రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం ఆందోళన చేపట్టారు. మండల అధ్యక్షులు ఏడిద కృష్ణ అధ్యక్షతన జరిగిన ఆం దోళన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తక్షణమే 12వ పిఆర్సి అమలు చేయాలని, పెంచిన డి ఎ వెంటనే విడుదల చేయాలని, సిపిఎస్ రద్దు చేయాలని, తెలుగును అన్ని పాఠశాలలో బోధించేట ట్లు చూడాలని,డీఎస్సీ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించక పోతే ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కేకేఎల్ ధర్మారావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండలరావు, పి .గణేష్, శ్రీనివాసరావు, నాయకులు, రామ్ రహీం, పి. శ్రీనివాసరావు, సునీల్, అప్పలరాజు, కిరణ్, ఎం. సత్యనారాయణ, అప్పాజీ, సత్యనారాయణ పాల్గొన్నారు.

# ప్రశ్నార్థకంగా మారుతున్న ప్రభుత్వ పాఠశాలలు పాలకుల విధానాలు

### - ప్రతిఘటించండి పాఠశాల పరిరక్షణకు ఉద్యమించండి ఎపిటిఎఫ్ పిలుపు

**చోడవరం, మే 5, ప్రభాతవార్త**





ఏడాదికి ఏడాది నిర్వీర్యం అవుతున్న ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పాలకుల విధానాలు అడ్డంకుగా మారుతున్నాయని ఉపాధ్యాయ సంఘాలు మండిపడుతున్నాయి. గత ఏడాది కన్నా ఈ యాడాది జీరో నెంబర్ పాఠశాలలో ఎక్కువగా కనిపిస్తున్నాయని వాపోతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలో పరిరక్షణకు ఉద్యమించాలని ఉపాధ్యాయ సంఘాలు పిలుపునిచ్చారు. పాఠశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతున్న తరుణంలో పాలకుల విధానాలను ప్రతిఘటించాలని ఏపీటీఎఫ్ పిలుపునిచ్చింది. దాంట్లో భాగంగా సోమవారం మండల కేంద్రాల్లో నిరసన ధర్నా కార్యక్రమాలను చేపట్టారు. అలాగే ఈనెల 7న జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా, 14న విజయవాడలో జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని ఎపిటిఎఫ్ పిలుపునిచ్చింది.గత ప్రభుత్వం జీవో నెంబర్ 117 ద్వారా విద్యారంగాన్ని అతలాకుతలం చేసి తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని ఉపాధ్యాయ సంఘం నాయకులు మండిపడ్డారు. 90వ దశ్నకలో నూతన విద్యా విధానానికి బీజం పడిందని అప్పటినుంచి విద్యా వ్యవస్థకు ఈ గట్టు పట్టిందన్నారు. ఈ సందర్భంగా చోడవరం మెయిన్ రోడ్ లో ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం తాహసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ టి ఎఫ్ రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షుడు టీ త్రినాథ్, జిల్లా ప్రతినిధులు ఎస్ దుర్గాప్రసాద్, ఎం మహాలక్ష్మి నాయుడు, బి దేవుడు బాబు, రాష్ట్ర కౌన్సిలర్ ఏ ప్రసాదరావు, ఏ. శ్యాం కుమార్, చోడవరం శాఖ ప్రెసిడెంట్ గొల్లు శ్రీనివాసరావు కార్యదర్శి కె. మల్లేశ్వరరావు జిల్లా కౌన్సిలర్లు ఆర్ చిరంజీవి బీవీకే కిషోర్ కోటేశ్వరరావు, సింహాచలం నాయుడు, బుచ్చయ్యపేట మండలం అధ్యక్షుడు శేషుకుమార్ చీడికాడ మండలం అధ్యక్షుడు జి.పి.ఏ. నాయుడు ప్రధాన కార్యదర్శి ఈ వరాహమూర్తి కే వెంకటరమణ ఎల్ ప్రసాద్ డీ నాగేష్, బి గోవిందు, మాడుగుల మండ లఅధ్యక్షుడు బంగార య్యప్రధాన కార్యదర్శి శివకుమార్ రావికమతం, కోటపాడు, దేవరపల్లి మండలాల భాద్యులు, ఉన్నత పాఠశాలల నుండి వి.వి. శేషగిరిరావు, పి. మల్లికార్జునరావు, జిటి కృష్ణమూర్తి, బి దక్షిణామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద మనసున్నోళ్లు... ఆ గ్రామ ఉద్యోగులు..!

### - పది, ఇంటర్ ఉత్తమ విద్యార్థులకు ఖిహెల్పింగ్ హాండ్స్ఖి సత్కారం



కొయ్యూరు మే 5 ప్రభాతవార్త

విద్యనభ్యసించే ఉత్తమ విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఆ గ్రామ ఉద్యోగులు పెద్ద మనసుతో ఖిహెల్పింగ్ హాండ్స్ ఖి పేరిట ముందుకు వచ్చారు. మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన కొందరు ఉద్యోగులు ఖిహెల్పింగ్ హాండ్స్ ఖి పేరిట ఇటీవల పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలలో ఉత్తమ మార్కులు కనబరిచిన విద్యార్థులను సత్కరించడంతోపాటు, పుస్తకాలు, మెరిట్ సర్టిఫికెట్స్ అందించి తమదైన శైలిలో ప్రోత్సాహం అందించారు. అలాగే డీఎస్సీ ప్రిపేర్ అవుతూ, ఆర్థిక ఇబ్బందులలోఉన్న గ్రామానికి చెందిన కూడా ధారబాబుకు రూ. 3800లు, కుటుంబ ఆర్థిక ఇబ్బందులలో ఉన్న తాలాబు యువరాజుకు రూ. 8000లు చేయూతని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన హెల్పింగ్ హాండ్స్ ఉద్యోగులు, యువకులు టి. మల్లేష్, పి. సన్యాసిరావు, పి.చిట్టయ్య, పి. రామరాజు, పి లక్ష్మణరావు, పి. పుల్లయ్య, బి.సింహాచలం, కె. సన్నీ, పి.రాంబాబు, ఎస్. మహేష్, ఎస్. శివకుమార్, టి. చంద్రరావు, టీ.యువరాజు, కే. ధారబాబు, కే. సోమరాజు, గ్రామ పెద్దలు టి. లక్ష్మయ్య, టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాడేరు డివిజన్ లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాడేరు,మే5, ప్రభాతవార్త

ఈ నెల 6 వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటలు నుండి మధ్యాహ్నం 2 గంటలు వరకు పాడేరు శ్రీశ్రీశ్రీ మొదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవ సందర్భంగా పాడేరు డివిజన్ లోని పాడేరు సబ్ స్టేషన్ ఫీడర్ పాడేరు మండల హెడ్ క్వార్టర్ పరిధిలో 11కెవి లైన్ మరమ్మతులు నిమిత్తం, పాడేరుటౌన్, గొందురు, పాతపాడేరు, కొత్తపాడేరు, గుడివాడ, చాకలిపేట, సుందుపుట్టు, మరియు కిండంగి సబ్ స్టేషన్ దోకూలూరు ఫీడర్ పరిధిలో 11(లైన్ మరమ్మతులు నిమిత్తం నక్కలపుట్టు, కిండంగి, లగిశపల్లి గ్రామాలకు అంతరాయం ఉంటు ందని వినియోగదారులు గమనించి సహకరించవలసిందిగా పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ వి యన్ ఎం అప్పారావు పేర్కొన్నారు.

## ఇ.శ్రమ్ కార్డు దారు మరణిస్తే రెండు లక్షల రూపాయలు

### - కార్మికులందరికీ ఇ. శ్రమ్ కార్డులు జారీ చేయాలి

### - జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ చైర్మన్ ఎ. రాము



పాడేరు,మే5, ప్రభాతవార్త

కార్మికులందరికీ ఇ. శ్రమ్ కార్డులు జారీ చేయాలని, తద్వారా కార్మికుని మరణంతో వారి కుటుంబం వీధిన పడకుండా ఆర్థిక భారోష లభిస్తుందని జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ మరియు జిల్లా న్యాయ సేవా ప్రాధికర సంస్థ చైర్మన్ ఎ. రాము కార్మిక శాఖను ఆదేశించారు. సోమవారం పాడేరు కోర్టు ప్రాంగణంలో కార్మికులు, యజమానులతో జరిగిన అవగాహన కార్యక్రమంలో చైర్మన్ పాల్గొని వారికి ఇ. శ్రమ్ కార్డుల వలన లభించే లబ్ది గూర్చి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జడ్జ్ మాట్లాడుతూ ఎన్ఆర్ఇజిఎస్ వేతనదారులు, భవన నిర్మాణ రంగంలో కార్మికులు, ఇతర సంస్థలు, దుకాణాలలో పని చేస్తున్న వారు ఇ. శ్రమ్ కార్డులను పొందాలని వివరించారు.ఈ సందర్భంగా కార్డులు జారీ పలువురు కార్మికులకు జడ్జి చేతుల మీదుగా కార్డులు పంపిణీ చేసారు.
ఈ కార్యక్రమంలో చోడవరం కార్మిక శాఖ అధికారి పి. సూర్యనారాయణ, పోలీసు, ఎక్సైజ్ సిఐలు డి.దీనబంధు, టివిఎస్ఎన్ ఆచారి, ఎస్ఐ కేశవ రావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి. రమేష్,బార్ అసోషియేషన్ అధ్యక్షులు టి. ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.


## పట్టాసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



అరకులోయ, మే 5, ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లాలో విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పట్టాసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అరకులోయ మండలంలోని యండపల్లివలస లో సోమవారం ఉచిత వైద్య శిబిరం జరిగింది. పట్టాసి ఫౌండేషన్ చైర్మన్ పట్టాసి జగన్నాధరావు ఆదేశాల మేరకు పట్టాసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు లో కుమారు 200 వందల మంది కి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్ ఎండి డాక్టర్ రవిశంకర్ ఆధ్వర్యంలో బృందం పాల్గొని చక్కని సేవలు అందించారు. ఈ సందర్భంగా పట్టాసి ఫౌండేషన్ ప్రతినిధులు పట్టాసి చలపతిరావు, పి పి నారాయణ, జగ్జీవన్ రావ్, సునీల్ కుమార్, పాస్టర్ ఏసుపాదం లు మాట్లాడుతూ పట్టాసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందివాలన్న ఉద్దేశంతో మూడు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా యండపల్లి వలస గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ను నిర్వహించినట్లు చెప్పారు. అలాగే మరో రెండు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని, ఈ శిబిరాల సేవలను కూడా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా మర్రి కామయ్య వర్ధంతి



హుకుంపేట, మే 5, ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమర యోధుడు,ఆదివాసీ ముద్దుబిడ్డ కామ్రేడ్ మర్రి కామయ్య వర్ధంతి నీ ఆదివాసి గిరిజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. గిరిజన సంఘ ప్రధాన కార్యదర్శి టి క్రిష్ణ రావు అధ్యక్షతనా నిర్వహించిన ఈ కార్యక్రమానికి, ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యదర్శి వర్గ సబ్యులు పాచిపెంట అప్పలనర్స కామయ్య విగ్రహానికి పూలమాల చేసి ఘనంగా నివాళులు అర్పించారు. జోహార్ మర్రి కామయ్య, సాధించుకుందాం కామయ్య ఆశయాలను.అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అప్పలనర్స మాటాడుతూ గాం ఘంటమ్ దొర,గాం మల్లుదొర, అల్లూరి సీతారామరాజు కామ్రేడ్ మర్రి కామయ్య లు దేశ స్వాతంత్రం కోసం ప్రధాన భూమిక పోషించరన్నారు.స్వాతంత్ర ఉద్యమంలో అనేక నిర్బంధాలను కామయ్య ధైర్యంగా ఎదుర్కొన్నారన్నారని పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తితో ఆదివాసుల హక్కులు చట్టాలపై ప్రభుత్వం చేస్తున్న దాడులను తిప్పి కొట్టడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమానికి అధివాసిగిరిజన మహిళా సంఘం నాయకురాలు, ఎస్ హైమావతి డీఎల్ఓ నాయకులు తడిగిరి సర్పంచ్ పి రంజిత్ కుమార్,గిరిజన ఉద్యోగుల సంఘం పూర్వపు అధ్యక్షులు కె కాంతారావు ఉపాధ్యాయులు నీలకంఠం,జగన్నాథం సలీమ్ మాస్టారు, ప్రసాద్ కొండబాబు, రాజారావు గిరిజన సమైక్య జిల్లా నాయకులు కూడా రాధ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికకు ఓటర్ల సమీకరణ బాధ్యత సచివాలయ ఉద్యోగులదే..

### - స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్

రాజవొమ్మంగి, మే 05, ప్రభాతవార్త

చెరుకుంపాలెం సచివాలయం వద్ద ఏడో తేదీ బుధవారం జరిగే పీసా కమిటీ ఎన్నికకు ఓటర్లను తీసుకుని రావడానికి మూడు సచివాలయం ఉద్యోగులు ఒకొక్కరు ఇరవై మంది తగ్గకుండా తీసుకొని రావాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ సూచించారు. సోమవారం చెరుకుంపాలెం సచివాలయం వద్ద జడ్డంగి, చెరుకుంపాలెం, అమినాబాద్ సచివాలయాల ఉద్యోగులు, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈసందర్భంగా అంబేద్కర్ మాట్లాడుతూ చెరుకుం పాలెం, మర్రిపాలెం, వెలగలపాలెం గ్రామాలకు కలిపి నిర్వహించాల్సిన పీసా కమిటీ ఎన్నిక ఎనిమిది సార్లు వాయిదా పడిందని అన్నారు. మూడు గ్రామాల్లో కలిపి 1,115 మంది గిరిజన, గిరిజనేతర్లు ఉండగా వారిలో 485 మంది గిరిజనులు ఉన్నారని అన్నారు. ఓటర్లు పూర్తిగా రావడానికి కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ , ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, తహసీల్దారు ఏ. సత్యనారాయణ, ఎంపిటిసి మీనవల్లి సుబ్బారావు, మార్కెట్ కమిటీ మెంబర్ గట్టు మాణిక్యం, జనసేన నాయకులు మడకం సత్యనారాయణ, పంచాయితీ కార్యదర్శులు వరప్రసాద్, నాగేశ్వరరావు, కొచ్చా రాంబాబు, మూడు సచివాలయాల ఉద్యోగులు పాల్గొన్నారు.

### గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిని కలిసి

# చర్చించిన స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ సభ్యులు



పాడేరు,మే5, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ని సాలూరు తన క్యాంప్ ఆఫీసులో రాష్ట్ర స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ సభ్యులు కలిసి మెగా డీఎస్సీ నుండి 5వ షెడ్యూల్ ప్రాంతాన్ని మినహాయించి స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేసి ఆదివాసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశారు. జీవో నెంబర్ 3 సుప్రీంకోర్టు రద్దు చేయడంతో నాటినుండి నేటి వరకు ఆదివాసులు అనేక రూపంలో నిరసనలు తెలియజేస్తూ, జరిగిన నష్టాన్ని నివారించుటకు ప్రభుత్వానికి వినతిపత్రాలు అందిస్తూ ఉన్నప్పటికీ వాటిని పెడచెవి పెట్టి మెగా డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయడం ఆదివాసి చట్టాల ఉల్లంఘన అని సమావేశంలో హాజరైన స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ సభ్యులు మంత్రికి తెలియ జేశారు. భారత రాజ్యాంగం ఐదో షెడ్యూల్ ఆదివాసుల రక్షణ మరియు పరిపాలనను సూచిస్తుంది. కానీ వాటిని పరిగణలోకి తీసుకోకపోవడం విచారకరమని ఇది ఆదివాసుల మనుగడకే ముప్పని మంత్రి కి తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దండకారణ్య లేబరేషన్ ఆర్గనైజేషన్ నేతలు, దండ కారుణ్య ఉద్యోగ సమితి నేతలు, గిరిజన సంఘం నేతలు, గిరిజన సమాఖ్య, ఏపీటిఎఫ్, యుటిఎఫ్, గిరిజన ఉద్యోగుల సంఘం, బాలల హక్కుల సంఘం, గిరిజన ఉద్యోగుల సంఘం, ఆదివాసి రచయితల సంఘం,టి డబ్ల్యూ టి నాయకులు, భారత కమ్యూనిస్టు పార్టీ, వైఎస్ఆర్సిపి నాయకులు, తెదేపా నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాష్ట్ర ఆదివాసి ప్రాంత ప్రజాసంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# చూపరులను ఆకర్షించే “ మే ఫ్లవర్ “

### ఏడాదికి ఒకసారి మాత్రమే పూషించే పుష్పం. ఇసుక నేలల్లో బాగా పెరిగే “మే. పుష్పాలు“

చింతపల్లి, మే 5, ప్రభాతవార్త

మన్య ప్రాంతంలో ఏడాదికి ఒకసారి కనిపించే/వికసించే మే పుష్పం చూపరులను విశేషంగా ఆకట్టుకుంటుంది. ఇది చూడటానికి అందంగా గుండ్రని ఆకారంతో బంతిలా కనిపిస్తుంది. దీంతో ఈ పుష్పాన్ని చూసినవారు, చూసిందే తడవుగా దీని అందానికి ఆకర్షితులు కావాల్సిందే. వివరాలు పరిశీలిస్తే :మన్య ప్రాంతంలో కనిపించే పుష్పాలలో మే ఫ్లవర్ ఒకటి. దీనిని ఫుట్ బాల్ లిల్లీ లేదా బ్లడ్ లిల్లీ ( స్కాన్డాక్సిస్ మల్టీ ఫ్లవర్స్,) చూడ్డానికి ఎర్రని బంతిలా, చూపరులను ఆకట్టుకొనేలా ఉంటుంది. మే నెలలో మాత్రమే వికసించటం వలన దీనికి “ మే పుష్పం“ అని పేరు వచ్చింది. ఈ పుష్పాలు చూడటానికి అందంగా, ఆకర్షణీయంగాను గుండ్రంగా, బంతిలాగా ఉండడంతో మన్యవాసులు ఈ పుష్పాలను గృహాల ముందు, ఇంటి పరిసరాలలో ఎక్కువగా పెంచేందుకు ఇష్టపడతారు.ఈ పుష్పాలు ఏడాదికి ఒకసారి మాత్రమే కనిపిస్తుంది. ఈ మేరకు సాధారణంగా ఎండలు విపరీతంగా ఉన్నప్పుడు అంటే ఏప్రిల్ నెల చివరలో, మే నెలల్లో మాత్రమే ఈ పుష్పం పూస్తుంది. కనుకనే దీనిని మే పువ్వు లేదా మే పుష్పం, మే ఫ్లవర్ గా పిలుస్తారు.ఇది లిల్లీ జాతికి చెందిన దుంప రకం మొక్క. ఒక్కసారి నేలలో పాతితే అది చనిపోవడం అంటూ ఉండదు. నెమ్మదిగా పిలకలు వేస్తూ విస్తరిస్తూ నే ఉంటుంది. ఎంత వేడిగా ఉంటే అంతగా ఇది పూలతో వికసిస్తుంది. మే ఫ్లవర్ వికసించడానికి మొగ్గ పువ్వుగా విచ్చుకోవడానికి సుమారు10 నుంచి 15 రోజులు సమయం పడుతుంది. ఒకటిన్నర నుంచి రెండడుగుల వరకు ఎత్తు ఉండే ఈ మొక్క తక్కిన కాలం అంతా పచ్చని వెడల్పాటి ఆకులతో అలరిస్తుంది. అందుకే దీనిని ల్యాండ్ స్కేపుల్లో అంచులకు వాడతారు. దీనిని బొకేలలో వాడరు. కానీ కట్ ఫ్లవర్ మాదిరిగా ఫ్లవర్ వాజ్ లో పెట్టుకోవడానికి చాలా బాగుంటుంది. ఈ పుష్పం దుంపకు ఒక పువ్వు మాత్రమే పూస్తుంది ఎక్కువ పూలు కావాలంటే అన్ని దుంపలు నాటుకోవాల్సిందే. దీనికుండే మరో ప్రత్యేకత ఏమిటంటే దుంపలు ఎంత పాతవయితే పువ్వు పరిమాణం అంతగా పెరుగుతూ వస్తుంది. అంటే





మొదటి ఏడాది చిన్న బంతిలా పూస్తే రెండు మూడేళ్ల తర్వాత పెద్ద పెద్ద పూలతో వికసిస్తుంది. ప్రతి ఏడాది దీని పరిమాణం పెరుగుతుంది. ఇసుక నేలల్లోఈ పుష్పాలు బాగా పెరుగుతుంది.రోజులో ఎండ నాలుగు గంటలు పాటు ఉండాలి. కట్ ఫ్లవర్ గా అలంక రించుకొంటే పొడవాటి ఫ్లవర్ వాజులలో దీనిని ఉపయో గించుతారు. కట్ చేసిన ఈ పుష్పాలు, అలంకరణ కోసం ఫ్లవర్ వాజ్ లలో ఉంచినట్లయితే వారం నుంచి పది రోజుల వరకు వాడిపోకుండా, అందంగా ఉంటాయి. ఈ నేపథ్యంలో..ఏజెన్సీ వాతావరణ పరిస్థితుల బట్టి ఏడాది కి ఒకసారి అతిధి లాగా వచ్చి వెళ్లిపోయే , ఈ పుష్పం మే నెలలో విరబూస్తూ ఉంటుంది. అందుకే దీనికి మే ఫ్లవర్/మే పుష్పం అని పిలుస్తుంటారు..

# బీజేపీ కార్యకర్తలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలుకు సిద్ధం కావాలి





### - బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్

పాడేరు, మే 5, ప్రభాతవార్త

బీజేపీ కార్యకర్తలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు కు బీజేపీ కార్యకర్తలు సిద్ధం కావాలి మండల, బూత్ కమిటీలు క్షేత్ర స్థాయిలో కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రచారం చెయ్యండి బీజేపీ సంస్థ గతంగా బలోపేతం చేయడానికి కార్యకర్తలు అకుంఠిత దీక్ష తో పనిచేయాలని బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి నూకల మధుకర్ జీ పిలుపునిచ్చారు, అల్లూరి జిల్లా పాడేరు శ్రీ మోదకొండమ్మ ఆడిటోరియంలో బీజేపీ అల్లూరి జిల్లా కార్యవర్గ సమావేశం బీజేపీ జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతకుమారి అధ్యక్షతన కార్యవర్గ సమావేశంలో జరిగింది బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరాష్ట్రంలో బీజేపీ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కి 49,000 వేల కోట్లు ప్రాజెక్ట లకు నిధులు తో పాటు ప్రారంభించారు. అమరావతి రాజధాని నిర్మాణం కోసం అని తెలిపారు, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం డబుల్ ఇంజిన్ సర్కార్ ఉందని రాబోయే ఎన్నికల్లో స్థానిక సంస్థ ల ఎన్నికల కు కార్యకర్తలు ఇప్పటి నుండే మండల, బూత్ స్థాయిలో కార్యకర్తలు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గ్రామాల్లో ప్రచారం చెయ్యాలని మధుకర్ కోరారు,బీజేపీ మండల అధ్యక్షులు స్థానిక అధికారులు తో పరిచయాలు పెంచుకుని గ్రామాల్లో పర్యటించి అభివృద్ధి పథకాలను అమలు జరిగేలా చూడాలని సూచించారు, వచ్చే జూన్ నెల కి మండల కమిటీ లు,బూత్ కమిటీ లు పూర్తి చెయ్యాలని కోరారు, మండల కార్యవర్గాన్ని పూర్తి స్థాయిలో పూరించాలని కోరారు, రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ బలోపేతం చేయడానికి ప్రతీ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు, ఈ సమావేశంలో రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ కేశవ్ కాంత్, జిల్లా ఎన్నికల ఇంచార్జీ పుట్టా గంగయ్య, రాష్ట్ర గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు, ట్రైకార్ రాష్ట్ర డైరెక్టర్ కూడా కృష్ణ రావు,మాజీ జిల్లా అధ్యక్షుడు పాంగి రాజారావు,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కురుసా రాజారావు, సాగర ఎంపీటీసీ వంతాల దేవదాసు, నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చల మంగతల్లి బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, డా,, రాఘవేంద్రరావు, బీజేపీ జిల్లా కార్యదర్శి స్వప్న కుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జి రెడ్డి, సీనియర్ నాయకులు లకే అబ్బాయి దొర రిటైర్డ్ ఆర్మీ ఇంజనీరు,కుడుముల వెంకట రమణ, మాజీ ఆరకు వేలి కన్వీనర్ వంతాల రామచందర్, జిల్లా ఉపాధ్యక్షుడు బొడ్డ చిరంజీవి, జిల్లా ఉపాధ్యక్షుడు సెరబ వేమన బాబు,ఓబీసీ జిల్లా అధ్యక్షుడు కాకరా పల్లి సుబ్రహ్మణ్యం, జిల్లా బీజేపీ కార్యదర్శి చిన తల్లి, ఎంపీటీసీ సంబే బాలక్రిష్ణ, యువ మోర్చా జోనల్ ఇంచార్జీ మినుముల గోపాల పాత్రుడు,గిరిజన మోర్చా జోనల్ ఇంచార్జీ లకే భాస్కర్,అన్నీ మండల అధ్యకులు ప్రధాన కార్యదర్సులు తదితరులు హాజరయ్యారు

# అటవీ ఉత్పత్తులకు అదనపు విలువలు జోడించాలి

### - జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

పాడేరు,మే5, ప్రభాతవార్త

జిల్లాలో గిరిజన రైతులు సంఘం ఏర్పడి అటవీ ఉత్పత్తులను ఆన్లైన్ లో అమ్మే విధంగా“ట్రైబల్ ఇ. కామ్” ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలు నుండి జిసిసి, వివిధ సంస్థలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ, స్వర్ణాంధ్ర విజన్ 2047 కు అనుగుణంగా 15 వృద్ధి రేటు సాధించటానికి ట్రైబల్ ఇ.కామ్ ఒక వేదికగా ఉపయోగ పడుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న ఎఫ్ పిఒలు మరింత బలోపేతం కావాలని, రైతులు వివిధ సంఘాలుగా, ఎఫ్ పిఒ లుగా ఏర్పాటు కావాలని,తద్వారా రైతులు అధిక లబ్ది పొందాలని సూచించారు. వారికి మార్కెటింగ్ సదుపాయం కల్పించి మార్కెటింగ్ పై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అటవీ ఉత్పత్తులకు మార్కెట్ చేస్తున్న జిసిసి విధానంలో ఎఫ్ పిఒలను, సంఘాలను ప్రోత్సహించాలని సూచించారు. జిల్లలో కాఫీ, మిరియాలకు అత్యధిక డిమాండ్ ఉందని, వాటిని బ్రాండింగ్, గ్రేడింగ్ చేయడంపై శిక్షణలు ఇవ్వాలని, అదేవిధంగా వాటిని ఇ. కామ్ ద్వారా మధ్యవర్తుల ప్రమేయము లేకుండా మార్కెటింగ్ చేస్తే గిరిజన రైతులకు లబ్ది చేకూరుతుందని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ప్రధాన కేంద్రం నుండి జిల్లా వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు ఎస్ బిఎస్ నంద్, పి. రమేష్ కుమార్ రావు, నీతి అయోగ్ ప్రతినిధి చైతన్య, వివిధ ప్రదేశాల నుండి జిసిసి ఆర్ ఎం, ఐఐఎంఆర్, ఐసిఎఆర్, ఐఐఎం, హార్ట్ ఫుల్ నెస్ సంస్థ, సమోన్నతి, వాసన్ తదితర సంస్థలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.





# పాఠశాలల్లో చేరడానికి 292 మంది చిన్నారులు సిద్ధం: సి. డి.పి. ఓ ఎల్ దేవమణి

రాజవొమ్మంగి, మే 5, ప్రభాతవార్త

రాజవొమ్మంగి ఐసీడియస్ ప్రాజెక్టు పరిధిలో గల 101 అంగన్ వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారాన్ని పొందుతూ 5 సం. వయస్సు పూర్తయి ప్రాథమిక పాఠశాలల్లో చేరడానికి సిద్ధంగా ఉన్నవారు 292 మంది ఉన్నారని సీడీ. పి. ఓ ఎల్. దేవమణి తెలిపారు. వీరిలో 148 మంది బాలికలు, 144 మంది బాలురు ఉన్నారన్నారు. ఇప్పటికే ఈ వివరాలను మండల విద్యాధికారి వారి కార్యాలయం కు అందజేశామన్నారు. అంగన్వాడీ వర్కర్లు, సహాయకులకు వేసవి సెలవులు ఇవ్వడం జరుగుతుందని సి. డి. పి. ఓ ఎల్ దేవామణి వెల్లడించారు. మే ఒకటో తేదీ నుండి 15 తేదీ వరకూ సహాయకులు, 16 తేదీ నుండి 31 తేదీ వరకూ అంగన్వాడీ వర్కర్స్ కు సెలవులు ఉంటాయని సి. డి. పి. ఓ దేవమణి అన్నారు. ఈకార్యక్రమంలో సూపర్ వైజర్లు అరుణలత, అమ్మాజీ, అమ్మిరాజు, నాగజయలక్ష్మీ, యు. డి. సి సత్యకుమారి, ఎల్. డి. సి జగన్, బిపిఏ సోనీ పాల్గొన్నారు.

# డిప్యూటీ డిఇఓ పరిశీలన



**మక్కువ మే 5 ప్రభాతవార్త**

సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర ద్వారా ఇటీవల మండల విద్యాశాఖ కార్యాలయానికి వచ్చిన పుస్తకాల ను భద్రపరిచారు. సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా డిప్యూటీ డిఈఓ బి రాజకుమార్ పుస్తకాలు భద్రపరచిన ప్రదేశాన్ని పరిశీలించారు. విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే కంపెనీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఇటీవల పదవ తరగతి పరీక్షలలో తప్పిన విద్యార్థులకు స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. ఎంఈఓ 1 పెంట సత్యనారాయణ, ఎంఈఓ2 డి శ్యామసుందర్రావు ఎం ఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదంలో వృద్ధురాలు సజీవ దహనం

**గరివిడి ఏప్రిల్,5 ప్రభాతవార్త**





మండలంలోని కోనూరులో సోమ వారం ఉదయం జరిగిన అగ్నిప్రమాదంలో యడ్ల ఆసిరితల్లి(80) అనే వృద్ధురాలు సజీవ దహనమయ్యింది. ఉదయం 5 గంటల ప్రాంతంలో ఆమె నివసిస్తున్న పూరిల్లు కి మంటల వ్యాపించాయి.ఇంట్లో ఒక్కరే ఉండటం, ఆపై వృద్ధురాలు, వృద్ధాప్య సమస్యలు తో బాధపడుతూ బయటకు రాలేని స్థితిలో ఆమె అగ్నికీలల్లో ఆహుతైంది. అందరూ చూస్తుండగానే ఆమె అసువులు బాసింది. అగ్నిప్రమాదం కి ఇంట్లో గ్యాస్ సిలెండర్ పేలడమే కారణంగా గ్రామస్తులు చెప్పారు. ప్రమాదం జరిగిన వెంటనే చీపురుపల్లి అగ్నిమాపక అధికారి హేమసుందర్ తన సిబ్బంది తో హుటా హుటిన గ్రామానికి చేరుకున్నప్పటికి వృద్ధురాలు అగ్నిప్రమాదంలో మృతువాత పడింది.కాగా సంఘటనా స్థలానికి గరివిడి మండల తహశీల్దార్ చింత బంగార్రాజు, గరివిడి ఎస్ఐ లోకేశ్వ రావు, గ్రామ మాజీ సర్పంచ్ వెంపడాపు రమణ మూర్తి,సర్పంచ్ బూడి శ్రీరాములు నాయుడు తదితరులు చేరుకున్నారు.పరిస్థితి ని సమీక్షించారు.

## ఐదుగురు పిల్లలు..ఒంటరి బతుకు.. అగ్నిప్రమాదంలో అసువులు బాసిన ఆసిరితల్లి

అగ్ని కీలల్లో సజీవ దహనమైన ఆసిరితల్లి కి ఐదుగురు పిల్లలున్నా ఒంటరి బతుకు సాగిస్తూ తనువు చాలించింది. వృద్ధాప్యం సమస్యలు తో గ్రామం లో ఒక పూరి పాక లో శేష జీవితం గడుపుతున్న ఆమెను కన్న కొడుకులు చేరదీయలేదు.కూతుర్లు చెంతకు రానివ్వలేదు. ఇద్దరు కొడుకులు కోనూరు లొనే ఉన్నారు. కుమార్తె లు ముగ్గురు లో ఇద్దరు వేర్వేరు ఊళ్ళల్లో నివసిస్తున్నారు.ఒకరు కాలం చేశారు. వృద్ధాప్యం లో ఆదుకుని సేవాలందించాల్సిన కొడుకులు ఆదుకోలేదు.ఉన్న ఊరులోనే ఒంటరి జీవితం గడిపే దయనీయ పరిస్థితి కల్పించారు.పట్టెడు మెతుకులు అందివ్వలేని సంతానం ఎదుటే ఆ వృద్ధురాలు సజీవ దహనం అవడం ఎంతైనా బాధాకరం. మానవ సంబంధాలు కనుమరుగయ్యే దుస్థితికి ఈ సంఘటన ఒక ఉదాహరణ గా చెప్పొచ్చు. మాతృ మూర్తికి సేవాలందించలేని సమాజంలో సంతానం ఉండటం విచారకరం. ఆసిరితల్లి సజీవదహనం నేటి కుమారులకు కనువిప్పు కలుగుతుందని ఆశిద్దాం.

# సతివాడ రామాలయ నిర్మాణానికి రూ. 50 వేలు విరాళం



**నెల్లిమర్ల, మే 5 ప్రభాతవార్త**

మండలంలోని సతివాడ గ్రామంలో శ్రీ రామ ఆలయం నిర్మానానికి ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జి కర్రోతు బంగార్రాజు 50 వేల రూపాయలు విరాళం అందజేశారు. పోలిపల్లి లోని తన స్వగృహం వద్ద సోమవారం తనను కలిసిన ఆలయ నిర్మాణ కమిటీ ప్రతినిధులకు ఈ సొమ్ము అందజేశారు. టిడిపి నాయకులు కోరాడ శ్రీనివాసరావు, రెల్లి వెంకటేష్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గిరిజన మినీ గురుకులంలో ఒకటి నుండి మూడవ తరగతి ప్రవేశం కొరకు ఆహ్వానం

**పాచిపెంట మే 5, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన పాచిపెంట మినీ గిరిజన గురుకుల పాఠశాలలో విద్యనభ్యసించేందుకు గిరిజన బాలికల ప్రవేశము కొరకు దరఖాస్తులు ఈనెల ఏడో తేదీ నుండి 26 తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని హెచ్ఎం. ఓ .పోలమ్మ ప్రకటనలో తెలిపారు. 2025-2026 విద్యా సంవత్సరం గాను పాఠశాలలో50 సీట్లు ఖాళీగా ఉన్నందున వాటి స్థానంలో భర్తీ చేసేందుకు ఉన్నత అధికారుల నుండి ఆదేశాల మేరకు ఈ ప్రకటన చేస్తున్నట్లు తెలిపారు. ఒకటవ తరగతికి-30 సీట్లు రెండవ తరగతికి - 11 సీట్లు మూడవ తరగతికి -09 సీట్లు ఖాళీల్లో అర్హత కలిగిన గిరిజన బాలికలు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థినిలు కు కౌన్సిలింగ్ ద్వారా ఎంపిక చేయబడినని తెలిపారు. అర్హులైన గిరిజన విద్యార్థులు (బాలికలు) తే26-05-2025దీ లోగా దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని గిరిజన విద్యార్థిని యొక్క తల్లిదండ్రులు చేసుకోవాలని ఆమె కోరారు. వివరముల కొరకు ఈ ఫోన్ నెంబర్లకు 7995354623, 9441463451 సంప్రదించగలరని ప్రకటనలో తెలిపారు.

# ఈ-చలానాలు చెల్లించకపోతే వాహనాలు సీజ్ చేస్తాం- సిఐ



**శృంగవరపుకోట, మే 5, ప్రభాతవార్త**

జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలు మేరకు ఈ-చలానాలు చెల్లించకపోతే ఇకపై వాహనాలను సీజ్ చేస్తామని సిఐ విఎన్.మూర్తి తెలిపారు.నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడుపుతూ ఈ-చలానాలు విధిస్తున్నప్పటికీ చెల్లించలేకపోవడంతో ఇకపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వాహనాలను సీజ్ చేస్తామన్నారు. ఇప్పటి వరకు జరిమానా విధించిన వాహన దారులతో 181ఈ-చలానాలు వసూలు చేశామని అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు కూడా నమోదు చేస్తున్నామని ఇక ముఖ్యంగా అరుకు ఏజెన్సీ ప్రాంతం నుంచి అక్రమ గంజాయి రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టామని సిఐ విఎన్ మూర్తి తెలిపారు.

# తాగునీటి బోరుకు ఎంపీపీ ఇప్పిలి శంకుస్థాపన

**చీపురుపల్లి మే 5 ప్రభాతవార్త**



చీపురుపల్లి సచివాలయం-3పరిధిలో, హట్కో కాలనీ ప్రజా వినియోగంలో ఉన్న కమ్యూనిటీ హాల్ నకు మంజూరు చేసిన త్రాగునీటి బోరునకు ఎంపీపీ ఇప్పిలి వెంకట నరసమ్మ సోమవారం నాడు శంకుస్థాపన చేశారు. చీపురుపల్లి సచివాలయం మూడు పరిధిలో గల గ్రామ పెద్దలు సహాయ సహకారంతో నిర్మించు కొన్న కమ్యూనిటీ హాల్ నకు చీపురుపల్లి మండలాధ్యక్షురాలు ఇప్పిలి వెంకట నరసమ్మ బోరు నిర్మాణమునకు రెండు లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారు.. కమ్యూనిటీ హాల్ నాకు సంబంధించిన ప్రజల సౌకర్యార్థం ప్రజలు సౌకర్యార్థం తాగునీరు కొరకు మండల ప్రజా పరిషత్ గ్రాండ్ నుండి సుమారు 2,00,000 (రెండు లక్షల రూపాయలు) రూపాయలు ఎంపీపీ నిధులుతో బోర్ ను వేయుటకు పూజ కార్యక్రమంలు చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన ఎంపీపీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఇప్పిలి వెంకటనరసమ్మ, మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి శ్రీనివాస్, ఎంపీపీ ప్రతినిధి, జిల్లా వైస్సార్సీపీ పార్టీ కార్యదర్శి ఇప్పిలి అనంతం, జడ్పిటిసి ప్రతినిధి మరియు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగం అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, చీపురుపల్లి మండల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసాల వరహాలనాయుడు, జిల్లా వైస్సార్సీపీ యువజన ఉపాధ్యక్షులు బెల్లాన వంశీకృష్ణ, పట్టణ వైస్సార్ సిపి అధ్యక్షులు వైస్ ఎంపీపీ ప్రతినిధి పతివాడ రాజారావు పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైస్సార్సిపి ప్రభుత్వంలో సుదీర్ఘకాలంగా, అపరిష్కృతంగా ఉన్న ఒక్కొక్క సమస్యను పరిష్కరించుకుంటూ వస్తున్నామని, ఇందులో భాగంగా ప్రజలకు దాహంను తీర్చుటకు మంచి నీటి బోర్ను ప్రారంభించం అన్నారు. ప్రజలకు మంచి చేయడం కోసం మేము ఎప్పుడు ముందు ఉంటాం అన్నారు. ప్రజలకు అన్ని విధాల అండగా ఉంటామన్నారు. ఎంపీటీసీ ప్రతినిధులు గెరిడి రామదాసు , వార్డ్ మెంబెర్ సూరు దుర్గారావు, గవిడి సురేష్, కర్రోతు ప్రసాద్, సర్వసిద్ధి భాస్కర్, శంకర్, నియోజకవర్గ సోషల్ మీడియా కో- కన్వీనర్ ప్రభాత్ కుమార్, నాగచైతన్య, వార్డ్ నాయకులు, పెద్దలు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తవలస రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో మిల్లెట్స్ స్టాల్

**కొత్తవలస, మే 5 ప్రభాతవార్త**



కొత్తవలస ఎఫ్‌పిఓ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ స్టాల్ ఏర్పాటు చేయడం జరిగుంది. మండలంలో దేవాడ, కోటాపాలెం గ్రామ సంఘాలలో గల రైతు సంఘాల సభ్యులు ప్రకృతి వ్యవసాయ సాగులో పండించిన ఆకుకూరలు, బెండకాలు, కాకరకాయలు, పొదవుచిక్కుడు, మునగకాడలు మొదలగు కూరగాయలు, వేరుశెనగ కాయలు, మిల్లెట్స్, చిరుధాన్యాలు తహసీల్దార్ కార్యాలయంలనకు వచ్చిన అధికారులకు, తహసీల్దార్ కార్యాలయంనకు వచ్చిన వారికి స్టాల్ దగ్గర ఆకు కూరలు, కాయకూరలు అమ్మటం జరిగింది. వీటిని వాడడం వలనజీవన ప్రమాణ స్థాయి పెరిగి రోగాలు రాకుండా, మంచి ఆరోగ్యంతో ఉంటారు. ఈ కార్యక్రమం లో ఎపిఎం (ఎఫ్.పి.ఓ) ఎ.వెంకటరమణ, ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు డి. లక్ష్మి,ప్రమీల రాణి తడితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ సాగు ప్రజా భాగస్వామ్యంతో సాధ్యం



**పాచిపెంట మే 5, ప్రభాతవార్త**

ప్రకృతి వ్యవసాయం సాగు చేయాలంటే ప్రజా భాగస్వామ్యంతో సాధ్యపడుతుందని ఎంపీపీ బి ప్రమీల అన్నారు. మండల కేంద్రమైన పాచిపెంట వెలుగు కార్యాలయంలో వ్యవసాయ శాఖ మరియు రైతు సాధికారిత సంస్థతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో ప్రకృతి వ్యవసాయాన్ని పెద్ద ఎత్తున తీసుకెళ్లాలని దీనికిగాను అధికారులు రైతులు అందరూ కృషి చేయాలని కోరారు. ఉద్యోగులు అందరూ సమన్వ ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ మాట్లాడుతూ ఉద్యోగులు ఎంత శ్రమ పడుతున్న ప్రకృతి వ్యవసాయపరంగా రైతులలో స్పందన తక్కువగా ఉందని దీనిని మరింత ముందుకు తీసుకువెళ్లాలంటే గ్రామస్థాయి ప్రణాళికలు అవసరమని అన్నారు. పాంచాలి సర్పంచ్ గూడపు యుగంధర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేయాలని ప్రతి గ్రామంలో ఈ సంవత్సరం కనీసం 15 మంది బాగా ప్రకృతి వ్యవసాయాన్ని సాగు చేయడానికి ముందుకు వచ్చే రైతులను గుర్తించి ప్రదర్శన క్షేత్రాలను ఏర్పాటు చేయాలని ఉన్నారు. ఎంపీటీసీ దండి ఏడుకొండలు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో పాడి పంట జంటగా ఉండాలని చిరుధాన్యాల సాగు విస్తీర్ణాన్ని పెంచాలని యంత్రాల సహాయంతో కాకుండా పశువులతో దుక్కి మరియు అంతర కృషి వంటి కార్యక్రమాలను చేసినట్లయితే అధిక దిగుబడులు సాధ్యమని అన్నారు . ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శారద మరియు యశోదమ్మ ప్రకృతి వ్యవసాయంలో 9 సార్వత్రిక సూత్రాలను డ్వాక్రా మహిళల ప్రాధాన్యాన్ని వెలుగు వ్యవసాయ సిబ్బంది సమన్వయాన్ని వివరించారు అనంతరం ప్రకృతి వ్యవసాయ విజయవంతమైన రైతు గోనాపు రామారావును ఎంపీపీ బద్నాన ప్రమీల మరియు వ్యవసాయ సిబ్బంది దుస్సాలులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిసి రామకృష్ణ వ్యవసాయ సహాయకులు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆదర్శ రైతులు పాల్గొన్నారు.

# లారీ దగ్ధం.. డ్రైవర్ మృతి

**డెంకాడ,మే 5, ప్రభాతవార్త**



డెంకాడ మండలం నాతవలస జాతీయ రహదారిపై ఆగి ఉన్న నూకలు లారీని వెనుక నుంచి గోని సంచులు తాలూకా లారీ బలంగా ఢీకొనడంతో లారీలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో క్యాబిన్ లోని డ్రైవర్ మంటలలో చిక్కుకొని అగ్నికి ఆహుతి అవడం వలన విషాదకర ఛాయలు అలముకున్నాయి. డ్రైవర్ వెస్ట్ బెంగాల్‌కు చెందిన బాసుదేబ్ శిక్ధర్‌గా పోలీసులు గుర్తించారు. మైలాన్ కంపెనీ తాలూకా ఫైరింజన్ విజయనగరం ఫైర్ ఇంజన్‌కు సమాచారం ఇవ్వడంతో మంటలను అదుపులోకి తెచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు.

# కేంద్ర గిరిజన యూనివర్సిటీ పనులు వేగవంతం చేయాలి

## రాష్ట్ర ఎస్‌టి కమిషన్ చైర్మన్ డివిజి శంకరరావు



**దత్తిరాజేరు, మే 5, ప్రభాతవార్త**

మండలంలోని మర్రి వలస కుంటిన వలస రెవెన్యూ పరిధిలో గల 541 ఎకరాల్లో నిర్మిస్తున్న కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయ పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డివిజి శంకర్రావు విశ్వవిద్యాలయ అధికారులకు తెలిపారు గిరిజన విశ్వవిద్యాలయ కేంద్రంలో నిర్మిస్తున్న భవనాలు మరియు హాస్టల్ రూములు మరియు పనులను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఫేజ్ వన్ పనులు ఎప్పటికీ పూర్తవుతాయిఅని కేంద్ర బృందాన్ని అడిగి తెలుసుకున్నారు ఇంకేమైనా సమస్యలు ఉంటే చెప్పాలని అధికారులును అడిగారు ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధికారులు మండల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# సమస్యలపై మూడు దశలలో ఆందోళన.. ఏపీటీఫ్ జిల్లా అధ్యక్షులు మహేష్

**కురుపాం, మే 5, ప్రభాతవార్త**



ప్రాథమిక పాఠశాల వ్యవస్థ పై అలముకున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వముపై మూడు దశలలో ఆందోళన చేపడుతున్నట్లు ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మర్రపు మహేష్ తెలిపారు .సోమవారం కురుపాం మండల రెవెన్యూ కార్యాలయం వద్ద మొదటి దేశ ఆందోళన కార్యక్రమంలో భాగంగా కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ రవణమ్మకు తమ డిమాండ్స్ తో మెమొరాండన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఏపీ జిల్లా అధ్యక్షుడు మర్రపు మహేష్ మాట్లాడుతూ మొదటి దశలో పాత తాలూకా కార్యాలయం వద్ద ధర్నాలు నిర్వహించి తాసిల్దార్లకు తమ సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేస్తామని తెలిపారు . ప్రాథమిక పాఠశాలలకు పూర్వ పూర్వ ప్రాథమిక విద్యకు అనుసంధానం చేయాలి, ఒకటి నుండి ఐదు తరగతి లకు మోడల్ ప్రాథమిక పాఠశాలగా లేదా బేసిక్ ప్రాథమిక పాఠశాలగా కొనసాగించాలని ఇలానే రెండు సమస్యలతో విద్యా వ్యవస్థను సరిదిద్దే విధంగా వినతి పత్రాలు ను ప్రభుత్వానికి అందజేసి తన సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మర్రపు మహేష్ ,జిల్లా కార్యదర్శిలు వేణు గోపాల్, శంకర రావు,కురుపాం, జియ్యమ్మవలస ఏపీటీఫ్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని శాఖల అధికారులకు గట్టిగా అక్షింతలు : మంత్రి



**సాలూరు, మే 5, ప్రభాతవార్త**

సాలూరు పట్టణంలో ఈనెల 18 నుండి మూడు రోజుల పాటు జరిగే శ్రీ శ్యామలాంబ పండగా ఉత్సవాలు నిర్వహణపై మంత్రి సంధ్యారాణి అన్నిశాఖలకు సంబంధించి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. సోమవారం ఉదయం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ 15 ఏళ్ల తర్వాత జరుగుతున్న ఈ పండగలో ఎటువంటి ఇబ్బందులు ప్రజలకు ఉండకూడదని అన్ని శాఖల అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా ఆ 3 రోజులు విద్యుత్ సరఫరా తప్పకుండా ఉండాలని విద్యుత్ శాఖ అధికారులకు హెచ్చరించారు. అలాగే తాగునీరు, శానిటేషన్ గురించి మున్సిపల్ కమిషనర్, శానిటరీ ఇన్స్పెక్టర్ కు ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉండకూడదని గట్టిగా చెప్పారు. అం తేకాకుండా ఎండోమెంట్ అధికారులకు గుడిదగ్గర శ్యా మలాంబ అమ్మవారి దర్శనం, అలంకరణ ఏర్పాట్లు కచ్చితంగా జరగాలని ఆదేశించారు. ఈ పండుగ ప్రెస్టేజ్ ఇష్యూగా నిర్వహించాలని అలాగే 10 లక్షల మంది ప్రజలు వచ్చే అవకాశం ఉందని ఏం చేస్తారో నాకు తెలి యదని ప్రజలకు ఎటువంటి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నిశాఖల అధికారులకు హెచ్చరించారు. ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఎస్ఎస్ శోభిక, డీఎస్పీ రాంబాబు, కమిషనర్ కృష్ణారావు,సీఐ అప్పలనాయుడు,ఎమ్మార్వో రమణ, ఎంపీడీవో పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ ఐ నారాయణ రావు

**కురుపాం, మే 5, ప్రభాతవార్త**



వాహనాలు నడిపినప్పుడు ప్రతి ఒక్కరి దగ్గర వాహనాలకు సంబంధించి కాగితాలు ఉండాలని లేనియెడల అటువంటి వారిపై జరిమానా విధించడం జరుగుతుంది ఎస్సై నారాయణరావు అన్నారు. సోమవారం కురుపాం మండలం మూలిగూడ జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనం నడుపుతున్న వారు దగ్గర తప్పనిసరిగా వారి లైసెన్స్ వాహనానికి సంబంధించిన కాగితాలు ఉండాలని ఆయన అన్నారు. అలాగే ఆటోలో నడుపుతున్నప్పుడు అనుమతి లేని అక్రమ పదార్థాలు రవాణా చేసిన వారిపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు ఆయనతో పాటు సిబ్బంది కూడా ఉన్నారు.



# ఉపాధిహామీ వేతనదారుల నిరసన

**మక్కువ మే 5 ప్రభాతవార్త**

ఏ వెంకంపేట గ్రామంలో ఉపాధిహామీ వేతన ధరలు హాజరు వేసేందుకు మేట్ల లాగిన్ నిలిపేయడంతో వేతన దారులు పనికి వెళ్లిన హాజరు వేసేందుకు లాగిన్ లేకపోవడంతో ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని వేతనదారులు సోమవారం ఎంపీడీవో కార్యాలయం ముట్టడి చేశారు. నిబంధనలకు విరుద్ధంగా మేట్లు మార్పు చేస్తున్నారని అందువలనే తమకి లాగిన్ ఇవ్వకుండా నిలిపివేశారని వారు ఆరోపించారు. స్థానిక ఎంపీటీసీ దొడ్డి సాయిబాబా, మేట్లు పెంట పార్వతి దొడ్డి అనూరాధ దొడ్డి శ్రీధర్ తదితరుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. సెల్ ఫోన్‌పై అవగాహన లేని వారికి లాగిన్లు ఇచ్చి వేతనదారులను ఇబ్బందులు గురి చేస్తున్నారని అన్నారు.

**త్వరలోనే సమస్యకు పరిష్కారం:**

ఏ వెంకంపేట గ్రామంలో మెట్ల సమస్య ఉందని తమ దృష్టికి రాలేదని వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తామని, మేట్ల నియామకం చేపట్టి లాగిన్ వచ్చేలా చూస్తానని ఎంపీడీవో డిడి స్వరూప రాణి వేతన దారులకు తెలిపారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

# ఆర్థిక సహాయం అందచేసిన ఎమ్మెల్యే బేబీ నాయన



**తెర్లాం, మే 5, ప్రభాతవార్త**

మండలం లో గత ఏడాది విద్యుత్ షాక్ తో మరణించిన రైతుల కుటుంబాలకు విద్యుత్ సంస్థ ద్వారా వచ్చిన పరిహారాన్ని అందజేసినబొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన మరియు బుడా చైర్మన్ తెంటు లక్ష్ము నాయుడు . గత ఏడాది మండలం అంట్లవారకు చెందిన రైతు కోట రామారావు తే 25-09-2024న తన వ్యవసాయ పోలానికి నీరు పెట్టే క్రమంలో మోటార్ వైర్లను సరిచేస్తుండగా విద్యుత్ షాక్ తో మృతి చెందారు.విద్యుత్ షాక్ తో మరణించగా, ఎమ్మెల్యే బేబీనాయన గారు సంబంధిత మంత్రి గారు దృష్టికి తీసుకువెళ్లి, విద్యుత్ సంస్థ తరుపున పరిహారం అందేలా కృషి చేసి, ఈరోజు భాధిత కుటుంబానికి రూ5,00,000 చప్పున ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన)మరియు బుడా చైర్మన్ తెంటు లక్ష్ము నాయుడు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. గతంలో ఇటువంటి మరణాలకు సంబంధించిన పరిహారం రావడానికి కొన్ని సంవత్సరాలు పట్టేదని, ఇప్పుడు లి ఎమ్మెల్యే బేబీనాయన చొరవతో అతి తక్కువకాలంలో ఈ ఆర్థిక సహాయం మంజూరు అయ్యిందని విద్యుత్ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాడంగి మండలం టీడీపీ తెర్లాం మండలం టీడీపీ అధ్యక్షులు మరియు ఏఎంసీ చైర్మన్ శ్రీ నర్సుపల్లి వెంకటనాయుడు మర్రాపు యుగంధర్ , మర్రాపు శంకర్రావు అమరాపు సురేష్ బొంతు త్రినాథ సింగిరెడ్డి భాస్కర్రావు , లచ్చుపతుల సత్యం పాలవలగౌరు మూడడ్ల సత్యం టీడీపీ నాయకులు, కార్యకర్తలు, డిప్యూటీ డీఈ భాను నాయుడు విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# జనసేన కిట్లు పంపిణీ

**కురుపాం, మే 5, ప్రభాతవార్త**



జనసేన పార్టీ అందజేసిన జనసేన కిట్లను కార్యకర్తలకు అందజేశారు సోమవారం కురుపాం మండలం మొండేంఖల్లు పంచాయతీలో జనసేన నాయకులు నేరేడు బల్లి వంశీ ఆధ్వర్యంలో జనసేన కిట్టు లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గండిమని అజయ్, డోలు శివప్రసాద్, గుల్ల తిరుపతి రావు, నాయుడు, నరేష్, సంకు, బిడ్డిక. సురేష్ మరియు జనసేన కార్యకర్తలు పాల్గున్నారు.

# వేసవి విజ్ఞాన శిబిరాన్ని విద్యార్థులు వినియోగించు కోవాలి : ఎంఈఓ త్రినాథ్ రావు



**తెర్లాం,మే 5, ప్రభాతవార్త**

స్థానిక గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన వేసవిజ్ఞాన శిబిరాన్ని విద్యార్థులు సద్విని చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి జే త్రినాధ రావు సూచించారు సోమవారం స్థానిక గ్రంథాలయంలో గ్రంథాల అధికారి సిహెచ్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వేసవిజ్ఞాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే ఈ సందర్భంగా ఎంఈఓ త్రినాధరావు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం విధిగా చేయాలన్నారు. తద్వారా లోకజ్ఞానంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఉత్తేజాన్ని నింపుతుందన్నారు . వేసవి సెలవుల్లో ఎండలో తిరగకుండా లేనిపోని వ్యవహారాలపై దృష్టి సారించకుండా గ్రంథాలయానికి రావాలని ఆయన మరోసారి విద్యార్థులకు సూచించారు అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లెక్కలు ఉపాధ్యాయులు సిహెచ్ నాగేశ్వరరావు విద్యార్థులకు కావలసిన విజ్ఞానం కోసం జనవిజ్ఞాన వేదిక కార్యక్రమాలను సవివరంగా అందించారు .అదేవిధంగా క్రాఫ్ట్ ఉపాధ్యాయులు కె. విస్సు పలురకాల సూచనలు సలహాలు అందించారు. కార్యక్రమంలో వారితోపాటు పాఠకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రేమ ప్రవాహిని రథం ఊరేగింపు మహోత్సవం

**గజపతినగరం, మే 5, ప్రభాతవార్త**

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా చిత్ర పటంతో కూడిన "ప్రేమ ప్రవాహిని" రథం ఊరేగింపు మహోత్సవం సోమవారం సాయంత్రం గజపతినగరం పట్టణ పురవీధుల్లో వైభవంగా జరిగింది. సాయంత్రం నాలుగు గంటలకు పుట్టపర్తి నుంచి వచ్చిన "ప్రేమ ప్రవాహిని"రథానికి స్థానిక శ్రీ సత్యసాయి సేవాసమితి సభ్యులు, బాలవికాస్ విద్యార్థులు, గజపతినగరం,పురిటిపెంట గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో ఎదురేగి పులి వేషాలు, సాంప్రదాయ నృత్యాలు, మేల,తాళాలతో ఘనంగా గజపతినగరం పట్టణంలోనికి స్వాగతం పలికారు. స్థానిక చంపావతి పాత బ్రిడ్జి వద్ద స్వాగతం పలుకుతూ మాజీ ఎంపీపీలు మక్కువ శ్రీధర్, గంట్యాడ శ్రీదేవి చేతుల మీదుగా రథ మహోత్సవ ఊరేగింపును ప్రారంభించారు. అక్కడ నుంచి భజన పాటలు,బాణాసంచ పేల్చుతూ జాతీయ రహదారి ,విద్యుత్ సబ్ స్టేషన్ మీదుగా గజపతినగరం పురవీధుల్లో వైభవంగా రథం ఊరేగింపు నిర్వహించారు. ఆ తర్వాత సత్యసాయి బాబా మందిరం వద్దకు చేరుకోగా, మంగళ హారతితో రథమహోత్సవ ఊరేగింపును ముగించారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి పెద్దలు పొట్ట శ్రీనివాసరావు, మానాపురం సత్యారావు, మెట్ట సత్యనారాయణ, సునీల్ కుమార్ రథో, ఉమ్మిడాల వెంకటేష్, మనోహర్, పవన్, బాలవికాస్ విద్యార్థులు, కోఆర్డినేటర్లు ,భక్తులు, భజన గాయకులు, మహిళలు,పాల్గొన్నారు.



VIZIANAGARAM MUNICIPAL CORPORATION

e-Proc.short NIT No.1269/04/E/TO/2025-26, Dt.05-05-2025

Desiltation of Geddas and Drains at Various Places under General funds Est.Rs.9.97 Lakhs.

| | |
|---|---|
| Download start date & time | Dt.06-05-2025 from 3.30 P.M. |
| Download end date & time | Dt.09-05-2025 upto 3.30 P.M. |
| Bid Submission Closing Date&Time | Dt.09-05-2025 upto 4.00 P.M. |
| Bid opening date & time | Dt.09-05-2025 after 4.30 P.M. |

Contact Nos. 9849906481, 9849907020.
Further details can be seen at www.apeprocurement.gov.in
For COMMISSIONER

# రూ.212 లక్షలతో కేజీబీవీ అదనపు భవనాలకు శంకుస్థాపన



సీతంపేట, మే 5 ప్రభాతవార్త:

సీతంపేట కస్తూరిబా జూనియర్ కళాశాల అదనపు భవనాల నిర్మాణానికి రూ.212 లక్షలతో స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో విద్యార్థులకు ఉన్నత చదువులు చదవడానికి వీలుగా జూనియర్ కళాశాలకు అదనపు భవనాల నిర్మాణానికి ఆర్.వి.ఎం నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి సకాలంలో భవన నిర్మాణ పనులు పూర్తి చేసే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ టి.కృష్ణారావు, ఎ.శ్రీరామ్మూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ సంధ్యారాణి, ఇమరక పవన్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు జి.రవణమ్మ, హిమరక ప్రసాదరావు, ప్రిన్సిపాల్ సి.హెచ్.మాధవి, పొగిరి అర్జునరావు, తోట ముఖలింగం, మండంగి విశ్వనాథం, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, సర్పంచ్ కళావతి తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, మే 5 ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం కురిసిన అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఆయన నిమ్మాడ క్యాంపు కార్యాలయం నుంచి సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేసి అన్ని విధాల ఆదుకుంటుందని, విపత్తుల సమయాల్లో అండగా నిలిచి రైతులకు సహాయాన్ని అందించి ఆర్థికంగా ఆదుకుంటుందని పేర్కొన్నారు. అధికారులకు తక్షణమే పంట నష్టాన్ని అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు. నష్టపోయిన రైతాంగానికి రానున్న రోజుల్లో ప్రత్యామ్నాయ పంటలు వేసుకునే విధంగా అధికారులు రైతులకు సూచనలు అందించాలని అదేశించారు. అలాగే పిడుగు పాటుకు గురై మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, వివిధ జిల్లా అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఆయా జిల్లాలో జరిగిన పంట నష్టాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉద్యానవన పంటలు, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు భరోసా ఇచ్చారు.

# పలు డిమాండ్లతో ఏపీటీఎఫ్ సంఘ నాయకులు ధర్నా



నరసన్నపేట, మే 5 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సోమవారం పాత తాలుకా కేంద్రమైన నరసన్నపేట ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నాను నిర్వహించి ఉపాధ్యాయ విద్యా సమస్యలను పరిష్కరించమని కోరుతూ అలాగే తక్షణమే 12వ పిఆర్‌సిని ఏర్పాటు చేయమని ఇప్పటి వరకు రావల్సిన డీఏలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి ఐదు తరగతులు కొనసాగించాలని అలాగే ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో 6, 7, 8 తరగతులు ఉన్న చోట నలుగురు స్కూల్ అసిస్టెంట్లు కేటాయించాలని కోరుతూ స్థానిక తహశీల్దార్‌కి మెమోరాండం సమర్పించారు. ఏపీటిఎఫ్ 257 యూనియన్ ప్రతినిధులు చింతాడ ధర్మారావు, రువ్వ నరసింహులు, సిహెచ్ వెంకటేష్, డి.సింహాచలం, బి.శ్యామలరావు, గురునాధరావు, వీసా నరసింహామూర్తి, సింహ, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశంసలు అందుకుంటున్న సీతయ్య ఫౌండేషన్



కంచిలి, మే 5 ప్రభాతవార్త

అనాధలకు ఆశ్రయం కల్పిస్తున్న సీతయ్య ఫౌండేషన్ రోజురోజుకు అనాధలకు చేర్చుకుని ప్రశంసలు అందుకుంటుంది. ఇటీవల రోడ్డు ప్రమాదంలో సోంపేట గ్రామానికి రామలింగం ఆటోడ్రైవర్ ప్రమాదవశాత్తు ఎడమ కాలుకు బలమైన గాయమైంది. అయితే రామలింగం ఒంటరి కుటుంబ సభ్యులు ఎవరూ లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని తెలుసుకున్న సీతయ్య ఫౌండేషన్ ఆదరించి మానవతా దృక్పధంతో ఆశ్రయం కల్పించారు. క్షతగాత్రులకు ఆశ్రయం కల్పించిన సానా గణేష్ ఢిల్లీశ్వరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రహదారి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## -అధికారులను ఆదేశించిన మంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, మే 5 ప్రభాతవార్త:

టెక్కలి నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో సోమవారం రహదారులు, భవనాల శాఖ పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సీసీ రహదారులు, అనుకున్న సమయం కంటే ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. మట్టి రహదారులన్నీ సీసీ రహదారులుగా నిర్మాణం చేపట్టాలని తెలిపారు. ఇంకా ప్రారంభం కాని పనులు ఉంటే వెంటనే టెండర్లు పిలవాలని అధికారులను సూచించారు. అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు రవికాంత్, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ఆయన ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వాటి పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను సూచించారు.

# ప్రారంభమైన ఆధార్ స్పెషల్ క్యాంప్



రేగిడి, మే 5 ప్రభాతవార్త:

మండలం లింగాలవలస సచివాలయంలో స్థానిక ఎంపీడీఓ శ్యామలకుమారి ఆదేశాల మేరకు ఆధార్ సెంటర్ ఇన్‌చార్జ్, డిజిటల్ అసిస్టెంట్ కొన్న పార్వతి ఆధ్వర్యంలో మహిళా పోలీస్ కళ్యాణి సహకారంతో ఆధార్ స్పెషల్ క్యాంపును సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఎంపీడీఓ ఆదేశాల మేరకు ఆధార్ స్పెషల్ క్యాంపు సోమవారం లింగాలవలస పంచాయతీలో నిర్వహించామని తెలిపారు. 1వ సంవత్సరం నుంచి 6 సంవత్సరాల లోపు చిన్నారులకు ఆధార్ స్పెషల్ క్యాంపు లింగాలవలస సచివాలయంలో నిర్వహించామని తెలిపారు. సోమవారం నిర్వహించిన ఆధార్ స్పెషల్ క్యాంప్ 18 మంది చిన్నారులు సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. ఈ ఆధార్ స్పెషల్ క్యాంప్ లింగాలవలస పంచాయతీలో మంగళ వారంతో పూర్తవుతుందని తెలిపారు. తోకలవలస పంచాయతీలో 7, 8 తేదీల్లో నిర్వహించడం జరుగుతుందని అలాగే 12, 13 తేదీల్లో చాటాయివలసలో, 14, 15 తేదీల్లో అప్పాపురం పంచాయతీ మజ్జిరాయుడుపేట ఎంపీపీ స్కూల్ ఆవరణలో చిన్నారుల స్పెషల్ క్యాంప్ నిర్వహించడం జరుగు తుందని ఆయా పంచాయతీల చిన్నారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొన్న పార్వతి తెలిపారు.

# శ్రీకాకుళంపై ఇచ్ఛాపురం ఘన విజయం



ఆముదాలవలస, మే 5 ప్రభాతవార్త

ఆముదాలవలస కళాశాల మైదానంలో ఎమ్మెల్యే కప్ టి20 క్రికెట్ మ్యాచ్‌లో శ్రీకాకుళం జట్టుపై ఇచ్చాపురం జట్టు ఘన విజయం సాధించింది. సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో సీఎం సీసీ ప్రతినిధి తమ్మినేని విద్యాసాగర్ నేతృత్వంలో ఇరు జట్లును పరిచయం చేసుకుని టాస్ వేశారు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఇచ్చాపురం నిర్ణీత 20 ఓవర్లలో 219 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ చేసిన శ్రీకాకుళం హాఫ్ కాలనీ 16 ఓవర్లలో 97 పరుగులకే ఆలౌట్ అయిపోయింది. దీంతో 122 పరుగులు తేడాతో ఇచ్చాపురం జట్టు విజయం సాధించింది. పది రోజులుగా జరుగుతున్న క్రికెట్ మ్యాచ్‌లలో అత్యధిక స్కోర్ ఇచ్చాపురం టీం చేసింది. ప్రత్యర్థులను పడగొట్టడంలో సమన్వయంతో వ్యవహరించి 122 పరుగులు ఆధిక్యంతో విధ్వంసం సృష్టించారని చెప్పారు. అద్భుతం ఇచ్చాపురం జట్టు అటు బ్యాటింగ్‌లోను, ఇటు బౌలింగ్‌లోను విధ్వంసం సృష్టించి విజయాన్ని ఏకపక్షం చేసుకున్నారు. ఈ మ్యాచ్‌కి ముఖ్య అతిథిగా ఎంఈఓ రాజేంద్రప్రసాద్ విచ్చేసి విజేతలను అభినందించారు. టోర్నమెంట్ ఆర్గనైజర్ తమ్మినేని విద్యాసాగర్ మరియు లోకల్ బాయ్స్ పాల్గొన్నారు.

# కొల్లిపాడులో శ్రీతారకేశ్వర స్వామి శతాబ్ది వార్షికోత్సవం వేడుకలు

సంతబొమ్మాళి, మే 5 ప్రభాతవార్త:

మండలంలోని కొల్లిపాడులో ఈ నెల 13నుంచి 17వరకు ఐదు రోజులు పాటు శ్రీతారకేశ్వర స్వామి శతాబ్ది వార్షికోత్సవ వేడుకలు జరగనున్నాయి. కీర్తిశేషులు బిడిపాన తాతానాయుడు, సన్యాసినాయుడు లచే నిర్మించబడిన ఈ ఆలయం 100ఏళ్ల పూర్తయిన సందర్భంగా ఈ శతాబ్దివేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహక కమిటీ సన్నాహాలు చేస్తున్నారు. ఈ వేడుకలు సందర్భంగా స్వామివారి కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించనున్నారు. అలాగే శ్రీరాధానంద వేణుగోపాలస్వామి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు కూడా నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఉత్సవాలు సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఈవెంట్లు, కోలాటాలు, క్రీడాపోటీలు జరగనున్నాయని నిర్వాహక కమిటీ సభ్యులు బిడిపాన ధర్మారావురెడ్డి తెలిపారు.

# దిమ్మిడిజోల గ్రామంలో షిర్డీసాయి మందిరం ప్రారంభం



నందిగాం, మే 5 ప్రభాతవార్త

నందిగాం మండలం దిమ్మిడిజోలలో మంగళవారం నుంచి షిర్డీసాయిబాబా ధ్యాన మందిర ప్రారంభం, విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు నిర్వహించనున్నట్లు ధర్మకర్త సలాన వెంకటరావు మాస్టారు ఒక ప్రకటనలో తెలి పారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నామ న్నారు. ఈ సందర్భంగా హోమాలు నిర్వహణకు యాగశాల నిర్మాణం చేపట్టారు. కాపు తెంబూరు దత్తాశ్రమ పీఠాధిపతి నిర్విశ్యానంద స్వామిజీ ఆధ్యాత్మిక ప్రవచనాలు, భజన కార్యక్రమాలు ఉంటాయన్నారు.

# మద్యం షాపుల వద్ద పర్మిట్ రూమ్‌ల దందా..!



రాజాం, మే 5 ప్రభాతవార్త:

మద్యం అమ్మకాల్లో ప్రభుత్వ ఆదాయాన్ని పర్మిట్ రూములు పేరుతో ఒక పెద్ద నాటకమే నడుస్తుంది. ఒక్క షాపుకు 5 లక్షలు ఫీజు కట్టిన వారికే అనుమతి ఉండవలసిన ఈ పర్మిట్ రూములు రాజాం నియోజకవర్గంలో ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ఎక్సైజ్‌శాఖ అధికారులు చూసి చూడనట్లుగా మౌనం పాటించడంతో మద్యం వ్యాపారులు రెచ్చిపోతున్నారు. దీనివలన ప్రభుత్వానికి ఆదాయం గండి పడినట్లేనని తెలుస్తుంది. పర్మిట్ రూమ్‌లు అనేవి ఒక స్పెషల్ అనుమతి. ఇది పొందాలంటే షాపుదారులు ప్రభుత్వానికి 5 లక్షలు చెల్లించి అనుమతి పొందాలి. కానీ రాజాంలో సుమారుగా 8 మద్యం షాపులు ఉన్నాయి. వాటిలో ఏ ఒక్క షాపు కూడా అనుమతులు లేవు. అనుమతులు లేనప్పటికీ షాపుకి ఆనుకొని రేకుల షెడ్లు, చిన్న గోడలతో నిర్మించిన గదులు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, పాన్ షాప్ రూపంలో పెద్ద ఎత్తున పర్మిట్ రూములు నడుస్తున్నాయి. అందులోనే మందుబాబులకు సకల సౌకర్యాలు అందుతున్నాయి. పాలకొండ రోడ్డు, కేర్ సెంటర్ రోడ్డు, చీపురుపల్లి రోడ్డు, బొబ్బిలి రోడ్డు, ఇంకా చాలా చోట్ల ఇలాంటివి నడుస్తున్నాయి. ప్రభుత్వానికి ఆదాయం వచ్చే మార్గాన్ని వ్యాపారులు సొంత లాభాలకు వాడుకుంటుంటే ఎక్సైజ్ శాఖ అధికారులు ఎందుకు మౌనంగా ఉండవలసి వస్తుందో కానరావడం లేదు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి ఇలాంటి అనుమతి లేని పర్మిట్ రూములు విషయంలో చర్యలు చేపట్టి ప్రభుత్వానికి ఆదాయం వచ్చేటట్లుగా చేయవలసిన బాధ్యత ఎంతైనా ఉంది.

# కొల్లిపాడులో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

సంతబొమ్మాళి, మే 5 ప్రభాతవార్త:

సంతబొమ్మాళి మండలం కొల్లుపాడు గ్రామంలో ఈనెల 14 నుంచి 16 వరకు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటీ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీతారకేశ్వర స్వామి శతాబ్ది వార్షికోత్సవం సందర్భంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలలో పాల్గొనే టీమ్‌లు ముందుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ పోటీలలో గెలుపొందిన టీమ్‌లకు మొదటి బహుమతి కింద రూ.30వేలు, రెండో బహుమతిగా రూ.20వేలు, మూడు, నాలుగు బహుమతులుగా చెరో 15వేల రూపాయలు అందిస్తున్నామని నిర్వాహక కమిటీ అందులో పేర్కొన్నారు.

# ప్రభుత్వా ఐటిఐలో స్వల్పకోర్సు కొరకు ఇంటర్వ్యూలు

రాజాం, మే 5 ప్రభాతవార్త:

రాజాం ప్రభుత్వ ఐటిఐలో స్వల్పకాలిక కోర్సులు కొరకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్థానిక ప్రిన్సిపాల్ బి.భాస్కరరావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఐటిఐలో ఏర్పాటు చేసిన నైపుణ్య శిక్షణ కేంద్రంలో వెబ్ డెవలపర్ కంప్యూటర్ కోర్సు, అలాగే సోలార్ పీవీ ఇన్సులేటర్ ఎలక్ట్రికల్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ ఉచిత శిక్షణకు పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిగ్రీ అర్హులని తెలిపారు. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు శనివారం స్థానిక ఐటిఐలో జరుగు ఇంటర్వ్యూకు అసలు ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, ఫోటోలతో హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు కళాశాల పని దినాల్లో 72860427423, 8121450657 నంబర్లకు సంప్రదించవలసిందిగా కోరారు.

# తహశీల్దార్ కార్యాలయానికి 'నెట్' అంతరాయం

## -సెల్ ఫోన్ ద్వారా సేవలు



వీరఘట్టం, మే 5 ప్రభాతవార్త:

గత మూడు రోజుల నుండి వీరఘట్టం తహశీల్దార్ కార్యాలయానికి నెట్ సేవలకు అంతరాయం ఏర్పడింది. దీంతో మొదటి రోజున సిబ్బంది ఇబ్బంది పడ్డారు. అయితే విద్యార్థులు సర్టిఫికెట్లు కోసం ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో తహశీల్దార్ చందక సత్యనారాయణ ఆదేశాల మేరకు సెల్ ఫోన్ ద్వారా నెట్‌ను ఉపయోగించుకుని కంప్యూటర్ ఆపరేటర్ వరలక్ష్మి ఏ రోజుకు ఆరోజు పెండింగ్‌లో ఉన్న సర్టిఫికెట్లను క్లియర్ చేస్తూ వస్తున్నారు. నెట్ లేకపోయినా తమ సొంత డబ్బులు వెచ్చించి విద్యార్థులకు సర్టిఫికెట్లు కోసం ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఏపీ స్వాన్ ఫైబర్ నెట్ కనెక్షన్ తహశీల్దార్ కార్యాలయంకు ఉంది. అయితే ఫైబర్ నెట్‌లో పనిచేస్తున్న సిబ్బంది ఇటీవల కాలం నుండి సమ్మె చేయడంతో ప్రభుత్వ కార్యాలయాలకు ఎక్కడికి అక్కడే నెట్ సేవలు ఆగిపోయాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అంతరాయం ఏర్పడింది. వీటిని సరిదిద్దేందుకు వారు సమ్మెలో ఉండడంతో ప్రస్తుతం ఈ పరిస్థితి దాపురించింది. నెట్ సేవలను తక్షణమే పునరుద్ధరించాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# పలువురికి సత్కారం



కవిటి, మే 5 ప్రభాతవార్త

ఉత్తమ జర్నలిస్టుగా సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ చేతులు మీదుగా అవార్డు అందుకున్న పూడి సత్యనారాయణను, నాటక రంగంలో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి కందుకూరు అవార్డు అందుకున్న బెందాళం శోభన, బల్లెడ చల పతి, ఉగాది పురస్కారం అందుకున్న చక్ర పెరుమాళ్ స్వామి ఆలయం అర్చకుడు బాలక సత్య నారాయణకు బోరివంకలో సత్కరించారు. ప్రభుత్వ విప్ ఇచ్చాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్, సర్పంచ్ బెందాళం శ్రీరామ్ ప్రసాద్, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విక్రమపురం కాలనీ సమస్యలను పరిష్కరించండి

## -విద్యుత్, రహదారిని ఏర్పాటు చేయండి -కలెక్టరేట్ గ్రీవెన్స్‌లో విన్నపం

వీరఘట్టం, మే 5 ప్రభాతవార్త

మండలంలోని విక్రమపురం గ్రామంలో రెండున్నర సంవత్సరాల కిందట మంజూరైన జగనన్న కాలనీకి కనీస సౌకర్యాలు లేకపోవడంతో వారంతా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. తమ గ్రామంలో జగనన్న కాలనీ పేరిట 74 ఇళ్లు మంజూరు అయ్యావని, అయితే ఇందులో కొన్ని ఇళ్లు నిర్మాణాలు పూర్తికాగా మరికొన్ని ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయని వారు డిఆర్‌ఓకే హేమలతకు ప్రస్తుత సర్పంచ్ మాచర్ల మహేష్ ప్రతినిధి, మాజీ సర్పంచ్ మాచర్ల వెంకటరమణతో పాటు ప్రజలు వివరించారు. నానా అవస్థలు పడి ఇండ్లను నిర్మించుకున్నామని అయితే గృహప్రవేశం చేయాలంటే ప్రస్తుతం విద్యుత్ సౌకర్యం లేదని దీని కారణంగా తాము గృహప్రవేశాలు చేయలేక పోతున్నామని వారంతా వాపోయారు. దీని కారణంగా అద్దె ఇండ్లలోనే కొనసాగవల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా కాలనీకి వెళ్లాలంటే సరైన రహదారి సౌకర్యం లేదని వారు చెబుతూ సంవత్సరం క్రిందట కాలనీకి అత్యవసరంగా ప్రభుత్వం ఒక బోరును మంజూరు చేశారని అయితే బోరు నిర్మాణానికి 80 వేల రూపాయలు వ్యయమైందని అయితే నేటికి కూడా ఈ బిల్లును ప్రభుత్వం అందజేయలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే తమ కాలనీకి విద్యుత్, రహదారి సౌకర్యాన్ని ఏర్పాటు చేసి నిర్మించిన బోరుబావికి నిధులు మంజూరు చేయాలని వారు విన్నవించారు. దీనిపై డిఆర్‌ఓ హేమలత స్పందిస్తూ తక్షణమే వీటిని ఏర్పాటు చేసేందుకు అధికారులను ఆదేశిస్తానని ఆమె తెలిపారన్నారు.

# జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే నిమ్మక



వీరఘట్టం, మే 5 ప్రభాతవార్త

సీనియర్ జర్నలిస్టు కె.రమణమూర్తి భార్య కలిశెట్టి రాధమ్మ ఇటీవల మృతి చెందడంతో ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ సోమవారం భామిని మండలం బిల్లమడ గ్రామానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు ఈ సందర్భంగా ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఎల్లప్పుడూ తన అండగా ఉంటానని ఆయన అభయమిచ్చారు అంతకుముందు పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ కూడా రమణమూర్తి స్వగృహానికి వెళ్లి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు

# ఉపాధి హామీ పనుల్లో నాణ్యత డొల్ల



ఇచ్ఛాపురం, మే 5 ప్రభాతవార్త

అరకభద్ర పంచాయతీలో చేపట్టిన ఉపాధిహామీ పనుల్లో నాణ్యత లేదని బింగి నీలాద్రి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం గ్రీవెన్స్ సెల్‌లో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌లకు వినతిపత్రం అందజేశారు. పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా 30లక్షల రూపాయల నిధులతో రోడ్డు పనులు వెండర్ వ్యవస్థ ద్వారా చేపట్టారని పనులు చేసిన నెల రోజులకే గుంతలు ఏర్పడ్డాయని వీటిపై సమగ్ర విచారణ చేయాలని కోరారు.




శ్రీకాకుళం వార్త



# రూ.62 కోట్లతో త్వరలో ఇంటింటికి తాగునీరు



ఇచ్ఛాపురం, మే 5 ప్రభాతవార్త

మున్సిపాలిటీలో 62 కోట్ల రూపాయలతో త్వరలో ఇంటింటికి కొళాయిల ద్వారా తాగునీరు అందించే పథకం పూర్తి చేస్తామని ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. సంతపేట పంప్ హౌస్ వద్ద ఉద్దానం వాటర్ ప్రాజెక్టుతో అనుసంధానం చేసి మున్సిపాలిటీ ప్రజలకు తాగునీరు అందించే తాత్కాలిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గత నెల రోజులుగా మున్సిపాలిటీలో తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు చొరవతో జలజీవన్ మిషన్ ద్వారా ఉద్దానం ప్రాజెక్ట్ నుంచి వంశధార నీటిని బాహుదా పంప్ హౌస్‌కు అనుసంధానం చేశారు. ఏఐఐబి ప్రాజెక్టు ద్వారా పట్టణ ప్రజలకు తాగునీరు అందించేందుకు 62 కోట్లు రూపాయలు మంజూరైందని దాహం కేకలకు శాశ్వత పరిష్కారం చూపుతామని అన్నారు. పురుషోత్తపురం, ఏఎస్‌పేటలకు ఇప్పటికీ కొళాయిల ద్వారా నీరు సరఫరా జరగడం లేదని, బెల్లుపడ, రత్తకన్న ప్రాంతాలకు కూడా తాగునీరు ఇవ్వలేని దుస్థితిలో మున్సిపాలిటీ ఉందని అన్నారు. బాహుదా నదిలో ఇసుక తవ్వకాలే వల్లే నీటి ఎద్దడి తలెత్తిందని ఇసుక అక్రమ రవాణాను అడ్డుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, సుడా ఈఈ సుగుణాకరరావు, కమిషనర్ రమేష్, దాసరి రాజు, ఆశి లీలారాణి, జన్నెల సంతోష్‌యాదవ్, నందికి జాని, సాలిన ఢిల్లీ, కాళ్ల దిలీప్‌యాదవ్, పత్రి తవిటయ్య, కృష్ణయ్య, కొండ శంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# 7న డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు




ఇచ్ఛాపురం, మే 5 ప్రభాతవార్త

ఈ నెల 7న రత్తకన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రొబిన్‌కుమార్ పాడి చెప్పారు. పాక్స్‌ఖాన్ కంపెనీ డిగ్రీ విద్యార్థులకు డిప్లొమా, ఐటిఐ, బిటెక్ విద్యార్థులకు జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 26 ఏళ్ల లోపు వయస్సున్నవారికి అన్ని వసతులతో 23వేల రూపాయల వేతనం ఉంటుందని చెప్పారు. వివరాలకు హెచ్‌ఆర్ మేనేజర్ ప్రియారెడ్డి 7204512151 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు. అలాగే డివిస్ కెమికల్ లేబరేటరీ జాబ్‌డ్రైవ్ నిర్వహించింది. 15 మంది హాజరయ్యారు. హెచ్‌ఆర్ మేనేజర్ పూర్ణచంద్రరావు, కోఆర్డినేటర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ఐటీడీఏ ప్రజా గ్రీవెన్స్‌కు 23 వినతులు



సీతంపేట, మే 5 ప్రభాతవార్త:

సీతంపేట ఐటిడిఎ ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్‌లో 23 వినతలు వచ్చినట్లు పిఒ యశ్వంత్ కుమార్‌రెడ్డి తెలిపారు. ప్రజా గ్రీవెన్స్‌లో వచ్చిన ప్రతి వినతి సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ చిన్నబాబు. ఈఈ రమాదేవి, సిడిపిఓ రంగ లక్ష్మి, వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు.

# డిహెచ్‌ఎంఓ తాడేల శ్రీకాంత్‌కు మాతృవియోగం



నరసన్నపేట, మే 5 ప్రభాతవార్త:

నరసన్నపేట మండలం చింతువానిపేట గ్రామంలో అడిషనల్ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ తాడేల శ్రీకాంత్ మాతృమూర్తి, మాజీ ఉపసర్పంచ్ తాడేల కృష్ణవేణి సోమవారం స్వర్గస్తులయ్యారు. మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొని ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. స్థానిక సర్పంచ్ పోలాకి నరసింహమూర్తి, నడగాం సర్పంచ్ ప్రతినిధి లుకలాపు రవికుమార్, స్థానికులు శ్రద్ధాంజలి ఘటించారు.

# అర్హులు ఉంటే అప్లై చేసుకోండి: తహసిల్దార్



మక్కువ, మే 5 ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం అందరికీ ఇల్లు అనే కార్యక్రమం ద్వారా లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేయబడిందని, ఎవరికైతే ఇల్లు మంజూరు కాలేదో ఆ లబ్ధిదారుడు సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ ద్వారా ఆన్లైన్లో అప్లై చేసుకుని అర్హత ఉంటే లబ్ధిదారుడు ఇంటి స్థలం పొందవచ్చునని తహసీల్దార్ షేక్ ఇబ్రహీం తెలిపారు. అర్హత గల లబ్ధిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.


# 127 కేజీల గంజాయి పట్టివేత



పాచిపెంట మే 5, ప్రభాతవార్త

పాచిపెంట గ్రామానికి కూత వేటి దూరములోఉన్న పద్మాపురం జంక్షన్ వద్ద సోమవారం127 కిలోలగంజాయితో కారును స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసినట్లు సాలూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి రామకృష్ణ విలేకరులకు తెలిపారు. పోలీసులు వివరాలు ప్రకారము ఒరిస్సా మీదగా అక్రమ వ్యాపారస్తులు అడ్డు త్రావల్లో గంజాయి అక్రమ రవాణా చేసి పద్మాపురం జంక్షన్ లో కారును నిలిపి వేసి ఉందని, ఈ విషయం తెల్ల కారు పద్మాపురం జంక్షన్ లో ఎవరు గుర్తిలేని వ్యక్తులు నిలిపివేశారని సంబంధిత విఆర్ఓ కి తెలియడంతో ఈ విషయాన్ని పాచిపెంట ఎస్సై కు సమాచార సమాచారం రావడంతో పద్మపురం జంక్షన్ కు తన సిబ్బందితో కారు వద్దకు వెళ్లి పరిశీలించగా గంజాయి( నాలుగు)ప్యాకెట్లు ప్లాస్టిక్ సంచుల్లో ఉన్నవి గుర్తించి కారుతో పాటు గంజాయి స్టేషను వద్దకు తరలించినట్లు సిఐ తెలిపారు.. కేసును వాచ్ మెంట్ ఎస్ఐ నమోదు చేసి సర్కిల్ ఇన్స్పెక్టర్ దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ఈ ఐదు నెలల్లో సుమారుగా 2000 కిలోల గంజాయిను అక్రమంగా రవాణా చేస్తున్న వారి నుండి పట్టుకున్నట్లు సిఐ తెలిపారు. ఎస్సై తమ ధైర్య సాహసాలతో స్టేషన్కు వచ్చిన ఐదు నెలలో భారీ గా గంజాయిని పలుమార్లు పట్టుకున్నట్లు తెలిపారు. వెంట ఎస్సై వెంకట్ సురేష్ ఏఎస్ఐ ముసలి నాయుడు ట్రైనింగ్ ఎస్సీలు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎం.వీ.జీ.ఆర్ కళాశాలలో రక్షణ-ఆధారిత మానసిక ఆప్టిట్యూడ్ అసెస్మెంట్పై ఫ్యాకల్టీ శిక్షణా కార్యక్రమం



పాచిపెంట మే 5, ప్రభాతవార్త

ఎం.వీ.జీ.ఆర్ కళాశాల రక్షణ-ఆధారిత నాయకత్వ శిక్షణ కోసం మానసిక ఆప్టిట్యూడ్ అసెస్మెంట్పై 5-రోజుల ఫ్యాకల్టీ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. అధ్యాపక శిక్షణ కార్యక్రమం మే 5న ప్రారంభమై మే 9న ముగుస్తుంది. సర్వీసెస్ సెలక్షన్ బోర్డ్ పద్ధతుల నుండి ప్రేరణ పొందిన ఫ్రేమ్వర్క్‌ను అనుసరించి, విద్యార్థులలో ఆఫీసర్ లాంటి గుణాలను గుర్తించడానికి, అంచనా వేయడానికి అధ్యాపక సభ్యులను సిద్ధం చేయడానికి ఈ 5-రోజుల కార్యక్రమం రూపొందించబడింది. ఈ కార్యక్రమ ప్రారంభ కార్యక్రమానికి, ఇండియన్ కోస్ట్ గార్డ్ ఇన్స్పెక్టర్ జనరల్ దేవానంద్ జి పిళ్ళై (రిటైర్డ్) ఇండియన్ నేవీ కమోడోర్ మనోజ్ ఖురారియా (రిటైర్డ్) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎం.వీ.జీ.ఆర్ ప్రిన్సిపాల్ డా. ఆర్.రమేష్ మాట్లాడుతూ, నిర్మాణాత్మక రక్షణ-ఆధారిత వ్యక్తిత్వ మూల్యాంకనం, నాయకత్వ అభివృద్ధితో విద్యా మార్గదర్శకత్వాన్ని సమలేఖనం చేయడం వ్యూహాత్మక ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. భారత రక్షణ సేవలలో 36 సంవత్సరాలకు పైగా సేవలందించి, కోస్ట్ గార్డ్ ప్రధాన కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (మెటీరియల్స్ మెయింటెనెన్స్)గా అత్యున్నత సాంకేతిక పదవిని నిర్వహించిన ఇన్స్పెక్టర్ జనరల్ దేవానంద్ జి పిళ్లై , ఈ కార్యక్రమంలో వర్చువల్గా పాల్గొన్నారు. కమోడోర్ మనోజ్ ఖురారియా, మానసిక అంచనా, నాయకత్వ శిక్షణలో అనుభవజ్ఞుడైన నిపుణుడు. ఆయన భారత నావికాదళం మాజీ అధ్యక్షుడు, మూడున్నర దశాబ్దాలకు పైగా సేవా అనుభవం కలిగి ఉన్నారు. ఈ ప్రారంభ సమావేశంలో వైస్-ప్రిన్సిపాల్ డా. వై.ఎం.సి శేఖర్, అన్ని డీన్లు, విభాగాధిపతులు మరియు కళాశాలలోని వివిధ విభాగాల నుండి అధ్యాపకులు చురుకుగా పాల్గొన్నారు.

# ఎదగడానికి మార్పు అవసరం!

మనపని మనం చేసుకుపోదాం. చాలామంది ఉద్యోగినుల ధోరణి అలాగే ఉంటుంది. అనవసర వివాదాల్లో దూరతామేమో అన్న భయం ఒకటే. పని ముగించుకుంటే త్వరగా బయటపడొచ్చు అన్న ఆలోచన మరొకటి. సందేహం అడిగితే ఏమీ తెలియదు అనుకుంటారు. ప్రశ్నిస్తే పొగరుగా భావిస్తారు. ఇలా లోలోపలే బోలెడు ఊహించుకుంటారు. కానీ ఈ తీరే వారిని ఎదగకుండా ఆపుతుంది. మీదీ అనే వరసైతే బ్రాండింగ్ తప్పనిసరి అంటే మేకోవర్. దుస్తుల్నీ, హెయిర్‌స్టైల్‌ని మార్చమని కాదు.. పూర్తి ఇమేజింగ్ మార్చుకోమని అర్థం. అడగండి... ప్రమోషన్ కానీ, పైవాళ్ల మెచ్చుకోలు కానీ రానప్పుడు నిరాశ సహజమే కానీ, ఎందుకు రావట్లేదు అన్న ప్రశ్న వేసుకోవాలి. అయితే దీనికి మాత్రం సమాధానం ఉండదు. ఎందు కంటే.. ఫలానా అమ్మాయి నా గురించి చెడుగా చెప్పిందేమో, నేనెక్కడ ఎదిగి పోతానో అని వల్ల ఇలా మనమంటే పడనివారి మీదకే దృష్టి వెళ్తుంది. వాటివల్ల ప్రయోజనం లేకపోగా వర్ణం అందుకే పనితీరు తెలిసినవారిని అడగాలి. వాళ్లయితే లోపాలు కచ్చితంగా చెబుతారు. ఉద్యోగి ఇలాగే చేస్తే ఆమెకేం సలహాలొచ్చాయో తెలుసా! పని చేస్తావు కానీ... అభిప్రాయాలు చెప్పవు ఎప్పుడూ



దీనంగా ముఖం పెట్టుకుని ఉంటావు.. నీతో పని చేయాలనిపించదు. వ్యక్తిగత శుభ్రత పాటించు.. అంటూ సలహా లొస్తాయి. అసలీ కోణాలూ మనపై ప్రభావం చూపు ఊహించగలమా? కొన్ని సార్లు చిన్న అంశాలూ పెద్ద సమస్య అవుతాయనడానికి ఇది ఉదాహరణ కాబట్టి, ఏ మార్పు అవసరమో అడిగి తెలుసుకోవాలి. చెప్పినవన్నీ మార్చుకోవాలనేం లేదు. కానీ కొన్నింటినైనా ప్రయత్నించొచ్చు. అప్పుడు నెమ్మదిగా మీలో మార్పు మొదలవుతుంది. చుట్టుపక్కల వాళ్లూ దాన్ని గమనిస్తారు. ఒక పరిశోధన ప్రకారం.. ఒక పనిని ఆడ, మగ ఇద్దరూ చేస్తున్నప్పుడు.. ఆడవాళ్ల నుంచే ఎక్కువ ఫలితం ఆశిస్తారట. మీ స్థాయి వాళ్లూ అలాగే ఆలోచిస్తుండొచ్చు. కాబట్టి, వాళ్లతోనూ మాట్లాడాలి. ఏమేం ఆశిస్తున్నారో తెలుసుకోవాలి. అయితే వాటిలో సాధ్యాసాధ్యాలు అప్పుడే చెప్పాలి. ఆడవారికి ఇంటి బాధ్యతలు అదనం. వాటిని గుర్తు చేస్తే ఈ ఆశించడం తగ్గుతుంది, అయితే ఒక్కసారి మాట్లాడి ఇబ్బందులన్నీ చెప్పడంతో సమస్య తీరుతుంది. ఎవరికి లేదు. సాధన చేయాలి. నో చెప్పాలి అదంతా నిరంతర ప్రక్రియ, అయితే ఎవరినో అనుసరించొద్దు, అనుకరించొద్దు. అయితే ఎదుటివారు చెప్పేది వినాలి.

## ఆధ్యాత్మికం

# సకల విద్యా దాత్రి

సకల విద్యా దాత్రి దోర్భిర్యుక్తా చతుర్భిః స్ఫటిక మణిని భైరక్షమాలాందధానా హస్తేనైకేన పద్మం.. అన్నారు వీణాపాణి నాలుగు చేతుల్లో ధరించే వీణ, పుస్తకం, అక్షమాల, పద్మం సైతం మనకు జ్ఞానబోధ చేయగలవు. సరస్వతి వీణ పేరు కచ్ఛపి అది సృజనాత్మకత, కళలు, భావాలు, భావోద్వేగాలకు ప్రతీక. పుస్తకాలు నాలుగు వేదాలకు సంకేతం. అవి సార్వత్రిక, దైవిక, శాశ్వత, అనువర్తనీయ జ్ఞానాలను సూచిస్తూ అడుగడుగునా మార్గనిర్దేశం చేస్తాయి. అక్షమాల లేదా స్ఫటికమాల ధ్యానాన్ని సూచిస్తుంది. స్వీయ అంతర్ద ర్శనానికి దారితీసి తద్వారా విచక్షణ కలిగిస్తుంది. అమ్మ చేతిలోని పద్మం దైవత్వాన్ని సూచి స్తుంది.

సమస్త విద్యలూ ప్రాప్తింప చేస్తుంది. అమ్మ హంసవాహిని. స్వభావరీత్యా హంస నీటిని వేరుచేసి స్వచ్ఛమైన పాలను గ్రహిస్తుంది. అలాగే బుద్ధిమంతులు చుట్టూ ఉన్న విషయాల్లోంచి మంచిని మాత్రమే గ్రహించాలి. పవిత్ర మాఘ మాసంలో శుద్ధపంచమిన అమ్మ అవతరించిందని వేదోక్తి. అందుకే ఆ రోజు తెలుపు లేదా పసుపు దుస్తులు ధరించి పూజపీఠంపై పుస్తకాలనుంచాలి. వాటిని అమ్మగా భావించి జ్ఞానప్రాప్తికై షోడశోపచార పూజ చేయాలి. తెల్లటి పూలు, శ్రీగంధంతో అర్చించి క్షీ రాన్నం, రేగుపళ్లు, చెరుకురసాలను నివేదించాలి. మేధ, ఆలోచన, ప్రతిభ, ధారణ, ప్రజ్ఞ, స్ఫురణ శక్తుల స్వరూ పమే వాగ్దేవి. అందుకే అమ్మ సన్నిధిలో అక్షరా భ్యాసం చేయిస్తారు. బెంగాల్లో సరస్వతీ పూజను ఘనంగా నిర్వహిస్తారు. మండ పంలో నెలకొల్పిన మూర్తిని నాలుగు రోజుల తర్వాత నిమజ్జనం చేస్తారు. రాబోయే వసంత రుతువుకు సూచికగా యువజనం మద నోత్సవాన్ని నిర్వ హిస్తారు.

## చెలి చిట్కా

ఏలకులు, సోంపు, వాము కలిపి పొడిచేసి ప్రతిరోజు భోజనం తర్వాత ఒక స్పూను తీసుకుంటే అజీర్తి దరిచేరదు. ఏలకులు , అతిమధురం, ఉసిరికపొడి, తోక మిరియాలు, పంచదార బాగా కలిపి రోజుకు రెండుసార్లు ఒక స్పూను చొప్పున తీసుకుంటే దగ్గు, అతిదాహం, కడుపులో నొప్పి తగ్గిపోతుంది.

# ఉల్లాసాన్ని ఇచ్చే నవ్వు!

నవ్వడం ఒక భోగం... నవ్వించడం ఒక యోగం.. నవ్వకపోవడం ఒక రోగం అన్నాడో మహాకవి. ఒకప్పుడు నవ్వు నాలుగు విధాలా చేటు అనేవాళ్లు, కానీ ఇప్పుడు నవ్వు నలభై విధాలా లాభం అంటున్నారు. ఇది అక్షరాలా సత్యం. సృష్టిలో ఉన్న జీవులన్నింటిలోనూ హాయిగా నవ్వగలిగే వరం ఒక్క మనిషికే మాత్రం సొంతం. మనుషుల పుట్టుకలో భాష కంటే ముందు నవ్వు వచ్చింది. కానీ నేటి యాంత్రిక జీవనంలో మనిషి నవ్వును మరిచిపోతున్నాడు. నవ్వితే హాయిగా, మనసుకు ప్రశాంతంగా ఉంటుంది. నవ్వు ఓ దివ్య ఔషదంలా పనిచేస్తుంది. నవ్వు అనేక రోగాలను దూరం చేసే మంచి టానిక్ లాంటిది. దీనికి మించిన వ్యాయామం మరొకటి లేదు. శారీరకంగానూ, మానసికంగానూ ఎంతో ఆరోగ్యాన్నిచ్చి, ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉండేలా చేసేది నవ్వు మాత్రమే. మనం టెన్షన్‌లో ఉన్నప్పుడు మన జీవితంలో జరిగిన సంతోషకరమైన క్షణాలను గుర్తుతెచ్చుకొని నవ్వితే కొంచెం ఒత్తిడి తగ్గి.. ఉపశమనం కలుగుతుంది. ఇలా నవ్వేవాళ్లు ఎక్కువ కాలం బతుకుతారట. ఇంతటి ప్రాముఖ్యత గల నవ్వుకు ఒక రోజున కేటాయించి విశ్వవ్యాప్తం చేసింది మనదేశమే. డాక్టర్ మదన్ కటారియా ముంబైకి చెందిన వ్యక్తి. అతడు ఉదయం వాకింగ్‌కు వేళ్లే దారిలో చాలామందిని పోగేసి జోకులు చెప్పుతూ అరగంట పాటు ఎంతగానో నవ్వించారట. అప్పటి నుంచి నవ్వుల దినోత్సవంను నిర్వహించుకుంటున్నారు. నవ్వు ఒక శక్తివంతమైన ఔషధం. ఇది శరీరంలో ఆరోగ్యకరమైన శారీరక , మానసిక మార్పులకు కారణమవుతుందని వైద్యులు చెబుతారు. ఇది రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. కడుపుబ్బా నవ్వితే ఎన్నో రోగాలకు చెక్ పెట్టవచ్చు. ఇది మీ మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. మనకు తెలియకుండానే మనలోని నొప్పిని తగ్గిస్తుంది. ఇది ఒత్తిడి యొక్క హానికరమైన ప్రభావాల నుండి రక్షి స్తుంది. మనస్సు మరియు శరీరంలో సమతుల్యతను పునరుద్ధరించడానికి నవ్వు కంటే వేగంగా ఏదీ పనిచేయదు. హాస్యం మంచి అనుభూతిని కలిగిస్తుంది. ఇది మనసు భారాన్ని తగ్గిస్తుంది. ఇది మీకు ఆశను ఇస్తుంది. ఒత్తిడి హార్మోన్లను తగ్గిస్తుంది. నరాలకు ఉపశమనం కలిగిస్తుంది.నవ్వు మన మెదడును నియంత్రిస్తుంది. నవ్వు కేలరీలను కరిగిస్తుంది. గుండె సంబంధిత సమస్యలను



నివారిస్తుంది. ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది. జీవితానికి ఆనందం , ఉత్సాహాన్ని తెస్తుంది. అంతేకాకుండా నవ్వు సామాజిక పరమైన ప్రయోజనాన్ని కూడా కలిగి ఉంది. నిరంతరం నవ్వుతూ జీవించే వ్యక్తులను చాలామంది ఇష్టపడతారు. నవ్వు స్నేహితులను దగ్గర చేస్తుంది, సంబంధాలను బలపరుస్తుంది. ప్రజలను ఆకర్షిస్తుంది. సమూహ బంధాన్ని ప్రోత్సహిస్తుంది. సంఘర్షణను తగ్గించడంలో సహాయపడుతుంది. నవ్వే హక్కు మీకు పుట్టుకతోనే వచ్చిన ఒక ముఖ్యమైన మరియు సహజమైన అంశం. మరి నవ్వడానికి అవలంబించాల్సిన సూత్రాలు ఏమిటంటే... మంచి జోక్ లేదా హాస్య కథను పంచుకోండి. సమూహంలో జీవించండి. పెంపుడు జంతువుతో ఆడుకోండి. నవ్వు యోగా తరగతికి వెళ్ళండి. ఏదైనా హాస్యాన్ని పంచే చిలిపి వెర్రి పని చేయి. ఫన్నీ సినిమా, టీవీ షో లేదా యూట్యూబ్ వీడియో చూడండి. పిల్లలతో ఆడుకోండి. సరదా కార్యకలాపాలకు సమయం కేటాయించండి. హాస్యంతో గడిపే కొంతమందిని కనుగొనండి. సోషల్ మీడియాలో ఒక ఫన్నీ చిత్రాన్ని పోస్ట్ చేయండి. ఒక ఫన్నీ పుస్తకం చదవండి. హాస్యాస్పదమైన విషయాలను గుర్తుకు తెచ్చుకోండి. ప్రతికూల విషయాలపై దృష్టి పెట్టడం మానుకోండి. విమర్శించడం మాని ఉన్న పరిస్థితులలో ఆనందాన్ని కనుగొనడానికి ప్రయత్నించండి. మనకు తెలియకుండానే నవ్వు చాలా శక్తిని ఇస్తుంది. నవ్విన తర్వాత ఎంతో ఉత్సాహంగా ఉంటాం. లైఫ్ గ్యారంటీ కాదు కావున అందరూ నవ్వండి. ఇతరులను నవ్వించండి. మీరు కలిసి నవ్వినప్పుడు సంబంధాలు ఎక్కువ కాలం ఉంటాయి. నవ్వు మన ఆరోగ్యానికి చక్కని మందు. మనం నిత్యం కుటుంబం, సమాజంలో నవ్వుతూ గడిపే ప్రయత్నం చేయాలి. లేదంటే భవిష్యత్తులో కృతిమ సంతోషం కొరకు లాఫింగ్ క్లబ్‌లను ఆశ్రయించే పరిస్థితి ఏర్పడుతుంది. జీవితమనే సుడిగుండాన్ని ఈదాలంటే సమస్యలనేవి ప్రతిఒక్కరికీ సర్వసాధారణం. మనిషి వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లాలి. కానీ నిత్యం బాధతో నవ్వును దూరం చేసుకుంటూ బ్రతకవద్దు. ఇది మరింత ప్రమాదానికి దారి తీస్తుంది. మన దైనందిన జీవితంలో హాస్యం, నవ్వు భాగం కావాలి.

# చలువ చేసే పాలకూర

మనదగ్గర సాధారణంగా లభించే పాలకూరకు గొప్ప చరిత్రే ఉంది. పాలకూరను అరబ్ దేశాలు స్వీకరించి ప్రపంచమంతా విస్తరింప చేశాయి. స్పెయిన్ నుండి తెచ్చుకున్న ఇంగ్లీషువాళ్లు అది స్పెయిన్ కూర అనుకుని పినాచ్ అని పిలిచారు. వసంతరుతువులో ఏ కూర దొరకకపోయినా పాలకూర దొరుకుతుంది. పాలకూరను పాలికా అని పాకశాస్త్రగ్రంథాల్లో వివరించారు. పాలకూర పేరు పాలికా, పాలిక్యాన్ని బట్టే వచ్చిందంటారు. పాలకూర ఆకుల్ని సన్నగా తరిగి కొద్దిగా నువ్వులనూనె, ఇంగువ, తాలింపుగింజలు వేసి మగ్గిస్తే కమ్మగా ఉంటుంది. పాలకూరకు చుక్కకూర జతచేసి కూడా చేసుకోవచ్చు. చింతచిగురు దొరికే కాలంలో చింతచిగురుతో కలిపి కూడా వండుకోవచ్చు. మగ్గించిన పాలకూరను అన్నంలో పొడికూరగా తినవచ్చు. పప్పులతో కలిపి పాలకూర పప్పు చేసుకోవచ్చు. పోపుదినుసులు కలిపి పచ్చడి కూడా చేసుకోవచ్చు. ప్రస్తుతం పాలక్‌రైస్ అని కూడా చేస్తున్నారు. ఉల్లి, వెల్లుల్లి, సుగంధద్రవ్యాలు కలిపి మసాలా కూరగా కూడా చేస్తున్నారు. కొంచెం కారంగా ఉండేందుకు అల్లం, మిరియాల పొడి, మిరపపొడి కలుపుకోవచ్చు. పేరుకు పాలకూరగాని పాలకు దీనికి సంబంధం లేదు. పైగా పాలక్ పన్నీర్ అని చేస్తుంటారు. ఇది శాస్త్ర విరుద్ధం. ఇది వాత కఫాలను పెంచుతుంది. కాబట్టి ఉల్లి, వెల్లుల్లి, మిరియాలు, ఇతర మసాలా ద్రవ్యాలతో కలిపి వండుకోవచ్చు. పాలకూరలో చింతపండు వాడకం ఎక్కువయితే హానికరం. పాలకూర ఆకుల్ని శుభ్రంగా కడిగి మిక్సీపట్టి పలుచగా రసంతీసి చారు కాసి తింటే శరీరంలోని వేడి తగ్గుతుంది. పాలకూరలో ఎ విటమిన్, ఇ విటమిన్, సి విటమిన్, కాల్షియం, ఇనుము లభిస్తాయి. పోషకపదార్థాలు అధికంగా ఉన్న పాలకూరను ఎక్కువ నీళ్లతో కాకుండా తక్కువ ఉష్ణోగ్రతలో మగ్గిస్తే మంచిది. ఇనుము లభించే విషయంలో పాలకూర గోంగూర సమానమే. గోంగూర వేడి చేస్తుంది. కాని పాలకూర చలువచేసి ఉపశమనాన్ని ఇస్తుంది. ఇనుము రక్తంగా మారే ప్రక్రియ వేగవంతం కావాలంటే పాలకూరని, ఎక్కువ పీచు కలిగిన బీర, పొట్ల, సొర, బూడిదగుమ్మడి, అల్లం, ముల్లంగి లాంటి వాటితో రుచిగా చేసుకుని తినటం శ్రేయస్కరం. పాలకూరలో టమాటాను ఉడికించకుండా టమాటా రసాన్ని విడిగా కలుపుకుంటే సి విటమిన్ పుష్కలంగా లభిస్తుంది.



# చర్లపల్లి-తిరుపతి మధ్య మరికొన్ని వేసవి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,మే 5,ప్రభాతవార్త** ప్రస్తుత వేసవి సీజన్ ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వే శాఖ నుంచి చర్లపల్లి-తిరుపతి-చర్లపల్లి మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. చర్లపల్లి నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07257ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 8నుంచి 29వరకు ప్రతి గురువారం సాయంత్రం 4.30గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి శుక్రవారం ఉదయం 9.40గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ ఎక్స్‌ప్రెస్ 9నుంచి 30వరకు ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 12.30గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి శనివారం తెల్లవారుజామున 4.30గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమద్యలో సనత్‌నగర్, లింగంపల్లి,వికారాబాద్, తాండూరు, సేడం, యాద్గీర్, రాయచూరు, మంత్రాలయం, ఆదోని, గుంతకల్లు, గుత్తి, తాడిపత్రి, ఎర్రగుంట్ల, కడప, రాజంపేట, కోడూరు, రేణిగుంట స్టేషన్లలో నిలుస్తాయి.

# ప్రభుత్వాలు రాజ్యాంగ బద్ధంగా పనిచేయాలి

## తెలంగాణ పౌర హక్కుల సంఘం

**సైఫాబాద్, మే 5 ప్రభాతవార్త:** కేంద్రంలో బాధ్యతాయుతమైన కేంద్ర హోం శాఖ మంత్రి పదవిలో ఉన్న బండి సంజయ్ అటవిక న్యాయం అమలు చేసేలా వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని, శాంతి చర్చలనేది ప్రజాస్వామిక, రాజ్యంగబద్ధమైన హక్కు అని తెలంగాణ పౌర హక్కుల సంఘం నాయకులు చెప్పారు. హింస, అణిచివేత లేని సమాజం కోసం తమ సంఘం పనిచేస్తుందని, ఆపెరేషన్ కగార్ పేరిట కర్రెగుట్టను వేలాది మంది పోలీసులు ముట్టడించి ఆదివాసీలను, మావోయిస్టులను హతమారు స్తున్నారని సంఘం నాయకులు ఆరోపించారు. ఈ మేరకు సోమవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఎన్.నారాయణరావు మాట్లాడుతూ బండి సంజయ్ చర్చలు ఉండవ్, ఆయుధాలు విడిచి లొంగిపోతేనే చర్చలు అని ప్రకటించడం ప్రజాస్వామ్య విరుద్ధమైన ప్రకటనని చెప్పారు. కర్రెగుట్టలో జరుగుతున్న మారణకాండలో పోలీసులు సైతం చనిపోతున్నారని, హింసను ప్రేరేపిస్తే ప్రతి హింస పుట్టుక వస్తుందని సూచించారు. మావోయిస్టులతో చర్చలు చేయబోమని బండి సంజయ్ ఒక కార్యకర్తలాగా మాట్లాడుతున్నారని, ఆయన ఒక బాధ్యతాయుతమైన మంత్రి పదవిలో ఉండి మాట్లాడటం సమంజసం కాదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు శాంతి చర్చలు జరపాలని మాట్లాడుతుంటే వారిని తప్పుపడుతున్నారని, అలాగే శాంతి చర్చలు జరపాలని వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, శాంతి చర్చల కమిటీ, మావోయిస్టులు విజ్ఞప్తి చేసినప్పుడు కేంద్రం పట్టించుకోలేదని ఆరోపించారు. అయినప్పటికి బండి సంజయ్ ఆలాంటి వ్యాఖ్యలు చేయడం అన్యాయమన్నారు. ప్రజాస్వామిక వ్యవస్థలో ఒక బలమైన న్యాయవ్యవస్థ ఉన్నప్పుడు,

ఆ వ్యవస్థను గురి ్తించ కుండా ప్రభుత్వాలే నిర్మూలిస్తాం, హత్యలు చేస్తాం, సాయుధ బలగాలతో ఆదివాసీలు, ఉద్యమకారులపై వేటను కొనసా గించడాన్ని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నా మన్నారు.

ఇప్పటికైనా కేంద్రం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని వారు కోరారు. ఈ సమావేశంలో సంఘం సభ్యులు సురేష్‌కుమార్, జక్క బాలయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్

# ఈదురుగాలులతో విద్యుత్ సరఫరాకు అంతరాయం!

**విజయవాడ మే 05 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా 1545 ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని యుద్ధప్రాతిపదికన సరఫరా పునరుద్ధరించామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్ పేర్కొన్నారు. సీపీడీసీఎల్ పరిధిలో 11 కేవీ, 33 కేవీ ఫీడర్లు 611 దెబ్బతిన్నాయి. వాటిలో 602 ఫీడర్లకు సరఫరా వెంటనే పునరుద్ధరించాం. ఈపీడీసీఎల్ పరిధిలో 11 కేవీ, 33 కేవీ ఫీడర్లు 919 దెబ్బతిన్నాయి. వాటిలో 875 ఫీడర్లకు సరఫరా తిరిగి ప్రారంభించాం. ఎస్పీడీసీఎల్ పరిధిలో 15 ఫీడర్లు దెబ్బతింటే వాటిలో 11 ఫీడర్లకు సరఫరా పునరుద్ధరించామని పేర్కొన్నారు.

# 25 వేల కుంటల నిర్మాణం పూర్తి

## గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ ఎంవిఆర్ కృష్ణతేజ

**విజయవాడ,మే5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా 1.55 లక్షల పంట కుంటలు ఉపాధి హామీ పథకంలో భాగంగా ఇప్పటి వరకూ 25 వేల కుంటలను పూర్తి చేసినట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ ఎంవిఆర్ కృష్ణతేజ తెలిపారు. రైతుల భూముల్లో తవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అత్యధికంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో 4,030, అన్నమయ్య జిల్లాలో 3,067, పార్వతీపురం మన్యం జిల్లాలో 2,521 పంట కుంటల నిర్మాణాలు పూర్తి చేసి మొదటి మూడు స్థానాల్లో నిలిచాయని తెలిపారు. వీటి నిర్మాణం వల్ల ఒక వర్షానికి 1.80 లక్షల లీటర్ల నీటిని నిల్వ చేసుకోవచ్చని పేర్కొన్నారు. 1.55 లక్షల కుంటల్లో ఒకసారి వర్షానికి దాదాపు ఒక టిఎంసి నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉందన్నారు. బోరు బావులు లేని రైతులకు పంట కుంటలు వారు వేసే పంటలకు సంజీవని వంటివని తెలిపారు. వీటి చుట్టూ వేసే మట్టికట్టల మీద ఆకు కూరలు, కూరగాయలు పండించుకుని అదనపు ఆదాయం పొందవచ్చని చెప్పారు. దీర్ఘకాలం ఆదాయాన్ని ఇచ్చే బప్పాయి, అరటి, జామ, కరివేపాకు వంటి మొక్కలను నాటుకోవచ్చని తెలిపారు.



# రెడ్ క్రాస్ అవార్డుకు ఎంపికైన కలెక్టర్ నాగరాణి

## మానవీయ సేవలలో అగ్రగామిగా అత్యున్నత పనితీరు

**విజయవాడ, మే 5,ప్రభాతవార్తప్రతినిధి:** మానవీయ సేవల్లో మెరుగైన పనితీరుకు గుర్తింపుగా పశ్చిమ గోదావరి కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ చదలవాడ నాగరాణి ఇండియన్ రెడ్ క్రాస్ రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపిక అయ్యారు.రెడ్‌క్రాస్ రాష్ట్ర కార్యాలయం ఇక్కడ విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయం వెల్లడించింది. ఇటీవల ముంచెత్తిన వరదలలో స్థానిక ప్రజానీకాన్ని ఆదుకునే ప్రయత్నంలో నాగరాణి చేసిన కృషి గుర్తింపుగా 2023-24, 2024-25 సంవత్సరాలకు గాను రెడ్ క్రాస్ ఈ అవార్డును ప్రకటించింది. కనీస రవాణా సదుపాయాలు సైతం అందుబాటులోకి రాని విపత్కర తుఫాను పరిస్థితుల్లో ప్రోటోకాల్ ను పక్కన పెట్టి ద్విచక్ర వాహనంపై లోతట్టు ప్రాంతాలను సందర్శించి బాధితులకు బాసటగా నిలిచారు. బుడమేరు వరద ముంపు బాధితులకు అండగా దాదాపు వారం రోజుల పాటు విజయవాడకు పెద్దయెత్తున ఆహార పదార్థాలను సరఫరా చేయించారు. పశ్చిమ గోదావరి జిల్లా నుండి వరద భాదితుల సహాయార్థం పెద్దయెత్తున నిధులు సమకూర్చి స్వయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకుకి అందించి మరికొందరికి ప్రేరణగా నిలిచారు. నాగరాణి అందించిన సేవలకు గాను ముఖ్యమంత్రి అభినందనలు అందుకున్నారు. రాష్ట్ర గవర్నర్, రెడ్ క్రాస్ అధ్యక్షుడు మాననీయ ఎస్. అబ్దుల్ నజీర్ మార్గదర్శకత్వంలో రాష్ట్ర రెడ్ క్రాస్ సహజ విపత్తుల సమయంలో సహాయక చర్యలు, రక్తదాన శిబిరాలు, ఫస్ట్‌ఎయిడ్ శిక్షణా కార్యక్రమాలు, వృక్షారోపణ కార్యక్రమాలు వంటి అనేక మానవతా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందంజలో ఉంది.ప్రపంచ రెడ్ క్రాస్, తలసీమియా దినోత్సవాల సందర్భంగా మే 8న విజయవాడ రాజ్ భవన్ దర్బార్ హాల్‌లో నిర్వహించనున్న కార్యక్రమంలో గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా కలెక్టర్ నాగరాణికి ఈ పురస్కారం ప్రదానం చేయనున్నారు. 1920లో పార్లమెంట్‌లో ఆమోదించబడిన చట్టం ద్వారా స్థాపించబడిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, 1954లో సవరణ అనంతరం జాతీయ స్థాయిలో భారత రాష్ట్రపతి, రాష్ట్ర స్థాయిలో గవర్నర్ ఈ సంస్థకు అధ్యక్షత వహిస్తున్నారు. చదలవాడ నాగరాణి అందుకోనున్న ఈ అవార్డు, రాష్ట్రవ్యాప్తంగా మానవతా కార్యక్రమాల బలోపేతానికి కృషిచేస్తున్న సేవాభిమానుల త్యాగానికి ప్రతీకగా నిలుస్తుంది.

# విజయవాడకు సమీపంలో సైనిక్ స్కూల్

**విజయవాడ,మే5,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడకు అత్యంత సమీపంలో కేతనకొండలో కొత్తగా సైనిక్ స్కూల్ రాబోతోంది. జూన్ నెల నుంచి ఐదు, ఆరో తరగతిలో అడ్మిషన్లు ప్రారంభం కాబోతున్నాయి.జూన్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రులు రాజ్ నాథ్ సింగ్, బండి సంజయ్ చేతులమీదుగా నేతాజీ సైనిక్ స్కూల్ ప్రారంభం కానుందని సైనిక్ స్కూల్ సొసైటీ కార్యనిర్వాహక కార్యదర్శి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యంతో 100 సైనిక్ స్కూళ్లు నడపాలని నిర్ణయించింది.

ఈ మేరకు ఎనిమిది ఎకరాల భూమి, భవనాలు చూపించి, సైనిక్ స్కూల్ కి మేము అప్లై చేశాము. కేంద్ర ప్రభుత్వ అధికారులు వచ్చి, పరిశీలించారు. వాళ్లు సంతృప్తి వ్యక్తం చేసి, సైనిక్ స్కూల్ కేటాయించారు. ఇది ఆంధ్రప్రదేశ్ లో నాలుగో సైనిక్ స్కూల్ అవుతుంది. తెలంగాణ వాళ్లు కూడా ఇక్కడ జాయిన్ అవ్వచ్చు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పెట్టే పరీక్ష ద్వారా ఆరో తరగతిలో విద్యార్థులు జాయిన్ అవుతారు. మేము ఇక్కడ 5వ తరగతికి కూడా విద్యార్థులను తీసుకుంటున్నాము. వీరికి వచ్చే సంవత్సరం పెట్టే పరీక్ష కోసం ట్రెనింగ్ ఇస్తాము. ఇప్పటికే రాష్ట్రంలో విజయనగరం జిల్లా కోరుకొండ, చిత్తూరు జిల్లా కలికిరి, నెల్లూరు జిల్లా కృష్ణపట్నం సమీపంలో సైనిక్ స్కూళ్లు ఉన్నాయి. తాజాగా విజయవాడ సమీపంలోని కేతనకొండలో నాలుగోది ఏర్పాటు కానుంది. విద్యాభారతి ఆధ్వర్యంలో నేతాజీ సైనిక్ స్కూలు పేరుతో దీనిని ఏర్పాటు చేయబోతున్నట్లు విద్యాభారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యనిర్వాహక కార్యదర్శి, నేతాజీ సైనిక్ స్కూల్ సొసైటీ కార్యనిర్వాహక కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి చెప్పారు.

సైనిక్ స్కూల్ ఏర్పాటుకు సంబంధించిన బ్రోచర్లను స్థల,
భవన దాత చలసాని బాబూ రాజేంద్రప్రసాద్, నేతాజీ సైనిక్ స్కూల్ సొసైటీ కార్యదర్శి వాసిరెడ్డి వినోద్ కుమార్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ డాక్టర్ సీఎల్ వెంకట్రావుతో కలిసి ఆవిష్కరించారు.

ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోని 67 శాతం మందికి స్థానిక కోటా కింద ఈ పాఠశాలల్లో ఇస్తున్నట్లు పాఠశాల నిర్వాహకులు చెప్పారు. ఆరో తరగతిలో ప్రవేశానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో ఆలిండియా సైనిక్ స్కూల్ ఎగ్జామినేషన్ ఏప్రిల్ 5వ తేదీన నిర్వహించిన పరీక్షల్లో అర్హత పొందిన విద్యార్థులకు అవకాశం ఉంటుందని చెప్పారు.

## చెన్నై నుంచి రాజస్థాన్‌కు

# కొత్త రైలు

**గుంతకల్లు రైల్వే,మే 5,ప్రభాతవార్త** ప్రయాణికుల సౌకర్యార్థం తెలుగు రాష్ట్రాల మీదుగా చెన్నై సెంట్రల్ నుంచి రాజస్థాన్‌లోని భగత్‌కోఠి (జోద్‌పూర్) మధ్య వారానికి ఐదురోజులు తిరిగే కొత్త రైలు సర్వీసులను ప్రారంభిస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. చెన్నై సెంట్రల్ నుంచి భగత్‌కికోఠి వెళ్లే నెంబర్ 20625సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ప్రతి సోమ,మంగళ,గురు, శుక్ర,ఆదివారాల్లో సాయంత్రం 7.45గంటలకు చెన్నై సెంట్రల్ నుంచి బయలుదేరి మంగళ, బుధ, గురు, శని, ఆదివారాల్లో మధ్యాహ్నం 12.15గంటలకు భగత్‌కి కోఠి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో భగత్‌కి కోఠి నుంచి చెన్నైసెంట్రల్ వెళ్లే నెంబర్ 20626సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 7నుంచి ప్రతి సోమ,బుధ,గురు,శుక్ర,ఆది వారాల్లో భగత్‌కి కోఠి నుంచి ఉదయం 5.30గంటలకు బయలుదేరి సోమ,మంగళ, గురు,శుక్ర,శనివారాల్లో రాత్రి 11.15గంటలకు చెన్నై సెంట్రల్ చేరుకుంటుంది. ఈరైళ్లు మార్గమద్యలో తెలుగు రాష్ట్రాలలోని సూళ్లూరు పేట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, విజయవాడ, కొండపల్లి, ఖమ్మం,వరంగల్లు స్టేషన్ల తో పాటు మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాల్లోని ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి.

# 'ఐ యామ్ గేమ్' షూటింగ్ షురూ


దుల్కర్ సల్మాన్ హీరోగా, నహాస్ హిదాయత్ దర్శకత్వంలో రూపొందుతున్న ప్రతిష్టాత్మకమైన సినిమా "ఐ యామ్ గేమ్" తిరువనంతపురంలో గ్రాండ్ పూజతో షూటింగ్ ప్రారంభమైయింది. ఈ చిత్రాన్ని దుల్కర్ సల్మానే తన స్వంత బ్యానర్ వేఫారర్ ఫిల్మ్స్ పై నిర్మిస్తున్నారు. పూజ కార్యక్రమానికి ప్రధాన తారాగణం హాజరయ్యారు. అందులో ప్రముఖ నటులు యాంటోని వర్గీస్, తమిళ దర్శకనటుడు మిస్కిన్ ముఖ్యంగా పాల్గొన్నారు. మిస్కిన్ ఈ చిత్రంతో మలయాళంలోకి అడుగుపెడుతున్నారు. ఈ చిత్రానికి కథను సజీర్ బాబ, ఇస్మాయిల్ అబుబక్కర్, బిలాల్ మొయిదు అందించారు. డైలాగ్ రైటర్స్‌గా ఆధర్ష్ సుకుమారన్, షహబాస్ రషీద్ పని చేస్తున్నారు. ఇది దుల్కర్ సల్మాన్‌కు 40వ చిత్రం కావడం విశేషం, అలాగే నహాస్ హిదాయత్ బ్లాక్‌బస్టర్ ఆర్‌డిఎక్స్ తర్వాత దర్శకత్వం వహిస్తున్న ప్రాజెక్ట్ కావడం మరో హైలెట్. యాంటోని వర్గీస్, మిస్కిన్ ఈ చిత్రంలో భాగమవుతున్నారని ప్రకటించడంతో ఇప్పటికే అభిమానుల్లో భారీ ఉత్సాహం నెలకొంది. తిరువనంతపురంలో చిత్రీకరణ మొదటి షెడ్యూల్ కొనసాగుతోంది. ఇది దుల్కర్ ఇప్పటి వరకు చేసిన మలయాళ చిత్రాలలో అత్యంత భారీ బడ్జెట్ చిత్రంగా రూపొందుతోంది. ఇందులో హైవోల్టేజ్ యాక్షన్



సన్నివేశాలు ఉండబోతున్నాయి. ప్రత్యేకంగా రూపొందించిన టైటిల్ పోస్టర్ ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, సినిమాపై భారీ అంచనాలు నెలకొల్పింది. సినిమాటోగ్రఫీ – జిమ్షి ఖలీద్, సంగీతం – జేక్స్ బిజోయ్, ఎడిటింగ్ – చమన్ చాకో, ప్రొడక్షన్ డిజైనర్ – అజయన్ చల్లిసేరీ, మేకప్ – రోనెక్స్ జేవియర్, కాస్ట్యూమ్ – మాషర్ హంస, ప్రొడక్షన్ కంట్రోలర్ – దీపక్ పరమేశ్వరన్, అసోసియేట్ డైరెక్టర్ – రోహిత్ చంద్రశేఖర్, – మాన్యు మంజిత్, లిరిక్స్, వి. తౌఫీక్ (గుడ్డు తెలుపు), పోస్టర్ డిజైన్ – టెన్ పాయింట్, సౌండ్ డిజైన్ – సింక్ సినిమా, సౌండ్ మిక్సింగ్ –కన్నన్ గణపత్.

# త్రిడీలో 'జగదేకవీరుడు అతిలోక సుందరి' రీ రిలీజ్

టాలీవుడ్ నుంచి వచ్చి అతి పెద్ద సక్సెస్ సాధించిన సినిమాల్లో ఒకటిగా నిలిచిన చిత్రం జగదేకవీరుడు అతిలోక సుందరి. అంతేకాదు మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలిచిన సినిమా ఇది. 1990వ సంవత్సరం మే నెల 9వ తేదీన విడుదలైన ఈ సినిమా అప్పట్లో ఓ సంచలనమే. అయితే ఈ ఏడాది ఈ సినిమా 35వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మే 9న మళ్లీ థియేటర్లలో విడుదలకు సిద్ధం చేశారు. అది కూడా 2డి అండ్ 3డి



ఫార్మాట్లలో. ఈ సోషియోఫాంటసీ డ్రామాకు విజనరీ దర్శకుడు కే. రాఘవేంద్రరావు దర్శకత్వం వహించగా.. వైజయంతి మూవీస్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత అశ్వినీ దత్ నిర్మించారు. ఈ చిత్రాన్ని వైజయంతి మూవీస్ బ్యానర్‌కి ఒక గేమ్‌చేంజర్‌గా ఆయన ఇప్పటికీ భావిస్తుంటారు. ఈ చిత్రంలో మెగాస్టార్ చిరంజీవికి జోడిగా శ్రీదేవి నటించి ప్రేక్షకుల మనసులను గెలుచుకుంది. అమ్రిష్ పురి, అల్లు రామలింగయ్య, కన్నడ ప్రభాకర్, బ్రహ్మానందం, తనికెళ్ల భరణి, రామిరెడ్డి, బేబీ శాలిని, బేబీ షామ్లీ వంటి ప్రతిభావంతులైన నటీనటులు కీలక పాత్రలు పోషించారు. అయితే ఈ క్లాసిక్ చిత్రాన్ని లేటెస్ట్ ప్రింట్ తో నేటితరం ప్రేక్షకుల ముందు పెట్టాలనే సవాలుతో చిత్ర బృందం ఎంతో కష్టపడింది. మూడు సంవత్సరాల పాటు ఎన్నో చోట్ల, ఎంత వెతికినా కూడా అసలైన నెగటివ్ దొరకలేదు. చివరికి దొరికిన కాపీ కూడా చాలా దెబ్బతిని ఉంది. అయినప్పటికీ, ప్రసాద్ కార్పొరేషన్ సహకారంతో చిత్రబృందం అవిశ్రాంతంగా శ్రమించి ప్రైమ్ ఫోకస్ సాయంతో 3డీ రూపానికి తీసుకురావడంలో విజయవంతమయ్యారు. 2018లో జగదేకవీరుడు అతిలోక సుందరి నెగటివ్ రీల్ కోసం వెతుకులాట మొదలుపెట్టారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ప్రతి మూలకు ఫోన్ చేసి, చిన్న థియేటర్లలోనూ ఉపయోగపడే రీల్ ఉందేమో అడిగి తెలుసుకుంది చిత్రబృందం. అయితే కొన్నిచోట్ల రీల్స్ పూర్తిగా డికంపోజ్ కాగా, చివరకు 2021లో విజయవాడలోని అప్పారావు అనే వ్యక్తి వద్ద ఉపయోగపడే ప్రింట్ రీల్ ఒకటి దొరికిందని చిత్ర బృందం చెబుతోంది. అదికూడా దుమ్ము దూళితో నిండిపోయి మసకబడిపోయిన స్థితిలో ఉండగా.. చిత్రయూనిట్ అంతా ఎంతో కష్టపడి పునరుద్ధరణ ప్రారంభించారట. రీల్ ఎక్కడ ఎక్కడ కట్ అయిందో అక్కడ దానికి మరమ్మతు చేసి, జాగ్రత్తగా స్కాన్ చేశారు. ఫ్రేమ్ వారీగా ఉన్న డిజిటల్ స్క్రాచెస్‌ను తొలగించారు. తర్వాత చిత్రాన్ని రెజల్యూషన్‌లో డిజిటైజ్ చేసి, అవుట్‌పుట్‌గా మార్చారు. భారతీయ సినిమాలో ఇప్పటివరకు ఎవరూ ప్రయత్నించని విధంగా, చిత్రాన్ని 3డి రూపంలోకి మార్చే సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. అనేక ఏళ్ల శ్రమ, నిబద్ధతతో పునరుద్ధరించిన ఈ చిత్రాన్ని ఇప్పుడు సరికొత్తగా థియేటర్స్‌లోకి తీసుకొస్తున్నారు. గతంలో కంటే మెరుగైన అనుభూతితో 2డి, 3డి ఫార్మాట్లలో మే 9 నుంచి మళ్లీ థియేటర్లలో మీరు ఈ జగదేకవీరుడు అతిలోక సుందరి చిత్రాన్ని ఎంజాయ్ చేయొచ్చు. సో.. మెగా ఫ్యాన్స్ అండ్ టాలీవుడ్ ఆడియన్స్ బీ రెడీ.

# శ్రీతేజ్‌ను పరామర్శించిన అల్లు అరవింద్, బన్నీ వాసు

సంధ్య థియేటర్ తొక్కిసలాటలో ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను కిమ్స్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేసి ఏషియన్ ట్రాన్స్ కేర్ రిహాబిలిటేషన్ కేంద్రానికి తరలించిన విషయం తెలిసిందే. రిహాబిలిటేషన్ కేంద్రంలో ట్రీట్‌మెంట్ తీసుకుంటున్న శ్రీతేజ్‌ను సోమవారం ఉదయం నిర్మాత అల్లు అరవింద్, నిర్మాత బన్నీ వాసు పరామర్శించారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. శ్రీతేజ్ హాస్పిటల్‌లో ఉన్నప్పటి నుంచి అతని యోగ క్షేమాలను అల్లు అర్జున్, అల్లు అరవింద్, బన్నీ వాసు ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటూనే ఉన్నారు. శ్రీతేజ్ హాస్పిటల్ ఖర్చులతో పాటు, అతని కుటుంబానికి హీరో అల్లు అర్జున్, దర్శకుడు సుకుమార్, మైత్రీ మూవీస్ నిర్మాతలు నవీన్ ఎర్నేని, యలమంచలి రవిశంకర్‌లు ఆర్థికంగా సహాయం చేసిన సంగతి తెలిసిందే. శ్రీతేజ్ మళ్లీ ఎప్పటిలానే నార్మల్ స్థితికి వచ్చి, అందరితో కలిసి స్కూల్‌కు వెళ్లే



వరకు, అలాగేభవిష్యత్‌లో అతనికి ఏఅవసరం వచ్చినా అతనికి, అతని ఫ్యామిలీకిఅండగా ఉండేందుకు అల్లుఅర్జున్ సైతం కమిటై ఉన్నారు. కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స మొదలు, ప్రస్తుతం రిహాబిలిటేషన్ సెంటర్‌లో ట్రీట్‌మెంట్ వరకు ఎప్పటికప్పుడు అల్లు అరవింద్, బన్నీ వాసులను పంపించి, శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిని అల్లు అర్జున్ తెలుసుకుంటూనే ఉన్నారు.

# జూనియర్‌లతో రానా దగ్గుబాటి, 'లోకా లోకా' క్రూ సందడి

మియామి ఎఫ్1 వీకెండ్ ఈసారి ఒక దేశీ ట్విస్ట్‌తో మరింత సంచలనం రేపింది. ఇండియన్ యాక్టర్, ఎంటర్‌ప్రెన్యూర్ రానా దగ్గుబాటి, తన లోకా లోకా టకీలా టీంతో కలిసి నగరంలోని అత్యంత ఎక్స్‌క్లూజివ్ పార్టీల్లో సందడి చేస్తూ కనిపించారు. హాలీవుడ్ గ్లామర్, హిప్‌హాప్ స్టార్‌లు, ఇండియన్ స్టైల్‌లో ఈ వేడుకలో 50 సెంట్స్, ఫ్లో రిడా, ఆస్కార్ విజేత క్యూబా గూడింగ్ జూనియర్‌లు రానా, అతని టీంతో కలిసి సందడి చేశారు. ఈ జోష్ మియామి నగరమంతా చర్చగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా తన విజన్‌కి పేరుపొందిన రానా, ఈ వేడుకలో తన భాగస్వాములు అయిన ఇండియన్ మ్యూజిక్ స్టార్ అనిరుధ్, సీరియల్ ఎంటర్ ప్రెన్యూర్ శ్రీ హర్ష వడ్లమూడితో కలిసి తమ ప్రీమియమ్ టకీలా బ్రాండ్ అయిన లోకా లోకాను ప్రమోట్ చేస్తున్నారు. ఎఫ్1 మియామి గ్రాండ్ ప్రిక్స్‌కు ప్రపంచం నలుమూలల నుండి సెలబ్రిటీలు, రేసింగ్ స్టార్లు వచ్చి చేరగా, లోకా లోకా పార్టీ హైప్రొఫైల్ నెట్‌వర్కింగ్‌కి స్టేజ్‌గా నిలిచింది. ఫోటోలు, వీడియోల్లో రానా లైట్ మూడ్‌లో కనిపించగా, క్యూబా గూడింగ్ జూనియర్‌తో నవ్వులు పంచుకున్నారు, అలాగే 50 సెంట్స్‌తో బ్యాక్‌స్టేజ్‌లో కలిసాడు. ఇంతలో 50 సెంట్స్ తన సర్ప్రైజ్ పెర్ఫార్మెన్స్‌తో సందడిని



మరింత పెంచాడు. ఇది ఇండియన్ ట్యాలెంట్, అమెరికన్ స్టైలుతో కలసిన ఒక స్టైలిష్ కలయికగా మారింది. ప్రపంచ లైఫ్స్టైల్ వర్గాల్లో లోకా లోకా మంచి పేరు తెచ్చుకుంటున్న తరుణంలో, రానా భారత్‌లో తన నెక్స్ట్ జెన్ బ్రాండ్ , కంటెంట్ సామ్రాజ్యాన్ని నిర్మిస్తుండగా, ఇలాంటి సందర్భాలు ఆయనను ఒక రియల్ కల్చరర్ బ్రిడ్జిగా నిలుపుతున్నాయి ఇండియన్ క్రియేటివ్ ఎనర్జీని, వ్యాపారవేత్తల ప్రతిభను గ్లోబల్ నెట్‌వర్కుల్లోకి తీసుకెళ్తున్నారు. ఎఫ్1 వీకెండ్ అంతా స్పీడ్ గురించి ఐతే రానా దగ్గుబాటి, లోకా లోకా స్టైల్ అండ్ సెలబ్రేషన్.

# 'తెరచాప' టీజర్ లాంచ్

అనన్య క్రియేషన్స్ బ్యానర్ పై కైలాష్ దుర్గం నిర్మాతగా జోయల్ జార్జ్ రచనా దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం తెరచాప. నవీన్ రాజ్ శంకరపు, పూజ సుహాసిని, శ్రీలు ముఖ్యపాత్రలో నటిస్తూ రాజీవ్ కనకాల, పృథ్వీరాజ్, జగదీష్ ప్రతాప్ బండారి, రాఖి, నాగ మహేష్, ఫిష్ వెంకట్, అశోక్, నాగి, అప్పారావు, రైసింగ్ రాజు, రాజేష్ భూపతి తదితరులు ఈ చిత్రంలో కీలకపాత్ర పోషించారు. అజీమ్, వెంకట్ సినిమాటోగ్రాఫర్లుగా పనిచేసిన ఈ చిత్రానికి ప్రజల క్రిష్, ఎం ఎల్ రాజా సంగీతాన్ని అందించారు. కాగా హైదరాబాదులోని ప్రసాద్ ల్యాబ్లో హీరో కార్తీక్ రత్నం, హరికథ దర్శకుడు మ్యాగీ చేతుల మీదగా ఈ చిత్ర టీజర్ లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా హరికథ దర్శకుడు మ్యాగి మాట్లాడుతూ, పృథ్వికి నమస్కారం. ఈ సినిమా టీం గురించి నాకు పెద్దగా తెలీదు, కానీ వీళ్ళు పెట్టిన ఎఫోర్ట్స్ నేను టీజర్‌లో చూశాను. సినిమాలో మంచి కంటెంట్ ఉంది. కచ్చితంగా ఈ సినిమా హిట్ అవుతుందని నాకు నమ్మకం ఉంది అన్నారు. నటుడు 30 ఇయర్స్ పృధ్వి మాట్లాడుతూ,



తెరచాప ఒక అద్భుతమైన సినిమా. నవీన్‌ని చూస్తుంటే తమిళ హీరో విక్రమ్ గుర్తొస్తున్నాడు. ఆయన సినిమా కోసం ఎంత కష్టపడతాడో నవీన్ కూడా అంతే కష్టపడుతున్నాడు. కచ్చితంగా ఇతను మన టాలీవుడ్‌కి విక్రమ్ లాంటి హీరో అవుతాడు. ఈ సినిమా కోసం నవీన్ చాలా కష్టపడ్డాడు. అతన్ని చాలా అభినందించాలి. రాత్రి పగలు కష్టపడ్డాడు అన్నారు. డైరెక్టర్ జోయెల్ జార్జ్ మాట్లాడుతూ, ఈ సినిమాని మంచి మాస్‌సినిమాగా తీసాం. అలాగే ఇందులో కొంచెం తమిళ నేపథ్యం ఉంటుంది. ఇందుకుసంబంధించి రిఫరెన్స్‌లు కూడా సినిమాలో మీరుచూడవచ్చు. ఈసినిమా కోసం మా నటులు, టెక్నీషియన్స్ చాలా కష్టపడ్డారు. వాళ్ళ సహకారం లేకుంటే ఈ సినిమా ఇంత అద్భుతంగా వచ్చుం డేది కాదు.



ప్రగ్యా జైస్వాల్ నయా లుక్

# 'థగ్ లైఫ్' నుంచి ఫస్ట్ సింగిల్

పాన్ ఇండియా స్థాయిలో ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమాల్లో థగ్ లైఫ్ ప్రత్యేకంగా నిలుస్తోంది. ఇండియన్ సినిమాలో రెండు పవర్ హౌసెస్ ఉలగనాయగన్ కమల్ హాసన్, విజనరీ డైరెక్టర్ మణిరత్నం మూడున్నర దశాబ్దాల తరువాత ఈ సినిమాతో మళ్లీ కలసి రావడం విశేషం. వీరి కాంబినేషన్ లో వచ్చిన లెజెండరీ మూవీ నాయకుడు భారత చలనచిత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది. అందుకే ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌పై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. మాఫియా గ్యాంగ్‌స్టర్ నేపథ్యంలో సాగే ఈ కథలో ఇంటెన్స్ డ్రామా, ఎమోషన్స్‌తో నిండిన కథనాన్ని థగ్ లైఫ్ అందించబోతోంది. ఈ ఉత్సాహానికి మరింత ఊపునిచ్చే అంశం హీరో సింబు కీలక పాత్రలో కనిపించనున్నాడు. ఈ పాత్ర కథకు బలాన్ని, డైనమిజాన్ని అందించనుంది. ఈ చిత్రంలో త్రిషా కృష్ణన్, సాన్యా మల్హోత్రా, అశోక్ సెల్వన్, అభిరామి, ఐశ్వర్య లక్ష్మి, జోజు జార్జ్ ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్నారు. ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందిస్తున్న ఈ చిత్రంలోని ఫస్ట్ సాంగ్ జింగుచా వెడ్డింగ్ యాంథమ్‌గా అదరగొట్టింది. రెహమాన్ తన ప్రత్యేక శైలిలో ఆధునిక బాణీలతో ఈ పాటను అద్భుతంగా మలిచారు. మంగ్లీ, శ్రీకృష్ణ, ఆశిమా మహాజన్, వైశాలి సామంత్ ప్లజెంట్ వోకల్స్‌తో పాటకు ప్రాణం పోశారు. అనంత శ్రీరామ్ రాసిన లిరిక్స్ పాటకి పండుగ వాతావరణాన్ని ఇచ్చాయి. ఇది శబ్దాల, నృత్యాల, సాంస్కృతిక ఉత్సవంగా నిలుస్తోంది. సాంగ్ విజువల్‌గా ఐఫీస్ట్ లా వుంది. కమల్ హాసన్ తన ప్రజెన్స్‌తో కట్టిపడేశారు, సాన్యా మల్హోత్రా ఎనర్జిటిక్ డ్యాన్స్‌తో అద్భుతంగా మెప్పించింది. సింబు, త్రిష, ఇతర నటులు కూడా తమ ప్రజెన్స్ పాటను మరో స్థాయికి తీసుకెళ్ళారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: రవి కె చంద్రన్, ఎడిటింగ్: శ్రీకర్ ప్రసాద్, ప్రొడక్షన్ డిజైన్: శర్మిష్ట రాయ్, స్టంట్స్: అన్బరివ్ ఈ సినిమాను కమల్ హాసన్, మణిరత్నం, ఆర్ మహేంద్రన్, శివ ఆనంద్ కలిసి రాజ్ కమల్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్ బ్యానర్లపై నిర్మిస్తున్నారు. ఉదయనిధి స్టాలిన్ రెడ్ జైయింట్ మూవీస్ ఈ చిత్రాన్ని ప్రెజెంట్ చేస్తోంది.



శ్రేష్ఠ్ మూవీస్ (ఎన్ సుధాకర్ రెడ్డి) ద్వారా ఈ సినిమా తెలుగులో గ్రాండ్‌గా విడుదలవుతుంది. గతంలో విక్రమ్, అమరన్ లాంటి బ్లాక్‌బస్టర్లు అందించిన ఈ సంస్థ ఇప్పుడు థగ్ లైఫ్‌ను తీసుకొస్తోంది. సినిమా జూన్ 5న విడుదల కానుంది. తారాగణం: కమల్ హాసన్, సింబు, త్రిషా కృష్ణన్, అలీ ఫజల్, అశోక్ సెల్వన్, పంకజ్ త్రిపాఠి, జోజు జార్జ్, అభిరామి, ఐశ్వర్య లక్ష్మి, సాన్యా మల్హోత్రా, సాంకేతిక బృందం: రచన, దర్శకత్వం: మణిరత్నం, నిర్మాతలు: కమల్ హాసన్, మణిరత్నం, ఆర్ మహేంద్రన్, శివ ఆనంద్, బ్యానర్లు: రాజ్ కమల్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్, ప్రెజెంటర్: ఉదయనిధి స్టాలిన్ (రెడ్ జైయింట్ మూవీస్).

# ఎమోషనల్ మూవీ 'సింగిల్'

కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీ విష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్ లో హోల్సమ్ ఎంటర్‌టైనర్ సింగిల్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రంలో కేతిక శర్మ, ఇవానా కథానాయికలుగా నటించారు. వెన్నెల కిషోర్ కీలక పాత్ర పోషించారు. సింగిల్ మే 9న థియేటర్లలోకిరానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ కార్తీక్ రాజు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. **మీ సినిమాలు హారర్ యాక్షన్ టచ్‌తో ఉంటాయి కదా,.. సింగిల్ లాంటి లవ్ ఫన్ మూవీ చేయడం ఎలా అనిపించింది?** నా ఫస్ట్ తమిళ్ సినిమా కామెడీ ఎంటర్టైనర్. ఎస్పీబీ ప్రొడ్యూస్ చేశారు. బేసిగ్గా నేను విఎఫ్ఎక్స్ సూపర్వైజర్‌ని. పోకిరి, ఒక్కడు, వర్షం, అతడు, సైనికుడు ఇలా చాలా పెద్ద తెలుగు సినిమాలకి వర్క్ చేశాను. అప్పుడే



సినిమా డైరెక్షన్ పై ఆసక్తి ఏర్పడింది. సందీప్ కిషన్‌తో నిను వీడని నీడను సినిమా చేశాను. **ఈ కథ శ్రీ విష్ణుకి ఎప్పుడు చెప్పారు?** కోవిడ్ సమయంలో ఈ కథని శ్రీ విష్ణుకి చెప్పాను. అప్పుడాయన బ్రోచేవారెవరు చేశారు. ఆ సినిమా నాకు చాలా ఇష్టం. **కేతిక, ఇవానా గురించి?** ఇవానా, కేతిక ఇద్దరు అద్భుతమైన యాక్టర్స్. లవ్ టుడే సినిమా చూసినప్పుడు ఇవాళ పర్ఫార్మెన్స్ నాకు చాలా నచ్చింది ఇందులో కూడా తన పర్ఫార్మెన్స్ క్యూట్‌గా ఉంటుంది. కేతికే కూడా తన పాత్రని అద్భుతంగా చేసింది. ఈ కథలో ఇద్దరి క్యారెక్టర్స్ ఈక్వల్ గా ఉంటాయి. **గీతా ఆర్ట్స్ గురించి?** గీతా ఆర్ట్స్‌లో వర్క్ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను. సినిమాకి కావలసిన ప్రతిదీ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సమకూర్చారు. చాలాఎంజాయ్ చేస్తూ ఈ ప్రాజెక్టుని చేశాం.

# 'శుభం' ప్రిరిలీజ్ ఈవెంట్

ప్రముఖ నటి సమంత నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టారు. సమంత నేతృత్వంలోని వస్తున్న తొలిచిత్రం శుభం. ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ మీద సమంత నిర్మిస్తున్న ఈ చిత్రాన్నికి ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించారు. ఈ సినిమాకు వివేక్ సాగర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, క్లింటన్ సెరెజో సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. ఈ క్రమంలో విశాఖపట్నంలో ప్రిరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో..సమంత మాట్లాడుతూ, వైజాగ్‌కు వస్తే ప్రతీ సారి సినిమా బ్లాక్ బస్టర్ వస్తోంది. వైజాగ్‌లో అభిమానుల్ని చూసి నాకు నిజమైన ప్రేమ ఏంటో అర్థమైంది. మా డైరెక్టర్ ప్రవీణ్ ఎనర్జీ చూసి



నేను అంతా మర్చిపోయాను. నిర్మాతగా నేను ఓ కొత్త ఆలోచనతో ఈ శుభం సినిమాను స్టార్ట్ చేశాను. కొత్త వారితో కొత్త కథల్ని చేసి అందరినీ అలరించాలనే ఉద్దేశంతో ట్రా లా లా ప్రొడక్షన్ బ్యానర్‌ను స్టార్ట్ చేశాను. అదే నా లక్ష్యం. మే 9న ఫ్యామిలీతో కలిసి మా మూవీని చూడండి. ఈ సినిమాను చూసి థియేటర్ నుంచి ఓ మంచి నవ్వుతో బయటకు వస్తారు అని అన్నారు. ప్రవీణ్ కండ్రేగుల మాట్లాడుతూ, శుభం సినిమా అద్భుతంగా ఉంటుంది. ఇంత వరకు తెలుగులో ఇలాంటి కంటెంట్ రాలేదు. ఇలాంటి కొత్త కంటెంట్ రావడం చాలా అరుదు. ఇలాంటి హారర్, కామెడీ జానర్‌లో చిత్రాలు రాలేదు. ఇలాంటి సినిమాలకు ఇప్పుడు బ్రాండ్ అయ్యారు. సమంత లాంటి వారు లేకపోతే మా శుభం ఇక్కడి వరకు వచ్చి ఉండేది కాదు. నన్ను నమ్మి రాజ్ అండ్ డీకే సినిమా బండి అవకాశం ఇచ్చారు. నేను వారికి ఎప్పుడూ రుణపడిఉంటాను అన్నారు. రైటర్ వసంత్ మరింగంటి మాట్లాడుతూ, సమంత వల్లే ఈ ప్రాజెక్ట్ ఇక్కడి వరకు వచ్చింది. సమంత వల్లే ఈ ప్రాజెక్ట్ గురించి అంతా మాట్లాడుకుంటున్నారు. ప్రవీణ్‌ది చిన్న పిల్లాడి మనస్తత్వం. సినిమా పట్ల ఎక్కువ ప్యాషన్ ఉంటుంది. మేం సినిమా బండికి కలిసి పని చేశాం. రాజ్ మాకు ఎన్నో ఇన్ పుట్స్ ఇచ్చారు. సీరియల్స్‌ని అందరూ తక్కువ చేసి మాట్లాడుతుంటారు. కానీ నాకు వాటిపై చాలా గౌరవం ఉంటుంది. అదే ఇందులో హారర్ ఫాంలో చూపించాం. కుటుంబ సమేతంగా ఈ మూవీని చూడొచ్చు. మే 9న మా చిత్రం రాబోతోంది. అందరూ చూడండి అని అన్నారు. హర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ, మెయిల్ చిత్రం తరువాత ఒక సారి ఎయిర్ పోర్టులో రాజ్ అండ్ డీకే సర్ నన్ను గుర్తు పట్టారు. అప్పుడే శుభం చిత్రానికి నాంది పడినట్టుంది. శుభం కథ అద్భుతంగా ఉంటుంది అన్నారు. నటుడు చరణ్ మాట్లాడుతూ, వైజాగ్‌లో షూటింగ్ చేసి వెళ్లిన తరువాత చాలా బాధగా అనిపించింది. వైజాగ్‌ను వదిలి వెళ్లాలని అనిపించలేదు. ఇక్కడ షూట్ చేసిన చిత్రాలన్నీ హిట్ అవుతుంటాయి. మా కాలేజీలో సమంతకి ఓ రేంజ్ క్రేజ్ ఉండేది. సమంత అంటే నాకు చాలా అభిమానం. ఆమె చాలా కష్టపడుతుంటాం అన్నారు. శ్రీనివాస్ గవిరెడ్డి మాట్లాడుతూ, సమంత చాలా డేరింగ్‌గా శుభం సినిమాను నిర్మించారు. ఈ చిత్రంలో మాతగా కనిపిస్తారు. ఈ చిత్రంతో ఎంతో మంది ఆర్టిస్టుల్ని పరిచయం చేసి మాతగా మారారు. ఇంకా ఇలాంటి చిత్రాలెన్నో నిర్మించారు. ప్రవీణ్ కండ్రేగుల చాలా మంచి వ్యక్తి. వసంత్ రైటింగ్ అద్భుతంగా ఉంటుంది. హిమాన్ సెట్స్‌లో చాలా సీరియస్‌గా ఉండేవారు. మృదుల కెమెరా వర్క్ అందరికీ నచ్చుతుంది. ఈ చిత్రంతో నాకు చాలా మంది మంచిస్నేహితులు అయ్యారు. మే 9న మా చిత్రం రాబోతోంది.

6-5pg10exM.qxd:6-5pg10exM.qxd 1/1/02 6:21 AM Page 1



# సెంచరీ ముందు బోల్తా


ఆయూష్ మాత్రే


ప్రభ్ సిమ్రనే


రియాన్ పరాగ్

## ముగ్గురు యంగ్‌స్టర్స్ మిస్
## మూడు మ్యాచుల్లో పరిణామం

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2025, సీజను 18 రసవత్తరంగా సాగుతోంది. హోరాహోరీగా సాగుతున్న మ్యాచ్‌లు అభిమానులకు ఫుల్ మజానిస్తున్నాయి. యంగ్ ప్లేయర్ల నుంచి సీనియర్ల వరకూ సత్తా చాటుకుంటున్నారు. ముఖ్యంగా యువ ఆటగాళ్లు ప్రతీ బంతిని బౌండరీ దాటించాలని ప్రయత్నిస్తున్నారు. సెంచరీ బాదేసి ప్రపంచానికి తమ సత్తా ఏంటో చూపించాలని తహతహలాడుతున్నారు. ఈ నేపథ్యంలో 48 గంటల్లో జరిగిన మూడు మ్యాచ్‌ల్లో ముగ్గురు యంగ్‌స్టర్లు సెంచరీ ముంగిట బోల్తా పడ్డారు. చిన్నస్వామి వేదికగా ఆర్సీబీతో ఈ నెల 3న జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ యువ సంచలనం ఆయూష్ మాత్రే అదరగొట్టాడు. 214 పరుగుల భారీ ఛేదనలో ఆయూష్ పోరాటం వల్లే సీఎస్కే విజయం అంచుల దాకా వెళ్లింది. 17 ఏళ్ల ఆయూష్ ఐపిఎల్‌లో ఆడుతుంది నాలుగో మ్యాచే అయినా ఛేజింగ్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. ఒత్తిడిలో పరిస్థితులను తట్టుకొని మరీ అదరగొట్టాడు. మాత్రే 48 బంతుల్లోనే 94 పరుగులు చేశాడు. ఎంగ్డి బౌలింగ్‌లో భారీ షాట్‌కు ప్రయత్నించి క్యాచౌట్ అయ్యాడు. అలా కెరీర్‌లో తొలి సెంచరీని 6 పరుగుల తేడాతో మిస్ చేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో సిఎస్కే పరుగుల తేడాతో ఓడింది. ఇక రాజస్థాన్ రాయల్స్ యంగ్ ప్లేయర్ రియాన్ పరాగ్ ఆదివారం నాటి కోల్‌కతా మ్యాచ్‌లో సూపర్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. 207 పరుగుల ఛేదనలో రాజస్థాన్ 8 రన్స్‌కే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.

ఈ దశలో పరాగ్ సూపర్ ఇన్నింగ్స్‌తో రాజస్థాన్‌ను మళ్లీ గేమ్‌లోకి తీసుకొచ్చాడు. అద్భుత బ్యాటింగ్‌తో జట్టును విజయం వైపునకు నడిపించాడు. ఈ క్రమంలోనే 90ల్లోకి ఎంట్రీ ఇచ్చాడు. పరాగ్ క్రీజులో ఉన్నంతసేపు రాజస్థాన్‌దే విజయం. కానీ 95 వ్యక్తిగత పరుగుల వద్ద పరాగ్‌ను హార్షిత్ రానా చక్కటి బంతితో బోల్తా కొట్టించి పెవిలియన్ చేర్చాడు. దీంతో పరాగ్ ఇన్నింగ్స్ ముగిసింది. ఐపీఎల్‌లో తొలి సెంచరీకి 5 పరుగుల దూరంలో నిలిచిపోయాడు. ఆఖర్లో కోల్‌కతా అద్భుతంగా బౌలింగ్ చేసి 1 పరుగు తేడాతో విజయం సాధించింది. కాగా సొంతగడ్డపై ఈ నెల 4న జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌పై పంజాబ్ ఘన విజయం సాధించింది.

ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ 236 పరుగులు చేసింది. పవర్ ప్లే లోనే 2 వికెట్లు పడినా పంజాబ్ ఈ స్థాయి స్కోరు సాధించిందంటే కారణం ప్రభ్ సిమ్రనే. ఓపెనర్‌గా వచ్చిన ఈ యువ సంచలనం మొదట్నుంచి బాదుడు మీదే ఉన్నాడు. రన్‌రేట్ 10కి తగ్గకుండా చూసుకుంటూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. ఈ క్రమంలోనే సెంచరీకి చేరువయ్యాడు.

అయితే 91 వ్యక్తిగత పరుగుల వద్ద ప్రభ్‌ను దిగ్వేశ్ రాఠీ పెవిలియన్ చేర్చాడు. చివర్లో శశాంక్ సింగ్ మెరుపులతో పంజాబ్ భారీ స్కోర్ నమోదు చేసింది.



## మాడ్రిడ్ ఓపెన్ సబలెంకా సొంతం
### కోకో గౌఫ్‌పై సంచలన విజయం

**న్యూఢిల్లీ:** ప్రపంచ అగ్రశ్రేణి ప్లేయర్ కోకో గౌఫ్‌తో జరిగిన పోరులో అరినా సబలెంకా సంచలన విజయం సాధించింది. కోకో గౌఫ్‌పై 6-3, 7-6 (7-3) తేడాతో ఉత్కంఠభరితమైన విజయంతో తన మూడవ మాడ్రిడ్ ఓపెన్ టైటిల్‌ను గెలుచుకుంది. గౌఫ్ ఇగా స్వియాటెక్‌పై ఫైనల్‌లో అద్భుతమైన విజయం సాధించడం ద్వారా ఆకట్టుకుంది. దీంతో మూడు మాడ్రిడ్ ఓపెన్ టైటిళ్లను గెలుచుకున్న ఏకైక క్రీడాకారిణిగా పెట్రా క్విటోవాతో అరినా సబలెంకా చేరింది. ప్రపంచ నంబర్ వన్ సబలెంకా తొలి సెట్‌లో ఆధిపత్యం చెలాయించింది, కానీ హెచ్చుతగ్గుల మధ్య సాగిన రెండో సెట్‌లో గౌఫ్ బలవంతంగా టైబ్రేక్ ఇవ్వడంతో ఛాంపియన్‌షిప్ పాయింట్‌ను వృధా చేసుకుంది. దీంతో 30 తేడాతో గౌఫ్ కోలుకుని 3-3తో ఆధిక్యంలోకి వెళ్లడంతో మ్యాచ్‌పై పట్టు సాధించేందుకు ఇరువురూ తీవ్ర యత్నాలు చేశారు. కానీ డబుల్ ఫాల్ట్ 26 ఏళ్ల సబలెంకాకు విజయాన్ని అందించింది. ఫలితంగా బెలారసియన్ సబలెంకా ప్రపంచంలోనే అత్యుత్తమ క్రీడాకారిణిగా నిలిచింది. ఇక సబలెంకా అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చింది, ఇందులో వరుసగా 17 పాయింట్లు గెలిచింది, కానీ గౌఫ్ ధైర్యంగా కోలుకోవడంతో ఆమె రెండవ సెట్‌లో 5-3 ఆధిక్యంలోకి వచ్చింది. 21 ఏళ్ల అమెరికన్ క్రీడాకారిణి ఆరు బ్రేక్ పాయింట్లను కాపాడుకుని సబలెంకా 5-5తో ఆధిక్యంలోకి వెళ్లిన తర్వాత ఆమె పునరాగమనాన్ని అడ్డుకుంది. కానీ సబలెంకా 2025లో ఇప్పటివరకు ఆరోసారి జరిగిన ఫైనల్లో ఒత్తిడిలో తన పట్టును నిలుపుకుంది, బ్రిస్బేన్ మరియు మియామిలలో ఆమె విజయాలకు మాడ్రిడ్ టైటిల్‌ను జోడించింది. కాగా మాడ్రిడ్‌లో ఆమె మునుపటి విజయాలు 2021 మరియు 2023లోవచ్చాయి. అలాగే ఆమె 2024లో స్వియాటెక్‌తో రన్నరప్‌గానిలిచింది. టోర్నమెంట్‌లో అత్యధిక విజయాల కోసం ఆమె చెక్ క్రీడాకారిణి పెట్రా క్విటోవా (2011, 2015, 2018)తో సమానంగా ఉంది. ప్రపంచ నంబర్ 1 11,000 కంటే ఎక్కువ ర్యాంకింగ్ పాయింట్లను సాధించిన మూడవ మహిళగా సబలెంకా అవతరించింది.

## తెలంగాణ అమ్మాయికి 3 పతకాలు
### జిమ్నాస్టిక్స్‌లో రెండు స్వర్ణాలు, ఒక రజతం



**న్యూఢిల్లీ:** తెలంగాణకు చెందిన యువక్రీడాకారిణి, జిమ్నాస్టిక్స్‌లో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తోంది. పుణెలో జరిగిన జాతీయ సీనియర్ ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్ చాంపియన్‌షిప్‌లో, ఒకే రోజు మూడు పతకాలు గెలిచి నిష్క అగర్వాల్ సంచలనం సృష్టించింది. నిష్క అగర్వాల్ వాల్టింగ్ టేబుల్, ఫ్లోర్ ఎక్సర్‌సైజ్, బ్యాలెన్సింగ్ బీమ్ విభాగాల్లో స్వర్ణం మరియు రజత పతకాలు గెలిచింది. ఈ చాంపియన్‌షిప్‌లో రెండు గోల్డ్ సహా, మూడు పతకాలను సాధించి తన సత్తా చాటింది. ఢిల్లీలో ముగిసిన ఈ మెగా టోర్నీలో నాలుగు ఈవెంట్లలో పోటీ పడ్డ నిష్క అగర్వాల్ మూడింటిలో పతకాలు గెలిచింది. ఫ్లోర్ ఎక్సర్సైజ్ విభాగంలో 11.433 స్కోరుతో టాప్ ప్లేస్‌తో గోల్డ్ నెగ్గింది. తర్వాత ఇదే చాంపియన్‌షిప్‌లో వాల్టింగ్ టేబుల్ విభాగంలో మంచి ఆధిక్యత కనపరచి 12.883 స్కోరుతో మరో స్వర్ణ పతకాన్ని ఖాతాలో వేసుకుంది. వీటితో పాటు, మరో మారు బ్యాలెన్సింగ్ బీమ్ విభాగంలో పోటీ పడ్డ నిష్క అగర్వాల్ 10.967 స్కోరుతో రెండో ప్లేస్‌తో సిల్వర్ మెడల్‌ను గెలిచింది. కాగా డెహ్రాడూన్‌లో జరిగిన జాతీయ క్రీడల్లో నిష్క అరంగేట్రం చేసింది. టేబుల్ వాల్ట్‌లో స్వర్ణం, జిమ్నాస్టిక్స్ ఆల్ రౌండ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం సాధించింది. అలాగే ఉజ్బెకిస్థాన్‌లో జరిగిన ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ ఇంటర్నేషనల్ టోర్నమెంట్‌లో నిష్క టేబుల్ వాల్ట్ ఈవెంట్‌లో ఆమె స్వర్ణం గెలిచింది. ఇక జాతీయ టోర్నీలో రాణించడం ద్వారా కొరియాలో జూన్ 12 నుంచి మొదలయ్యే ఏషియన్ చాంపియన్‌షిప్‌కి ఎంపికైంది.

## ఐసిసి ర్యాంకింగ్స్‌లో..
# టి20, వన్డేల్లో టాప్‌లో భారత్
## టెస్టుల్లో ఆస్ట్రేలియాదే పైచేయి

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్‌లో టీమిండియా, ఆస్ట్రేలియా క్రికెట్ జట్లు అన్ని ఫార్మాట్లలో తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నాయి. అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసిసి) సోమవారం విడుదల చేసిన వార్షిక ర్యాంకింగ్స్ ప్రకారం గత ఏడాది మే నుండి ఇప్పటి వరకు జరిగిన అన్ని అంతర్జాతీయ మ్యాచ్‌లను 100 శాతం బేస్‌గా తీసుకుని, గత రెండు సంవత్సరాల మ్యాచ్‌లను 50 శాతం విలువతో లెక్కించి ఈ ర్యాకింగ్స్‌ను విడుదల చేసింది. ఈ ర్యాంకింగ్స్‌లో భారత్ టి20, వన్డే ఫార్మాట్లలో అగ్రస్థానాన్ని నిలబెట్టుకోగా, టెస్ట్ క్రికెట్‌లో మాత్రం ఆస్ట్రేలియా తన సింహాసనాన్ని మళ్లీ కైవసంచేసుకుంది. వన్డేల్లో భారత్ 124రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా (రెండు జట్లు 109 పాయింట్లు) భారత్‌కు వెనుకంజలో ఉన్నా, శ్రీలంక, పాకిస్తాన్ (104పాయింట్లు) కూడా పోటీగా నిలుస్తున్నాయి. ఈజాబితాలో దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్ వంటి జట్లు దిగువ స్థానాల్లో ఉన్నాయి. అదే విధంగా టి20 ఫార్మాట్‌లోనూ భారత్ తన ఆధిపత్యాన్ని మరింత బలంగా చూపించింది. ఇటీవలే టి20 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టు 271 రేటింగ్ పాయింట్లతో టాప్‌లో ఉంది. ఆ తర్వాతి స్థానాల్లో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, వెస్టిండీస్ ఉన్నారు. దక్షిణాఫ్రికా, శ్రీలంక, పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ వరుసగా ఆరు నుండి పదవ స్థానాల్లో ఉన్నాయి. ఇక ప్రస్తుతం వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ విజేత అయిన ఆస్ట్రేలియా 126 రేటింగ్ పాయింట్లతో టెస్ట్ ఫార్మాట్‌లో నంబర్ వన్ జట్టుగాఉంది.ఇక ఈ ఏడాది ఆస్ట్రేలియాతో ఫైనల్‌లో తలపడనున్న దక్షిణాఫ్రికా 111 పాయింట్లతో మూడవ స్థానంలో ఉండగా, భారత్ నాల్గవ స్థానానికి పడిపోయింది. న్యూజిలాండ్, శ్రీలంక, పాకిస్తాన్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, ఐర్లాండ్ జట్లు వరుసగా టాప్ 10లో

## ఆస్ట్రేలియా పర్యటనలో..
## భారత్ మహిళా జట్టుకు ఒక విజయం

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో జరిగిన మూడో గేమ్‌లో నవనీత్ కౌర్ ఏకైక గోల్ చేయడంతో భారత మహిళా హాకీ జట్టు ఒకే ఒక విజయంతో సరిపెట్టుకుంది. పెర్త్ హాకీ స్టేడియంలో జరిగిన చివరి మ్యాచ్‌లో భారత మహిళల హాకీ జట్టు ఆస్ట్రేలియా జట్టును 10 తేడాతో ఓడించి ఆస్ట్రేలియా పర్యటనను ముగించింది. భారత ఫార్వర్డ్ నవనీత్ కౌర్ 21వ నిమిషంలో ఏకైక గోల్ చేసి ఈ పర్యటనలో ఏకైక విజయాన్ని నమోదు చేసింది. మొదటి క్వార్టర్‌లో ఆస్ట్రేలియా ఆధిపత్యం చెలాయించడంతో పాటు, రెండు పెనాల్టీ కార్నర్‌లను గెలుచుకుంది. అయితే, భారత రక్షణ 0-0తో స్కోరును నిలుపుకునేందుకు బలంగా నిలిచింది. రెండవ క్వార్టర్‌లో నవనీత్ ఆటలోని ఏకైక గేమ్‌ను స్కోర్ చేయడంతో భారతదేశం ఆధిక్యంలో నిలిచింది. రెండవ అర్ధభాగంలో ఇరు జట్లు గోల్ సాధించాలని తీవ్ర ప్రయత్నాలు చేశాయి, కానీ భారత్ జట్టు పట్టుదలతో గోల్ చేసి తమ స్వల్ప ఆధిక్యాన్ని విజయవంతంగా కాపాడుకుంది. చివరి క్వార్టర్‌లో, ఆస్ట్రేలియాకు కీలకమైన పెనాల్టీ కార్నర్ లభించింది, అయితే, వారు స్కోరును సమం చేసే అవకాశాన్ని వృధా చేసుకుని, విజయాన్ని భారత్ జట్టుకు అప్పగించింది. కాగా ఆస్ట్రేలియా మహిళల హాకీ జట్టుతో జరిగిన మొదటి రెండు ఆటల్లో భారత్ 0-2 మరియు 2-3 తేడాతో ఓడిపోయింది.

## వాణిజ్యం
# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 5:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో మగిశాయి. విదేశీ మదుపర్ల కొనుగోళ్లు, అంతర్జాతీయంగా వాణిజ్య ఘర్షణలు తగ్గుముఖం పట్టిన వేళ మన సూచీలు రాణించాయి. భారత్ అమెరికా మధ్య కూడా త్వరలో వాణిజ్య ఒప్పందం కుదరొచ్చన్న అంచనాలు కూడా ఇందుకు తోడయ్యాయి. అంతర్జాతీయ విపణిలో క్రూడాయిల్ సరఫరాను పెంచేందుకు ఒపెక్‌ప్లస్ దేశాలు నిర్ణయించడంతో చమురు ధరలు భారీగా తగ్గాయి. ఇది కూడా సెంటిమెంట్‌ను బలపరిచింది. అదానీ గ్రూప్ షేర్లతో పాటు ఎంపిక చేసిన బ్యాంక్, ఆటో షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. సెన్సెక్స్ ఉదయం 80,661.62 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమై రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 81,049.03 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 294.85 పాయింట్ల లాభంతో 80,796.84 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 114 పాయింట్ల లాభంతో 24,461.15 వద్ద స్థిరపడిం ది. డాలరుతో రూపాయి మారకం విలువ 84.27గా ఉంది. అదానీ పోర్ట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎటర్నల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు లాభాల్లో ముగిశాయి. కోటక్ మహీంద్రా, ఎస్‌బీఐ, యాక్సిస్ బ్యాంక్, టైటాన్, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 60 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు ధర 3,318 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## ఇక అమెరికాకు భారత్ 'ఆపిల్'

**వాషింగ్టన్, మే 5:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టారిఫ్‌ల కారణంగా ఆ దేశ మార్కెట్‌ను భారత్ తయారీ ఆపిల్ ఫోన్లు ఆక్రమించ నున్నాయి. ఈ ఏడాది జూన్ త్రైమాసికం నాటికి భారత్‌లోని ఫాక్స్‌కాన్, టాటా ఎలక్ట్రా నిక్స్ ఫ్యాక్టరీల నుంచి కనీసం 12 14 బిలియన్ డాలర్ల ఫోన్లను అక్కడికి ఎగుమతి చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ త్రైమాసికం తర్వాత కూడా ఇదే స్థాయిలో ఎగుమతులు చేయగలిగితే 2026 ఆర్థిక సంవత్సరానికి 40 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్లు భారత్ ఎగుమతి చేసినట్లు అవుతుంది. మన దేశంలో తయారయ్యే 100 యాపిల్ ఫోన్లలో 80 ఫోన్లు అమెరికాకే చేరనున్నాయి. 2024లో జూన్ త్రైమాసి కంలో దాదాపు 1.1 కోట్ల ఐఫోన్లు విక్రయించాం. అంటే సగటున ఒక దాని ధర 1,100 బిలి యన్ డాలర్లు అనుకొన్నా దాని విలువ 12.1 బిలియన్ డాలర్లు. వాస్తవానికి ఆపిల్ అతి తక్కువ విక్రయాలు జరిపింది ఆ త్రైమాసికం లోనే. అంటే ఈసారి 12 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ విక్రయిం చొచ్చు. ఇక భారత మార్కెట్లో ఈ ఫోన్ల డిమాండ్ చాలా వేగంగా పెరుగుతోంది అని ఓ నిపుణుడువెల్లడించాడు. ఇటీవల కంపెనీ సీఈవో టిమ్‌కుక్ కూడా ఈ విషయాన్ని వెల్లడించారు. అమెరికా మార్కెట్లో జూన్ త్రైమాసికంలో విక్రయించే ఐఫోన్లలో అత్యధికంగా భారత్‌లో తయారైనవే ఉంటాయని.. అదేఐపాడ్స్, మ్యాక్ బుక్, యాపిల్ వాచ్‌లు, ఎయిర్‌పాడ్స్ వంటివి మాత్రం వియత్నాంనుంచి దిగుమతి చేసుకొంటామన్నారు. గతంలో భారత్‌లో తయారు చేసిన ఐఫోన్లు యూకే, తుర్కియే, జపాన్ వంటి మార్కెట్లకువెళ్లేవి. కానీ, వాటిని ఇప్పుడు రీరూట్ చేశారు. ఇప్పుడు ఎగుమతుల డిమాండ్‌ను అందుకోవా లంటే యాపిల్ భారత్‌లో ఉత్పత్తి సామర్థ్యాన్ని ప్రస్తుతం ఉన్న 22 బిలియన్ డాలర్ల నుంచి గణనీయంగా పెంచాల్సి ఉంటుంది.

# అతిథ్య రంగంలో కోటిన్నర ఉద్యోగాలు



**న్యూఢిల్లీ, మే 5:** ప్రభుత్వం నుంచి సరైన ప్రోత్సాహం లభిస్తే దేశీయంగా రెస్టారెంట్ రంగం 2028 నాటికి 1.5 కోట్ల మందికి ఉద్యోగావకాశాలు కల్పించగలదని నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌ఆర్‌ఎఐ) వైస్ ప్రెసిడెంట్ జొరావర్ కల్రా తెలిపారు. ఇందుకోసం పరిశ్రమ హోదా కల్పించాలని, జిఎస్‌టిపై ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ ప్రయోజనాల్లాంటివి ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం 85లక్షల మంది ఈ రంగంలో ఉద్యోగావకాశాలు పొందుతున్నా రు. ఎన్‌ఆర్‌ఎఐలో సుమారు 5 లక్షల రెస్టారెంట్లకు సభ్యత్వం ఉంది. సొంత ప్రైవేట్- లేబుల్ బ్రాండ్లతో క్విక్ కామర్స్ విభాగం లో దూసుకెళ్లిపోతున్న స్విగ్గీ, జొమాటో లాంటి ఫుడ్ డెలివరీ అగ్రిగేటర్లతో నెలకొన్న వివాదం సామరస్యంగా సద్దుమణుగుతుందని కల్రా ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా ఇండియా ఫుడ్‌సర్వీ సెస్ రిపోర్ట్ 2024అంచనా ప్రకారం ఈరంగం విలువ 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.5,69 లక్షల కోట్లు. ఇది 2028 ఆర్థిక సంవత్సరం నాటికి రూ.7.76 లక్షల కోట్లకు పెరుగు తుందని అంచనా వేసింది. రెస్టారెంట్ రంగా న్ని అభివృద్ధి చేసే సాంకే తిక అంశాలను నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ రంగం ప్రపంచ ఆర్థికవ్యవస్థలో డైనమిక్‌గా వ్యవహరిస్తోం ది. వీటి కార్యకలాపాలను పెంచడంలో సాంకేతికత కీలకపాత్ర పోషిస్తుంది. డిజిటల్ పేమెంట్ సొల్యూషన్స్, ఇది క్లౌడ్-ఆధారిత నిర్వహణ సాఫ్ట్‌వేర్‌లో ట్రాకింగ్‌ను క్రమబద్ధీకరించడానికి, వ్యర్థాలు, నిర్వహణ ఖర్చులను తగ్గించడానికి సహాయపడుతుంది.

## డాలర్‌కు ప్రమాదం: వారెన్ బఫెట్

**ముంబై, మే 5:** ప్రపంచ దిగ్గజ ఇన్వెస్టర్ వారెన్ బఫెట్ తాజాగా జరిగిన తన కంపెనీ బర్క్‌షైర్ హాత్‌వే వాటాదారుల సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. దీర్ఘకాలంగా కొనసాగుతున్న అమెరికా ఆర్థిక లోటుపై ఆందోళన వ్యక్తం చేసిన ఆయన, పెట్టుబడిదారులు అమెరికా డాలర్‌ను కాకుండా ఇతర కరెన్సీల్లో పెట్టుబడులకు ఆసక్తి చూపిస్తున్నారన్నారు. అమెరికా ఆర్థికలోటు సమస్య ఎప్పటి నుంచో పరిష్కారం లేకుండా పోయిందని, భవిష్యత్తులోనూ మరో 2లేదా 20 యేళ్లయినా ఇలాగే ఉంటుందేమో అన్నారు. అమెరికా ఆర్థిక లోటు నిలకడలేనిదని, నియం త్రించలేని స్థాయికి చేరిందని వారెన్ బఫెట్ వాటాదారు లతో చెప్పారు. ప్రస్తుతం అమెరికా ఆర్థికలోటు 7శాతం ఉంది. ట్రంప్ ప్రభుత్వాన్ని ప్రస్తావించకుండానే, వాణిజ్యాన్ని ఆయుధంగా ఉపయోగించకూడదని బఫెట్ అభిప్రాయపడ్డారు. డాలర్‌కు సంబంధించి, పతనమయ్యే అవకాశంఉన్న కరెన్సీని ఏపెట్టుబడిదారులు కొనలేరు. చాలామంది ఇన్వెస్టర్లలో ఇతర కరెన్సీని ఏ పెట్టుబడి పెట్టాలనే ఆలోచన పెరిగిందని తెలిపారు. అమెరికా ఆర్థిక విధానాలు, పెరుగుతున్న అధికార అసమర్థత, వాణిజ్య విధానం రాజకీయ ఆయుధంగా మారుతుండడం వంటిఅంశాలు డాలర్‌పై ప్రతి కూల ప్రభావం చూపుతున్నాయని బఫెట్ వివరించారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.